## జయప్రదంగా ముగిసిన పార్టీ 9వ కాంగ్రెసుకు విప్లవ జేజేలు!

# ప్రభాత్

"పిజిఏను బలోపేతం చేద్దాం!
ప్రభుత్వ దాడిని తిప్పికొడదాం!!"

*- పార్టీ 9వ కాంగ్రెస్ పిలుపు*

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు - లెనినిస్టు )[పీపుల్స్‌వార్] దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అధికార త్రైమాసిక పత్రిక


సంపుటి - 14 సంచిక –2&3 పార్టీ 9వ కాంగ్రెస్ ప్రత్యేక సంచిక వెల– 10 రూపాయలు

# ప్రజాసైన్యాన్ని బలోపేతం చేద్దాం !

# ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేస్తూ విముక్తి ప్రాంతాలను నెలకొల్పుదాం!!

**- భారత ప్రజలకు CPI (M-L)[పీపుల్స్ వార్] 9వ కాంగ్రెస్ పిలుపు**

భారత దేశంలో సాయుధ పోరాటాన్ని ఎజండాపైకి తెచ్చింది 'నగ్జల్బరీ' వసంత మేఘగర్జన. కాగా, పీడిత ప్రజలను విప్లవోద్యమం లోకి సమీకరిస్తూ సంఘటిత పరుస్తూ ఆ పంథాను పలు దిశలా విస్తరింపజేసిన మన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ(మా-లె) 1960 దశకం చివర్లో తన 8వ కాంగ్రెస్‌ను జయప్రదంగా జరుపుకొని అనేక చారిత్రాత్మక నిర్ణయాలు చేసింది. సిపిఐ, సిపిఐ(ఎం)ల రివిజనిజం నుండి బయట పడి విప్లవ వారసత్వంను పుణికి పుచ్చుకొని సారథ్యం వహించిన మన ప్రియతమ నాయకులంతా ఆ మహాసభలో పాల్గొని పార్టీ అనుసరించాల్సిన విప్లవ పంథా- కార్యక్రమాలు, నిబంధనలను రూపొందించగా కాంగ్రెస్ ఆమోదించింది. ఆనాటి నుండి ఇప్పటికి చరిత్ర 30 ఏళ్లుపైగా సాగింది. అనేక ఎగుడు దిగుళ్ల గుండా పయనించింది. అనేక విలువైన అనుభవాలు సంపాదించింది. మార్గంలో ఎదురైన అవరోధాలను దాటింది. విప్లవ మార్గం వదలిన అనేక మంది ద్రోహులను, ఆవహించిన అన్యవర్గ ధోరణులను ఎదిరించి పార్టీని క్షాళన చేస్తూ కార్మికవర్గ అగ్రగామి పార్టీగా నిలిచింది. విప్లవోత్తేజంతో మొక్కవోని సాయుధ పోరాట దీక్షతో ప్రజా పంథాననుసరిస్తూ నిజమైన కార్మిక వర్గ పార్టీగా సిపిఐ (ఎం-ఎల్) [పీపుల్స్ వార్]ను మలచుకున్నాం. మన పార్టీ 9వ కాంగ్రెస్ సన్నాహాలను 1998 ఆగస్టులో ప్రారంభించి మార్చి 2001లో జయప్రదంగా అఖిలభారత కాంగ్రెస్‌ను జరుపుకున్నాం.



కాంగ్రెస్ ప్రారంభోత్సవ దృశ్యం

### చారిత్రక నేపథ్యం

సిపిఐ, సిపిఐ(ఎం)లతో కలిసి ఉన్న కాలంలో తొలి ఏడు కాంగ్రెస్‌లు పూర్తి అయ్యాయి. అయితే, అడపాదడపా ప్రజా ఉద్యమాలు బద్దలైన 3,4 సంవత్సరాలలో మినహా, రాజ్యాధికార స్వాధీనానికి పార్టీని, ప్రజలను సిద్ధంచేయాలనే స్పృహలేని ఆనాటి నాయకత్వం

## జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు అమరవీరుల వారాన్ని పాటించండి !

గ్రామగ్రామాన సభలు, సమావేశాలు జరిపి మన ప్రియతమ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించండి!!

## కాంగ్రెస్ హాల్ దృశ్యం

*వేదికపైన పెద్ద బ్యానర్ - సిపిఐ(ఎం-ఎల్)[పీపుల్స్‌వార్ ]..... 9వ (2వ) కాంగ్రెస్..*
*మహోపాధ్యాయులు ఒకవైపు... చారు మజుందార్ మరోవైపు...*

* హాల్ పేరు 10 భాషల్లో అలంకరించారు.
* కాంగ్రెస్ (మహాసభ) మార్చి 4 నుండి 22 వరకు జరిగింది.
* ప్రారంభ రోజు 4 మార్చ్‌న తాళ్లగూడెం అమరుల గ్రౌండ్ నుండి ఊరేగింపుగా ప్రతినిధులు - పిజిఏ బలగాలు హాల్‌కు చేరాయి. ప్రతినిధులను వదిలి పిజిఏ కామ్రేడ్స్ వెనక్కు వెళ్లారు.
* విశాలమైన వేదిక- పోడియం - ఎదురుగా రెండు వరుసల్లో ప్రతినిధులు - వేదికకు కుడి పక్క సౌహార్ద ప్రతినిధులు......
* ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, దండకారణ్యం, ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు ప్రాంతము, బీహార్, బెంగాల్, ఒరిస్సా, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఢిల్లీ, పంజాబ్, హర్యానా రాష్ట్రాల నుండి ప్రతినిధులు మరి కొందరు కేంద్రకమిటీకి చెందిన వివిధ విభాగాల నుండి వచ్చిన ప్రతినిధులు కాగా మరి కొందరు వోటు హక్కులేని ప్రతినిధులు - అందరూ కలిసి హాల్‌లో కూర్చున్న కామ్రేడ్స్ 62 మంది. అందులో ఆరుగురు మహిళలు........
* సభికులకు ఆహ్వానం పలికి వారి ఒక్కొక్కరి పోరాట చరిత్ర, పార్టీ జీవితంను కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ రాంజీ పరిచయం చేశాడు.
* తదుపరి నేపాల్ కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) పోలిట్‌బ్యూరో సభ్యుడు కామ్రేడ్ గౌరవ్ సందేశం......
* ఆ పిమ్మట టర్కీ కమ్యూనిస్టు పార్టీ/మాలె పోలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ ఓఖాన్ సందేశం.....

  పార్టీ కార్యదర్శి కామ్రేడ్ గణపతి అధ్యక్షవర్గంగా ఐదుగురి పేర్ల ప్రతిపాదన..... ఆమోదం....వేదికపైకి అధ్యక్షవర్గాన్ని ఆహ్వానించారు.
* స్టీరింగ్ కమిటీగా కేంద్ర కమిటీ ప్రకటించబడి వేదికపైన 7గురు ఆశీనులయి అవసరం అయినప్పుడు అందరూ సమావేశమయ్యారు.
* పార్టీ కార్యక్రమం, పార్టీ నిబంధనావళి, రాజకీయ నిర్మాణ సమీక్ష, రాజకీయ తీర్మానం, వ్యూహం-ఎత్తుగడలు, ఆర్థికపాలసీ డాక్యుమెంట్లు వరుసగా చర్చకు ప్రతిపాదించారు.
* ఉదయం 8 నుండి 12-30 మొదటి సెషన్, 2-30 నుండి 5 రెండవ సెషన్, 6 నండి 8-30 రాత్రి మూడవ సెషన్‌కాగా, అవసరమైనప్పుడల్లా మరికొంత సమయం అదనంగా సమావేశం కొనసాగింది.
* డాక్యుమెంట్లపై తీర్మానాలు మినహా, వివిధ విషయాలపైన 24 తీర్మాణాలయ్యాయి.
* తెలుగు, గోండీ, హిందీ, బోజ్‌పూరి బెంగాలీ, ఒరియా, తమిళ, కన్నడ, మరాఠీ, నేపాలీ, టర్కిస్ తదితర భాషల్లో సమయం చిక్కినప్పుడల్లా హాల్‌లో ప్రతినిధులపాటలు......

కింద నిజమైన కార్మికవర్గ పార్టీని నిర్మించలేమని చరిత్ర తేల్చి వేయడంతో 1969 ఏప్రిల్ 22న మన పార్టీని పునఃనిర్మించాం. అది మొదలుమనపార్టీ చరిత్ర గమనం అంతా దీర్ఘకాల ప్రజాయుద్ధ నిర్వహణ చుట్టే సాగగా మనం విప్లవ పార్టీని అభివృద్ధి పరిచాం.

రివిజనిజంపై ద్వేషంతోవిప్లవ పట్టాలపైకి ఎక్కిన మన పార్టీ ఎత్తుగడలలో 1970ల నాటికి అతివాదం చోటు చేసుకొని అనేకనష్టాలు పొంది తాత్కాలిక ఓటమికి గురి అయ్యాం. తిరిగి 1974 నాటికల్లా గతాన్ని సమీక్షించి పార్టీని బలోపేతం చేస్తూ బలమైన ప్రజాపునాదిని నిర్మించుకుంటూ ప్రజాపోరాటాన్ని కొనసాగించాలనే కృషిని తీవ్రతరం చేశాం. అప్పటికే దేశవ్యాప్తంగామన పార్టీ అనేక చీలికలకు గురిఅయి ఒకకేంద్రమంటూ లేకుండాపోయిన నేపథ్యంలో ఎక్కడికక్కడే తిరిగి పార్టీ కేంద్రాన్ని నిర్మించుకొనుటకు, ఉద్యమాన్ని సంఘటితపరచుటకుఎక్కడికక్కడే కృషిని ముమ్మరం చేశాం. మనం ఈ ప్రయత్నంలో ఆంధ్రప్రదేశ్, బెంగాల్‌లను మనం కేంద్రంగా చేసుకున్నాం. అందులో భాగంగా 1980లనాటికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్రలను కలుపుకొని ఒక కేంద్రాన్ని నిర్మించి, కర్ణాటకలో కొత్తగా పార్టీ శాఖను నిర్మించి భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని తెలంగాణా, ధర్మపురి (తమిళనాడు)లలో తీవ్రపరిచాం.

తెలంగాణా ఉద్యమం నిలదొక్కుకోవడమేకాదు, అది విస్తరించి దండకారణ్యాన్ని విముక్తి ప్రాంతంగా ఏర్పరచే లక్ష్యంతో బలంగా ఎదిగి వచ్చింది. ఉత్తరతెలంగాణా ఉత్తరి గెరిల్లా యుద్ధం తీవ్రమై అది దక్షిణ తెలంగాణాకు విస్తరించడమే కాదు మిగితా ఆంధ్ర రాష్ట్రాన్నంతా ప్రభావితం చేసి ప్రజలను ఉద్యమంలోప్రజలను సంఘటిత పరచి సాగింది. గడచిన 26ఏళ్లుగా తీవ్రతరమవుతూ కేంద్రీకరించి పెరుగుతున్న శత్రు నిర్బంధాన్ని ఎదుర్కొని నిలిచి ఉన్నత కర్తవ్యాల పరిపూర్తికి నిరంతరము పార్టీ తనకు తాను సిద్ధమై ప్రజలను సంసిద్ధ పరచింది.



ప్రారంభపు ఊరేగింపు

అయితే, బెంగాల్‌లో దెబ్బతిన్నా పక్కనే గల బీహార్‌లో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను తీవ్రతరంచేసి గెరిల్లా యుద్ధంను కొనసాగిస్తూ గెరిల్లా జోన్ల నిర్మాణానికి `90ల నుండి కృషి చురుగ్గా సాగుతోంది. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, పంజాబ్ గ్రామీణ ప్రాంతాలలో ఉద్యమ నిర్మాణానికి కృషి కొనసాగినా వాటిని బలోపేతం గావించడంలో ఇంకా వెనుకబడే వున్నాం.

## 9 వ కాంగ్రెస్ సన్నాహాలు

ఈ నేపథ్యంలో విప్లవకారుల ఐక్యత ఒక ముఖ్య సమస్యగానే పై కాలమంతా మన ముందు నిలిచింది. ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఉద్యమాన్ని నిర్మించగలిగిన పిదపనే ఆ ప్రాంతం మరో ప్రాంతాన్ని ప్రభావితం చేయడం ప్రారంభమైంది. దేశవ్యాపితంగా ఉద్యమం దెబ్బతిని పార్టీ చీలికలకుగురైన పిదప ఏర్పడిన అనేక పార్టీలు గ్రూపులు నుండి కొత్త శక్తులు ముందుకు వచ్చాయి. ఆ శక్తులు తమ తమ పార్టీల, గ్రూపుల అవకాశవాద మితవాద నాయకులను, పార్టీలోని తప్పుడు రాజకీయాలను ఎదిరించడం ప్రారంభమై, ఈ క్రమంలో ఏపి ఉద్యమం కేంద్రముగా ఉద్యమం నిలదొక్కుకొని ఎదిగిన మునుపటి సిపిఐ(ఎం-ఎల్)[పీపుల్స్‌వార్] ఒక విప్లవ రాజకీయ శక్తిగా దేశాన్ని ప్రభావితం చేసింది. మరోవైపు మునుపటి సిపిఐ(ఎం-ఎల్)[పియు] బీహార్‌లో ఒక గమనించదగిన శక్తిగా ఎదిగి వచ్చింది. అలాగే ఎంసిసి కూడా ఒక శక్తిగా ఎదిగింది. ఈ మూడుపార్టీలు సాయుధ పోరాటం కొనసాగించే పార్టీలుగా గడచిన రెండు దశాబ్దాలకుపైగా భారత దేశ విప్లవ చిత్రపటంపై నిలిచాయి. ఈ మూడు పార్టీల మధ్య ఐక్యతా చర్చలు విడివిడిగా జరిగాయి.కాని 1998లో మునుపటి పీపుల్స్‌వార్, పార్టీ యూనిటీలు రెండూ నేటి `పీపుల్స్‌వార్'గా ఐక్యమై తాత్కాలిక కేంద్ర కమిటీని ఏర్పరచుకొని 9వ కాంగ్రెస్‌కు సన్నాహాలు ప్రారంభించాయి. ఈ రెండు 8వ కాంగ్రెస్‌లో భాగంగా ఆనాటి సిపిఐ(ఎం-ఎల్)లో వుండి తిరిగి విప్లవోద్యమాన్ని నిలబెట్టిన క్రమంలో రెండు విడివిడి పార్టీలుగా అస్థిత్వంలోకి వచ్చినపిదప నేడు ఒకే పంథా ఒకే ఆచరణ గలిగిన దేశవ్యాపిత బలమైన ఐక్య పార్టీగా మన పార్టీ నేడు ముందుకు వచ్చింది.

8వ కాంగ్రెస్ నుండి 9వ కాంగ్రెస్ మధ్య మన పార్టీ వివిధ రాష్ట్రాలలో రాష్ట్ర కాన్ఫరెన్స్‌లు నిర్వహించింది. ఇంకా క్రింది కమిటీల కాన్ఫరెన్స్‌లుకూడ అనేకం జరిగాయి. అలాగె అఖిల భారత కాన్ఫరెన్స్‌లు జరిగాయి. కాని కాంగ్రెస్‌ను మాత్రం నిర్వహించలేకపోయింది. ఈ చరిత్ర అంతా 8-9వ కాంగ్రెస్‌ల మధ్య గడచిన చరిత్రకు వారసత్వంను కొనసాగిస్తూ , లక్ష్యసాధనలో ఉద్యమాన్ని ఉన్నత శిఖరాలవైపుగా నిలిపే కృషిలో భారత దేశంలో శత్రు నిర్బంధాన్ని 2 దశాబ్దాలుగా నిరంతరం ఎదుర్కొంటూ గెరిల్లా దళాలను ప్రజాగెరిల్లా సైన్యంగా పరివర్తన చెందించిన చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తోంది. ఇలా భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను పెంపొందించి గెరిల్లాజోన్స్‌లో ప్రజల రాజ్యాధికార అంగాలను ఏర్పరచి రాజ్యాధికార లక్ష్యంతో అన్ని కర్తవ్యాలను అనుసంధానిస్తూ వ్యూహాత్మక ప్రాంతాలలో విముక్తి ప్రాంతాల స్థాపన తక్షణ లక్ష్యంగానూ, కర్తవ్యంగానూ ఎంచుకొని కృషిని ద్విగుణీకృతం చేస్తూ దేశవ్యాపిత ప్రజాయుద్ధ నిర్వహణనూ, ప్రజాసైన్య నిర్మాణంను ప్రధాన లక్ష్యంగా చేసుకొని ఒక్కో అడుగు ఒక్కో గెంతుగా పెంపొందిన చారిత్రక నేపథ్యంలో మన 9వ కాంగ్రెస్ అందించిన కొత్త కర్తవ్యాలు, సంపద్వంతమైన భావాలు,అవగాహనలతో జయప్రదంగా ముగిసిన క్రమాన్ని ఒకసారి పర్యావలోకన చేసుకుందాం.

## జిల్లా రాష్ట్ర మహాసభలు జయప్రదంగా జరుపుకొని కాంగ్రెస్‌కు తరలి వచ్చిన ప్రతినిధులు

1998 ఆగస్టులో రెండు పార్టీల మౌలిక డాక్యుమెంట్లపై ఏకాభిప్రాయం సాధిచబడి విలీనం అయ్యాయి ఒకే కార్యాచరణ గలిగిన పార్టీగా మరింతగా మలుచుటకు సిసి (ప్రొవిజనల్) ఏర్పడింది. 1999 మధ్య భాగానికల్లా మౌలిక డాక్యుమెంట్లు, కార్యక్రమం నిబంధనావళి, వ్యూహం-ఎత్తుగడలు, గెరిల్లా జోన్ పరస్పెక్టివ్, రాజకీయ తీర్మానంలు నూతనంగా సిద్ధమై యావత్ పార్టీ సభ్యులకు అందజేయబడ్డాయి. వివిధ లోపాల వల్ల కొందరికి చేరడంలో జాప్యం జరిగినా అందిన వరకు ఒక క్యాంపెయిన్‌లాగా పార్టీ డాక్యుమెంట్‌లను అందించి వాటిపై క్రింది నుండి చర్చలను నిర్వహించిన పిదప గత సంవత్సరం చివరిభాగంలో జిలాపార్టీ కాన్ఫరెన్స్‌లు ప్రారంభమైనాయి. దేశవ్యాప్తంగా 27 డివిజన్‌లలో కాన్ఫరెన్స్‌లు జరిగాయి. ఏరియా కాన్ఫరెన్స్‌లు కొన్ని చోట్ల జరిగాయి. చాలా వరకు ఈ కాన్ఫరెన్స్‌లు శత్రు నిర్బంధము మధ్య, దాడుల మధ్యనే జయప్రదంగా ముగిశాయి. పడమటి కరీంనగర్ కాన్ఫరెన్స్....పైనే శత్రు గుళ్ల వర్షం కురింపించి ఐదుగురు కామ్రేడ్స్‌ను పొట్టన పెట్టుకున్నాడు.ఉత్తర, దక్షిణ తెలంగాణా

## దక్షిణాసియా ఒక 'జ్వాలాముఖి'!

[మన పార్టీ 9వ కాంగ్రెస్‌కు సిపిఎన్ (మావోయిస్టు) పంపిన సందేశం నుండి కొన్ని భాగాలు]

*నేపాల్ కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తరపున భారత కమ్యూనిస్టు పార్టీ(ఎం-ఎల్)[పీపుల్స్‌వార్]కు నా విప్లవాభివందనలు. ఇరుగు పొరుగు దేశాలకు చెందిన మన పార్టీలు రెండూ సౌహార్ధ పార్టీలు. భారత దేశంలోని ప్రతిఘటన నేపాల్‌ను ప్రత్యక్షంగానూ, గొప్పగానూ ప్రభావితం చేస్తుంది. భారత కమ్యూనిస్టు ఉద్యమం నేపాల్‌ని ప్రత్యక్షంగానూ, గొప్పగానూ ప్రభావితం చేస్తుంది. భారతకమ్యూనిస్టు ఉద్యమం రివిజంలో కూరుకుపోయినప్పుడు నేపాల్ కమ్యూనిస్టు పార్టీపై దాని ప్రభావం వుండేది. ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా బృహత్తర పోరాటం సాగడానికి కామ్రేడ్ సిఎం నేతృత్వంలోని నగ్జల్బరీ పోరాటం కారణమైనట్లే, నేపాల్‌లో జాపా ఉద్యమానికి కూడా అది కారణమైంది.*

*మనం ఒండొరులం నేర్చుకోవడమన్నది ఎపుడూ సాగే, సాగాల్సిన క్రమమే. మన రెండు పార్టీల నడుమ సంబంధాలకు సుదీర్ఘ చరిత్ర వుంది. మీ సుదీర్ఘ సాయుధ పోరాట అనుభవాల నుండి 1993 నుండి మేము నేర్చుకుంటున్నాం. మన సంబంధాలు సైద్ధాంతిక, రాజకీయ సమస్యలపై భావాల మార్పిడికే పరిమితమై లేవు. భారత దేశంలో నేపాలీయులు 60 లక్షల మంది వుండడం భవిష్యత్‌లో మరింత ఉన్నతస్థాయి ఐక్యతకు అవకాశాన్ని కలిగిస్తోంది.*

*భారత, ప్రపంచ విప్లవాల మధ్య అంతర్లీన సంబంధం వుంది. భాకపా(మా-లె) భారత విప్లవాన్ని సాగించడం ద్వారా ప్రపంచ విప్లవానికి ఎనలేని సేవచేస్తోంది.*

*దక్షిణాసియాలోని, అలాగే ప్రపంచంలోని ఇతర ప్రాంతాల మావోయిస్టు పార్టీలేకాక విప్లవ ప్రజానీకం కూడా భారత దేశపు మావోయిస్టులు ఐక్యం కావాలని కోరుకుంటున్నారు. రిమ్‌లోని ఇతర యూనిట్స్‌తోబాటు మా పార్టీ కూడా పిడబ్ల్యు, ఎంసిసిలను ఘర్షణలు సవరించుకోవాలని బహిరంగంగా కోరింది.*

*పీపుల్స్‌వార్, అతిపెద్ద పార్టీగా, మావోయిస్టులందర్నీ ఏక కేంద్రంగా ఐక్యంచేసే తన ప్రయత్నాలను ముమ్మరం చేస్తుందని ఆశిస్తున్నాం. మీ ప్రయత్నంలో ఎలాంటి తోడ్పాటునైనా అందించడానికి (కంట్రిబ్యూట్) మా పార్టీ సంసిద్ధమేనని కూడ మాట ఇస్తున్నాం. ఈ కాంగ్రెస్ ఈ సమస్యపై తీవ్రంగా ఆలోచిస్తుందని ఆశిస్తాం.*

*మీ కాంగ్రెస్‌కంటే కొంచెం ముందుగా జరిగిన మా2వ జాతీయ మహాసభలో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమాలు పెంపొందుతున్నాయి. కొత్త ఇంటర్నేషనల్ కోసం చొరవ చేయడానికి ఇది మంచి సమయం. మావోయిస్టులు ఈ అవకాశాన్ని జారవిడుచుకోరాదు.*

*ఈనాడు దక్షిణాసియా ఒక జ్వాలాముఖిలా వుంది. భారత్, నేపాల్‌లలో మావోయిస్టుల నేతృత్వంలో ప్రజాయుద్ధాలు సాగుతున్నాయి. జాతీయ విముక్తి ఉద్యమాలు కూడ బలంగా వున్నాయి. భారత విస్తరణవాద ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా ఐక్య (జాయింట్) పోరాటాల సుదీర్ఘ అనుభవం కూడా వుంది. ప్రపంచ శ్రామిక విప్లవానికి ఇవి బాగా ఉపయోగపడతాయి. ప్రపంచ శ్రామిక విప్లవాల నూతన పరంపర............ ఒక నూతన ఇంటర్నేషనల్ నేర్పర్చే ప్రయత్నాలు ముమ్మరం గావించడం అత్యవసర కర్తవ్యం.*

*మీ దేశంలోనూ, ప్రపంచ విప్లవం సాగించడానికి మావోయిస్టు పార్టీలను ఒక కేంద్రంగా ఐక్యం చేయడానికి, ప్రపంచ సోషలిస్టు విప్లవ పురోగమనంలో మీ పార్టీని ఒక బలమైన పార్టీగా చేయడానికి అవసరమైన సైద్ధాంతిక, రాజకీయ పంథాను ఏర్పర్చుకోవడంలో మీ కాంగ్రెస్ విజయవంతమవుతోందని ఆశిస్తున్నాం.* ❖

లలో, డికెలోనూ, ఏఓబిలోనూ,ఆంధ్రలోనూ, బీహార్‌లోనూ ప్రతిచోట శత్రు బలగాల పదఘట్టనల నడుమే నిరంతర పిజిఏ బలగాలు పహారకాయగా,ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించగా ఒక్కో కాన్ఫరెన్స్ జయప్రదంగా ముగిసింది. అవి గతాన్ని సమీక్షించి కొత్త కర్తవ్యాలు చేపట్టాయి.

క్రింది కాన్ఫరెన్స్‌లలో ఆయా నిర్మాణ సమీక్షలు (జిల్లా) పిఓఆర్‌లు (రాష్ట్ర) చర్చించడమే కాకుండా మౌలిక డాక్యుమెంట్లు క్షుణ్ణంగా చర్చించారు. పార్టీలో వివిధ స్థాయిల్లో గల నాయకత్వ కామ్రేడ్స్ యొక్క రాజకీయ చైతన్యం, అనుభవం పెరగడం మూలంగాడాక్యుమెంట్లలోని సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, మిలిటరీ అంశాలు అనేకం పలుకోణాల్లో చర్చించబడి సవరణలుగా కాంగ్రెస్‌లో చర్చకోసం సిఫారసు చేయబడినాయి. పది రాష్ట్ర కాన్ఫరెన్స్‌లలో అనేక విషయాలు చర్చకు వచ్చాయి. వీటన్నింటిని కాంగ్రెస్ ప్రతినిధులు కూలంకషంగా కాంగ్రెస్‌లోచర్చించి డాక్యుమెంట్లన్నింటిని ఫైనల్ చేశారు.

కేంద్ర కమిటీ కింది నుండి పంపబడిన సవరణలను ఫిబ్రవరి మాసంలో సమావేశమై లోతుగా చర్చించి చాలా వాటికి తుదిరూపం యిచ్చింది. ముఖ్యంగా కేంద్ర పిఓఆర్ చాలా రాష్ట్రాలకు అందినపుడు ఆయా కాన్ఫరెన్స్‌లు లోతుగానే చర్చించాయి.

# అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సైద్ధాంతిక ఐక్యతను బలోపేతం చేయండి!

*భారత కమ్యూనిస్టు పార్టీ(మా-లె)[పీపుల్స్‌వార్] 9వ కాంగ్రెస్‌కు టికెపి/ఎంఎల్ సౌహార్ధ సందేశంలోని భాగాలు*

కామ్రేడ్స్!

మీ పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీ (మా-లె)[పీపుల్స్‌వార్] 9వ కాంగ్రెస్ డెలిగేట్లను, సిపిఎన్ (మావోయిస్టు) సౌహార్ధ పార్టీ ప్రతినిధినిటికెపి/ఎంఎల్ కేంద్రకమిటీ తరపున మేం కమ్యూనిస్టు ఉత్సాహంతో అభినందిస్తున్నాం. ప్రస్తుత మీ కాంగ్రెస్‌కు గొప్ప చారిత్రక ప్రాముఖ్యత వుంది.

స్థానిక, రియాక్షనరీ ఫాసిస్టు పాలన, అలాగే పార్లమెంటరీ సంస్కరణవాదం రెండింటికీ వ్యతిరేకంగా నిలిచినది. 1967మే, నక్సల్బరీ సాయుధ రైతాంగ తిరుగుబాటు దాని చారిత్రక వారసత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్నది మీ కాంగ్రెస్. ఈ పోరాట అనుభవాల్ని విమర్శనాపూర్వకంగాను, శాస్త్రీయ దృక్పథంతోను చూసి దాని లోపాలను కూడ చూడగల్గాలి.

సామ్రాజ్యవాద, బూర్జువాజీ, రివిజనిజం, మార్క్సిజం-లెనినిజం-మావోయిజంల నుండి వైదొలగిన రంగు మార్చిడి గాళ్లందరూ కలిసి సోషలిజం గతించిందని గొంతు కలిపి గగ్గోలు పెడుతున్న కాలంలో మీ కాంగ్రెస్ జరుగుతోంది. రియాక్షనరీ భారతపాలకవర్గాలు తీవ్రనిర్బంధం, చుట్టుముట్టే దాడుల మధ్యనే అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ముఖ్యమైన మెంబర్, భారత కార్మికవర్గ అగ్రగామి అయిన భారత కమ్యూనిస్టు పార్టీ (మా-లె)[పీపుల్స్‌వార్] తన కాంగ్రెస్‌ను విజయవంతంగా జరుపుకుంటుందని దృఢంగా విశ్వసిస్తున్నాం.

ఈ చారిత్రక దినాన కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిలతో ప్రపంచ కమ్యూనిజంలో అమరులైన వారందరి పేర్లనూ తలచుకొందాం. వారందించిన అరుణపతాకను విప్లవ తుది విజయం వరకు తీసుకుపోతామని శపథం బూనుదాం.

మా-లె-మా పంథాల వ్యతిరేకులందరితోనూ, వారి వక్రీకరణలతోనూ పోరాడుదాం; ప్రపంచీకరణ ఫలితంగా సామ్రాజ్యవాదం మారిపోయిందనీ, కార్మికవర్గం ఇంకెంతమాత్రం విప్లవానికి సారథ్యం వహించలేదనేటటువంటి పెటీబూర్జువా అవకాశవాదులు బూర్జువా మితవాద సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశారు.

ఓటమి తర్వాత ఊగిసలాటదారులు మొదట మా-లె-మాపై దాడిచేసి కార్మికవర్గాన్ని సైద్ధాంతికంగా నిరాయుధం చేస్తారు. ఇది మార్క్సిస్టు-లెనినిస్టు-మావోయిస్టులమైన మనకు తెలుసు. మార్క్సిజం ముసుగులో ఎంఎల్ఎం వ్యతిరేక సిద్ధాంతాలన్నింటితో పోరాడ్డంలో వర్గ చైతన్యం కలిగిన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలన్నింటికీ తగినన్ని అనుభవాలున్నాయి. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం వీటి నుండి విలువైన వాటిని తీసుకొని మహత్తర పంథాలో ముందుకుసాగాలి. భావి ప్రపంచం అంతర్జాతీయ కార్మికవర్గానికి, అణచబడ్డ ప్రజానీకానికి చెందినదే.

సోషలిజం నశించలేదు. గుత్త(మోనోపలీ) బూర్జువాజి దాడులకు వ్యతిరేకంగా మా-లె-మా సిద్ధాంతం కాలం చెల్లిపోయినది కాదు. తద్భిన్నంగా సామ్రాజ్యవాద ప్రపంచ పరిణామాలు మాలెమా సిద్ధాంతాన్ని ఒక శాస్త్రంగా ధృవీకరిస్తున్నాయి. సోషలిస్టు రాజ్యాలు ఒక్కొక్కటిగా కూలిపోవడం అలాగే సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ శ్రామికవర్గం, ప్రపంచ ప్రజానీకం పొందిన ఓటములు తాత్కాలిక ఓటములే. దోపిడీకి గురవుతున్న అణచబడ్డ కోట్లాది ప్రజలు కొద్దిగా వెనకాముందుగా తమ బానిస సంకెళ్లను ఛేదించుకొంటారు. దోపిడీ వర్గాలను చరిత్ర పెంటకుప్పపైకి విసిరికొడతారు.

అంతర్జాతీయ కార్మికవర్గ తాత్కాలిక ఓటమి తీవ్ర సైద్ధాంతిక సంక్షోభాన్ని సృష్టించినది వాస్తవమైనప్పటికీ, మాలెమా పార్టీలు తమ సైద్ధాంతిక, ఆర్గనైజేషనల్ సమైక్యతను కొనసాగించి, బలోపేతం చేసుకునేందుకు తీవ్రంగా కృషిచేస్తున్నాయి.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఐక్యత ఆయా దేశాల్లో వర్గ పోరాటాన్ని ముందుకు తీసుకుపోవడంపైన ఆ పోరాటం ఆధారంగా సాలిడారిటీని తీవ్రపరచడంపైన ఆధారపడి వుంది. ఈ దృక్పథంతోనే జాతీయంగానూ, అంతర్జాతీయంగాను మాలెమా వ్యతిరేక ధోరణులపై సాగించే పోరాటాన్ని మరింత ముందుకు కొనిపోవడం, బలోపేతంగావించడం జరుగుతోంది.

ప్రపంచ మహోన్నత పర్వతాలపై ఎగిరే ఎర్రజండా ప్రపంచం యావత్తును చుట్టుముడుతోంది. బూర్జువాజీని భయపెడుతున్నది. ప్రపంచ మావోయిస్టు శక్తులు తమలో ఏర్పడిన సంఘీభావానికి ప్రాముఖ్యతనిస్తూ, అనుభవాలను ఇచ్చి పుచ్చుకుంటూ, తమ తమ దేశాల్లోని ప్రజాయుద్ధాన్ని ముందుకు కొనిపోతూ ఈ క్రమానికి స్పందించాలి.

మాలెమా శాస్త్రీయతను నొక్కిపడుతూ త్యాగాల ఒరవడిని కొనసాగించడం ద్వారానే ఈ చారిత్రక కర్తవ్యం పరిపూర్తవుతోంది. కష్టతరమైనదైనా ఈ బృహత్ కర్తవ్య సాధనలో ప్రపంచ మావోయిస్టు శక్తులు విజయవంతమవుతాయని ఆశిస్తున్నాం.

- ☆ **భారత కమ్యూనిస్టు పార్టీ (మా-లె)[పీపుల్స్‌వార్] 9వ కాంగ్రెస్‌కు జేజేలు**
- ☆ **కార్మికవర్గ అంతర్జాతీయత వర్ధిల్లాలి**
- ☆ **మా-లె-మా వర్ధిల్లాలి**

## పార్టీ కార్యదర్శి కామ్రేడ్ గణపతి ప్రారంభోపన్యాసం

*కామ్రేడ్ చారుమజుందార్ అమరులయిన తర్వాత పార్టీ ఎన్నో చీలికలకు గురయింది. మన పార్టీ ఆంధ్ర ప్రదేశ్ శాఖ 70వ దశకంలో అతివాద, మితవాద పెడధోరణులతో పోరాటం సాగిస్తూనే బలపడింది. సరయిన రాజకీయ-నిర్మాణ సమీక్షతో ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడమేకాక కమ్యూనిస్టు విప్లవకారుల ఐక్యతను సాధించడంలో కూడా విజయం సాధించింది.*

*మిగతా ఎం-ఎల్ పార్టీల్లాగా మనం కేవలం సిద్ధాంత చర్చలలోనే మునిగిపోకుండా వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేశాం. దీని మూలంగా శత్రువు సాగించిన అణచివేత క్యాంపెయిన్ ఓడించగలిగాం. అలాగే పార్టీలో తలెత్తిన అంతర్గత సంక్షోభాల నుండి కూడా బయటపడగలిగాం. 1970లో 8వ కాంగ్రెస్ రూపొందించిన కార్యక్రమం నిర్దేశించిన వెలుగులోనే మనం సాగుతున్నాం.*

*మారుతున్న పరిస్థితులకనుగుణ్యంగా మన ఎత్తుగడలను రూపొందించుకోవడంలో మనం విజయం సాధించాం. అలా కానిచో మనం ముందుకు సాగటమే అసంభవమయ్యేది. సరయిన రాజకీయ లక్ష్యాన్ని ఎంచుకోవడం ద్వారానే ఆంధ్రదేశంలోని ఒక చిన్న ప్రాంతం నుండి దేశం నలుమూలలకూ పార్టీని విస్తరింపజేయగలిగాం. మన మునుపటి పార్టీ యూనిటీ కూడా బీహార్, బెంగాల్, పంజాబు, ఢిల్లీలలో ఉద్యమాన్ని విస్తరింపజేసింది.*

*వ్యవసాయ విప్లవాన్ని పరిపూర్తి చేయాలన్నా, గెరిల్లా జోన్ల నిర్మాణం చేయాలన్నా ప్రజల విశ్వాసం పొందాల్సి వుంటుంది.*

*అంతర్జాతీయంగా మార్క్సిజం- లెనినిజం- మావోయిజం వెలుగులో పురోగమిస్తున్న ప్రజాయుద్ధంలో మన వంతు పాత్రను నిర్వహిస్తున్నాం. మన దేశంలో సాగుతున్న విప్లవం ప్రపంచ సోషలిస్టు విప్లవంలో ఒగ భాగమే.*

*పార్టీ ప్రజా సాయుధ శక్తులు, ఐక్యసంఘటనను పెంపొందించుకోవలసిన అవసరం మన ముందున్నది. పార్టీ యొక్క సైద్ధాంతిక స్థాయినీ, మేధో స్థాయినీ అభివృద్ధి పరచుకోవలసిన అవసరం వున్నది. ఈ అవసరాన్ని పూర్తి చేయడానికి తగిన శిక్షణ అందించవలసి వుంటుంది.*

*భారత దేశపు వైశాల్యం, భిన్నత్వాలను దృష్టిలో వుంచుకొని రాష్ట్ర లేదా రీజియన్ కమిటీలు పార్టీ లైన్‌ను సృజనాత్మకంగా అన్వయించుకోవాలి.*

*పిజిఏను బలోపేతం చేసుకుంటూ ప్రజాయుద్ధంలోకి ప్రజలను సంఘటితం చేయడం నేడు పార్టీ ముందున్న ప్రధాన కర్తవ్యం. పార్టీనీ, ఉద్యమాన్నీ బలోపేతం చేసుకోవటమన్నది దీని మీదనే ఆధారపడి వుంటుంది. ప్రజారాజ్యాధికారం స్థాపించబడిన ప్రాంతాలలో సహకార ప్రాతిపదికన కొత్త ఉత్పత్తి సంబంధాలను నెలకొల్పవలసి వుంటుంది. విప్లవాత్మక పద్ధతిలో ప్రజల జీవనంలోనూ, ఆలోచనలోనూ మార్పు తీసుకురావలసి వుంటుంది. ఉపరితలాన్ని విప్లవీకరించవలసిన అవసరం కూడా వుంది. ప్రజాసైన్యం, ప్రజారాజ్యాధికార అంగాల్ని కాపాడుకుంటుంది.*

*మన ఉద్యమం వివిధ ప్రాంతాలలో, వివిధ స్థాయిలలో అభివృద్ధి చెందింది. కానీ, మనం మన దృష్టినంతా వ్యూహాత్మక ప్రాంతాల మీద కేంద్రీకరించాల్సి వుంటుంది.*

*అంతర్జాతీయంగా చూస్తే పెట్టుబడి-శ్రమకు నడుమగల వైరుధ్యం తీవ్రతరమవుతున్నది. సామ్రాజ్యవాదులకు తమ దేశంలోనే ప్రజా ప్రతిఘటన ఎదురవుతున్నది. ప్రస్తుతం కేవలం ఐదు దేశాలలోనే ప్రజా ప్రతిఘటన నడుస్తున్నది. ఇవి ఏమంత గొప్పవి కావని కొట్టి పారేయవచ్చు. కానీ, ఈ ఉద్యమాలే అగ్రగామి దళాలుగా పనిచేస్తూ మిగతావాళ్లందరికీ వెలుగు స్థంభాలై త్రోవచూపుతాయి.*

*చైనా రివిజనిస్టు దేశంగా మారినతర్వాత ప్రపంచ విప్లవానికి భారతదేశ విప్లవ విజయం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. అందుకోసం మనమెంతో ధైర్యంగా ఈ కర్తవ్య పరిపూర్తికి సంసిద్ధం కావాల్సి వుంటుంది. మన ఉద్యమాన్ని అణగదొక్కడానికి సామ్రాజ్యవాదులు ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేస్తారు. అందుకని మనం మన పాలక వర్గాలేకాక సామ్రాజ్యవాదులు చేసే ప్రతీఘాతుక దాడులను ఎదుర్కోవడానికి సంసిద్ధంగా వుండాలి.*

*ఈ చారిత్రక కార్యభారాన్ని దృష్టిలో పెట్టుకొని 9వ కాంగ్రెస్ చేసే నిర్ణయాలను తీసుకోవలసి వుంటుంది. ఆ పరీక్షలో మనం నిగ్గు తేలగలమని భారత ప్రజ విశ్వసిస్తున్నది.* ❖

పలు సవరణలు ప్రతిపాదించబడి పార్టీలో ఒకే అవగాహన వచ్చేలా అవి సకారాత్మక పాత్రను వహించాయి.

### వ్యూహాత్మక ప్రాంతాల్లో, విముక్తి ప్రాంతాల ఏర్పాటు ప్రధాన కర్తవ్యం కావాలి – కాంగ్రెస్ పిలుపు

భారత విప్లవోద్యమ సాధారణ పంథా 1967 నుండి నేటికి ఒకే తీరుగా నిర్వచించబడినప్పటికీ విముక్తి ప్రాంతాల ఏర్పాటు, ప్రజాసైన్య నిర్మాణంలపై భారత విప్లవం అనుసరించాల్సిన క్రమం గురించి ఎంతో కొంత అస్పష్టత వుండింది. మన పార్టీ 1980ల నుండి గెరిల్లా జోన్ల నిర్మాణంకు ప్రాముఖ్యతనిచ్చి 1995 నుండి నిర్దిష్టంగా 'గెరిల్లాజోన్‌లు- మన అవగాహన' పేరిట ఒక ప్రత్యేక డాక్యుమెంట్‌ను రూపొందించుకొని పార్టీలో ఈ విషయంపై ఒక సాధారణ అవగాహనను పెంపొందించింది. అయితే డికె, ఎన్‌టిలు

# కమ్యూన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినం

ఈరోజు మహిళా కామ్రేడ్ల ఉత్సాహం సహజమే. చారిత్రక కాంగ్రెస్ కోసం నిర్వహించబడిన క్యాంపులో మార్చి 8 జరుపుకునే అవకాశం రావడంతో సమయం అంతగా లేకపోయినా మార్చి 8 కార్యక్రమం నిర్వహించబడింది. మరిచిపోలేని రీతిలో జయప్రదమైన ఈ కార్యక్రమంలో కమ్యూన్ సభ్యులేగాక పొరుగు గ్రామాలకు చెందిన గ్రామస్థులు, ముఖ్యంగా మహిళలు తరలివచ్చి దానిలో పాల్గొవడం విశేషం. కమ్యూన్ ప్రాంగణంలో మహిళా సమస్యలపై కేంద్రీకరించిన పోస్టర్లు వెలిశాయి. 'గెరిల్లా వాణి' ప్రత్యేక సంచికను తీసుకువచ్చారు.

అందరి దృష్టి కేంద్రీకరణ ప్రాంగణంపైనే వుండగా, మహిళా దళ కమాండర్ కామ్రేడ్ రాధ 'కెఎంఎస్ జండా–తెల్లని నక్షత్రం హత్తిన ఎర్రజండా' ను ఎగురవేసింది. భారత దేశంలో మార్చి 8 జరుగుతున్న చరిత్రను ఆమె తన సంక్షిప్త ఉపన్యాసంలో ఉటంకించింది. ముఖ్యంగా అర్ధభూస్వామ్య, అర్ధవలస సమాజంలో తమ అణచివేతకు గల పునాదిని మహిళలు అర్థం చేసుకోవలసిన ప్రాముఖ్యతను వక్కాణిస్తూ కూడ ప్రసంగించింది.

పితృస్వామిక ఆచారాలతో ఆదివాసీ మహిళలు కోల్పోతున్న స్వేచ్ఛా, స్వాతంత్రాలు, ఆకాంక్షలు, అభిలాషల గురించి, అణచివేత గురించి కామ్రేడ్ రీత (ప్లటూన్ సెక్షన్ కమాండర్) మాట్లాడింది. మారుమూల అటవీ ప్రాంతాల్లోని ఆదివాసీ మహిళలలో పనిచేయడానికీ, వారిని తమ హక్కులకై మేల్కొల్పడానికి తమ ఇళ్లు, ఉద్యోగాలు వదిలి వచ్చి పోరాటంలో అమరులైన మహిళా కామ్రేడ్స్ నిర్మల, కమల ల గురించి ఉద్వేగంగా మాట్లాడుతూ పిడికిళ్లు బిగించింది.



కమ్యూన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవపు దృశ్యం

'అధే ఆసమాన్ కే చమక్‌తే సితారే' (అర్ధాకాశపు ఉజ్వల తారలు) పేరుతో హిందీలో వెలువడిన దండకారణ్య మహిళా అమరవీరుల పుస్తకాన్ని కామ్రేడ్ విజయ(డివిసిఎం) ఆవిష్కరించింది. యవ్వన తొలిరోజుల్లోనే వీరోచితంగా విప్లవ పోరాటాల్లోకి అడుగిడి మహిళా విముక్తికై దారి సుగమం చేస్తూ సాగుతోన్న మహిళా పోరాటాన్ని మదింపు చేసింది.

నేపాల్ కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కు చెందిన కామ్రేడ్ గౌరవ్ మాట్లాడుతూ విప్లవ పోరాటంలో మహిళల భాగస్వామ్యాన్ని కొనియాడాడు. నేపాల్‌లో సాయుధ పోరాట ప్రారంభం గ్రామీణ మహిళలపై ఎలా బ్రహ్మాండమైన ప్రభావం కలిగించిందో, అలాగే అప్పటివరకు పట్టణ మహిళలకే పరిమితమై వున్న మహిళా ఉద్యమ విస్తరణ ఎలా జరిగిందో వివరించాడు.

టర్కిష్ కమ్యూనిస్టు పార్టీ/మార్క్సిస్టు-లెనినిస్టు తరపున కామ్రేడ్ ఓకాన్ ముందుగా మహిళా కామ్రేడ్స్ అందరికీ అరుణాభివందనాలు తెలుపుతూ, మనకు మార్క్స్, ఏంగెల్స్, లెనిన్, స్టాలిన్, మావోలేకాదు. క్లారాజెట్కిన్, రోజాలగ్జంబర్గ్, అలెగ్జాండ్రా కొల్లంత్రాయ్, చియాంగ్ చింగ్‌లు కూడా వున్నారన్నాడు. మా-లె-మా శాస్త్రంతోనే సకల రూపాల్లో సాగుతున్న దోపిడీ, వివక్షతలను విజయవంతంగా తిప్పికొట్టగలమన్నాడు. అలాగే, అక్కడ జమకూడిన మహిళలందరికీ అన్ని రంగాలలో తామే నాయకులు కాగలమని విశ్వసించండని ఎలుపునిచ్చాడు.

కామ్రేడ్ సుమిత్ (సిసిఎం) మాట్లాడుతూ మార్చ్ 8ని విప్లవకారులు, రివిజనిస్టులు, బూర్జువా సెక్షన్‌లు కూడా జరుపుకుంటున్నారు. అయితే వారి మధ్య తేడాలున్నాయంటూ వాటిని వివరించాడు. మహిళా భాగస్వామ్యంపెంచడం, మహిళలను పెద్ద సంఖ్యలో మన ప్రజాసైన్యం,పార్టీలోను రిక్రూట్ చేసుకోవడం, పార్టీలో గల పితృస్వామ్య భావజాలంపై పోరాడడం మన కర్తవ్యం కావాలని కోరాడు.

ఈ మొత్తం కార్యక్రమానికి కామ్రేడ్ మైనా (డివిసిఎం) అధ్యక్షత వహించింది. ఆమె అక్కడ హాజరయిన వారందరికీ విప్లవాభినందనలు తెలియజేస్తూ స్త్రీ, పురుషులిరువురూ భుజం, భుజం కలిపి, అడుగులో అడుగు వేస్తూ విప్లవస్ఫూర్తితో తెగించి పోరాడాలంటూ ముగించింది. సభ ప్రారంభంలోనూ, మధ్యమధ్యలో, చివర్లోనూ వివిధ భాషల్లో పాటలు తదితర సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా మహిళల జీవిత సమస్యలను, పోరాట అనుభవాలను తెలియజెప్పారు.

సాంస్కృతిక కార్యక్రమాలతో సభ జయప్రదంగా ముగిసింది. ❖

# కాంగ్రెస్ సన్నాహాల కాలంలో పిజిఎ చొరవతో జయప్రదంగా జరిగిన దాడులు!

పిజిఎ, శత్రువుపై ఎత్తుగడల ఎదురుదాడుల క్రమంలో, చొరవచేసి అనేక ఘటనలు విజయవంతంగావించింది. ఒకవైపు కాన్ఫరెన్స్‌లు అలాగే కాంగ్రెస్ సన్నాహాలు ముగింపుకు వస్తుండగా, మరోవైపు పిజిఎ ఎత్తుగడల ఎదురుదాడులను ప్రారంభించింది. కాంగ్రెస్ సమయంలో యాక్షన్‌లు అనేకం జరిగాయి. భారత దేశంలో విప్లవయుద్ధాన్ని మరింతగా అభివృద్ధిపరచే ఉద్దేశ్యంతో పిజిఎ ఈ సంవత్సరం తొలి మూడు మాసాల సమయంలో రెయిడ్‌లు, ఆంబుష్‌లు, స్పారో యాక్షన్‌ల పరంపర సాగించింది.

**రెయిడ్స్**

☞ ఎపి రాష్ట్ర కమిటీ గైడెన్స్‌లో పిజిఎ, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరు నందలి పీలేరు మండలానికి చెందిన పోలీసు క్యాంపుపై రెయిడ్-కమ్-ఆంబుష్ జరిపింది. ఒక భూస్వామి ఇంటిలో నెలకొల్పిన ఈ పోలీస్‌క్యాంపులో 15 నుండి 20 మందిదాకా పోలీసులున్నారు. పిజిఎ డిటాచ్‌మెంట్ ఒకటి క్యాంపుపై మెరుపుదాడిచేయగా, మరో డిటాచ్‌మెంట్ క్యాంపు పోలీసులకు మద్దతుగా రావచ్చునుకున్న అదనపు బలగాల (రీన్‌ఫోర్స్‌మెంట్స్) కోసం ఆంబుష్ కూచుంది. మార్చి 6న క్యాంపు ముట్టడించబడి అక్కడున్న పోలీసులంతా పిజిఎకు లొంగిపోయారు. ఎస్‌ఎల్‌ఆర్‌లు అనేకం స్వాధీనమై, భూస్వామి ఇల్లు పేల్చివేయబడింది. తర్వాత ఒక గంటకు క్యాంపుకు అదనపు బలగాలు వస్తుండటంతో మైన్‌లను ప్రేల్చి ఆంబుష్ చేయడం జరిగింది. పోలీసులు తృటిలో తప్పించుకున్నప్పటికీ వారిలో అనేకమంది గాయపడ్డారు.

☞ మార్చి 12న ఏఓబి ఎస్‌జడ్‌సి కింద గల పిజిఎ యూనిట్ ఒరిస్సానందలి గజపతి జిల్లా హంపదొర పోలీసు క్యాంపుపై రెయిడ్ చేసింది. ఇద్దరు పోలీసులు హతులుకాగా మిగిలినవారు లొంగిపోయారు. ఈ యాక్షన్‌లో 8 రైఫిల్స్, ఒక సబ్ మెషిన్ గన్, ఒక రివాల్వర్, 900 రౌండ్ల మందుగుండు స్వాధీనమైంది.

☞ మార్చి 20 రాత్రి, ఎపిఎస్‌సి కిందగల పిజిఎ బలగాలు కర్నూలు జిల్లా సున్నిపెంటలోని సిఐ కేంద్రంగా నెలకొల్పబడిన పోలీస్ స్టేషన్‌పైన, శ్రీశైల పుణ్యక్షేత్రం నుండి 6కి.మీ. దూరంలో వుండే పోలీస్ ఔట్‌పోస్ట్‌పైన కూడ ఏకకాలంలో దాడి చేశాయి. సున్నిపెంట ఘటనలో పోలీసులు లొంగిపోగా, రైఫిల్స్ స్వాధీనమయ్యాయి. పోలీస్ స్టేషన్ సిఐ జీపు ప్రేల్చివేయబడగా, శ్రీశైలం రెయిడ్‌లో ఒక పోలీస్ గాయపడి మిగిలినవారు లొంగిపోయారు. రైఫిల్స్- 5, ఒక రివాల్వర్, అనేక 410 మస్కట్‌లు, హై ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ సెట్‌లు రెండు స్వాధీనమయ్యాయి.

**ఆంబుష్‌లు**

☞ ఏఓబి ఎస్‌జడ్‌సి పరిధిలో వచ్చే ప్రాంతంలోని ఘటన ఇది. జనవరి 27న విజయనగరం జిల్లా గుమ్మల లక్ష్మీపురంకు చెందిన ఒక పోలీస్ పార్టీ గాలింపు చర్యలపై పోతుండగా పిజిఎ ఆంబుష్ చేసింది. ఒక హెడ్‌కానిస్టేబుల్, మరో పోలీస్ చావగా, మరో నలుగురు గాయపడ్డారు. పోలీస్ వాహనం దెబ్బతింది.

☞ జనవరి చివర్లో దండకారణ్యంకు చెందిన మాడ్ డివిజన్‌లో పోలీస్ పార్టీపై అపార్చునిటీ ఆంబుష్ జరిగింది. ఒక పోలీస్ చచ్చాడు. ముగ్గురు గాయపడ్డారు.

☞ ఫిబ్రవరిలో విశాఖ పట్నం చింతపల్లి దగ్గర మైన్‌ప్రేల్చి ఒక పోలీస్ వాహనంపై పిజిఎ గెరిల్లాలు దాడి చేశారు. అనేక మంది పోలీసులు గాయపడ్డారు.

**స్పారో యాక్షన్‌లు**

☞ ఈ సంవత్సరం తొలి మూడు మాసాల్లోనే దండకారణ్యంలోని ఉత్తర, పశ్చిమ, దక్షిణ బస్తర్ డివిజన్లలో వరుసగా జరిగిన యాక్షన్‌లలో పోలీస్ ఇన్‌ఫార్మర్లు 9 మంది ఖతమయ్యారు. ఈ పోలీస్ ఇన్‌ఫార్మర్లు, పార్టీ నాయకులను హతమార్చాలనే పథకంలో మారుమూల ప్రాంతాలలోకి చొచ్చుకువచ్చారు.

☞ జనవరిలో, ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్ జిల్లా పదిరి గ్రామంలోని క్రూరుడైన హోమ్‌గార్డ్ ఒకడిని ఖతం చేశారు. వాడు పూర్తికాలం (ఫుల్‌టైమ్) ఇన్‌ఫార్మర్, గెరిల్లాలకు వ్యతిరేకంగా పోలీస్ బ్యాచ్‌లు పెక్కింటికి నాయకత్వం వహించాడు.

☞ ఫిబ్రవరిలో (ఏపి) జరిగిన ఒక స్పారో యాక్షన్ (సింగిల్ టార్గెట్)లో మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి ఏరియా సబ్ ఇన్‌స్పెక్టర్ హనుమంతరెడ్డి ఖతమయ్యాడు.

☞ నల్గొండ జిల్లా (ఎపి)లో హెడ్‌కానిస్టేబుల్‌పై దాడిచేసి చంపడం జరిగింది.

☞ మార్చి చివర్లో నల్గొండ జిల్లా (ఏపి) నారాయణపురం మండల కేంద్రంలో ఒక కానిస్టేబుల్ ఖతమయ్యాడు.

☞ కరీంనగర్ జిల్లా (ఎన్‌టి) కమలాపూర్‌లో ఒక కానిస్టేబుల్ చంపబడ్డాడు. కమలాపూర్ ఆ ప్రాంతపు పోలీస్ ప్రధాన కేంద్రం (హెడ్‌క్వార్టర్). ఇక్కడ సిఆర్‌పి క్యాంపు, ప్రత్యేక పోలీసు బలగాలు వుంటాయి. వీరికి ప్రజలను భీతావహులను చేసే చరిత్ర వుంది. అయినప్పటికీ స్థానిక మిలీషియా తోడ్పాటుతో పిజిఎ గెరిల్లాలు వాడిని దెబ్బ తీయగల్గాయి.

☞ నిజామాబాద్ జిల్లా (ఎన్‌టి) గంగారంలో తెలుగుదేశంపార్టీ నాయకున్ని దాడిచేసి చంపారు.

☞ ఈ మధ్య కాలంలో ఎపి, ఎమ్ఆర్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకున్న ఆరుగురు ఇన్‌ఫార్మర్లను డికెలోని పిజిఎ బలగాలు, ముఖ్యంగా బేస్‌ఫోర్స్ బలగాలు చొరవచేసి ఖతం చేశాయి.

**ఇతర ఘటనలు**

☞ ఫిబ్రవరి నెలలో కమ్యూనికేషన్ సిస్టంలను స్వాధీనపరచుకునే క్యాంపెయిన్ స్పెషల్‌జోన్లలో సాగింది.

☞ ఎపిఎస్‌సి గైడెన్స్‌లో నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ వద్ద నిర్మాణ క్యాంపు నుండి నాలుగు వాకీటాకీ సెట్లు, రెండు వైర్‌లెస్ సెట్లు, బేస్ సెట్ ఒకటి స్వాధీనపరచుకున్నారు.

☞ నల్గొండ జిల్లా నందలి రెండు రైల్వేస్టేషన్‌ల నుండి ఏకకాలంలో జరిపిన యాక్షన్‌లలో వాకీటాకీ సెట్లు స్వాధీనపరచుకున్నారు.

☞ ఏపి ఎస్‌సి కింద నంద్యాల-గుంటూరు లైన్‌పై గల రైల్వేస్టేషన్ దగ్గర ఒక ట్రెయిన్ నుండి రెండు వాకీ-టాకీలు స్వాధీనపరచుకున్నారు.

☞ ఏఓబి ఎస్‌జడ్‌సి క్రిందగల పిజిఎ బలగాలు విజయనగరం దగ్గర్లో ఒక ట్రెయిన్ నుండి వాకీటాకీ సెట్‌ను స్వాధీనపరచుకున్నారు. ❖

గెరిల్లాజోన్ ప్రాథమిక దశలోకి అడుగిడినాయని ఇక ఉన్నత స్థాయి గెరిల్లాజోన్‌ను సాధించే దిశగా వాటి తక్షణ కర్తవ్యం వుండాలని, 1995లో జరిగిన మునుపటి పీపుల్స్‌వార్ అఖిల భారత కాన్ఫరెన్స్, నిర్ణయించింది. ఈ కర్తవ్య సాధనకు అమలు జరపాల్సిన నిర్మాణ, మిలిటరీ రూపాలను, ఎత్తుగడలను కూడా స్థూలంగా పేర్కొన్నది. అలాగే ఆయా కాలాలలో ఏ ఏ షరతులు పూరించాలో కూడా నిర్ణయించింది.

గడచిన ఐదేళ్ల కాలంలో కొన్ని కొత్త అనుభవాలను సంపాదించిన నేపథ్యంలో ఇపుడు చేపట్టాల్సిన తక్షణ కర్తవ్యాలు, లక్ష్యాలను స్పష్టమైన అవగాహనతో ఈ కాంగ్రెస్ రూపొందించింది. వ్యూహాత్మక ప్రాంతాలలో, ముఖ్యంగా ఇప్పటికే ప్రజా పునాది తగి నంతప్రజాపునాది వుండి ,టెర్రైన్ అనుకూలంగా వున్న దండకారణ్యాంను తక్షణ లక్ష్యంతో విముక్తి ప్రాంతంగా రూపుదిద్దాలని కాంగ్రెస్ యావత్‌పార్టీకి పిలుపునిచ్చింది. అలాగే ఆంధ్ర - ఒరిస్సా సరిహద్దు ప్రాంతములో విముక్తి ప్రాంతం ఏర్పరచే లక్ష్యంతో కృషి చేయాలని, ఉత్తర తెలంగాణాలో వ్యూహాత్మకంగా అనుకూలంగా వుండే ప్రాంతాలలో గెరిల్లా యుద్ధం తీవ్రం చేస్తూనే విముక్తి ప్రాంతాల ఏర్పాటు లక్ష్యంతో అక్కడి పార్టీ తన పథకాలను రూపొందించాలని కేంద్ర రాజకీయ నిర్మాణ సమీక్షలో ప్రధాన కర్తవ్యంగా పేర్కొన్నాం.

బీహార్‌లోని కోయిల్-కైమూర్ ప్రాంతాలేకాకుండా దేశవ్యాప్తంగా ఇప్పటికే పనిచేస్తున్న పరస్పెక్టివ్ ప్రాంతాలన్నింటికి విముక్తిప్రాంత నిర్మాణం ఒక సాధారణ లక్ష్యంగా వుండాలని కాంగ్రెస్ నిర్ధారించింది. ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేస్తూ విముక్తి ప్రాంతాలను ఏర్పరచడం, ప్రజాసైన్యంను బలంగా రూపుదిద్దడం సాధారణ కర్తవ్యాలుగా వుంటాయని, అన్ని కార్యక్రమాలు ఈ లక్ష్యాన్ని బలోపేతం చేసేలా రూపుదిద్దబడాలని కాంగ్రెస్ నొక్కి చెప్పింది.

కొన్ని నిర్ణయాలు చేయడంలో సంబంధిత కమిటీలు, కేంద్రకమిటీ ఆలస్యంగా ప్రతిస్పందించడం లేదా అనుభవరాహిత్యం వల్ల స్పష్టతకు రాకపోవడమో గతంలో జరిగిందని కాంగ్రెస్ సమీక్షించింది. ముఖ్యంగా 1995 నాటికే ప్రజా గెరిల్లాసైన్య నిర్మాణంపైన స్పష్టతకు రావలసి వుండడమే కాకుండా పైనుండి కిందికి సైనిక కమాండ్‌లను ఏర్పరచి వుండాలని కూడా కాంగ్రెస్ స్పష్టం చేసింది. అలాగే సైనికపరంగా ప్లటూన్‌ను సాధారణ రూపంగా చేసే లక్ష్యం కలిగివున్నా అందుకు ఎంచుకున్న పద్ధతిలో వెంటనే నిర్మాణ, మిలిటరీ కర్తవ్యాలను వేరు పరచకపోవడం ప్రధాన పొరపాటని పేర్కొన్నది. ఇక 1995 నాటికే దక్షిణ తెలంగాణానుకూడా గెరిల్లాజోన్ ప్రాథమికస్థాయికి చేరిన ఉద్యమంగా విశ్లేషించి అక్కడ చేపట్టాల్సిన తదుపరి కర్తవ్యాలను పొందుపరచడంలో వెనుకబడిపోయాం అని అభిప్రాయపడ్డది.

## వలు సైద్ధాంతిక సమస్యలపైన పార్టీకి స్పష్టత కల్పించిన కాంగ్రెస్

***మావోయిజం :*** ఇప్పటి వరకు మనం మా-లె-మావో ఆలోచనా విధానంగానేపేర్కొంటు వస్తున్నారి. ఇక మీదట మార్క్సిజం-లెనినిజం-మావోయిజంగా పిలవాలని కాంగ్రెస్ తీర్మానించింది. మావోయిజం, లెనినిజాన్ని మరింత సంపద్వంతం చేసిన ఉన్నత దశని కాంగ్రెస్ విశ్లేషించింది. అయితే మావో ఆలోచనా విధానం అనడానికి - మావోయిజం అనడానికి మధ్య కొందరు (కొన్ని పార్టీలు) భావిస్తున్నట్లు ఒక గెంతుగాని, గుణాత్మక తేడాకాని మధ్య ఏమి లేదని మన పార్టీ కాంగ్రెస్ అభిప్రాయపడింది.

***ప్రధాన వైరుధ్యం :*** ప్రపంచవైరుధ్యాలను విశ్లేషించినప్పుడు మూడు వైరుధ్యాలను పేర్కొన్నాం. అవి సామ్రాజ్యవాదంమరియు పీడిత ప్రజలు,పీడిత జాతులు 2. పెట్టుబడి X శ్రమ 3. సామ్రాజ్యవాదులు మధ్య అంతర్గత వైరుధ్యం. కానీ, ఇందులో ఏది ప్రధాన వైరుధ్యమో గతంలో స్పష్టత ఏర్పరచలేదు. అంతేకాదు, ప్రస్తుతం అలా పేర్కొనడం అవసరం లేదని కూడా గతంలో మనపార్టీ భావించింది. కానీ, 9వ కాంగ్రెస్ ఈ విషయంపై చర్చించి ప్రధాన వైరుధ్యం వుండాలని సామ్రాజ్యవాదులకు Xపీడితజాతులకు ,పీడిత ప్రజలకు మధ్యన గల వైరుధ్యం ప్రధాన వైరుధ్యమని నిర్ధారించింది.

***మూడవ మౌలిక వైరుధ్యం గురించి :*** ఇప్పటి వరకు మన దేశంలో రెండు మౌలిక వైరుధ్యాలున్నాయని, వాటి పరిష్కారం ద్వారానే మిగతా వైరుధ్యాలు ప్రభావితం అయి పరిష్కరించ బడతాయని విశ్లేషించాము. అవి : భూస్వామ్య విధానం X విశాల భారత ప్రజలకు, సామ్రాజ్యవాదం X భారత ప్రజలకుగా పేర్కొన్నాం. ఈ రెండింటిలో భూస్వామ్యానికి విశాల భారత ప్రజలకు మధ్య గల వైరుధ్యం ప్రధాన వైరుధ్యం అని చెప్పాం. అయితే మనం టార్గెట్‌గా ఎంచుకొని కూలదోయాలని నిర్ణయించుకున్న లక్ష్యాలలో భూస్వామ్య విధానం, సామ్రాజ్యవాదం తోపాటు దళారీ నిరంకుశ పెట్టుబడీదారీ విధానం కూడా వుంది. అందువల్ల పరిష్కరించాల్సిన మౌలిక వైరుధ్యంగా దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ విధానం X భారత ప్రజలు కూడా వుండాలని కాంగ్రెస్ నిర్ణయించింది.

***రెండు పంథాల మధ్య పోరాటం :*** మన పార్టీ చరిత్ర క్రమంలో పలుమార్లు రెండు పంథాల మధ్య పోరాటం నిర్వహిచబడుతూ అతివాదులను మితవాదులను ఎపుడూ ఎదుర్కొంటూ,మన తప్పులను సరిదిద్దుకుంటూ వస్తున్నాం. 1974లో పార్టీలో ఆనాడు గల అతివాద ఒంటెత్తు ధోరణితో ప్రారంభించి బయటి నుండి పార్టీ పంథాపైన జరిగిన దాడిని ఓడిస్తూ పలుమార్లు పార్టీలోనూ, బయట ఎదురైన అతి, మితవాదాలను ఎండగడుతూ సరైన పంథా కోసమే నిలబడుతూ వచ్చాం. ఈ పోరాటంలో

నిరంతరం లభించిన అనుభవాలు, మన విప్లవ కార్యాచరణ కలిసి పెరిగిన మన అవగాహన,బలపడిన పంథాలను ఎప్పటికప్పుడు మెరుగుదిద్దుతూ వస్తున్నాయి. ఆ రీతిలోనే ఈసారి కూడా అతివాద ముసుగులో ముందుకు వచ్చిన ఒక ధోరణిపై కాంగ్రెస్‌లో సుదీర్ఘ చర్చ జరిగి పార్టీ పంథా పరిరక్షించబడి. సంపద్వంతం అయింది.

***అన్యవర్గ ధోరణులపై పోరాటం :*** గత 2,3 ఏళ్లుగా ఆయా రాష్ట్రాలలో పొడసూపిన అన్యవర్గ ధోరణులకు వ్యతిరేకంగా పార్టీని, ప్రజా గెరిల్లా సైన్యంను, ప్రజాసంఘాలను, ప్రజలను చైతన్యపరచి, నిజమైన కార్మికవర్గపార్టీగా రాజ్యాధికార స్వాధీన లక్ష్యంతోనే అన్ని పోరాటాలు, నిర్మాణ రూపాలు జోడింపబడాలనే స్పష్టతకు మరింతగా వస్తున్న క్రమం కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మొత్తం పార్టీలో వివిధ రూపాలలో వివిధ స్థాయిల్లో పొడసూపిన అన్యవర్గ ధోరణులపై పోరాటంమరింత అవసరం అని కాంగ్రెస్ కూడా పిలుపునిచ్చింది. స్వీయాత్మకవాదం, స్పాంటేనిటీ ఈ రెండింటి ఫలితంగా జనించిన ఆర్థికవాదం, ఈ మూడు ప్రధానంగా ముందుకు వచ్చిన అన్యవర్గ ధోరణులనీ వీటితో పాటుగా ఒంటెత్తుపోకడ, ఉదారవాదం, పెత్తందారీతనం, పితృస్వామ్యం కూడా వివిధ పాళ్లలో పార్టీలో తలెత్తినాయని కాంగ్రెస్ సమీక్షించింది. ఈ ధోరణులపై సైద్ధాంతికంగా పోరాడాలని అన్ని స్థాయిల్లో పార్టీలో విద్య గరపడం అవసరం అని అందుకు వెంటనే పూనుకోవాలని కాంగ్రెస్ తీర్మానించింది. అన్యవర్గ ధోరణులను, బలహీనతలను తొలగించి పార్టీని క్షాళనం చేయడం ద్వారానే ఇపుడెంచుకున్న ప్రధాన కర్తవ్యంపైన మొత్తం పార్టీని కేంద్రీకరించి నడిపించగలమని కాంగ్రెస్ తీర్మానించింది.

***చొరవ కోల్పోకుండా వుండడం; శత్రు దాడిని ఓడించడం గురించి:*** ఉద్యమ పెరుగుదలలో ఒకసారి శత్రువు మరోసారి మనం పైచేయిగా వుంటూ ఇప్పటి వరకు నిరంతర అభివృద్ధి క్రమంలో, అనేక మలుపులతో, గెంతులతో పెంపొందిన చరిత్రను మన పార్టీ కలిగి వున్నది. ఇపుడు దేశవ్యాప్తంగా కొన్ని ప్రాంతాలలో మనం పై చేయి సాధించగా మరికొన్ని ప్రాంతాలలో గత 2 ఏళ్లుగా క్రమంగా శత్రువు చొరవ సంపాదించాడు. ముఖ్యంగా కేంద్రంలో బిజెపి నాయకత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిమ్మట జాయింట్ ఆపరేషనల్ కమాండ్ (జెఒసి) నాయకత్వంలో ఉద్యమ ప్రాంతాలపై ముప్పేట దాడిని దేశవ్యాపిత మొదటి అఫెన్సివ్ క్యాంపెయిన్‌నూ కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఉమ్మడిగా చేపట్టాయి. ఈ పథకం వెనక ప్రపంచబ్యాంకు, సామ్రాజ్యవాదం దన్నుగా వున్నాయి.

ఈ దాడిని ఎదుర్కోవడంలో మనం అవలంభించిన ఎత్తుగడలు, ప్రతిఘటనలలో అనేక లోపాలున్నాయి. అందువల్ల వీటి నుండి బయటపడి పార్టీని, ప్రజా గెరిల్లా సైన్యాన్ని, ప్రజలను మన ఎత్తుగడల ఎదురుదాడిలో పెద్ద ఎత్తున సమీకరించి శత్రువు చొరవను దెబ్బతీసి, మనం చొరవ కలిగివున్న ప్రాంతాలలో మన చొరవను నిలబెట్టుకుంటూ మరిన్ని దాడులను సాగించి శత్రువును దెబ్బ తీయాలని, పిజిఏను బలోపేతం చేసి ప్రజా విముక్తి సైన్యంగా మార్చాలని కాంగ్రెస్ తీర్మానించింది.

ఇందుకుగాను ప్రజలను సాయుధం చేయడం ప్రజా మిలీషియాను నిర్మించడం, ఏకఖండ ప్రాంతాలలో ప్రజా రాజ్యాధికార అంగాలను బలోపేతం చేయడం ప్లటూన్‌లను సాదారణ రూపం గావించుటకు రిక్రూట్‌మెంట్‌ను ఇతోధికంగా పెంచడం అన్నవి నిర్మాణ కర్తవ్యాలుగా 9వ కాంగ్రెస్ మన ముందుంచింది.

వీటితోపాటు చేబట్టాల్సిన మరికొన్ని సైద్ధాంతిక, రాజకీయ కర్తవ్యాలను కూడా తీర్మానించింది. ముఖ్యమైన రాజకీయ అంశాలపై 19 రోజులపాటు చర్చ జరిగి, కొన్ని అంశాలపై ఏకాభిప్రాయానికి హాల్ రాలేనపుడు ఓటింగ్ జరిపి పార్టీ రాజకీయ పంథాను రూపొందించడంలో కాంగ్రెస్ చొరవ చేసి తగిన నిర్ణయాలు చేసింది.

కాంగ్రెస్ నిర్వహణ కోసం ఐదుగురితో ఎంపిక అయిన అధ్యక్షవర్గం, స్టీరింగ్ కమిటీగా వ్యవహరించిన అప్పటి కేంద్ర కమిటీ (ప్రొ) ప్రతినిధులు కాంగ్రెస్ నిర్వహణలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించారు. 30 యేళ్ల తర్వాత జరిగిన ఈ కాంగ్రెస్ భావి భారత విప్లవోద్యమ చరిత్రకు ఒక మలుపుగా గీటురాయిగా నిలిచే చారిత్రక ఘట్టం

నేపాల్, టర్కీ దేశాల నుండి సౌహార్థ్రప్రతినిధులుగా విప్లవ కమ్యూనిస్టు పార్టీల పొలిట్ బ్యూరో సభ్యులు హాజరైనారు. అక్కడ సాయుధ పోరాటం చేపట్టి చొరవతో పురోగమిస్తున్న తమ అనుభవాలను మనతో పంచుకొనుటకు మన అనుభవాలను, అవగాహనను తెలుసుకొనుటకు పార్టీ ఆహ్వానంపై ప్రతినిధులుగా వచ్చి కాంగ్రెస్ జరిగిన 19 రోజులు వారు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. శ్రామికవర్గ అంతర్జాతీయతకు చిహ్నంగా కాంగ్రెస్‌లో విప్లవోత్తేజం వెల్లివిరిసింది. సభా ప్రాంగణమంతా నిత్యం విప్లవ పాటల గానంతో, చర్చలతో నిండిపోయి పథనిర్దేశనానికి వాడిగా, వేడిగా అభిప్రాయాలనిచ్చి పుచ్చుకునే ఒక బోల్షివిక్ ఒరవడి కానవచ్చింది. 25 ఏళ్ల భారత విప్లవ పోరాటంలో రాటుదేలి ఎదిగి వచ్చిన లేదా పరిణతి చెందిన నాయకత్వం గైడెన్స్‌కింద సరైన దశ, దిశలను నిర్దేశించుకొని మనపార్టీ ముందడుగు వేస్తుందనే విశ్వాసం కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళి ల కమ్యూన్ అందించింది.

కాంగ్రెస్ సన్నాహక దశలో, కాంగ్రెస్ కొనసాగుతున్న కాలంలోనూ వివిధ ప్రాంతాలలో జరిగిన పిజిఎ దాడులు ప్రతినిధులను, పిజిఎ బలగాలను, పీడిత ప్రజలను మరింత ఉత్తేజంతో ముంచెత్తాయి.




కాంగ్రెస్ ప్రారంభోత్సవం నాడు హాలు ముందర జరిగిన సాంస్కృతిక ప్రదర్శన

## కమ్యూన్

భారత చిత్రపటంలో అదొక పోరాట ప్రాంతం. శత్రువుతో పోరాటంలో ప్రజలు, పార్టీ, సైన్యము పలు అనుభవాలను గడించిన ప్రజా ఉక్కుకోట అది. చుట్టూ అడవి, ఆకాశాన్ని ముద్దాడే కొండకోనలు శత్రు రాకను పసిగట్టి పహారా హుషారు చేసిన ప్రజా గెరిల్లా సైన్యం, గ్రామ గ్రామాన అలర్ట్ అయిన ప్రజా పునాది బలగం, ప్రజాసంగాలు, ప్రతినిధులను సభాస్థలి చేర్చి దారి పొడగునా దారి చూపిన ప్రజా గెరిల్లా సైన్య పటాలాలు..... ఇలా అందరి కృషి ఫలితం అక్కడొక విప్లవోత్తేజం వుట్టిపడుతుండగా 'నగరం' వెలిసింది. దేశం నలుమూలల నుండి విచ్చేసిన ప్రతినిధులు, విదేశీ అతిథులు, ఆథిత్యం ఇచ్చిన స్థానిక ప్రజలు ఏకబిగిన 19 రోజులు నిర్విరామంగా కృషి జరిపి అన్ని కార్యక్రమాలు జయప్రదం చేసిన చోటు అమరులు కామ్రేడ్స్ శ్యాం, మహేశ్, మురళి ల స్మృతిలో వెలసిన ప్రజా కమ్యూన్.

ఆ కమ్యూన్ భారత విప్లవ పార్టీ చరిత్రను పుణికి పుచ్చుకున్నది. గడచిన 100 ఏళ్ల చరిత్రకు అద్దం పట్టింది. 1910 గోండు ప్రజల తిరుగుబాటును స్మరించింది...... 1946-51 తెలంగాణా తిరుగుబాటును తలచింది. పునప్రా వాయలార్ మీదుగా తెబాగా చేరింది. తెభాగా నుండి నక్సల్బరీగానూ అక్కడి నుండి శ్రీకాకుళంగానూ తదుపరి తెలంగాణా, దండకారణ్యం, బీహార్, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్ ఇలా ఎన్నెన్నో చోట్ల తిరుగుబాటు బావుటాలెత్తి నేలకొరిగిన అజరామరుల పేర, ఆ పోరాటాల పేర 30 స్థలాలు ఆ ప్రజాకమ్యూన్‌లో వెలిశాయి.

రక్షణ రీత్యా తీసుకోదగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఎక్కడికక్కడ ప్లటూన్లు, కంపెనీలుగా బలగాలు మోహరింపు జరిగింది. పిజిఎ కమాండర్లు, నిర్వహణ కమిటీ నిరంతరం అప్రమత్తంగాయున్నారు. మెడికల్ యూనిట్‌లోగల 10 మంది కామ్రేడ్స్, 24 గంటలూ వైద్య సేవలందించారు. సగటున రోజూ 15-20 మంది జ్వరం ఇతర జబ్బులకు గురైనప్పటికీ ఏ లోపం లేకుండా వైద్య సేవలందించారు. కాంగ్రెస్ నిర్వహణ అవసరాలకు ఏర్పడిన ప్రెస్ లో పగలు-రాత్రి తేడా లేకుండా కంప్యూటర్లు-ప్రింటర్లు పనిచేసాయి. కాంగ్రెస్ ప్రతినిధులకు అవసరమైన డాక్యుమెంట్లు ప్రతీదీ తెలుగు - ఇంగ్లీష్‌లో కొన్నిసార్లు హిందీలో ఎప్పటికప్పుడు అందాయి.

కిచెన్, స్టోర్ వట్టిపోలేదు. ఆ కొండకోనల్లో ప్రజలు, పిజిఎ నిరంతరం సప్లై లైన్స్‌ను ఏర్పరచి తాజా కూరగాయలతో సహా సమస్త సరుకులు తలబరువులతో టన్నులకొలది చేరవేశారు.

కాలం సహకరించింది. మార్చి మాసం. ఎండలు ముదురుతున్నా చలి వదలలేదు. అంతేకాదు, వసంతకాల మేఘ ఘర్జనలు పదే పదే పలకరించడం కాదు మధ్య మధ్య మంచురాళ్లను వర్షించి పోయాయి.

ఒక కంపెనీ నుండి మరో కంపెనీకి వార్తలతో పరుగెత్తే కొరియర్లు, గార్డ్స్, రన్నర్స్......... మధ్య మధ్య నిరంతరం మోగే టెలిఫోన్లు........ రాత్రి పగలు కమ్యూన్ మధ్య సాంస్కృతిక ప్రదర్శనలు......ఓహో! మా సాయుధ జననాట్య మండలి, చేతనా నాట్యమంచ్ దళాల ప్రదర్శనలు మొత్తం సభ్యులకు, ప్రజలకు గొప్ప అనుభూతిని, స్వప్నాలను, ఊహలను ఎన్నెన్నో రకాలుగా కళ్లముందు కదలాడించాయి........

తాళ్లగూడెం అమరుల గ్రౌండ్ ఉదయం, సాయంకాలం రాత్రి ఏదో ఒక కార్యక్రమంతోనే వుండేది.......

కాంగ్రెస్ ప్రారంభ రోజు.. అది మార్చ్ 4. ప్రోటోకాల్‌ప్రకారం బారులు తీరినిల్చిన పిజిఎ బలగాలు... మరోపక్క ప్రతినిధులు ఇంకొకవైపు సిసి ఎదురుగా పార్టీ కార్యదర్శి, అతిథులు....... మరో రోజు మరో దృశ్యం.........

చివరి రోజు అంతర్జాతీయ గీతం............. ఒకో జండా అవనతం...... ముందుగా మహిళా సంగపు జండా (మార్చి 8 సందర్భంగా ఎగిరింది)ను తదుపరి పిజిఎ జండాను చివరగా....... ఎర్రజండాను అవనతం....... చేశారు.

కొత్త కర్తవ్యాలతో ప్రతినిధుల తిరుగు పయనం.... ఉత్తరం...... తూర్పు....... పడమర....... దక్షిణం నాలుగు దిక్కులా పటాలాలు కదిలాయి.

**నిర్మిద్దాం! నిర్మిద్దాం! విముక్తి ప్రాంతాలను నిర్మిద్దాం!!**
**మారుద్దాం మారుద్దాం పిజిఏను పిఎల్‌గా మారుద్దాం.........**
**కలుద్దాం కలుద్దాం కంపెనీలుగా కలుద్దాం...... మళ్లీ మళ్లీ కలుద్దాం........**

**లాల్ సలాం....... లాల్ సలాం........ లాల్ లాల్ సలాం............**

- *దేశవ్యాపితంగా ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేస్తూ విస్తరింపజేయండి !*
- *సామ్రాజ్యవాదుల గ్లోబలైజేషన్‌కు వ్యతిరేకంగా పోరాడండి!*
- *భారత విస్తరణవాదానికి వ్యతిరేకంగా పోరాడండి !*
- *హిందూ మతోన్మాదాన్ని ఏకాకులను చేసి ఓడించండి !*
- *ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడండి !*

# "దండకారణ్యం - మన విముక్తి ప్రాంతం"

## దండకారణ్యపార్టీ మూడవ మహాసభలో హోరెత్తిన నినాదం

దండకారణ్యంలోని అదొక దళ ప్రాంతం. దండకారణ్య స్పెషల్ జోన్ మూడవ మహాసభ నిర్వహణకై మొత్తం ఆవరణంతా అలంకరించబడింది. పదమూడురోజుల పాటు అక్కడ విప్లవోత్తేజం వెల్లివిరిసింది. తమ తమ కాన్ఫరెన్స్‌లు పూర్తి చేసుకొని ఆరు డివిజన్ల నుండి వచ్చిన ప్రతినిధులు, మరియు ఎస్.జడ్.సి.నాయకత్వాన గల వివిధ డిపార్ట్‌మెంట్‌లలోని కామ్రేడ్స్,కేంద్రకమిటి పంపిన కామ్రేడ్స్,వీడియోయూనిట్, పిజిఎ గెరిల్లాలు వుండడానికి విశాలప్రాంతంలో అక్కడొక కొత్త గ్రామం వెలిసింది. శత్రు నిర్బంధాన్ని ఛేదిస్తూ విచ్చేసిన ప్రతినిధులు, సభను జయప్రదం చేయ నలువైపులా మోహరించివున్న పిజిఎ బలగాలు, మహాసభ ప్రాంగణం చుట్టూ గల అనేక గ్రామాల ప్రజలు నిరంతరం శత్రు కదలికలపై కన్నేసి వుంచి అప్రమత్తంగా మెలగడంతో యావత్ కార్యక్రమం జయప్రదంగా సాగింది. మహాసభలు నిర్విఘ్నంగా పూర్తయ్యాయి.

1995 ఫిబ్రవరిలో డికె పార్టీ 2వ మహాసభ విజయవంతంగా కొనసాగి డికె పురోగమనానికి తక్షణ కర్తవ్యాలు-నినాదాల్ని రూపొందించింది. 2వ కాన్ఫరెన్స్ నిర్దేశించిన కర్తవ్యాల అమలు కోసం పార్టీ నాయకత్వం, క్యాడరు దృఢ విశ్వాసంతో -సాహసవంతంగా

### ఉద్యమ ప్రధాన విజయాలు

- ★ *గెరిల్లాబలగాల సంఖ్య ఒకటిన్నర రెట్లు పెరిగింది.*
- ★ *మహిళల శాతం ముప్ఫయిమూడు నుండి నలభైఅయిదు శాతానికి చేరింది.*
- ★ *రెండు ప్లటూన్‌లుమరియు నాలుగు స్పెషల్ దళాలు ఏర్పడినాయి.*
- ★ *నూతనంగా రెండు డివిజన్లు ఉనికిలోకి వచ్చాయి.*
- ★ *శత్రువునుండి అరవై ఆయుధాలుస్వాధీనం అయ్యాయి.*
- ★ *డి.కె.గెరిల్లా జోన్‌లో మెడికల్‌టీం,ప్రొడక్షన్ టీం,టీచర్స్‌టీం,ఏర్పడినాయి.*

### ప్రధాన వైఫల్యాలు

- ★ *స్పెషల్ జోన్,జిల్లా స్థాయి కామ్రేడ్స్‌ను రెయిడ్స్‌లో కోల్పోయాం. రెయిడ్స్‌విఫలం అయ్యాయి.*
- ★ *నిర్మాణ,సైనిక కర్తవ్యాల కోసం దళాలను వేరు పరచ లేకపోయాం.*
- ★ *సైద్ధాంతిక,రాజకీయ, సైనిక అధ్యయనంలో వెనుక పోయాం.*
- ★ *శత్రువు ఎత్తు గడలను సకాలంలో అర్థం చేసుకొని దెబ్బతీయలేకపోయాం.*

డి.కె. పి.ఒ.ఆర్.

చేసిన కృషివల్ల ఈ 5 సంవత్సరాల కాలంలో డికె ఉద్యమం రాసిలోనూ, వాసిలోనూ మరింత బలోపేతం అయింది. గెరిల్లాజోన్‌ను బలోపేతం చేయాలనే కర్తవ్యాన్ని నిర్వర్తించడంలో పురోగమించింది. రెండవ మహాసభ నిర్దేశించిన కర్తవ్యాల అమలును సమీక్షించి డికె ఉద్యమాన్నిమరింత పురోగమింపజేసే కృషిలో కొత్త కర్తవ్యాలను నిర్ణయించుకొని డికె స్పెషల్ జోన్ 3వ కాన్ఫరెన్స్ విజయవంతంగా ముగిసింది.

కొయ్యూరు అమరవీరుల కమ్యూన్‌లో, కామ్రేడ్ దీపక్ కాన్ఫరెన్స్ హాల్‌లో 2000 డిసెంబర్ 11 నుండి 23 వరకు 3వ మహాసభ జయప్రదంగా జరిగింది. ఈ కాన్ఫరెన్స్‌లో 37 మంది ప్రతినిధులు, యిద్దరు నాన్ ఓటింగ్ డెలిగేట్స్, ఒక స్పెషల్ డెలిగేట్, ఒక అబ్జర్వర్, (మొత్తం 40 మంది ప్రతినిధులు), ముగ్గురు సి.సి. కామ్రేడ్స్ పాల్గొన్నారు.

డిశంబర్ 11వ తేదీ ఉదయం కొయ్యూర్ అమరవీరుల కమ్యూన్ ముఖద్వారం దగ్గరనుండి ప్రతినిధులందరు ఊరేగింపుగా అమరుడు కామ్రేడ్ విక్రం గ్రౌండులోకి తరలి వెళ్ళారు. విప్లవ నినాదాలు రాయబడిన బ్యానర్స్, ప్లేకార్డులు చేబూని అమర వీరులందరికి పేరుపేరునా జోహార్లు అర్పిస్తూ, మరీ ముఖ్యంగా కొయ్యూరు అమరవీరులయిన కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళీల అమరత్వాన్ని కీర్తిస్తూ పెద్ద యెత్తున నినాదాలు చేస్తూ ఊరేగింపు ప్రారంభమైంది ఊరేగింపు పొడవునా "కొయ్యూరు అమరవీరులకు జోహార్లు", "నిర్మిద్దాం-నిర్మిద్దాం-దండకారణ్యాన్ని విముక్తి ప్రాంతంగా నిర్మిద్దాం", 'PGAను బలోపేతం చేద్దాం','గెరిల్లా బేసుల్ని నిర్మిద్దాం, దేశవ్యాపిత ప్రభుత్వ దాడిని ఓడిద్దాం', తదితర నినాదాలు తెలుగు, గోండీ, హిందీ భాషల్లో అడివంతా మార్మోగాయి. మధ్యమధ్యలో "పీపుల్స్‌వార్‌త లాల్‌ఫౌజ్, లాల్‌ఫౌజ్ మావ లాల్‌ఫౌజ్" అంటూ పిజిఏ గీతాన్ని గోండీలో ఆలాపిస్తూ, అమరవీరుల అమరత్వాన్ని కీర్తిస్తూ, తెలుగు గోండీల్లో పాటల్ని ఆలాపిస్తూ విప్లవోత్తేజం, ఉత్సాహం వెల్లివిరిసేలా ఊరేగింపు సాగుతూ అమరుడు కామ్రేడ్ విక్రం గ్రౌండ్‌కు చేరింది.

ఊరేగింపు గ్రౌండుకు చేరిన వెంటనే జండావైపు ఎస్‌జడ్‌సి, సిసి కామ్రేడ్స్ నిలబడగా, ఎదురుగా కాన్ఫరెన్స్ నిర్వహణకై తరలివచ్చిన పిజిఏలోని ప్రధాన ద్వితీయ బలగాలు సుమారు 100 మంది మరియు కాన్ఫరెన్స్‌లో పాల్గొనే ప్రతినిధులు బారులుతీరి నిలబడ్డారు. ఎర్ర తోరణాల రెపరెపల మధ్య, నలువైపులా బ్యానర్స్, పోస్టర్లు విప్లవ సందేశాన్ని తెలియజేస్తుండగా ప్లాటూన్ టు కమాండర్ అర్జున్ మూడు తూటాలు గాలిలోకి పేల్చడంతోనే ఎస్‌జడ్‌సి కార్యదర్శి కామ్రేడ్ భూపతి మహాసభల కార్యక్రమాల్ని ప్రారంభిస్తూ ఎర్రజండాను ఎగురవేశాడు. జండా ఎగురేసిన వెనువెంటనే "ముట్టి హెట్టెడ్ సంగెనె మంత." అంటూ పాటను కామ్రేడ్స్ అందరూ ఆలాపించారు.

అనంతరం అమరవీరుల స్మృత్యర్థం నిర్మించిన స్థూపం ముందుకు కాన్ఫరెన్స్ డెలిగేట్లు, పిజిఏ గెరిల్లాలు అందరూ గ్రౌండ్ నుండి తరలివెళ్లారు. కామ్రేడ్ నరేందర్ స్థూపాన్ని ఆవిష్కరించి ఫిబ్రవరి




డికె కాన్ఫరెన్సు హాల్ దృశ్యం

1995 నుండి డిసెంబర్ 2000 మధ్యకాలంలో డికె ఉద్యమ పురోగమనం కోసం అసువులుబాసిన అమరుల్ని, కొయ్యూరు అమరుల్ని పేరు పేరునా పేర్కొంటూ జోహార్లు అర్పించగా ప్రతినిధులు, పిజిఏ గెరిల్లాలు అందరూ తమ ఆయుధాల్ని "ఉల్టాశస్త్ర" పొజిషన్‌లో నిలిపి ....... అమరవీరుల ఆశయాన్ని తమ మదిలో నిలుపుకొని వినమ్రంగా తలలు వంచి అమరుల్ని స్మరిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు.

స్థూపావిష్కరణ అనంతరం కామ్రేడ్ రమణ డికె ఎస్‌జడ్‌సి విడుదల చేయదలచిన అమరవీరుల పుస్తకాన్ని (హిందీ) పరిచయం చేస్తూ ఆవిష్కరించారు. తదుపరి ప్రతినిధులందరూ, సిసి మెంబర్లు అమరుడు కామ్రేడ్ దీపక్ హాల్‌లోకి ప్రవేశించారు.

హాల్‌లోకి అడుగిడిన ప్రతినిధులకు సిసి కామ్రేడ్స్‌కు కామ్రేడ్ లచ్చన్న స్వాగతం పలికి, "మహాసభను విజయవంతం" చేయాల్సిందిగా కోరాడు.

మహాసభ కార్యక్రమాల్ని (ప్రొసీడింగ్) విజయవంతంగా నడిపించడానికై అధ్యక్షవర్గంగా కామ్రేడ్స్ గణేశ్, నర్మద, రాజేష్ పేర్లను ఎస్‌జడ్‌సి కార్యదర్శి ప్రతిపాదించగా హాలు ఆమోదించింది. తర్వాత స్టీరింగ్ కమిటీగా ఎస్‌జడ్‌సిని అధ్యక్షవర్గం ప్రతిపాదించగా హాలు ఆమోదించడంతో అధ్యక్షుడు స్టీరింగ్ కమిటీని వేదికపైకి ఆహ్వానించాడు. అలాగే మహాసభ సరైన కర్తవ్యాల్ని ఎంచుకునేలా గైడ్ చేయడానికి వచ్చిన సిసి కామ్రేడ్స్‌ను కూడా వేదికపైకి ఆహ్వానించాడు.

ప్రారంభోపన్యాసం ఇస్తూ సిసిఎం కామ్రేడ్ రాంజీ ఈనాటి జాతీయ-అంతర్జాతీయ పరిస్థితులు విప్లవానికి అత్యంత అనుకూలంగా ఉన్నాయని, అద్భుతమైన విప్లవ పరిస్థితి నెలకొని వుందని మాట్లాడినాడు. సామ్రాజ్యవాద సంక్షోభపు తీవ్రతను తెలియజేశాడు. పెరూ ఫిలిప్పైన్స్, నేపాల్, టర్కీ దేశాల్లో కమ్యూనిస్టు విప్లవకారులు విప్లవోద్యమాన్ని ప్రజాయుద్ధం ద్వార ముందుకు తీసుకుపోతున్న తీరును వివరించాడు. పిజిఏ ఏర్పాటు మన పార్టీ ఉద్యమ చరిత్రలో ఒక మలుపుగా పేర్కొంటూ డికెను విముక్తి ప్రాంతంచేసే లక్ష్యంతో మహాసభ సరైన కర్తవ్యాలన్ని తీసుకోవాలని కోరుతూ తన ఉపన్యాసం ముగించాడు.

ఎజండాలోని మొదటి అంశం అమరవీరులకు జోహార్లు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదించారు. రెండవ మహాసభ నుండి 3వ మహాసభ మధ్య కాలం ఐదేళ్లలో డికె ఉద్యమ పురోగమనంకు కృషిచేస్తూ 30 మంది కామ్రేడ్స్ అసువులుబాసారు. భారత నూతన ప్రజాతంత్ర విప్లవ విజయంకోసం ఎన్‌టి, ఏపి, బీహార్ తదితర రాష్ట్రాల్లో, ప్రాంతాలలో అమరులయిన కామ్రేడ్సందరికీ జోహార్లు చెపుతూ మహాసభ తీర్మానాన్ని ఆమోదించింది.


11 డిసెంబర్ నుండి 23 డిసెంబర్ వరకు కార్యక్రమం-నిబంధనావళి, వ్యూహం-ఎత్తుగడలు, గెరిల్లాజోన్స్-మన పర్‌స్పెక్టివ్, రాజకీయ తీర్మానం, కేంద్ర రాజకీయ నిర్మాణ సమీక్ష, ఆర్థికపాలసీ, దండకారణ్య స్పెషల్ జోన్ రాజకీయ నిర్మాణ సమీక్ష డాక్యుమెంట్లను సిసి, ఎస్‌జడ్‌సి కామ్రేడ్స్ పైవరుసలో పరిచయం చేయగా ప్రతినిధులు వివరంగా చర్చించి, ఆయా డాక్యుమెంట్లలో హాల్ ఆమోదించిన కొన్ని సవరణల్ని కాంగ్రెస్‌కు పంపాలనీ ప్రతిపాదించి డాక్యుమెంట్లన్నింటిని ఆమోదించారు.

ఆయా డాక్యుమెంట్లను చర్చించే సందర్భంగా వచ్చిన చర్చల్లోని, ముఖ్యమైన సవరణల్లో కొన్నింటిని చూస్తే-


### నిబంధనావళిపై

పిజిఏ గురించి కొత్తగా కొన్ని ఆర్టికల్స్‌ను నిబంధనావళికి సిసి ప్రతిపాదించింది. ఆ ఆర్టికల్స్ అన్ని అవసరం లేదని పిజిఏకు పార్టీకి మధ్య సంబంధం గురించి, పిజిఏలోని పార్టీ కమిటీల గురించి మాత్రమే నిబంధనావళిలో చేర్చితే సరిపోతుందని కొందరు

## దండకారణ్యా కాన్ఫరెన్స్‌కు హాజరయిన డెలిగేట్ల వర్గ సంపుటి/చదువు వివరాలు




1. వ్యవసాయ కూలీ – 01
2. పేదరైతు – 09
3. మధ్య/ఉన్నత మధ్యతరగతి – 23
4. ధనికరైతు – 05
5. భూస్వామ్య వర్గం – 01




1. పార్టీ చదువు – 05
2. ప్రాథమిక విద్య – 01
3. మాధ్యమిక – 03
4. హైస్కూల్ – 06
5. ఇంటర్ – 09
6. డిగ్రీ/పిజి – 13
7. టెక్నికల్/ప్రొఫెషనల్స్ – 02

కామ్రేడ్స్ చర్చించారు. మరికొందరు మరికొన్ని వివరాలతో ఇతర ఆర్టికల్స్‌ను కూడా చేర్చాలని చర్చించారు. (ఈ చర్చలన్నింటిని కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టాలనీ మహాసభ తీర్మానించింది.)

## వ్యూహం - ఎత్తుగడలు డాక్యుమెంట్‌పై

భారత విప్లవోద్యమానికి అనుసరించే వ్యూహాన్ని నిర్ధారించుకునేందుకు విశ్లేషించే వైరుధ్యాల్లో ఒక ప్రముఖ వైరుధ్యంగా దళారీ నిరంకుశ బూర్జువాకు భారత ప్రజలకు మధ్య గల వైరుధ్యాన్ని చేర్చాలని చర్చను ఒకరిద్దరు కామ్రేడ్స్ ప్రతిపాదించగా హాలు దాన్ని తిరస్కరించింది.

## గెరిల్లాజోన్స్ - మన పరస్పెక్టివ్స్

గెరిల్లాజోన్స్-మన పరస్పెక్టివ్స్ డాక్యుమెంట్‌లోని "గెరిల్లా జోన్‌ల స్థాపన - అభివృద్ధి మరియు ప్రాథమికస్థాయి గెరిల్లాజోన్లను ఉన్నతస్థాయి గెరిల్లా జోన్స్‌గా మార్చడం" అనే చాప్టర్‌లోని విషయం స్థానంలో కేంద్ర రాజకీయ నిర్మాణ సమీక్షలో రివ్యూ చేసిన విధంగా ఈ డాక్యుమెంట్స్‌లో (గెరిల్లాజోన్స్-మన పరస్పెక్టివ్స్ డాక్యుమెంట్‌లో) మార్పులు చేసి తగిన విధంగా డాక్యుమెంట్‌పేరును కూడా సవరించి అభివృద్ధి పరచాలనీ మహాసభ తీర్మానించింది.

## రాజకీయ తీర్మానం

1. నేటి ప్రపంచం మల్టీపోలార్ (బహుధ్రువ) ప్రపంచమను అంచనాను ఇస్తూనే మరోవైపు అమెరికాను ఇప్పటికీ అగ్రరాజ్యమని పేర్కొనడం సరైందికాదని అందుకోసం అమెరికాను అగ్రరాజ్యంగా పేర్కొనకుండా ప్రపంచ సామ్రాజ్యవాద శక్తుల్లో ప్రపంచ ప్రజల నంబర్ వన్ శత్రువు అని పేర్కొనడం సరిగా వుంటుందని, ఆ మేరకు రాజకీయ తీర్మాన సవరణ చేయాలని హాలు తీర్మానించింది.
2. ప్రపంచ వైరుధ్యాలలో ప్రధాన వైరుధ్యాన్ని పేర్కొనాలా? పేర్కొనకూడదా? అనే విషయంపై సిసిలోని మెజారిటీ మైనారిటీ అభిప్రాయాలను సిసి కామ్రేడ్స్ ఇద్దరూ వివరించారు. వివరించిన పిదప హాలులో చర్చ జరిగి ఓటింగ్ జరిగింది. ప్రధాన వైరధ్యాన్నిపేర్కొనాలనే అభిప్రాయం మెజార్టీ ఓట్లతో నెగ్గింది.

## కేంద్ర రాజకీయ - నిర్మాణ సమీక్ష

గెరిల్లాజోన్‌లు, గెరిల్లా బేస్‌లు-విముక్తి ప్రాంతాల ఏర్పాటు గురించి మరింత స్పష్టంగా రాయాలని హాలు అభిప్రాయపడింది.

దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ఐదు సంవత్సరాల సమీక్షను లోతుగానూ, వివరంగానూ చర్చించి ఎస్‌జడ్‌సి రూపొందించిన తక్షణ కర్తవ్యాల్ని ఆమోదిస్తూ, కాన్ఫరెన్స్ 5 ముఖ్యమైన నినాదాల్ని రూపొందించింది. ఈ కర్తవ్యాల వెలుగులో మొత్తం పార్టీ శక్తుల్ని పిజిఏను, ప్రజల్ని నడిపించాలని మహాసభ నిర్దేశించింది.

### మహాసభ రూపొందించిన 5 నినాదాలు

1. గెరిల్లాయుద్ధం తీవ్రం చేస్తూ, విముక్తి ప్రాంత లక్ష్యంతో పురోగమిద్దాం.
2. దండకారణ్య వ్యాప్తంగా బలమైన పార్టీని నిర్మిద్దాం. గ్రామ పార్టీ కమిటీలను నిర్మించి కిందినుండి పార్టీని బలపరుద్దాం.
3. a) దండకారణ్య వ్యాప్తంగా ప్లటూన్‌లను ఇతోధికంగా నిర్మిద్దాం. పిజిఏను బలోపేతం చేద్దాం. రిక్రూట్‌మెంట్‌ను పెద్ద సంఖ్యలో చేపడదాం

   b) శత్రువుతో పోరాడి ఆయుధాలను సాధిద్దాం. ప్రజా మిలీషియాను, పీపుల్స్ గెరిల్లా ఆర్మీ (పిజిఏ)ను సాయుధం చేద్దాం.

   c) సైద్ధాంతిక, రాజకీయ అవగాహన పెంచుకొని నిర్మాణపరమైన మిలిటరీపరమైన నైపుణ్యం పెంచుకుందాం. శత్రు దాడిని ఓడిద్దాం. చొరవను చేతిలో వుంచుకుందాం.
4. ఏకఖండ ప్రాంతంలో ప్రజా ప్రభుత్వ అంగాలను బలోపేతం గావిద్దాం.
5. రాజకీయ పోరాటాలకు ప్రాముఖ్యతనిద్దాం. ప్రజలను ప్రజాయుద్ధ నిర్వహణకు రాజకీయంగా, నిర్మాణపరంగా, మిలిటరీ పరంగా సంసిద్ధం చేద్దాం.

చివరగా కాన్ఫరెన్స్ చేపట్టిన కర్తవ్య పరిపూర్తికై డికె పార్టీనంతటినీ గైడ్ చేయడానికి 8 మంది సభ్యులు, ఒక ప్రత్యామ్నాయ సభ్యుడితో కూడిన ఎస్‌జడ్‌సి ప్యానల్‌ను కామ్రేడ్ భూపతి ప్రతినిధుల ముందుంచగా హాలు ఏకగ్రీవంగా ఆమోదించి కమిటీని ఎన్నుకుంది. వెంటనే నూతన కమిటీ సమావేశం అయ్యి, కామ్రేడ్ లచ్చన్నను కార్యదర్శిగా ఎన్నుకుని హాలులో ప్రకటించింది.

కొత్త కమిటీ సభ్యులందరూ కాన్ఫరెన్స్ చేపట్టిన కర్తవ్యాల పరిపూర్తికి శక్తివంచన లేకుండా కృషిచేస్తామని, శత్రుదాడిని ఓడించడానికి త్యాగాలకు వెనుదీయక సాహసంగా పోరాడుతామని, పార్టీలో తలెత్తిన కార్మికవర్గేతర ధోరణులతో పోరాడతామని, అమరుల ఆశయసాధనకు చివరి నెత్తుటిబొట్టు వరకు పోరాడుతామని శపథం చేశారు.

కాంగ్రెస్ డెలిగేషన్‌గా 9 మంది పేర్లను ఎస్‌జడ్‌సి కార్యదర్శి లచ్చన్న ప్రతిపాదించగా హాలు ఆమోదించింది.

సమయపాలన పాటిస్తూ, ఎజండాలోని అంశాలను సమగ్రంగా లోతుగా చర్చించి డాక్యుమెంట్లను సంపద్వంతం చేయడానికి ప్రతినిధులు కృషిచేసి మొత్తం మహాసభ కార్యక్రమాలు విజయవంతంగా ముగియడానికి కృషిచేసి సహకరించిన, ప్రతినిధులందరికి అధ్యక్షవర్గం విప్లవాభివందనాలు తెలియజేసింది. చివరగా ప్రతినిధులందరూ ప్రతిజ్ఞచేశారు.

ప్రత్యేక ప్రజాస్వామ్య బస్తర్ కోసం పోరాడాలని, ప్రత్యేక విదర్భ రాష్ట్రాన్ని ఏర్పరచాలని, దేశవ్యాప్తంగా కొనసాగుతున్న వివిధ సెక్షన్ల సమ్మెలకు మద్దతు తెలియజేస్తూ, ఆ సమ్మెలను విప్లవ సాయుధ పోరాటంతో సమన్వయించాలని పిలుపునిస్తూ; సంఘపరివార్, ఎన్‌డిఏ ప్రభుత్వం కుమ్మక్కయ్యి, మైనారిటీలపై చేస్తున్న దాడులను ఖండిస్తూ; ఈశాన్య రాష్ట్రాలలో, కాశ్మీర్‌లో వీరోచితంగా పోరాడుతున్న *(తరువాయి 19 పేజీలో .....)*

# విజయవంతంగా ముగిసిన దక్షిణ బస్తర్ డివిజన్ 3 వ మహాసభ నివేదిక

"కొయ్యూరు అమర వీరుల కమ్యూన్"లో పీపుల్స్‌వార్ పార్టీ దక్షిణ బస్తర్ డివిజనల్ మూడవ మహాసభ 2000 సెప్టెంబర్ 15 నుండి 22 వరకు వారం రోజులపాటు సాగి విజయవంతంగా ముగిసింది.

ఎత్తైన ఆకుపచ్చని చెట్లు, చుట్టు కొండలు,వాటి మధ్యనుండి పారుతున్న పిల్లవాగులు వుండి, దట్టమైన అడవిలో ఆహ్లాదకరమైన ప్రకృతి ఒడిలో కొయ్యూరు అమరవీరుల కమ్యూన్ నెలకొల్పబడింది. డివిజన్‌లోని వివిధ దళాల నుండి ప్రతినిధులు కొయ్యూర్ అమరవీరుల కమ్యూన్‌కు చేరుకున్నారు.

మహాసభ సందర్భంగా ఎర్రెర్రని తోరణాలతో కమ్యూన్ అందంగా అలంకరించబడింది. మార్క్సిస్టు మహోపాధ్యాయుల బోధనలతో నిండిన పోస్టర్లు, బ్యానర్లతో కమ్యూన్ ఆకర్షణీయంగా వుంది. కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళి ల స్మృతిలో "కొయ్యూర్ అమరవీరుల కమ్యూన్" అని వ్రాసిన పెద్ద బ్యానర్, ఆ అమర వీరుల ఆశయాన్ని గుర్తుచేస్తూ ముఖ ద్వారంపై దర్శనమిస్తున్నది. అది కమ్యూన్ ప్రాంగణాన్ని సూచిస్తున్నది. కొంత ముందుకు వెళ్తే ఎడమవైపు "కామ్రేడ్ విక్రం ఒకటవ డిఫెన్స్ టెంట్" వుంది. దాన్ని దాటితే "దారగడ్డ అమరవీరుల టెంట్స్"లో ఒకటవ ప్లటూన్ వుంది. దాని ప్రక్కనే "కామ్రేడ్ నిర్మల గ్రౌండ్" ఇంకా ముందుకుపోతే "కోటెనార్ అమరుల" రెండవ డిఫెన్స్ టెంట్ వుంది. దానికి సమీపంలోనే "చంద్రగిరి అమరుల మెడికల్ హాలు" కామ్రేడ్ ప్రభాకర్ లైబ్రరీ" వున్నాయి. "కామ్రేడ్ సుక్కు కిచెన్ హాలు" దాని ప్రక్కనే కామ్రేడ్ విశ్వనాథ్ స్టోర్ రూం వున్నాయి. కుడివైపు "తాళ్ల వెల్లాంల అమరులటెంట్‌లో రెండవ ప్లటూన్ వుంది. వీటన్నింటికి మధ్యన విశాలమైన "తాళ్లగూడెం అమరుల మహాసభ హాలు" వుంది. కమ్యూన్‌కు ముందు భాగాన "కామ్రేడ్ అనిల్ A సెంట్రీ పోస్ట్" వెనుకవైపున "కామ్రేడ్ రాజేష్ B సెంట్రీ పోస్ట్" లలో నిలిచివున్న గెరిల్లాలు సదా అప్రమత్తంగా వుంటూ కమ్యూన్‌లో వున్న ప్రతినిధులు, ప్రొటెక్షన్ కలిపి 78 మంది కామ్రేడ్స్‌ను రక్షించే పనిలో నిమగ్నమై వున్నారు.

ఆలీవ్ గ్రీన్ యూనిఫారాలు, టోపీలు, భుజాలకు తుపాకులు వేసుకున్న గెరిల్లాలు చేతులలో నినాదాలు వ్రాసిన ప్లేకార్డులు, బ్యానర్లు పట్టుకొని సెప్టెంబర్ 15 ఉదయం 8-30 గంటలకు కామ్రేడ్ అనిల్ A సెంట్రీ పోస్ట్ వద్ద జమ అయినారు. ఎలుగెత్తి నినాదాలు చేస్తూ ఉత్సాహకర వాతావరణం మధ్య బారులు తీరిన స్త్రీ-పురుష గెరిల్లాలు పిడికిల్లు బిగించుతూ నినాదాలు చేస్తూ పార్టీ జండా మరియు 3వ మహాసభ బ్యానర్ ముందు వుండగా ఊరేగింపు ప్రారంభించారు. దారి పొడవునా "బనాకీకల్, బనాకీకాల్ దండకారణ్యా ఆధార ఇలాఖా బనాకీకల్", "జీడకాల్, జీడకాల్ జనతన సర్కార్ జీడకాల్" "ప్రపంచ సోషలిస్టు విప్లవం వర్ధిల్లాలి", "సిపిఐ(ఎం-ఎల్)[పీపుల్స్‌వార్] జిందాబాద్","ఓడిద్దాం ఓడిద్దాం ప్రభుత్వ సంయుక్త దాడిని ఓడిద్దాం","రక రకాల రివిజనిజం నశించాలి", "సామ్రాజ్యవాదం నశించాలి", "నవజనవాది క్రాంతి జిందాబాద్" అంటూ గోండీ, హిందీ, తెలుగు భాషలలో పరిసరాలు ప్రతిధ్వనించేలా నినాదాలు చేస్తూ ఊరేగింపు దాదాపు 20 నిముషాలు కొనసాగి కామ్రేడ్ నిర్మల గ్రౌండ్‌కు చేరుకుంది.

కామ్రేడ్ నిర్మల గ్రౌండ్‌లో దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ గోపన్న 3వ మహాసభను ప్రారంభిస్తూ అరుణ పతాకను ఎగురవేశాడు. మూడు వరుసలలో నిలుచున్న ప్రతినిధులు, ప్రొటెక్షన్ కామ్రేడ్స్ రెప రెపలాడుతున్న అరుణపతాకకు రెడ్‌శాల్యూట్స్ చేయగా ఆ తరువాత కామ్రేడ్ సుక్కు "ఎట్టాడ్ ముటియా చిహ్నా మందనా" జండాపాటను గోండి బాషలో పాడినాడు. జండా ఆవిష్కరణ అనంతరం కామ్రేడ్ గోపన్న మాట్లాడుతూ దోపిడీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న సామ్రాజ్యవాద అనుకూలవైఖరివల్ల దేశంలో ఏ విధంగా ఆర్థిక సంక్షోభం తీవ్రతరమవుతున్నది, ఆ నేపథ్యంలో నెలకొనివున్న రాజకీయ అస్థిరత, ప్రజలు పోరాడక తప్పని పరిస్థితి, ప్రభుత్వాలు ప్రయోగిస్తున్న పాశవిక నిర్బంధము మొదలు అనేక విషయాలను వివరించి చివరగా మన గత ఆచరణలో గల తప్పొప్పులను సమీక్షించుకొనుటకు మూడవ మహాసభను జరుపుకొంటున్నాము అంటూ ప్రొటక్షన్ కామ్రేడ్స్ అందరినీ అందుకు సహకరించాల్సిందిగా కోరుతూ తన ఉపన్యాసాన్ని ముగించాడు.

అనంతరం గ్రౌండ్‌లో నిర్మించిన ఎనిమిది అడుగుల ఎత్తుగల "అమరవీరుల స్థూపాన్ని మహాసభకు ప్రతినిధిగా వచ్చిన కామ్రేడ్ జమున ఆవిష్కరించింది", "ప్రజా వీరులు మృత్యుంజయులు" అన్న అక్షరాలతో అమరవీరుల స్థూపం అరుణారుణమయ్యింది. కామ్రేడ్ జమున ప్రసంగిస్తూ "మన పోరాటంలో `95 నుండి ఈ మధ్య కాలంలో దక్షిణ బస్తర్‌లో ఆరుగురు కామ్రేడ్స్ అమరులయ్యారని, దండకారణ్యంలో 30 మంది, ఉత్తర తెలంగాణా, ఆంధ్రా, బీహార్‌లలో చాలా మంది కామ్రేడ్స్ శత్రువుతో పోరాడుతూ అమరులు అయ్యారని అలాగే, సిసి కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిలు శత్రువు చేతిలో చివరి వరకు పోరాడుతూ తమ ప్రాణాలు విడిచారనీ, మనం ఎన్ని కష్టాలువచ్చినా అమరులాశయాలను ముందుకు తీసుకుపోవడానికి సిద్ధంగా వుండాలని, నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని విజయవంతంచేయాలని" కోరుతూ అమరవీరులకు జోహార్లతో ముగించింది .

ఉల్టా శస్త్" కాషన్‌తో తలటోపీలు తొలగించి అమరుల స్మృతిలో కమ్యూన్‌లో మౌనంఆవహించింది . అక్కడి వాతావరణ అంతా అమరుల జ్ఞాపకాలతో నిండిపోయింది. గాలి ఒరుపెక్కింది. సీదాసస్త్ర కాషన్ తరువాత కామ్రేడ్ రాజేష్ "జోహార్లు జోహార్లు" పాట పాడగా రెడ్‌శాల్యూట్‌లో వున్న కామ్రేడ్సందరూ గొంతు కలిపారు. దీనితో స్థూపం వద్ద కార్యక్రమాలు ముగియటంతో ప్రతినిధులు "తాళ్లగూడెం అమరుల మహాసభ హాలు"కు చేరుకున్నారు.

కాన్ఫరెన్స్ హాలులో సభా కార్యక్రమాలు మొదలైనాయి. హాల్‌లో మార్క్సిస్టు మహోపాధ్యాయుల చిత్రపటాలు వేలాడుతున్నాయి. ఆ పక్కనే కామ్రేడ్స్ చారుమజుందార్ ఫోటో వుంది. అలాగే హాలు చుట్టూ బ్యానర్లు, పోస్టర్లు విప్లవ నినాదాలతో ఆకర్షణీయంగా వున్నాయి. ఉద్యమానికి సంబంధించిన అనేక వివరాలు ప్రతినిధులకు అందించే

విధంగా పోస్టర్లు ఏర్పాటు చేశారు. సభావేదిక ముందు భాగాన "మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వర్ధిల్లాలి" అని వ్రాసిన నినాదం కిందనే "అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ జండాను ఎత్తిపడుతూ పోరాటాన్ని ముందుకు తీసుకువెడుతున్న చిత్రపటం ఎదురుగా వున్న ప్రతినిధులకు కర్తవ్యాన్ని బోధించే విధంగా వుంది.

ఆ తరువాత డివిజనల్ కమిటీ కార్యదర్శి వేదిక వద్దకు వచ్చి కార్యక్రమాలు ప్రారంభిస్తూ ప్రతినిధుల వివరాలు హాలు ముందుంచాడు. 34 మంది ప్రతినిధులు మరియు ఇద్దరు అబ్జర్వర్స్, అలాగే ఎస్‌జడ్‌సి నుండి ఒకరూ, సిసి నుండి ఇద్దరూ మొత్తం 39 మంది కామ్రేడ్స్ హాలులో వున్నారు. ఇందులో 9 మంది మహిళా కామ్రేడ్స్, అలాగే మరో ప్రతినిధి మహాసభకు హాజరు కాలేకపోయాడు అని సభకు వివరాలు అందించాడు. అలాగే ఈ సందర్భంగా మహాసభను గైడ్ చేయడానికిగానూ స్టీరింగ్ కమిటీగా డివిజనల్ కమిటీ సభ్యులుంటారని ప్రతిపాదించాడు. ప్రతినిధులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సభను సక్రమంగా, సకాలంలో నిర్వహించడానికి గానూ ఒక మహిళా కామ్రేడ్‌తో సహా ముగ్గురితో కూడిన అధ్యక్ష వర్గాన్ని కూడ ప్రతిపాదించాడు. చేతులెత్తి హాలంతా ఆమోదాన్ని తెలిపింది. అలాగే స్టీరింగ్ కమిటీ, అధ్యక్ష వర్గంలను కూడా వేదిపైకి వచ్చి తమ తమ స్థానాల్లో కూర్చోవలసిందిగా కోరాడు. ఆ సమయంలో హాలంతా చప్పట్లతో నిండిపోయింది.

ప్రారంభ సెషన్‌కు అధ్యక్షురాలుగా వ్యవహరించిన కామ్రేడ్ సభ ఎజండాను, టైమ్‌టేబుల్‌ను వివరించి ప్రతినిధులందరినీ సహకరించవలసిందిగా కోరింది. ఆ తరువాత సిసి కామ్రేడ్ సాయన్న ప్రారంభోపన్యాసం చేశాడు. "దేశంలో ప్రస్తుతం నెలకొని వున్న జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులలో పార్టీ దండకారణ్యాన్ని విముక్తి ప్రాంత లక్ష్యంగా నిర్ణయించుకుందని, ఆ నిర్ణయాన్ని అమలు చేయడానికి ఈ మహాసభ సరైన నిర్ణయాలు చేయవలసిన అవసరం వుందన్నారు. అందుకవసరమైన కర్తవ్యాలను ఈ మహాసభ చేపట్టాలని కోరుతూ తన ఉపన్యాసాన్ని ముగించాడు. అంతటితో ఆ సెషన్ వాయిదా పడింది. మధ్యాహ్నం 2-30 గంటలకు ప్రారంభమైన సెషన్‌లో స్టీరింగ్ కమిటీ సభ్యుడొకరు అమరవీరులకు జోహార్లు" తెలుపుతూ ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టాడు. మరో కామ్రేడ్ "శత్రు నిర్బంధంలో విప్లవ కార్యక్రమాలను సాహసంగా కొనసాగిస్తున్న జైలులోని కామ్రేడ్స్‌ను కొనియాడుతూ మరియు నిత్య నిర్బంధంలో పార్టీని కంటికి రెప్పలా కాపాడుతున్న విప్లవ ప్రజానీకానికి కూడా ఈ మహాసభ సందర్భంగా విప్లవ జేజేలు" తెలుపుతూ తీర్మానాన్ని ప్రవేశ పెట్టాడు. హాలు అంతా నినాదాలతో, చప్పట్లతో తమ ఆమోదం తెలిపింది.

అనంతరం ఎజండాలో వున్న అంశాలవారీగా కేంద్ర డాక్యుమెంట్లపై వరుసగా 4 రోజులు చర్చలు జరిగాయి. ముందుగా పార్టీ కార్యక్రమం- నిబంధనావళి చర్చకు తీసుకొని ఆ తరువాత వ్యూహం-ఎత్తుగడలు, గెరిల్లాజోన్ పర్‌స్పెక్టివ్ డాక్యుమెంట్, రాజకీయ తీర్మానం, ఆర్థిక పాలసీ, మరియు మరో రెండు రోజులు డివిజన్ ఉద్యమ నిర్మాణ సమీక్ష, ఆ తరువాత దండకారణ్య రాజకీయ నిర్మాణ సమీక్ష డాక్యుమెంట్ కూడా చర్చించబడినాయి. హాలులోప్రతి డాక్యుమెంట్ ప్రవేశపెట్టబడగ ప్రతినిధులు తాము చర్చించదలచిన విషయాలను తరువాత సభ ముందుకు తెచ్చారు. ఆ చర్చలన్నింటిపై స్టీరింగ్ కమిటీ వివరమైన జవాబులు ఇచ్చింది. ఒక్కొక్క డాక్యుమెంట్‌పై దండకారణ్య మహాసభకు సవరణలుగా పంపాల్సిన అంశాలు విడివిడిగానే పేర్కొంటూ డాక్యుమెంట్లను మహాసభ ఆమోదించింది.

పిమ్మట ఎజండాలోని అంశము విమర్శ-ఆత్మ విమర్శ అని సభాధ్యక్షుడు ప్రకటించాడు. దానితో డివిదన్ కార్యదర్శి కమిటీ ఆత్మవిమర్శ "డివిజన్ ఉద్యమ సమీక్ష" లోనే వివరంగా వుందని సభ దృష్టికి తెచ్చాడు. ఆ తరువాత కమిటీ సభ్యులు విడివిడిగా ఆత్మవిమర్శలు హాలు ముందు ప్రవేశపెట్టినారు. తదనంతరం హాలు నుండి విమర్శలను ఆహ్వానించడంతో ప్రతినిధులు తమ విమర్శలు ప్రారంభించారు. అనంతరం కమిటి సభ్యులు ఇచ్చిన జవాబులతో హాలు సంతృప్తి చెందింది.

మహాసభ సందర్భంగా డాక్యుమెంట్లపై చర్చలు, విమర్శ-ఆత్మ విమర్శలు, విప్లవ వాతావరణంలో కొనసాగి హాలులో మొదటి నుండీ చివరి వరకు కామ్రేడ్లీ సంబంధాలు మరింత పటిష్టపడినాయి.

21వ తారీఖు ఉదయం సెషన్‌లో సిసి సభ్యుడు కామ్రేడ్ సాయన్న నూతన కమిటీ ఎన్నికకు సంబంధించి ఎస్.జడ్.సి.అవగాహనను వివరిస్తూ పార్టీ ముందున్న భవిష్యత్ కర్తవ్యాలను దృష్టిలో వుంచుకొని విశాలమైన దక్షిణ్ బస్తర్ డివిజన్ ఉద్యమం రెండు డివిజన్ల ఉద్యమంగా అభివృద్ధి చెందిందని ఆ కర్తవ్యాల పరిపూర్తి కొరకు మహాసభ సమర్థవంతమైన రెండు కమిటీలను ఎన్నుకోవాల్సిన ఆవశ్యకతను ప్రతినిధుల దృష్టికి తెచ్చాడు.

ఆ తరువాత డివిజన్ కార్యదర్శి రెండు డివిజన్ల ఉద్యమంగా అభివృద్ధి చెందిన విషయాన్ని వివరిస్తూ ఆ సందర్భంగా డివిసి చేసిన తీర్మానాన్ని చదివాడు. "దక్షిణ బస్తర్‌లో 4 ఏసిలు9 ఎల్‌జిఎస్‌లు, 2జిఎస్‌లు, 1 ఎస్‌జిఎస్ కలిపి మొత్తం 145 మంది వున్న విశాలమైన ఈ డివిజన్ ఉద్యమాన్ని సమన్వయంతో పురోగమింపజేయడానికి వీలుగా దక్షిణ, పశ్చిమ బస్తర్‌లుగా రెండు డివిజన్‌లు చేయాలి." అంటూ దక్షిణ బస్తర్‌లో 4గురితోనూ, పశ్చిమ బస్తర్‌లో ఒక ఆల్టర్‌నేటివ్ మెంబర్‌తో సహా 4గురి పేర్లతో వున్న నూతన కమిటీల ప్యానెల్స్‌ను సభ ముందు ప్రతిపాదనకు పెట్టాడు. ప్రతినిధులందరూ ఆ ప్రతిపాదనను చేతులెత్తి ఆమోదించారు. దీనితో ఎన్నికైన నూతన కమిటీలు సమావేశమై వెంటనే తమ కార్యదర్శులను ప్రకటించినాయి. ఆ తరువాత అధ్యక్షుడు హాలు ప్రతిజ్ఞ తీసుకొన్నాడు. అంతటితో అధ్యక్షవర్గం రద్దుకాబడి ఆ బాధ్యత నూతన కమిటీ తీసుకున్నది. ఈ మహాసభ నుండి దండకారణ్య మహాసభకు వెళ్లే 7గురి పేర్లతో వున్న డెలిగేషన్‌ను స్టీరింగ్ కమిటీ హాలు ముందు వుంచింది. స్టీరింగ్ కమిటీ పెట్టిన ప్రతిపాదనను హాలు ఆమోదించింది.

ఆ తరువాత సెషన్‌లో డివిజన్, రాష్ట్ర, దేశ పరిస్థితులపై ఆధారపడి మహాసభ ఈ కింది తీర్మానాలను ఆమోదించింది.

1. నవంబర్ 1న ఏర్పడబోయే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో బస్తర్‌ను విలీనంచేయడానికి వ్యతిరేకంగా అక్టోబర్ 25న డివిజన్ వ్యాప్తంగా ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు చేపట్టి ప్రజలను కదిలించాలి, ప్రత్యేక ప్రజాస్వామ్య బస్తర్" స్టేట్ డిమాండ్‌పై ప్రజలను మరియు కలిసివచ్చే ఇతర శక్తులను కూడా

సంఘటిత పరచి పోరాడాలి.

2. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జెఒసి ఆధ్వర్యంలో విప్లవోద్యమంపై చేస్తున్న సంయుక్త దాడిని ఓడించాలి. ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజా మిలీషియా, గ్రామ రాజ్య కమిటీలు శత్రువును ప్రతిఘటించే విధంగా పార్టీ ముందునుండే సన్నద్ధపరచాలి.
3. బైలడిల్లా 11వ గనిని ప్రైవేటీకరిస్తూ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజలలో ఎండగట్టాలి.
4. దేశంలో చెలరేగుతున్న ప్రజా పోరాటాలపై దోపిడీ వర్గాల పాశవిక దమనకాండను ఖండించి ప్రజలలో వాటి వర్గస్వభావాన్ని బట్టబయలు చేయాలి.
5. వీరోచితంగా పోరాడుతున్న జాతుల పోరాటాలపై భారత మిలిటరీ పశు బలగాల క్రూరమైన హత్యాకాండను మహాసభ ఖండిస్తున్నది.

అలాగే వారం రోజడులనుండి జరుగుతున్న మహాసభ కార్యక్రమాల ముగింపు సందర్భంగా ఆ రోజు సెషన్‌లొ పార్టీ కార్యదర్శి కామ్రేడ్ ప్రభాత్ డివిజన్ ఉద్యమ ప్రభావాన్ని వివరిస్తూ ప్రతినిధులనుద్దేశించి ప్రసంగించాడు. "*దండకారణ్యా విముక్తి ప్రాంత లక్ష్యంలోభాగంగా ఈ డివిజన్‌లో మన పార్టీ నాయకత్వంలో జరుగుతున్న ప్రజాపోరాటాలు, వేలాదిగా కదులుతున్న ప్రజలు, ప్రత్యేకించి మహిళలు అలాగే బలపడుతున్న ప్రజారాజకీయాధికార అంగాలు, పెరుగుతున్న రిక్రూట్స్ కూడా యావత్తు పార్టీని ఉత్తేజపరుస్తున్నాయ*"ని మాట్లాడినాడు. అదే విధంగా "*ఉద్యమం ఎదుర్కొంటున్న సమస్యలలో నిర్దిష్టంగా మన బలహీనతనలను సరిదిద్దుకొని ఉద్యమాన్ని సంఘటిత పరచాలి. ఆ క్రమంలో మరిన్ని విజయాలు సాధించాలి. మన స్వీయాత్మక శక్తులను పరిస్థితులు అనుకూలంగా వున్నప్పుడే తగినంతగా పెంచుకోవాలి. తక్కువ తప్పులతో, తక్కువ నష్టాలతో రాబోయే సంయుక్త దాడిని ఎదుర్కోవాలి. అవసరమైనప్పుడు అనన్య త్యాగాలకు కూడా మనం వెనుకాడరాద*"ని ప్రతినిధులను కోరుతూ తన ప్రసంగాన్ని ముగించాడు.

సిసి రూపొందించిన "సంయుక్త దాడిని తిప్పికొడదాం" అనే నిర్బంధ వ్యతిరేక సర్క్యులర్ (2000 ఆగస్టు)పై మరుసటిరోజు 22 ఉదయం సెషన్‌లొ మహాసభ విస్తృతంగా చర్చించింది. ఈ సర్క్యులర్‌లో చెప్పిన విధంగా డివిజన్‌లో శత్రువు అనుసరిస్తున్న పద్ధతులు, అలాగే నిర్దిష్టంగా మనం తీసుకోవాల్సిన కర్తవ్యాల గురించి ముందుగానే ప్రతినిధుల అవగాహన కొరకు సర్క్యులర్ గైడెన్స్‌లో ఇచ్చిన ప్రశ్నలపై ఆయా ఏరియా కమిటీల వారిగా బాధ్యులు తమ తమ ఏరియాలలో శత్రువు అనుసరిస్తున్న పద్ధతుల గురించి వివరమైన రిపోర్టులు ఇచ్చారు.

ఆ రిపోర్టుల అనంతరం వాటిల్లో గల వివిధ అంశాలపై ఎస్‌జడ్‌సి సెక్రటేరియట్ మెంబర్ కామ్రేడ్ లచ్చన్న వివరంగా చర్చించి ప్రతినిధులకు చేపట్టవలసిన కర్తవ్యాల పట్ల అవగాహన కల్పించాడు. దానితో సిసి సర్క్యులర్‌పై చర్చ ముగిసి మహాసభ ఒక అవగాహనకు వచ్చింది.

ఆ విధంగా ఆ సాయంత్రం 4 గంటలకు సభా కార్యక్రమాలు ముగియగానే "తార్లగూడెం అమరుల మహాసభ హాలు" నుండి ప్రతినిధులు, రక్షణ కామ్రేడ్స్ కలిసి రెండు వరుసలలో కదులుతూ ఊరేగింపు ప్రారంభించినారు. 20 నిముషాలు జరిగిన ఊరేగింపు కమ్యూన్‌లోని వివిధ హాల్స్ గుండా కొనసాగి నిర్మల గ్రౌండ్ చేరుకున్నది. చుట్టు కొండుల ప్రతిధ్వనించేలా నినాదాలు ఊరేగింపు పొడవునా కమ్యూన్ అంతా మారుమోగినాయి.

కామ్రేడ్ నిర్మల గ్రౌండ్‌లో ఎర్రజండా వద్ద నూతన కమిటీ సభ్యులు ఒకే వరుసలో నిలబడగా వారికి ఎదురుగా మూడేసి వరుసలలో మిలిటరీ క్రమశిక్షణతో కామ్రేడ్సందరూ నిలబడినారు. డివిజనల్ కమిటీ మాజీ కార్యదర్శి నూతన కమిటీ సభ్యులచే ప్రతిజ్ఞ చేయించినాడు. రెండు కమిటీల కార్యదర్శులను కమ్యూన్ కామ్రేడ్సందరికి పరిచయం చేసాడు. ఆ తరువాత కార్యదర్శులిద్దరూ తమ తమ ప్రసంగాల్లో ఉద్యమ నిర్మాణ సమీక్షలో తీసుకున్న కర్తవ్యాలను అలాగే ఈ మహాసభ రూపొందించిన 5 నినాదాలను అమలుపరచడంలో ఎదురయ్యే అన్ని అడ్డంకులను పరిష్కరించి డివిజన్ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి తమ శాయశక్తుల కృషి చేస్తామని పార్టీకి హామి ఇచ్చారు.

అనంతరం మహాసభ జయప్రదంగావడానికి తమతో పూర్తిగా సహకరించిన ప్రతినిధులకు, స్టీరింగ్ కమిటీకి అలాగే రక్షణ కామ్రేడ్స్‌కు అధ్యక్షవర్గం తరపున కామ్రేడ్ నిర్మల తమ ధన్యవాదాలు తెలుపుతూ ప్రసంగించింది.

మహాసభ నిర్వహణలో తమకు అప్పగించిన బాధ్యతల్ని ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహించిన సెంట్రీ, డిఫెన్స్ మరియు కిచెన్ ఇతర కామ్రేడ్స్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ వారం రోజులు ఎంతగానో కష్టపడి సకాలంలో కమ్యూన్ అవసరాలు తీర్చుతూ పాటుపడిన ప్రొటెక్షన్ (రక్షణ) కామ్రేడ్స్‌కు మరియు మహాసభ ఏర్పాట్ల నుండి మొదలుకొని చివరి వరకు పార్టీకి అన్ని విధాల సహకరించిన గ్రామ ప్రజా సంఘానికి, ప్రజలకు కూడా నూతన కమిటీ విప్లవ అభినందనలు తెలియజేసింది.

సాయంత్రం 5 గంటలకు మహాసభ విజయవంతంగా ముగియటంతో అంతర్జాతీయ గీతం ఆలపించి ఎర్రజండాను అవనతం చేశారు.

ఆ రాత్రి కామ్రేడ్ నిర్మల గ్రౌండ్‌లో సాంస్కృతిక ప్రదర్శనలు, సాహిత్య కార్యక్రమాలు ఎంతో ఉత్సాహకరంగా జరిగాయి. గోండీ డాకలో సాముహిక నృత్య ప్రదర్శనలు, పాటలు రాత్రి 9 గంటల వరకు జరిగి కామ్రేడ్స్ అందరూ వాటిలో పాల్గొన్నారు. అదే విధంగా మహాసభ జరుగుతున్న మధ్యలో కూడా ఒకసారి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో నాటికలు, పాటలపై డాన్సులు, కవితలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉల్లాసభరితంగా మహాసభ విజయవంతంగావడానికి కామ్రేడ్స్ కృషి చేసినారు.

అంతిమంగా వీడ్కోళ్లతో కమ్యూన్ నుండి అందరు కామ్రేడ్స్ ఉత్సాహంగా నూతన కర్తవ్యాల అమలు కొరకు సెలవు తీసుకున్నారు. ❖

# చరిత్ర నుండి పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకుంటూ విజయవంతంగా ముగిసిన మాడ్ డివిజన్ మొదటి మహాసభ

గలగలపారే సెలయేళ్లు, దట్టమైన గుట్టలతో నిండినది మాడ్ ప్రాంతం. భౌగోళికంగా తనదైన రక్షణ కవచం కలిగివున్న ప్రాంతం. మహాన్ భుంకాల్(1910), పరాల్‌కోట సాయుధ తిరుగుబాటు (1825)ల చరిత్ర వారసత్వంతో గత 13 సంవత్సరాలుగావిప్లవ పోరాటలలో ప్రజలు కదులుతూండడంతో విప్లవోద్యమం ముందంజ వేస్తోంది. ఉద్యమావసరాలు పెరుగుతూ ఒక దళం నుండి ఐదు దళాలుగా ఎదిగిన మాడ్ ప్రాంతానికి ఒక డివిజన్ రూపం ఇవ్వాలని జులై `99లో ప్రత్యేకంగా ప్లీనం నిర్వహించుకున్నాం. ఆ ప్లీనం నిర్దేశించిన కర్తవ్యాలతో ఏరియాలో అడుగుపెట్టిన నలుగురు కామ్రేడ్స్ కోటెనార్‌లో అమరులైె కూడ ఈ మహాసభ నాటికి సంవత్సరం దాటింది. మాడ్ డివిజన్ మొదటి మహాసభను విప్లవోత్తేజంతో కొయ్యూరు అమరుల కమ్యూన్‌లొ అక్టోబర్ 22,2000 న ప్రారంభించి జరుపుకోవడమైంది.

ప్రతినిధులందరూ నిర్దేశించుకున్న స్థలానికి ముందుగానే వచ్చారు. డివిజన్‌నందలి గెరిల్లా దళాలన్నీ మహాసభ సందర్భంగా ఎలర్ట్‌గా వుండడమేకాక శత్రు దాడి జరిగినట్లయితే త్రిప్పికొట్టేందుకు అన్ని జాగ్రత్తలు ప్రత్యక్షంగా తీసుకున్నాయి.

మహాసభ మొత్తం ప్రాంగణానికి`కొయ్యూరు అమరుల కమ్యూన్' పేరు పెట్టగా, అక్కడున్న గెరిల్లాలందరినీ రెండు ప్లటూన్‌లుగా విభజించి వేర్వేరు స్థలాల్లో వుంచి, వాటికీ ఇతర చోట్లకీ కూడ వేర్వేరు అమరుల పేర్లు పెట్టడం జరిగింది. కామ్రేడ్ అఖిల, లక్ష్మి టెంట్, కామ్రేడ్ రాజే మెడికల్‌టెంట్, జారవాడ అమరుల కిచెన్, కామ్రేడ్ విక్రమ్ పేరేడ్ గ్రౌండ్, కోటెనార్ అమరుల మహాసభ హాల్, తార్లగూడెం అమరుల ద్వారం, ధీరిమురుం అమరుల సాంస్కృతిక వేదిక, కామ్రేడ్ నిర్మల `ఎ'సెంట్రీ పోస్ట్, కామ్రేడ్ రాకేశ్ `బి' సెంట్రీపోస్టు ఇలా అమరుల పేర్లు పెట్టి వారిని అడుగడుగున స్మరించుకోవడం జరిగింది.

అక్టోబర్ 22న ఉదయం 10-30 గంటలకు డివిసి కార్యదర్శి కామ్రేడ్ కోస జండా ఎగురవేయగా కార్యక్రమాలు ప్రారంభమైనాయి. సుత్తీకొడవలి పాట అనంతరం కామ్రేడ్ కోస మాట్లాడుతూ మహాసభకు వున్న ప్రాధాన్యత వివరించాడు. ఇప్పటివరకు మాడ్‌డివిజన్‌లొ దాదాపు14 సంవత్సరాలుగా జరిగిన చరిత్రనుండి గుణపాఠాలు తీసుకొని నూతన కర్తవ్యాలు రూపొందించుకోవాల్సిన సమయమిదని మాట్లాడిన తదుపరి కామ్రేడ్ భీమన్న స్థూపావిష్కరణ చేశాడు. 2 నిముషాలు మౌనం పాటించి జోహార్లు పాట పాడి అమరవీరులకు జోహార్లు అర్పించడం జరిగింది. తర్వాత కామ్రేడ్ భీమన్న మాడ్‌లో వున్న పార్టీని నిలబెట్టడానికి కృషిచేసిన అమరుల గురించి, అలాగే డికె, ఏపి, ఎన్‌టి, బీహార్ అమరుల గురించి, సిసి కామ్రేడ్స్ శ్యాం, మహేశ్, మురళిలు మన ఉద్యమం ముందుకు తీసుకొని పోవడానికి చేసిన కృషి గురించి మాట్లాడి వారి ఆశయాన్ని ముందుకు తీసుకొనిపోవడానికి శపథం చేసి పట్టుదలతో కృషి చెయ్యాలని ముగించాడు.

కామ్రేడ్ విక్రం గ్రౌండ్ నుండి జులుస్ మొదలయి విప్లవ నినాదాలతో, విప్లవ పాటలతో అడవంతా మారుమోగింది. డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కోస జండా పట్టుకొని ముందు నడుస్తుండగా మిగిలిన కామ్రేడ్స్ బ్యానర్స్ పట్టుకొని కొయ్యూరు అమరుల కమ్యూన్ నుండి కిచెన్ మీదుగా తాళ్లగూడెం అమరుల ద్వారం నుండి కోటెనార్ అమరుల ద్వారం వరకూ చేరుకున్నారు. తర్వాత మహాసభ ప్రతినిధులు, హాలు ముఖద్వారం వద్ద నిలబడగా, డివిసిఎం కామ్రేడ్ పాండు ఆహ్వానం పలికాడు. ప్రతినిధులు హాలులోకి చేరుకున్న తర్వాత డివిసి కార్యదర్శి సభ ఆమోదానికై అధ్యక్షవర్గం, స్టీరింగ్ కమిటీల పేర్లను ప్రపోజ్ చేశాడు.

కామ్రేడ్స్ జూరి, రాధ, రాజ్‌మన్‌లు అధ్యక్షవర్గంగా కామ్రేడ్ కోస, కిరణ్, పాండు, సైనులతో స్టీరింగ్ కమిటీగా సభ ఆమోదంతో ఎన్నుకోవడం జరిగింది.

ఆ తదపరి ఎస్‌జడ్‌సి కార్యదర్శి కామ్రేడ్ భూపతి "మాడ్ డివిజన్‌లో మహాసభ జరుగుతోంది. ప్రజాగెరిల్లా సైన్యం ఏర్పాటు చేసుకుంటున్న సందర్భంగా ఇది జరగడం మరో విశేషం. మాడ్ ప్రజలు అత్యంత సాహసికులు, పోరాట యోధులు. ఇక్కడి స్త్రీ-పురుషులే కాదు, ఆనాడు పిల్లలు కూడా రక్తసిక్త త్యాగాలతో వలసవాద వ్యతిరేక పోరాటంలో నిలిచి సామ్రాజ్యవాదాన్ని మట్టుబెట్టడానికి సాయుధ మార్గాన్ని అవలంభించినవారే. ఈ రోజు మన పార్టీ వీరి ముందు విముక్తి ప్రాంతాల లక్ష్యాన్ని వుంచుతున్నది. చరిత్రలో తమ ప్రజాస్వామిక ప్రియత్వాన్ని చాటుకున్నఇక్కడి ప్రజలు నేటి నూతన ప్రజాస్వామిక విప్లవంలో చివరి వరకు ఖచ్చితంగా నిలుస్తారు. వారి కర్తవ్యాన్ని నెరవేరుస్తారు.

గత 15 సంవత్సరాలుగా విప్లవోద్యమంలో నిమగ్నమై మాడ్ డివిజన్‌లోని దళాలు కృషిచేస్తున్నాయి. వీరి కృషి ఫలితంగానే గత సంవత్సరమే ఇదొక డివిజన్ రూపం తీసుకున్నది. ఇక్కడ మనం అనేక త్యాగాలు చేస్తూ మాడ్ కొండలను ఎరుపెక్కిస్తున్నాము. మాడ్ కొండల గొప్పతనం నేడు దేశవ్యాపితంగా తెలిసింది. వాకుల్‌వాహిలో 24 మంది పోలీసులు-గూండాలను ఒక్క పెట్టున మట్టుబెట్టి భారత చరిత్రలోనే అపూర్వమైన ఘటనగా నిలిపిన ఘనత మన మాడ్‌దే. మన మాడ్ కొండలు భారత విప్లవోద్యమంలో, గెరిల్లా యుద్ధ తంత్రంలో ఒక గొప్ప భూమికను పోషిస్తాయి. వీటికి వ్యూహాత్మకమైన ప్రాముఖ్యత వుంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మాడ్ యువతను మన ప్రజా గెరిల్లా సైన్యంలో చేర్చుకోవాలి. మాడ్ కొండలు వారివేనని ప్రజా యుద్ధం ద్వారా

ప్రకటిద్దాం...... యుద్ధంలో తొలి నునివెచ్చని నెత్తుర్లను ధారపోసిన మాడ్ బిడ్డ గుడ్సు సాక్షిగా మాడ్‌ను విముక్తి ప్రాంతానికి కేంద్రం చేద్దాం....... ” అంటూ మాడ్‌కున్న ప్రాముఖ్యతను వివరించాడు.

అదే రోజు కామ్రేడ్ కిరణ్ స్టీరింగ్ కమిటీ తరపున అమరవీరులకు జోహార్లు తీర్మానం ప్రవేశపెట్టాడు, మాడ్ ఉద్యమంలో పనిచేసి అమరులైన కామ్రేడ్స్ అందరికీ కామ్రేడ్ ప్రభాకర్ (జాంబ్రి), శ్రీకాంత్, రాకేశ్, సోమన్న, సబిత, కవిత, గుడ్సా సానుభూతిపరుడు కామ్రేడ్ లింగా, సంగసభ్యుడు ధనిరాం కొడో, చిన్న వయస్సులో అమరురాలయిన దళసభ్యురాలు కామ్రేడ్ రాజేలకు అలాగే దేశంలోని విప్లవోద్యమాన్ని ఉన్నత స్థాయికి తీసుకుపోవడానికి మార్గదర్శకత్వంనందించిన సిసి కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళి లకు, ఎన్‌టి, ఏపి, డికె, బీహార్, కెటి, టిఎన్ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించింది.

అలాగే, మౌలిక డాక్యుమెంట్‌లు, నిబంధనావళి-కార్యక్రమం, వ్యూహం-ఎత్తుగడలు, గెరిల్లా జోన్స్ పరస్పెక్టివ్, అలాగే డివిజన్ పిఓఆర్ కామ్రేడ్ పాండు. రాజకీయ తీర్మానం, ఎస్‌జడ్‌సి పిఓఆర్ కామ్రేడ్ కోసాలు ప్రవేశ పెట్టగా కొద్ది సవరణలతో సభ ఆమోదించి తీర్మానాలు చేసింది.

చివరగా విమర్శ-ఆత్మవిమర్శ కొనసాగిన పిదప నూతన డివిసిని సభ ఎన్నుకుంది. ముగ్గురు పాత డివిసిఎంలు కాగా ఒకరిని కొత్తగా ఎన్నుకొన్నారు. నలుగురితో కొత్త డివిసి ఏర్పడింది. అలాగే కొత్త కార్యదర్శిగా కామ్రేడ్ కోసాను నూతన కమిటీ తిరిగి ఎన్నుకున్నది.

చైనా అక్టోబర్ విప్లవం 51వ సంవత్సరం సందర్భంగాఇదే కమ్యూన్‌లో సభ జరిగింది. ఈ సభలో కామ్రేడ్ భూపతి మాట్లాడుతూ ప్రపంచంలో ఒక కొత్త వ్యవస్థను ఆవిష్కరించిన ఆ విప్లవం గూర్చి అలాగే ఆ విప్లవం నుండి నేర్చుకోవలసిన విషయాల గూర్చి వివరించాడు.

సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు పాడడంతోపాటు “*పీపుల్స్‌వార్‌త లాల్‌ఫౌజ్, లాల్ ఫౌజ్ మావ లాల్ ఫౌజ్ లక్ష్ మావ దేశ్ సబ్బె ముక్తి కీయన మంతయే*” అనే మార్చింగ్ పాటపై నృత్య ప్రదర్శన జరిగింది.ఇలా అక్టోబర్ 26 ఉదయం కాన్ఫరెన్స్ చివరి రోజున హాలు నుండి ఊరేగింపుగా వెళ్లి కామ్రేడ్ విక్రం గ్రౌండ్‌లో మహాసభ ముగింపుగా గెరిల్లా కామ్రేడ్స్ అందరు హాజరయ్యారు. జండా ముందు ఎస్‌జడ్‌సి కార్యదర్శి కామ్రేడ్ భూపతి ప్రమాణ స్వీకారం చేయించాడు.

దేశ అంతర్జాతీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతూ మన చుట్టూ విప్లవానుకూల పరిస్థితులు వున్నాయి. వీటిని సద్వినియోగపరచుకోవాలి. ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి బలహీనతలను పోగొట్టుకోవడం అవసరమని నూతన కార్యదర్శి కోస పేర్కొన్నాడు. అంతర్జాతీయపాట పాడి జండా దించడంతో మహాసభ ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. ❖

*(..... 22 పేజీ తరువాయి)*

తప్పులను సవరించుకోవాలి.

15. సామ్రాజ్యవాద, భూస్వామ్య, పితృస్వామ్య సంస్కృతిని తుదముట్టించి నూతన ప్రజాస్వామిక సంస్కృతిని నెల కొల్పడానికిగానూ డివిజన్ స్థాయిలో సాంస్కృతిక దళాన్ని ఏర్పరచడానికి కృషిచేయాలి.
16. ప్రభుత్వ నూతన అటవీ విధానాన్ని వ్యతిరేకిస్తూ, అడవిపై ఆదివాసులదే హక్కు నినాదంగా విప్లవ పోరాటాలను చేపట్టాలి.

## కాన్ఫరెన్స్ నినాదాలు

* *స్థానిక నాయకత్వాన్ని పెంపొందిద్దాం - ఏరియా కమిటీలను బలోపేతం చేద్దాం!*
* *స్థానిక స్థాయిలో బలమైన పార్టీని నిర్మిద్దాం- స్వీయాత్మక బలగాలను పెంచుకుందాం!*
* *గ్రామ రాజ్య కమిటీలను నిర్మిద్దాం- గ్రామ గ్రామాన పీడిత ప్రజల రాజ్యాధికారాన్ని స్థాపిద్దాం!*
* *ప్రజా మిలీషియాను నిర్మిద్దాం - ప్రతిఘటనలో ప్రజల పాత్రను పెంచుదాం!*
* *బేస్ ఏరియాలను నిర్మిద్దాం - విముక్తి ప్రాంత ఏర్పాట్లకై పునాదులు వేద్దాం!*
* *సాహసించి పోరాడుదాం - ప్రభుత్వ దాడిని ఓడిద్దాం!*
* *అమర వీరులకు జోహార్లు!*
* *అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకుపోదాం!*
* *నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి!*

---

*(..... 14 పేజీ తరువాయి)*

జాతులకు జేజేలు తెలియజేస్తూ; భారత పాలకవర్గాలు విప్లవోద్యమంపై ప్రారంభించిన మొదటి అణచివేత దాడిని ఎదుర్కొని ఓడించాలని పిలుపునిస్తూ కాన్ఫరెన్స్ తీర్మానించింది.

23 డిసెంబర్ నాడు సాయంత్రం 3వ మహాసభను విజయవంతంగా ముగించుకొని విప్లవోత్తేజాన్ని నింపుకుని తిరిగి గ్రౌండులో పిజిఏ గెరిల్లాలు, ప్రతినిధులు సమావేశమయ్యారు. నూతన కార్యదర్శి కామ్రేడ్ లచ్చన్న నూతనంగా ఎన్నికయిన కమిటీ గురించి తెలియజేస్తూ, కాన్ఫరెన్స్ నిర్ణయించిన ప్రధాన కర్తవ్యాన్ని అమలుపరచుటకు సాహసంగా పోరాడాల్సిందిగా, దండకారణ్యాన్ని విముక్తి ప్రాంతంగా చేసే కృషిలో పార్టీ నాయకత్వం కింద ప్రజాసంఘాలు, పిజిఏ సమైక్యమయి పోరాడాల్సిందిగా కోరుతూ ముగించాడు. “నిర్మిద్దాం - నిర్మిద్దాం విముక్తి ప్రాంతాన్ని నిర్మిద్దాం (బనాకీకల్ బనాకీకల్ ఆధార్ ఇలాఖ బనాకీకల్), దండకారణ్యాన్ని విముక్తి ప్రాంతం చేద్దాం” అంటూ నినాదాలు మార్మోగాయి. అనంతరం అందరూ కలిసి ఇంటర్నేషనల్ గీతాన్ని ఆలాపించడంతో కాన్ఫరెన్స్ ముగిసింది. మొదటి నుండి చివరి వరకుషెడ్యూల్ ప్రకారం సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉత్సాహాన్నిచ్చాయి. ❖

# విజయవంతంగా ముగిసిన ఉత్తర బస్తర్ 3 వ డివిజన్ మహాసభ

ఉత్తర బస్తర్ డివిజన్ మహాసభ 3-11-2000 నుండి 7-11-2000 వరకు జరిగింది. ఇందులో 21 మంది ప్రతినిదులు, ఇద్దరు డివిసి సభ్యులు, పై కమిటీ నుండి ఇద్దరు సభ్యులు పాల్గొన్నారు.

మహాసభలో పాల్గొవడంకై వచ్చిన పార్టీ సభ్యులు/సభ్యురాళ్లు మరియు ప్రొటెక్షన్కై వచ్చిన కామ్రేడ్స్ అందరూ నినాదాలు రాసిన ప్లేకార్డులు, బ్యానర్స్ పట్టుకొని ఇద్దరు ఇద్దరుగా "తాళ్లగూడెం అమరవీరుల ప్రధాన ద్వారం" వద్ద లైన్లుగా నిల్చున్నారు. "భారత కమ్యూనిస్టు పార్టీ(మా-లె)[పీపుల్స్‌వార్] ఉత్తర బస్తర్ 3వ మహాసభను విజయవంతం చేద్దాం!" అన్న బ్యానర్‌ను అగ్రభాన ఇద్దరు మహిళా ప్రతినిధులు పట్టుకున్నారు. వూరేగింపుకు ముందుభాగాన డివిజనల్ కమిటీ కార్యదర్శి సుత్తీ కొడవలి హత్తిన జండా పట్టుకోగా మరో డివిసిఎం నినాదాలిస్తూనే ఊరేగింపు నిర్వహణా బాధ్యతలు వహించాడు. ఈ ఊరేగింపు కొయ్యూరు అమరుల ప్రధాన ద్వారం గుండా సాగిపోతూ కామ్రేడ్ పూల్‌బత్తి గ్రౌండ్‌లోకి ప్రవేశించింది. ఇందులో "ప్రజా గెరిల్లా సైన్యం జిందాబాద్! దండకారణ్యంను బేస్ ఏరియా చేద్దాం1 భారత కమ్యూనిస్టు పార్టీ(మా-లె)[పీపుల్స్‌వార్] జిందాబాద్, మార్క్సిజం - లెనినిజం - మావో ఆలోచనా విధానం వర్ధిల్లాలి! రకరకాల రివిజనిజం నశించాలి.......... అమర వీరుల ఆశయాన్ని కొనసాగిస్తాం.... కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళి.... డికెనందలి తాళ్లగూడెం, ఛురియా, ఉత్తర బస్తర్ అమరులకు పేరు పేరునా జోహార్లు" తెలిపారు.. మధ్య మధ్యన ఆగుతూ "పీపుల్స్‌వార్‌త లాల్‌ఫౌజ్" పాట పాడుతూ..... నినాదాల్తో సభ్యులు ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు.

ఆ తదుపరి గ్రౌండులో అందరూ వరుసల వారీగా నిలబడగా డివిజన్ సెక్రటరీ సుత్తీ కొడవలిగుర్తు వున్న ఎర్రజండా ఎగురవేయడంతో మహాసభ ప్రారంభమైంది...... వెంటనే కామ్రేడ్ రాందేర్ జండాపాట గోండీలో పాడాడు. ఆ తదుపరి సెక్రటరీ గత 5 సంవత్సరాల జిల్లా ఉద్యమంలోని జయాపజయాలను సంక్షిప్తంగా వివరించాడు.

`95లో డివిజన్ నందు 3 దళాలు, 26 సభ్యులుండగా ప్రస్తుతం 4 గెరిల్లా దళాలు, ఒక ఎస్‌జిఎస్ మొత్తం 55 మంది సభ్యులున్నారనీ, దీన్నికై ముఖ్యంగా మన అమరులు డివిజన్‌లోని పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు, విప్లవ ప్రజానీకం యొక్క కృషి కారణమని వివరించాడు. అలాగే డిఎకెఎంఎస్, కెఎంఎస్, సహకారసంఘం, ఏబిఎస్‌లు సంఘటిత పడడం అభివృద్ది చెందడాన్ని వివరించాడు. అలాగే, కొన్ని గ్రామాల్లో జిఆర్‌సిల. జిఆర్‌డిల, పార్టీ సభ్యుల సంఖ్య పెరగడంలనూ పేర్కొన్నాడు.

అలాగే డివిజన్ వ్యాప్తంగా జరిగిన వివిధ ప్రజాపోరాటాలు, వాటిలో కదలిన ప్రజలు సాధించిన ప్రధాన విజయాలను పేర్కొంటూ ముఖ్య లోపాలను వివరించాడు. డివిజన్ కమిటీ యొక్క వ్యక్తిగత పనివిధానం..... స్పాంటేనిటీ, తదితల లోపాల వల్ల ఉద్యమానికి జరిగిన నష్టాన్ని వివరిస్తూ ఈ బలహీనతల నుండి బయటపడడానికి డివిసి సీరియస్‌గా కృషి చేయాలని ముగించాడు. తదుపరి కామ్రేడ్స్ నినాదాలిస్తూ స్తూపం వద్దకు వెళ్లి చుట్టూ మూడు వరుసలలో నిలబడగా కామ్రేడ్ పద్మ స్థూపాన్ని ఆవిష్కరించింది. అమరవీరులను పేరు పేరునా స్మరిస్తూ వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారి ఆశయ సిద్ధికి మనమంతా బద్దులం కావాలని కోరింది. తదుపరి 2 నిముషాలు మౌనం పాటించిన పిదప కామ్రేడ్ మంగ్డు జోహార్లు పాట పాడాడు. తదుపరి కామ్రేడ్ దస్రు (డివిసిఎం) ప్రతినిధులను, పై కమిటీ సభ్యులందరిని మహాసభ హాలులోకి ఆహ్వానించాడు. ప్రొటక్షన్ కామ్రేడ్స్ అంతా వారి వారి పనుల్లోకి పోయారు. తరువాత `3'వతేదీ ఉదయం 9-30కు మొదటి సెషన్ ప్రారంభమైంది.

ప్రారంభ సెషన్‌లో మహాసభ నిర్వహణకై ముగ్గురు సభ్యులతో ఒక అధ్యక్ష వర్గాన్ని కార్యదర్శి ప్రతిపాదించగా సభ చప్పట్లతో ఆమోదం తెలిపింది. ఇద్దరు డివిసి సభ్యులు స్టీరింగ్ కమిటీగా వున్నారు. అమర వీరులను స్మరిస్తూ ముఖ్యంగా డివిజన్ అమరుల్ని అందర్నీ పేరు పేరునా పేర్కొంటూ (వారిస్థాయి) జోహార్లు తెలుపుతూ ఒక తీర్మానాన్ని డివిసిఎం కామ్రేడ్ దస్రు ప్రవేశపెట్టగా జోహార్లు తెలిపారు. తదుపరి జైలులోని మన కామ్రేడ్స్, విడుదలను డిమాండ్ చేస్తూ సభ సందర్భంగా వారికి విప్లవాభినందనలు తెలుపుతూ ఒక తీర్మానం జరిగింది.

తదుపరి డికె ఎస్‌జడ్‌సి కార్యదర్శి కామ్రేడ్ భూపతి మాట్లాడుతూ "మన దండకారణ్య విప్లవోద్యమం గత 20 ఏళ్లల్లో ఎంతో విస్తరించింది. సంఘటితపడింది. ఇక్కడ గతంలో బస్తర్-గడ్‌చిరోలి డివిజన్‌లు మాత్రమే వుండగా, విప్లవోద్యమ విస్తరణలో, వికాసంలో భాగంగానే బస్తర్ 1995లో రెండుగా విడిపోయి ఉత్తర-దక్షిణ బస్తర్‌లుగా ఉనికిలోకి వచ్చాయి. అలా ఉనికిలోకి వచ్చిన ఉత్తర బస్తర్ మరింతగా ఎదిగి, సంఘటితమై ఇప్పుడు విడిగా తన తొలి మహాసభను జరుపుకుంటుంది. మన దండకారణ్యంలో జరుగుతోన్న ఒక్కొక్క మహాసభకు ఒక్కొక్క ప్రాముఖ్యత వెన్నంటి వస్తోంది.

ఉత్తర బస్తర్‌లో మన ఉద్యమం విస్తరించకూడదనీ, బలపడకూడదనీ శత్రువు పిచ్చిగా ప్రయత్నించాడు. మన దళాల నిర్మూలనకు వాడు ఎన్నెన్నో పోలీస్ అభియాన్‌లు నిర్వహించాడు. ప్రజా వ్యతిరేక భూస్వామ్య-పెత్తనందారి శక్తులను సమైక్యం చేసి వాడు మనపైకి రెచ్చగొట్టాడు. వీటన్నింటిని విశాల ప్రజారాశుల మద్దతుతో మనం ఓడించాం. ఇంతేకాదు, ఉత్తర బస్తర్‌లో మనం ముందునుండి ఒక తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నాం. అది మతతత్వ శక్తుల అంటే మతోన్మాదుల,సాయుధ దాడులను కూడా ఎదుర్కొన్నాం. దండకారణ్యంలో ఎక్కడా ఈ సమస్య ఇంత తీవ్రంగా లేదు. ఈ మతోన్మాద శక్తులు స్థానిక ఆదివాసీ ప్రజల అస్థిత్వానికి ప్రమాదంగా తయారైనాయి. ఆదివాసీ ప్రజల తరతరాల సంస్కృతిని నాశనం చేయపూనుకొని దాడులు చేస్తున్నవి. వాటితో

మనం మన ప్రజలు ఇంకా ధృఢంగా, పోరాడి పూర్తిగా ఓడించాల్సిన అవసరం వుంది.

ఉత్తర బస్తర్‌లో తర తరాల సంప్రదాయ గోటుల్ సెక్స్ వ్యవస్థ కొనసాగుతున్నది. దీని మంచి-చెడ్డలను ప్రజలకు మన పార్టీ వివరించి మారుతున్న ప్రపంచ పరిస్థితులలో స్త్రీలకు పీడగా, అవమానకరంగా తయారైన గోటుల్ వ్యవస్థ రద్దుకు పోరాడుతున్నాం.

ఇక్కడ నెలకొని వున్న అనేక ప్రత్యేక, సంక్లిష్ట సమస్యలను మనం ఇంకా ఇంకా లోతుగా, నిర్దిష్టంగా అధ్యయనం చేయాలి. మిగతా బస్తర్ ప్రజల్లాగే ఉత్తర బస్తర్ ప్రజలు కూడా 1910 భుంకాల్‌లో ధైర్యంగా పాల్గొన్నారు. భుంకాల్(విప్లవం) బ్రిటీష్‌వాడి గుండెలను గడగడలాడించింది. ఆ జ్ఞాపకాలతో, ఆ త్యాగాల స్ఫూర్తితో మనం నేటి బస్తర్ ప్రజను మన విప్లవ పోరాటాల్లోకి ఇంకా పెద్ద ఎత్తున కదలించాలి. ఇవ్వాళ మన లక్ష్యం దండకారణ్యాన్ని విముక్తి ప్రాంతం చేయడంగా పెట్టుకున్నాం. ప్రజా గెరిల్లా సైన్య నిర్మాణం మన తక్షణ కర్తవ్యం. ప్రజాసైన్యం లేకుండా ప్రజలకుండేదేమీ లేదు. ఇక్కడి ప్రజలకు సైనిక అనుభవాలున్నాయి. వీరి అనుభవాలను `ఎరుపెక్కించడం' మన పార్టీ బాధ్యత. గత 6 మాసాలలోనే మన డివిజన్ పార్టీ సభ్యుల సంఖ్య దాదాపు రెట్టింపయింది. ఇదే స్ఫూర్తితో మనం ఇంకా గట్టిగా పనిచేస్తే, దినదినం బ్రహ్మాండంగా పెంపొందుతున్న విప్లవ పరిస్థితుల్లో మన పిజిఎ సంఖ్య ఎన్నోరెట్లు పెరగడమేగాదు, మన గెరిల్లా యుద్ధం తీవ్రమై, ఉన్నత యుద్ధ ఫార్మేషన్స్, యుద్ధతంత్రాలు చేపట్టి రెగ్యులర్ సైన్యంగా వృద్ధి చెంది తీరుతామని చెప్పవచ్చు. ఇది విప్లవాల యుగం-విప్లవిస్తే జయం మనది- అందుకే మరింత దృఢదీక్షతో విప్లవిద్దాం......."అంటూ తన ప్రసంగాన్ని ముగించాడు.

తర్వాత పార్టీ కార్యక్రమం-నిబంధనావళిని ప్రవేశ పెట్టగా కొన్ని ముఖ్య సవరణలతో ఆమోదించారు.

ఆ తదుపరి వ్యూహం-ఎత్తుగడలు, డాక్యుమెంట్‌పై చర్చ జరిగి కొన్ని సవరణలతో ఆమోదించారు. అలాగే గెరిల్లాజోన్ డాక్యుమెంట్ కూడా, సవరణలతో ఆమోదించారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితి- మన కర్తవ్యాలపై చర్చజరిగిన పిదప ఈ డాక్యుమెంట్‌ను కూడా సవరణలతో ఆమోదించారు.

ఆర్థిక పాలసీ డాక్యుమెంటు ప్రవేశపెట్టగా దాన్ని కూడా ఆమోదించారు.

అలాగే ఎస్‌జడ్‌సి అందించిన పిఒఆర్‌ని ఎస్.జడ్.సి.సభ్యుడు వివరించగా కొన్ని చిన్న చిన్న విషయాలతోపాటు, కొన్ని పదాల మార్పులుండాలని ఆ డాక్యుమెంటును ఆమోదించారు.

డివిజన్ సమీక్ష వివరించాక చర్చ జరిగింది.

దీనిలో

1. కరువు సమస్య మీద కొన్ని పాకెట్స్‌లోనయినా (సమస్య వున్న దగ్గర) ప్రజలను స్టేట్‌కు వ్యతిరేకంగా కదిలించాల్సి వుండే.
2. ఎస్‌జిఎస్‌ల సమీక్ష విడిగా రాయాలి
3. సంజయ్ శుక్లా అనే విద్యార్థిని ఇన్‌ఫార్మర్ పేరుతో వివరణ లేకుండానే చంపడం తప్పని గుర్తిస్తూ గుణపాఠాలు తీసుకుంటున్న నేపథ్యంలో కొన్ని పేరాలు కలపాలి.
4. డికెఎంఎస్- కెఎఎంఎస్ వారికి ఎడ్యుకేషన్ ఇచ్చింది చేర్చాలి.
5. పెద్ద గ్రామాల కాంట్రాక్టు, అడవి నరికివేత ఆపడం గురించి వివరమైన లేఖలు శాఖలకు అందజేయాలి. ఈ చేర్పులు మార్పులతో డివిజన్ సమీక్ష ను ప్రతినిధులు ఆమోదించారు.

కొత్తగా ఏర్పడ్డ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాన్ని ఆహ్వానిస్తూనే కేవలం ఛత్తీస్‌గఢ్ ఏర్పాటుతోనే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కావని పేర్కొంటూ విశాల బస్తర్‌ను ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కలుపడాన్ని మహాసభ నిరసించింది. రాజకీయంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా చరిత్రలో బస్తర్ ఎప్పుడూ విడిగానే అస్తిత్వం నిలుపుకుంటూ వస్తున్నది. బస్తర్ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధి కొరకు ప్రత్యేక ప్రజాస్వామ్య బస్తర్ రాష్ట్రాన్ని మహాసభ డిమాండ్ చేసింది. ఈ డిమాండ్‌పై కార్మికుల, రైతుల, విద్యార్థుల, మేధావుల మద్దతును కూడగట్టాలని నిర్ణయించింది.

అలాగే ముగ్గురు కామ్రేడ్స్‌ను డికె మహాసభకు ప్రతినిధులుగా పంపాలని తీర్మానించింది.

అలాగే మహాసభ నిర్ణయించిన కర్తవ్యాలను, తీర్మానాలను దృఢదీక్షతో అమలు చేయడంకై మహాసభ ముగ్గురితో డివిసిని ఎన్నుకోగా, ఆ కమిటీ కామ్రేడ్ దస్రును కార్యదర్శిగా ఎన్నుకుంది.

చివరగా బడ్జెట్‌పై చర్చ జరిగి ఆదాయ వ్యయాలను ఆమోదించారు.

**చివరగా మహాసభ కింది కర్తవ్యాలు చేపట్టింది**

1. ఉదారవాదం, వ్యక్తిగత పనివిధానం, స్పాంటేనిటీ, ఆర్థికవాద ధోరణులకు వ్యతిరేకంగా పోరాడుదాం
2. ఏసిలను రాజకీయంగా ఎదిగిస్తూ వర్గ పోరాటాన్ని ఉధృతం చేద్దాం
3. పార్టీ నిర్మాణాలను విస్తృత పరచి ప్రజారాజకీయాధికార అంగాలను నిర్మిద్దాం!
4. రిక్రూట్‌ను పెంచుకుందాం! పీపుల్స్ గెరిల్లా ఆర్మీని విస్తృత పరుద్దాం!
5. ప్రజా మిలీషియాను బలోపేతం చేద్దాం. ప్రజా యుద్ధాన్ని అభివృద్ధి చేద్దాం!
6. కమిటీల పనివిధానాన్ని చక్కదిద్దుకుందాం. స్థానిక నాయకత్వాన్ని అభివృద్ధి చేద్దాం!

చివరగా నినాదాలిస్తూ కామ్రేడ్ నిర్మల హాలు నుండి అందరూ ఊరేగింపుగా వచ్చి కామ్రేడ్ పూల్‌బత్తి గ్రౌండ్‌లో 3 వరుసలుగా నిలబడ్డారు. కొత్తగా ఎన్నికైన నూతన కమిటీని క్యాంపుకు ఎస్.జడ్.సి. సభ్యుడు కా. సుఖ్‌దేవ్ పరిచయం చేయడం జరిగింది. ఈ కమిటీ కామ్రేడ్ దస్రును కార్యదర్శిగా ఎన్నుకొందని క్యాంప్‌కు వివరించాడు. తరువాత కామ్రేడ్ దస్రు పిఎంలందరితో ప్రతిజ్ఞ చేయించాడు. తదుపరి ఇంటర్‌నేషనల్ పాటతో జండా దించగా మహా సభ ముగిసింది. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు సంబరంగా జరుపుకున్నారు. ❖

# విజయవంతంగా ముగిసిన గడ్‌చిరోలి డివిజన్ 3 వ మహాసభ

కొయ్యూరు అమరవీరుల కమ్యూన్‌లో కామ్రేడ్ దీపక్ హాల్‌లో నవంబర్ 9-12వరకు మహాసభ జరిగింది. శాక్ సెక్రటరీలు, శాక్ మెంబర్స్, డివిసిఎంలు కలిసి మొత్తం 26 మంది డివిజన్ నుండి, ఎస్‌జెడ్‌సిఎంలు ఇద్దరు, పరిశీలకునిగా బాలాఘాట్ నుండి ఒక డివిసిఎం ఇందులో పాల్గొన్నారు.

కామ్రేడ్ విక్రం గ్రౌండ్‌లో 9/11/2000 నాడు ఉదయం 9 గంటలకు ప్రొటక్షన్ కామ్రేడ్స్, ప్రతినిధులు అందరూ గుమిగూడారు. డివిజన్ సెక్రటరీ కా.వికాస్ జండానెగురవేయడంతో జండాపాట పాడిన తర్వాత 5 సంవత్సరాలలో ఉద్యమం ఎదుర్కొన్న ఆటుపోట్లను సంక్షిప్తంగా మాట్లాడిన తర్వాత కామ్రేడ్స్ అందరూ జండాలు, బ్యానర్లు పట్టుకొని విప్లవ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా కాన్ఫరెన్స్ హాలు ముందుకు వెళ్లారు. హాల్ ముందు నిర్మించిన అమరవీరుల స్థూపము వద్ద అందరూ నిలబడడంతో కామ్రేడ్ అశోక్ స్థూపావిష్కరణ చేసి పేరు పేరునా అమరవీరులకు జోహార్లు అర్పించారు.

అక్కడి నుండి ప్రొటక్షన్ కామ్రేడ్స్ వెళ్లిపోగా ప్రతినిధులను కామ్రేడ్ నర్మద, కామ్రేడ్ దీపక్ కాన్ఫరెన్స్ హాలులోకి ఆహ్వానించి ప్రతినిధులందరికీ స్వాగతం పలికింది. కాన్ఫరెన్స్‌ను నడిపించడానికి ముగ్గురితో కూడిన అధ్యక్షవర్గాన్ని (కామ్రేడ్స్ సృజన, తార, దినేష్) హాలు ఎన్నుకుంది. 4గురు డివిసి సభ్యులు స్టీరింగ్ కమిటీగా వున్నారు.

అధ్యక్షవర్గము కాన్ఫరెన్స్ ఎజండాను ప్రతినిధులు ముందుంచగా హాల్ ఆమోదించింది. సిసిఎం కామ్రేడ్ సాయన్న ఉపన్యాసంతో సభ ప్రారంభమైంది.

ఎజండాలోని విషయాలను ఒక్కొక్కటిగా చర్చించి కొన్ని సవరణలతో హాల్ ఆమోదించింది. పాత కమిటీ ఆత్మ విమర్శ-విమర్శ తర్వాత 5గురు సభ్యులతో కొత్త కమిటీని సభ ఎన్నుకుంది. అలాగే ఒక కామ్రేడ్‌ను ఆల్టర్‌నేటివ్ సభ్యునిగా ఎన్నుకుంది. తర్వాత కమిటీ సభ్యులు కామ్రేడ్ వికాస్‌ను సెక్రటరీగా ఎన్నుకొని హాల్‌లో ప్రకటించడం జరిగింది.

మహాసభ తీర్మానాలను చదివి వినిపించిన తర్వాత సభ ఆమోదించింది.

తర్వాత ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. హాల్ నుండి ఊరేగింపుగా కామ్రేడ్ విక్రం గ్రౌండ్‌కు వెళ్లి జండా ముందు నిలబడి క్యాంపులో వున్న కామ్రేడ్స్‌కు మహాసభ తీర్మానాలు, కొత్త కమిటీ ఎన్నిక గురించి చెప్పి కొత్త కమిటీ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. కామ్రేడ్ కోస ముగింపు ఉపన్యాసం ఇచ్చాడు. ఆఖరుగ జండా దించడంతో మహాసభ ముగిసింది.

**తక్షణ కర్తవ్యాలు**

1. ఏరియా కమిటీల సైద్ధాంతిక-రాజకీయ స్థాయిని పెంచడం ద్వారా వాటిని ఏరియా స్థాయి ఉద్యమానికి నాయకత్వం వహించే బలమైన కమిటీలుగా అభివృద్ధి చేయాలి.
2. కమిటీల పని విధానంలో కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్నీ, సమిష్టి పని విధానాన్నీ అమలులోకి తేవాలి.
3. స్థానిక ఆదివాసీ కామ్రేడ్స్‌ను, మహిళలను నాయకత్వంలోకి ఎదిగించడానికై తగిన కృషి చేయాలి.
4. రెగ్యులర్ తర్ఫీదు ద్వారా దళాల మిలిటరీ నైపుణ్యాన్ని పెంచాలి.
5. మారుతున్న శత్రు ఎత్తుగడలను అధ్యయనం చేస్తూ శత్రు బలగాలపై బలమైన దెబ్బలు తీయాలి. మిలిటరీ కర్తవ్యాల నిర్వహణ కోసం స్పెషల్ గెరిల్లా దళాలను నిర్మించాలి.
6. పెరుగుతున్న ఉద్యమ కర్తవ్యాలకనుగుణంగా రిక్రూట్‌మెంట్‌ను పెంచాలి. శత్రువు తలపెడుతున్న కోవర్ట్‌వార్ ఎత్తుగడలను ఓడించాలి.
7. స్థానికంగా పార్టీని నిర్మించడానికి కేంద్రీకరించాలి. ప్రజా సంగాల రేంజ్, జిల్లా కమిటీలను సక్రమంగా పనిచేయిస్తూ ఆయా సంగాల సభ్యత్వాన్ని విస్తృతంగాపెంచాలి.
8. ఆయా గ్రామాలపై సంగాల, పార్టీ యొక్క పట్టును పెంచుతూ బలమైన గ్రామలతో ప్రారంభించి క్రమంగా గ్రామ గ్రామాన గ్రామ రాజ్య కమిటీలను నిర్మించాలి.
9. జిఆర్‌డిలను విస్తృతంగా నిర్మిస్తూ, వాటి నాయకత్వంలో ప్రజా ప్రతిఘటనను పెంచాలి.
10. పెద్ద గ్రామాలపైనా, విద్యార్థి, ఉద్యోగస్థులపైనా మహిళలపైనా కేంద్రీకరించాలి.
11. పోరాటాల్లో ప్రజల పాత్రను పెంచాలి. పాక్షిక పోరాటాలను రాజకీయ పోరాటాలవైపుగా అంతిమంగా రాజ్యాధికారాన్ని కైవసం చేసుకునేవైపుగా మలచాలి.
12. ప్రభుత్వ బూటకపు సంస్కరణల తతంగాన్ని బహిర్గతపరుస్తూ శత్రువు చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్ధవంతంగా తిప్పికొట్టాలి. గ్రామ గ్రామాన నూతన ఆర్థిక వ్యవస్తను నిర్మించే లక్ష్యంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాలి.
13. సహకార ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలి.
14. పార్టీని, సాయుధ దళాలనూ నిర్మూలించడం ద్వారా విప్లవోద్యమాన్ని అణచివేసే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన దాడి క్యాంపెయిన్‌ను ఓడించడానికై సాహసించి పోరాడాలి. గతంలో జరిగిన దాడి క్యాంపెయిన్‌ల గుణపాఠాల నుండి నేర్చుకుంటూ *(తరువాయి 19 పేజీలో .....)*

# మన కామ్రేడ్ వినయ్ అమరత్వానికి వినమ్రంగా నివాళులర్పిద్దాం!

*(1994 మేలో బాలాఘాట్ జిల్లాలోని మాండ్వా గ్రామంలో పోలీసులు దళంపై మాటుగాచి చేసిన దాడిలో, పోలీసులను వీరోచితంగా ఎదిరిస్తూ పోరాడి అమరులైన కామ్రేడ్లలో కా. వినయ్ ఒకరు. అనివార్య కారణాల వల్ల ఆ కామ్రేడ్ జీవిత చరిత్రను ఇప్పటి దాకా 'ప్రభాత్'లో ప్రచురించలేక పోయాం. ఆలస్యంగా మాకందిన ఆ అమరుడి సంక్షిప్త జీవిత చరిత్రను పాఠకుల కందిస్తున్నాం. - సంపాదకవర్గం)*

1994 మే నెలలో బాలాఘాట్ డివిజన్లోని మాండ్వా గ్రామంలో ఒక ఇన్ఫార్మర్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు మాటుగాచి పథకం ప్రకారం మలాజ్ఖండ్ గెరిల్లా దళంపై దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు కామ్రేడ్స్ - ఆజాద్, సుఖ్లాల్, వినయ్, ప్రమీలలు అమరులైనారు. వీరిలో ఒకడైన కా. వినయ్ ఉత్తర తెలంగాణాలోని కరీంనగర్ జిల్లా ఇందుర్తి గ్రామంలో ఒక మధ్య తరగతి కుటుంబంలో పుట్టి పెరిగి అక్కడి ఉద్యమముతో పరిచయాలు ఏర్పర్చుకొని కొద్ది రోజులు అక్కడ పనిచేశాడు. 1990లో దండకారణ్య ఉద్యమంలో చేరిపోయాడు. కొద్ది కాలం గడ్చిరోలి డివిజన్లో చాముర్షి దళంలో రుషి పేరుతో పనిచేసి అక్కడి నుండి బాలాఘాట్కు పంపాలని అప్పటి ఎఫ్సి చేసిన నిర్ణయానికి కట్టుబడి 1991లో బాలాఘాట్కు చేరుకున్నాడు. అక్కడ మలాజ్ఖండ్ దళంలో సభ్యుడుగా పని చేసాడు. ఆ తర్వాత కొద్ది కాలానికి పార్టీ సభ్యత్వాన్ని కూడా పొందాడు. 1991 నుండి '94 లో అమరుడయ్యే వరకు ఉద్యమంలో ఎలాంటి ఊగిసలాటలు లేకుండా తనకు ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చాడు. దళంలో పైలట్గా, డాక్టర్గా, టీచర్గా పనిచేసాడు. దళంలోని సభ్యుల అభిమానాన్ని, విశ్వాసాన్ని చూరగొన్నాడు. దళంలో పార్టీ పద్ధతులు, క్రమశిక్షణకు ఎల్లప్పుడు కట్టుబడి వుండేవాడు. దళంలోని తన తోటి సభ్యులతో కలిసిమెలిసి వుంటూనే వారి తప్పులను ఎలాంటి మొహమాటం లేకుండా విమర్శించే వాడు. అదే సమయంలో ఇతర కామ్రేడ్సు తన తప్పులను విమర్శించినప్పుడు కూడా నిజాయితీగా ఆత్మవిమర్శ చేసుకుంటూ ఆదర్శంగా నిలిచేవాడు. తన రాజకీయ చైతన్యాన్ని పెంచుకోవడం కోసం నిరంతరం అధ్యయనం చేస్తూ తనకు తెలియని విషయాలను ఇతరుల నుండి నేర్చుకునేవాడు. జిల్లాలోని ఆదివాసీ ప్రజలలో కలిసిపోయి వారి భాషను అతి కొద్ది రోజుల్లోనే నేర్చుకుని తనకు తెల్సిన రాజకీయాలు వారికి బోధించేవాడు. ప్రతిచోట బాలలను కూడగట్టి వారికి ఆటపాటల మధ్య రాజకీయాలు చెప్పేవాడు. వారితో సంఘాలను కూడా నిర్మించాడు. ప్రజలకు, సహచర గెరిల్లాలకు వైద్య సేవలు చేస్తూ, పాటలు పాడుతూ ప్రజలతో పరిచయాలు పెంచుకునే వాడు. దళంలో మిలిటరీ టెక్నిక్ నేర్చుకోవడంలోనూ, పిటి-డ్రిల్లులు చేయడంలో మన కా. వినయ్ అందరి కంటే ముందుండేవాడు. అదే విధంగా అవకాశం దొరికిన ప్రతి గ్రామంలో యువతీయువకులకు మిలిటరీ శిక్షణనిచ్చేవాడు. ఒక నిజమైన విప్లవకారుడిగా నిరంతరం అతడు ప్రజల మంచినే కోరేవాడు. ఆ అమరున్ని జిల్లా ప్రజలు పోరు సాక్షిగా తమ హృదయాల్లో నిలుపుకున్నారు. ప్రతి సంవత్సరం జూలై 28న గుర్తు చేసుకుంటూనే వున్నారు. ఆ అమరుల ఆశయాన్ని కొనసాగిస్తామని శపథం చేస్తున్నారు.

# నమ్మకపాత్రుడైన పార్టీ సానుభూతిపరుడు కామ్రేడ్ గావడే లింగయ్యకు విప్లవ జోహార్లు!

డెబ్బై ఏళ్ల వయస్సు పైబడిన కామ్రేడ్ గావడే లింగయ్య గడ్చిరోలి జిల్లాలోని సిరొంచ తాలూకా లోని సిరికొండ గ్రామ నివాసి. 1980 దశకంలో పార్టీ గడ్చిరోలిలో ప్రవేశించిన తొలి రోజుల్లోనే అతనికి పార్టీతో పరిచయమైంది. అది క్రమంగా గొప్ప విప్లవ బంధంగా వికసించింది. అతను పార్టీ అప్పగించిన ప్రతి పనినీ ఎంతో బాధ్యతగా, నిజాయితీ పూర్తి చేసేవాడు. పార్టీ అతని దగ్గర నిల్వ చేసిన లక్ష రూపాయలను నాలుగేళ్ల పాటు పార్టీతో సంబంధం తెగినప్పటికీ నిజాయితీతో దాచిపెట్టి, అందులోంచి ఒక్క పైస కూడా ముట్టుకోకుండా పార్టీకి తిరిగి అప్పజెప్పిన నిజాయితీగల కమ్యూనిస్టు సానుభూతిపరుడాయన.

ముందుగా సిరొంచ దళం ఆ ఏరియాలో తిరిగినప్పుడు కామ్రేడ్ లింగయ్యకు పార్టీతో రెగ్యులర్ సంబంధాలుండేవి. కాని కొంత కాలం తర్వాత కొన్ని కారణాల రీత్యా సిరొంచ దళం తాత్కాలికంగా రద్దయిన తర్వాత అహిరి దళం అప్పుడప్పుడు సిరికొండ గ్రామాన్ని కాంటాక్టు చేసేది. కా. లింగయ్య దళానికి ఏరియా సమాచారాన్నంతా బాధ్యతగా పార్టీకి చెప్పేవాడు. దళానికి అవసరమైన సామానులు తెచ్చివ్వడం, దళానికి అన్నపానీయాలు సమకూర్చడం వంటి ఎన్నెన్నో పనులు ఆయన నెరవేర్చాడు. దళంతో కాంటాక్టు తెగిపోయినప్పుడు ఆయన పార్టీకి తమ ఏరియా దళాన్ని పునరుద్ధరించాలని కబురు చేసేవాడు. 1996లో ఒకసారి అహిరి దళం సిరికొండ వెళ్లినప్పుడు ఠేకేదార్ల నుండి రావల్సిన ఫండ్ వసూలు చేయాల్సిన బాధ్యత కా. లింగయ్యకు అప్పజెప్పింది. తర్వాత దళానికి మళ్లీ ఆ వూరు వెళ్లడం వీలవలేదు. అయితే కా. లింగయ్య పార్టీ చెప్పిన ప్రకారం ఠేకేదారు నుండి 1,04,000 రూపాయలు తీసుకొని తన వద్దే భద్రంగా ఉంచాడు. పార్టీ ఎప్పటికయినా తనను కాంటాక్టు చేస్తుందన్న *(తరువాయి 24 పేజీలో .....)* *(..... 22 పేజీ*

# విప్లవస్ఫూర్తితో ప్రజానాయకులుగా ఎదిగిన కామ్రేడ్స్ సింగరాయ్, ప్రసాద్, దాము తామోర్‌లకు అరుణారుణ జోహార్లు!

### కామ్రేడ్ సింగరాయ్

ఉత్తర బస్తర్ డివిజన్ నారాయణపూర్ తాలూకా బేనూర్ రేంజికి చెందిన కామ్రేడ్ సింగ్‌రాయ్ స్వగ్రామం ఇన్నర్. 80 గడపలున్న పెద్ద గ్రామమది. ప్రజలలోనే వుంటూ, వారికి నాయకత్వం అందిస్తూ విశ్వాసం చూరగొన్నవాడు సింగరాయ్.

95నుండి గ్రామ డిఎకెఎంఎస్ అధ్యక్షునిగా 98లో రేంజి కమిటీ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. రేంజి వ్యాప్తంగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడు. యువతీ యువకులకు ఆటల పోటీలు నిర్వహించి ఉత్సాహపరుస్తూ వారిని సంఘటితపరచేవాడు. గ్రామస్థులను సమిష్టి పనుల్లో కూడగట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేసేవాడు. గంజాయి సాగుకు వ్యతిరేకంగా, తునికాకు రేటు పెరుగుదలకై సాగించిన పోరాటాలలో ముందు పీఠిన నిలిచి ప్రజలను నడిపించాడు. బేనూర్ పోలీసులు పార్టీ సానుభూతిపరుడన్నదానితో ఒక అమాయక రైతును కొట్టి చంపగా పోలీసు ఠాణా ముందు దర్నా జరిపి నాయకత్వం వహించాడు. ఇన్నర్ గ్రామ సమీపంలో, దండ్‌వెండ్ గ్రామం మధ్య స్కూలులో పోలీసులు బసచేసి వుండగా మిలీషియా వారితో కలిసి జెలిటిన్ స్టిక్ పేల్చి పోలీసులను గాభరాకు గురిచేశాడు. గ్రామంలో మన సంఘనాయకుడిని అరెస్టు చేసినప్పుడు కుటుంబాన్ని ఆదుకోవడమేగాక అతడు విడుదలయ్యేట్లు పోరాడాడు. కొయ్యూరు అమరుల సంస్మరణ సభనేర్పాటుచేసి చుట్టూ గల అన్ని గ్రామాల ప్రజలను ఇన్నర్ నుండి దండా వరకు ఊరేగింపుతో వెళ్లి కొయ్యూరు అమరుల దినం పాటించాలన్న పార్టీ పిలుపుతో ప్రచారం కోసం డిఎకెఎంఎస్ కార్యకర్తలను పంపాడు. తాను క్యాంపెయిన్‌లో పాలుపంచుకున్నాడు.

ఈ క్రమంలో పార్టీ సభ్యుడిగా ఎదిగిన సింగరాయ్ ఆశయాన్ని కొనసాగించడానికి దృఢ నిశ్చయులమై అరుణారుణ నివాళులర్పిద్దాం.

### కామ్రేడ్ ప్రసాద్

కామ్రేడ్ ప్రసాద్ కొండగాం తహశీల్/రేంజిలోని రాజవేడ గ్రామస్థుడు. పాతికేళ్ల వయస్సులోనే వైద్య సౌకర్యం లభించక అనారోగ్యంతో అమరుడయ్యాడు. ఆదివాసీ కుటుంబీకుడు(రావుత్) అయిన ప్రసాద్ 1995 నుండి సంగంలో పనిచేస్తూ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుడిగా ఎదిగాడు. వ్యవసాయాభివృద్ధి కార్యకలాపాల్లో ముందుండేవాడు. రెండవపంట వేయించడంలో, పశువుల బారి నుండి పంటను రక్షించుకునేట్లు చేయడంలో, కూరగాయలు పండ్లమొక్కలు పెంచడంలో.... ఇలా అన్నింటా చొరవను ప్రదర్శించేవాడు. `98సెప్టెంబర్‌లో జిఆర్‌డి సభ్యునిగా ఎన్నుకోబడ్డాడు. ప్రచార, ఆందోళన కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ పట్టుదల, చొరవ, త్యాగనిరతితో కొనసాగి `99లో పార్టీ సభ్యత్వం పొందాడు. గ్రామ పెత్తందార్లు, భూస్వాములు పోలీసు మూకలతో చేతులు కలిపి గ్రామంపై దాడులు సాగిస్తూ, పార్టీలో పూర్తికాలంగా పనిచేయడానికి వచ్చినవారి ఇండ్లపై దాడులు, కుటుంబ సభ్యుల అరెస్టులు సాగిస్తుంటే ధైర్యంగా ప్రజల పక్షాన నిలిచి ముందుకు సాగాడు. భూస్వాములను శిక్షించడంలో ప్రజా పక్షం వహించాడు. 1999 ఫిబ్రవరిలో కెలెంగలో గెరిల్లా దళంపై పోలీసు కాల్పులు జరపగా తప్పించుకొని తన గ్రామానికి వచ్చిన దళ సభ్యులను కాపాడి సురక్షితంగా దళానికి అప్పగించాడు.

కామ్రేడ్ ప్రసాద్ డిసెంబర్ 27న అనారోగ్యంతో అమరుడయ్యాడు. ఆయన ఆదర్శం, పట్టుదల, త్యాగనిరతి పీడిత ప్రజలకు, ప్రజాసంగాలకు మార్గదర్శకం. కామ్రేడ్ ప్రసాద్‌కు విప్లవ జోహార్లర్పిద్దాం.

### కామ్రేడ్ దాము తామోర్

కామ్రేడ్ దాము తామోర్ కూడ మర్దపాల్ రేంజి నాహాకనార్ గ్రామస్థుడు. 35 సంవత్సరాల వయస్కుడు. ఆదివాసీ కుటుంబం నుండి వచ్చిన కామ్రేడ్ దాము సంగకార్యకలాపాల్లో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. డిఎకెఎంఎస్ జిల్లా నాయకుడి తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం సాగించాడు. ఆదివాసీలను హైందవీకరణ చేస్తూ, అమాయక ఆదివాసీలపై హిందూమతోన్మాదులు చేస్తున్న అణచివేత, సాగిస్తున్న దాడులను ఎదిరించి పోరు సల్పాడు. సంగంలో కమిటీ సభ్యునిగాను, అధ్యక్షునిగాను ఎదిగాడు. ఎబిఎస్ నిర్మాణంలో ప్రత్యేక భూమిక నిర్వహించాడు. పోలీసులను చికాకు పరచిన మర్దపాల్ పోలీస్ స్టేషన్ ఘటనలో పాల్గొన్నాడు. కామ్రేడ్ నిర్మల పోలీసు కాల్పుల్లో అమరురాలైనప్పుడు పార్టీ ఇచ్చిన బంద్ పిలుపునునుసరించి ఉత్తరబస్తర్ బంద్‌ను సఫలంచేయడంలోనూ, నిరసన చర్యగా మర్దపాల్‌లో ప్రభుత్వ బంగ్లాను కాలబెట్టడంలోనూ చురుకుగా పాల్గొన్నాడు.

వెనుకబడిన తోటి ప్రజలకు అర్థం చేయించి రెండవ పంట శనగ, బఠాణీ వంటివి వేసే అలవాటుచేసి నూతన ఒరవడి సృష్టించాడు. వైద్య సౌకర్యాలు దొరకని గ్రామం వారికి వైద్యశాలను ప్రారంభించి ప్రజాసేవలో నిమగ్నమయ్యాడు. హిందూ మతోన్మాదులను శిక్షించడంలో ముందు పీఠిన నిలిచాడు. ఆ కామ్రేడ్‌కు విప్లవజోహార్లర్పిద్దాం!

---

*తరువాయి)*

విశ్వాసంతో అందులోంచి ఒక్క పైసా తన కోసం ఖర్చు చేయకుండా 1999 వరకు, దాదాపు నాలుగేళ్లు పార్టీ డబ్బును ప్రాణప్రదంగా కాపాడాడు. 1999లో దళం సిరికొండ వెళ్లగానే కా. లింగయ్య తన వద్దనున్న డబ్బును బాధ్యులకు అప్పగించి విప్లవం పట్ల, విప్లవ పార్టీ పట్ల తన విశ్వసనీయతను, నిజాయితీని చాటుకున్నాడు. అనారోగ్యం వల్ల ఆయన మన నుండి భౌతికంగా దూరమయినా ఆయన నిజాయితీని, విశ్వాసాన్ని నేటి తరం విప్లవకారులందరూ ఆదర్శంగా తీసుకొని, అతని స్వప్నాలను నిజం చేయడానికి పునరంకితులవుతారు.

## బస్తర్ విముక్తి సంగ్రామం

# భుంకాల్‌పై బ్రిటీష్ సైన్యాల దాడి - భుంకాల్ వెనుకడుగు

విశాల 'బస్తర్ రాజ్యం'లో చెలరేగిన ప్రజాతిరుగుబాట్లలో 'మహాన్ భుంకాల్' అత్యంత చారిత్రక ప్రాముఖ్యతను సంతరించుకున్నది. 1774 సంవత్సరం నుండి 1910 సంవత్సరం వరకు సాగిన 136 సంవత్సరాల మధ్య కాలంలో బస్తర్ ఆదివాసీ ప్రజలు 10 తిరుగుబాట్లు "హల్బా తిరుగుబాటు(1774-79) 2)భూపాలపట్నం పోరాటం (1795) 3) పర్లకోట్ తిరుగుబాటు (1825) 4) తారాపూర్ తిరుగుబాటు (1842-1854) 5) మోరియా తిరుగుబాటు (1842-63) 6) మహాన్ ముక్తి సంగ్రామ్ (1856-57) 7) కోయ తిరుగుబాటు (1859) 8) మురియాతిరుగుబాటు (1876) 9) రాని చోరిస్ (1878-1882) 10) మహాన్ భుంకాల్ (1910)" చేశారని చరిత్ర పేర్కొంటున్నది.

వలస పాలనకు ముందు బస్తర్‌పై పొరుగు రాజ్యాల రాజుల దాడులకుపక్రమమించగా స్థానిక ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారు. ఆ పిదప 1853 నుండి బ్రిటీష్‌వాడి బలగాలతో కూడా ప్రత్యక్షంగా తలపడిన అనుభవం బస్తర్ ప్రజలకున్నది. తమ గడ్డన పరాయి పాలనను సహించని వీర ప్రజానీకం `బస్తర్ ప్రజ' అని ఈ పోరాటాల ద్వారా తెలుసుకొనవచ్చు. తమకన్నా బలాధికులైన విదేశీ పాలకులతోనైనా, పొరుగు రాజ్యాల పరాయి పాలకులతోనైనా సాహసంతో తెగించి పోరాడి `తమ గడ్డన తమ పాలన'ను కోరుకున్న అత్యంత ప్రజాస్వామ్య ప్రియులు ఈ ప్రజలని కూడా మనం గ్రహించాలి. ఈలాంటి గడ్డన తిరిగి నేడు 'నేలతల్లి విముక్తి' కోసం పోరుసాగుతున్నది. ఈ పోరు లక్ష్యం కూడా 'రాజ్యాధికార సాధనే' దోపిడీ పాలక వర్గాల కిరాతక సైన్యాలతో ఈనాటి ప్రజా గెరిల్లా సైనికులు తలపడుతున్నారు. ఇంతేకాదు, ఈ మధ్యన బస్తర్ 'రాజ్యం'లో గత 6 మాసాలుగా వేలాది ప్రజానీకం వీధుల్లోకి వస్తున్నారు. నూతన ఛత్తీస్‌గఢ్‌లో బలవంతంగా బస్తర్ విలీనాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ(ఎం-ఎల్)[పీపుల్స్‌వార్] ఇచ్చిన "మరో భుంకాల్‌కు సిద్ధమవుదాం" పిలుపుపై స్పందించి ముందుకు వస్తున్న జనాలను ఇక్కడ ప్రత్యేకంగా గుర్తు చేసుకుందాం.

1825లోనే బ్రిటీష్ హంతకుల ఉరితాళ్లను ముద్దాడి బస్తర్ చరిత్రలో తొలి అమరవీరుడిగా నిలిచిన వీర గేంద్ సింగ్ నుండి ఈనాటి వరకు ఇక్కడి యుద్ధభూమిలో వేనవేల వీరులు తృణ ప్రాయంగా తమ ప్రాణాలను ఆశయసిద్ధికి అంకితం చేశారు. వీరందరూ నిరంతరం మనకు ఆదర్శం. వీరి జ్ఞాపకాలను నేటి తరాలకు అందించి నేటి భూస్వామ్య-సామ్రాజ్యవాద పాలనను తుదముట్టించాల్సిన బాధ్యత మనదే. ఈ గడ్డన రెపరెపలాడే ఎర్రజండాను సమున్నతంగా ఎగురవేయాల్సిందీ మనమే.

బ్రిటీష్‌వాడి పాలనను ఎదిరిస్తూ సాగిన మహాన్ భుంకాల్ ప్రజా తిరుగుబాటును అణచివేయడానికి వారు కొనసాగించిన నిర్బంధకాండ పరమ దుర్మార్గమైనది. 39,114 చ.కి.మీ ల వైశాల్యాని కలిగి మన దేశంలోని కేరళ మరియు ఇతర కొన్ని రాష్ట్రాలకన్నానూ, అలాగే బెల్జియం, ఫిలిప్పైన్స్, ఇజ్రాయిల్ మొదలైన విదేశాలకన్నానూ పెద్దదైన 'బస్తర్ రాజ్యం'లో ఆనాడు 84 పరగణాలుండేవి. వీటిలోని 47 పరగణాలలో మహాన్ భుంకాల్ ప్రజా తిరుగుబాటు తీవ్ర స్థాయిలో సాగి బస్తర్ వ్యాప్తంగా దీని ప్రభావం వుండింది. దాదాపు 1000 గ్రామాలు ఆనాటి తిరుగుబాటు సందేశాన్ని అందుకొన్నాయి. ఆ గ్రామాలన్నీ పోరాట జ్వాలలకు ఆజ్యం పోశాయి.

ప్రజా తిరుగుబాటుతో దిమ్మతిరిగిన వలస పాలకులు, వారికి లొంగిపోయిన స్థానిక రాజు గడగడలాడారు. 'మాడియా రాజ్' ప్రకటనతో 40 రోజుల పాటు అక్కడి ప్రజలు తమ పాలనను స్వయంగా అనుభవించగా దిక్కు తోచని పాలకులు ఆగ మేఘాల మీద తమ పాశవిక సాయుధ పశుబలగాలను బస్తర్ పైకి తరలించారు. సెంట్రల్ ప్రోవిన్స్‌కు చెందిన రెండు వందల సాయుధ శక్తులు, మద్రాస్‌కు చెందిన డిప్యూటీ సూపరింటెండెంట్ పిళ్లై నాయకత్వాన దిగిన 150 మందితో కూడిన ప్రత్యేక సాయుధ శక్తులు, అలాగే మేజర్ బ్లోఇస్ జాన్సన్ నాయకత్వాన దిగిన 70 మందితో కూడిన 22వ బెటాలియన్‌కు చెందిన పంజాబ్ హంతక దళాలు దిగాయి. ఇంతేకాదు, జబల్‌పూర్, విశాఖపట్నం, జైపూర్ (ఒరిస్సా) మరియు నాగపూర్‌ల నుండి కూడా ప్రత్యేక బలగాలు బస్తర్ చేరుకున్నాయి. ఇవి కాకుండా రాయ్‌పూర్ నుండి వచ్చిన 150 మందితో కూడిన పోలీసు బలగాలు కూడా వున్నాయి. వీరందరూ ఆధునిక ఆయుధాలు చేబూని చేరుకున్నారు. విల్లంబులు చేబూని ఆదివాసీ జనంపైకి వాటిని ఎక్కుపెట్టారు. ఫిబ్రవరి 8, 1910 నుండి 25 ఫిబ్రవరి మధ్య కాలంలో ఈ బలగాలు బస్తర్‌ను చుట్టుముట్టాయి.

పెద్ద ఎత్తున దిగిన బ్రిటీష్ హంతక సైనిక బలగాలతో బస్తర్‌లోని ఊర్లన్నీ కకావికలమైనాయి. బస్తర్ ఆదివాసీ పోరాట జనాలు అడవి తల్లి ఒడిలో తలదాచుకున్నారు. గూడాలు మూగబోయాయి. వీధులు బోరుమన్నాయి. ఇండ్లు తగులబడ్డాయి. వాకిల్లు ఘొల్లుమన్నాయి, ఖాకీ మూకల కంటబడ్డ జనాలు విలవిలలాడారు. చిత్ర హింసలనుభవించారు. తిరగబడ్డవారు వధించబడ్డారు. లెక్కలేనంతమంది మహిళలను మానభంగాలకు గురై ఎందరెందరో హతులైనారు. తల్లిచాటు పిల్లలు, చంకబిడ్డలు దిక్కులేనివారయ్యారు. అడవి అడవంతా ఆ విదేశీ దుర్మార్గుల దాడిని భరించలేకపోయింది. ఆ తుపాకి చప్పుళ్లతో, ఇనుపబూట్ల పదఘట్టనలతో సాగిన ఆ విదేశీ కిరాయి సైనికుల అరాచకాలతో హత్యాకాండతో అడవి తల్లి అల్లల్లాడిపోయింది, కన్నీరు బెట్టింది, కసిని పెంచుకున్నది. బ్రిటీష్ వాడి "సర్వం ధ్వంసం" విధానంతో "బస్తర్ రాజ్యం" 'పళ్లు-పిడికిళ్లు' బిగుసుకున్నాయి.

తమ అధికారుల నుండి, పొరుగు రాజుల (అహిరి) నుండి 'మహాన్ భుంకాల్' గూర్చి వార్తలందుకొన్న బ్రిటీష్ అధికారులు చంద్రాపూర్, నాగపూర్, రామపూర్‌లలో ఆగమాగమయ్యారు. అందుబాటులోవున్న బలగాలను సమీకరించుకున్నారు. 120 మందితో రామపూర్ నుండి దంతరి వరకు రైలులో ఆ పిదప ఆగ్నేయంగా

136 మైళ్లు రోడ్డు ప్రయాణం చేసి స్టెన్ గన్నులు ధరించిన ఆ పోలీస్ బలగాలు జగదల్‌పూర్ చేరాయి. ఏఎస్‌పి డ్యూక్ వాటి అధికారిగా వచ్చాడు. 21 సంవత్సరాలు ఎస్‌పిగా పనిచేసి1899 నుండి 1903 వరకు బస్తర్ పాలకుడిగానున్న జి. డబ్ల్యు. గేయర్ ఈ బలగాల కమాండ్ బాధ్యత స్వీకరించాడు. ఈ బలగాలు సరిపోవని గ్రహించిన సంబంధిత అధికార్ల కోరికపై మరో 25 మంది సాయుధ పోలీసులు రండాల్ నేతృత్వంలో చేరారు. వీరు 8-13వ తేదీల మధ్య చేరారు. 15వ తేదీ వరకు ఈ బలగాలు వీటికి తోడు పైన పేర్కొన్న మరికొన్ని బలగాలు ఇంద్రావతి నది వద్దకు చేరుకున్నాయి.

రాజధాని నగరమైన జగ్దల్‌పూర్ ఫిబ్రవరి 1 నుండి చుట్టుముట్టి వున్న వేలాది ప్రజా బలగాలను చూసి బ్రిటీష్ సైన్యాలు ఖంగుతిన్నాయి. 5 దళాలుగా వేలాది జనంతో నలుమూలల చుట్టుముట్టి వున్న ఆ బలగాలు నగరాన్ని మాత్రం కైవశం చేసుకోలేదు. నగరంలో వున్న రాజకుటుంబంవారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొన్నారు. ఇంద్రావతి ఒడ్డున చేరిన పోలీసు బలగాలను ఇంద్రావతి నది దాటకుండా నిలవరించాలని పోరాటకారులు భావించారు. 16 నాటికి ఆ బలగాలు 'ఆస్నా' చేరాయి. ఆనాడు జగ్దల్‌పూర్ వద్ద ఇంద్రావతి నదిపై వంతెన లేదు. రెండు వైపులా రెండు బలగాలు నిలిచాయి. కానీ, ప్రజా బలగాల సంఖ్య చూసి బెదిరిన బ్రిటీష్ అధికార్లు దిబ్రేట్, గేయర్‌లు కుట్రకు దిగారు. తాము యుద్ధానికి రాలేదనీ, ఎప్పటిలాగే ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి వచ్చామని, తమను నమ్మాలని జనం ముందు ప్రాధేయపడినారు. అమాయకులైన ఆదివాసులు వారు తెలిసినవారేకదా అని ఆ వంచక అధికారులను విశ్వసించారు. ఈ నేపథ్యంలో ఆనాటి 16వ తేదీ ఘటనను బాల్‌చద్ జైల్ మాటల్లో చూద్దాం.

బ్రిటీష్ అధికారులు కారులో వచ్చారు. ఖడవ్‌గాట్ వద్ద వంతెన లేని కారణంగా ఆ మోటారు కారు అక్కడే నిలిచిపోయింది. ఆనాటికి బస్తర్ రాజ్యంలోకి వచ్చిన తొలి కారు అది. రోడ్డుపై పరుగెత్తుతూ వస్తోన్న కారును అమాయక ఆదివాసీ జనాలు సంభ్రమాశ్చర్యాలతో చూడసాగారు. ద్రోహబుద్ధి అధికారులు వంచనతో ప్రజలపై కాల్పులు జరిపారని జైన్ పేర్కొనగా, వినాయక్ సింగ్ వివరిస్తూ ఆనాటి యుద్ధంలో విల్లంబులు చేబూని 25 వేల జనాలు పోలీసులు కురిపించిన గుళ్ల వర్షంలో అసువులుబాసారని హృదయ విదారకంగా పేర్కొన్నారు. అయితే, ఆ యుద్ధంలో నేలకొరిగిన ప్రజావీరుల వివరాలుగానీ, చరిత్రలుగానీ ఈనాటికీ ఏ ఒక్క చరిత్రకారుడుగానీ, ప్రభుత్వం గానీ ప్రజలకు అందించకపోవడం దురదృష్టకరం.

16వ తేదీనాడు జరిగిన ఖడక్‌గాట్ యుద్ధంలో ఇంద్రావతి నది ఒడ్డున ప్రజల నెత్తురు ఏరులై పారింది. పారుతున్న నది ఎరుపుమయమైంది. ఆ ఒడ్డున బెడ్డబెడ్డకు అంటిన రక్తం ఆదివాసుల గుండెలో చిరస్మరణీయమై నిలిచిపోయి బదులు తీర్చుకోవాలని వారిలో క్షణక్షణం పొటమరించసాగింది. ఆ యుద్ధంలో వీరమరణం పొందిన తమ వీర నాయకుడైన హుంగాను తలచుకొని జనం పోరు ప్రతిన బూనారు. ఆయాతు, ఎడ్కా, కాపా, కోహ్‌లా, మాసా, రేకా, విజ్జ, భీమా, లక్కా, హుడి లను కూడా జనాలు పేరు పేరున తలచుకున్నారు. గుండాదూర్ నాయకత్వంలో వీర ప్రజానీకం త్వరలోనే నెత్తుటి బదులు తీర్చుకుంటారని అడవి హెచ్చరించిందానాడు. ఖడక్‌గాట్ హత్యాకాండతో అట్టుడికిపోతున్న జనాలను చూసి, దిన దినం వెంటాడుతున్న జనం ప్రతినలను వింటూన్న రాజు హడలి చచ్చాడు. ఆత్మహత్యా ప్రయత్నానికి కూడా పూనుకున్నాడని పుకార్లు రాజమహల్ దాటి వచ్చాయి. రాజు యొక్క పినతండ్రి లాల్ కాలేంద్రసింగ్ మరియు మహారాణి సుబరన్ కుంవర్ ప్రజల పక్షాన నిలచి రాజును హెచ్చరించారు.

నెత్తుటి రుచి మరగిన దుష్ట బ్రిటీష్ అధికారులకు ఎలాంటి మద్దతు ఇవ్వకూడదనీ, వాడి పాలనను బలోపేతం చేసే ఏ చర్యకు దిగకూడదనీ, రాజును హెచ్చరించారు. అయినప్పటికీ, రాజు బ్రిటీష్ అధికారుల ముందు సాగిలబడ్డాడు. దీనితో రాజ పరివారాన్ని రక్షించడానికి విదేశీ పాలకులు పూనుకున్నారు. రాజమహల్‌లోనికి ఎవరూ చొచ్చుకు రాకుండా దాని ముందు సీసపు ముక్కలు పరిచారు. పోలీసు బలాన్ని మోహరించారు. కానీ, ఇన్ని చేసినా, బస్తర్ ప్రజలు ప్రశ్నిస్తున్న ఏకైక ప్రశ్న "మాపై తూటాల వర్షం కురిపించారెందుకు?" అన్న ప్రశ్న దోపిడీ అధికారుల, రాజు గుండెల్లో ప్రతిధ్వనిస్తోంది. అది జవాబును కోరుతున్నది.

ప్రజల పరిస్థితిని చూసిన బ్రిటీష్ అధికారులు తమ వద్ద వున్న బలగాలు ఎటూ చాలవని గ్రహించారు. అదనపు బలగాలకై వేచి చూడసాగారు. అప్పటి వరకు ఎలాగైనా జనాలను మభ్యపెట్టాలని అన్ని విధాల ప్రయత్నిస్తున్నారు. రాజీ బేరాలకు దిగారు. జనంలో చీలికలకు ప్రయత్నించారు. నాయకులను కొనివేయడానికి పూనుకున్నారు. ఆదివాసులు అమాయకులనీ, భూమిని నమ్ముకున్న ఆదివాసులు మట్టి సాక్షిగా మాట ఇస్తే నమ్ముతారని గ్రహించిన ద్రోహబుద్ధి బ్రిటీష్ అధికారులు అనేక కుట్రలతో ముందుకురాసాగారు. ముందుగా లాల్ కాలేంద్రసింగ్‌ను రాజాస్థానానికి ఆహ్వానించారు. కానీ, అతడు రాజాస్థానంలో, తీవ్రంగా రాజును నిలదీశాడు. రాజును చేతకాని దద్దమ్మవన్నాడు. బస్తర్ రాజ్యాన్ని తాకట్టు పెట్టిన బానిసవన్నాడు. బస్తర్ ప్రజల ఆకాంక్షలను వమ్ముచేశావన్నాడు. భుంకాల్ నాయకుల పేర్లు, వివరాలు తెలపాలనీ, వారిని పట్టివ్వాలని కోరిన బ్రిటీష్ వారికి లాల్ లొంగలేదు. అయితే, ఇతడిని లోబర్చుకోకుండా బస్తర్ భుంకాల్ జ్వాలలను ఆర్పలేమని వారికి స్పష్టంగా తెలుసు. కానీ, మరోవైపు కొంతమంది (ఒక సెక్షన్) రాజోద్యోగులతోనే తమకు అసలు సమస్య అని, బ్రిటీష్ వారితో ఏ సమస్య లేదని, చర్చలకు సిద్ధమని కూడా అన్నారు. ఈ రాజీ బేరాలతో వారం గడిచేసరికి, వారు కోరుకున్న అదనపు బలగాలు చేరాయి. దీనితో విదేశీ పాలకులు ప్రజలపై అణచివేతకు బలగాలను తక్షణం రంగంలోకి దింపారు.

అది ఫిబ్రవరి 24వ తేదీ. బస్తర్ చేరిన బలగాలు గంగమ ముండా గుట్టను చుట్టుముట్టాయి. అక్కడ ఆదమరిచి నిద్రపోతున్న పోరాటకారులపైకి తుపాకులు ఎక్కుపెట్టాయి. వారిని లొంగదీసుకున్నాయి. కొందరు పోరాట నాయకులు కూడా పట్టుబడ్డారు.

పై ఘటనతో ప్రజల్లో చెలరేగిన భయాందోళనలకు అడ్డుకట్టవేయాలని ప్రజానాయకుడు గూండాదూర్ తీవ్ర ప్రయత్నం చేశాడు. వారందరిని సమైక్య పర్చాడు. గూండాదూర్‌పై విశ్వాసంతో ప్రజలు తేరుకున్నారు. తిరిగి విల్లంబులు అందుకున్నారు. బ్రిటీష్‌వారి ద్రోహం ప్రజల్లో తుకతుక ఉడుకుతోంది. వీరందరూ ఆల్నార్‌లో బస

చేశారని బ్రిటీష్ అధికారులకు ఉప్పందించబడింది. జగ్దల్‌పూర్‌కు 8కి.మీ.ల దూరంలో వున్న ఆల్నార్‌ను రాత్రికి రాత్రి బ్రిటీష్ బలగాలు చుట్టుముట్టాయి. నిద్రలో వున్న పోరాటకారులను ఆ హంతకులు చుట్టుముట్టారు. కానీ, హఠాత్తుగా జరిగిన దాడిని పసిగట్టిన పోరాటకారులు పక్కలోనున్న విల్లంబులు అందుకున్నారు. వాటిని సారించారు. లొంగిపోయే ప్రసక్తే లేదన్నారు. `మేం కొట్లాడుతాం'అన్నదే వారి నినాదం. తమ వెంట వున్న స్త్రీలను, పిల్లలను వెనక్కి నెట్టి సారించిన విల్లంబులతో ముందుకు వచ్చిన స్థానిక జనాలపై దోపిడీ పోలీసుల తుపాకులు తూటాలను వర్షించాయి. మళ్లీ నెత్తురు వరదలై పారింది. జనాలు తప్పుకోక తప్పలేదు. ఇలాంటి స్థితిలో వారి ప్రియమైన నాయకుడు గుండాదూర్ అడవి తల్లి ఒడిలోకి క్షేమంగా, పదిలంగా జారుకున్నాడు. ఇక్కడ ప్రజలు మరో ఓటమిని చవిచూశారు. జగ్దల్‌పూర్ పూర్తిగా అధికారుల పట్టులోకి వెళ్లింది. ఎప్పటికప్పుడు దిగుతున్న అదనపు బలగాలతో అడవి విస్తుపోతోంది. దిగుతున్న ప్రతి బలగము అణచివేత దాడులలో చేరిపోయి దాడిని తీవ్రం చేశాయి.

ఫిబ్రవరి 26 నాడు లాల్ కాలేంద్రసింగ్‌ను, మరో 15 మంది పోరాట మద్దతుదారులను బంధించారు. లాల్ ఇల్లు తగులబెట్టారు. మిగతా వాడి ఇళ్లన్నీ లూటీ చేశారు. వీరి మహిళలను ఘోరంగా అవమానించారు. ఎవరైనా తిరగబడితే తుపాకితో గుండెలు తోడేశారు. రాణీ. కుంవర్ సుబరన్‌ను కూడా పట్టుకున్నారు. లాల్‌ను బస్తర్ నుండి దూరప్రాంతమైన నాగపూర్‌కు 175 మైళ్ల దూరంలోనున్న ఎలిచపూర్ పంపారు, అక్కడ అతడు 1916లో మృత్యుపాలైనాడు. రాణీ సుబరన్ రాయపూర్ పంపబడగా అక్టోబర్ (1910) నాటికి మరణించింది. వీరిని ఇలా శిక్షిస్తే, మిగతా సాధారణ ప్రజానీకాన్ని కూడా బ్రిటీష్ బలగాలు వదలకుండా చిత్రహింసలపాలు చేశాయి. జనం సొమ్మసిల్లే వరకు పోలీసుల కొరడా దెబ్బలతో బాదేవారు. 2000చదరపు కిలోమీటర్ల పరిధిలోని 65 గ్రామాలకు చెందిన 500 మంది జనాలను పరమ క్రూరంగా హింసించారు. రోజుల తరబడి ఇలా బాది బాది వదిలిన పిదప ఎందరో అసువులు బాసారు. ఇలా సాగిన చిత్రహింసలకు ఎక్కడా రికార్డు ఉండదు. కాబట్టి ఇందుకు చరిత్ర సాక్షిగా ప్రజలే ప్రబల సాక్షులు.

అడవిలోకి అడుగిడిన అదనపు బలగాలను 4 ముఖ్యమైన బలగాలుగా ఏర్పాటు చేసి నలువైపులా పంపారు. ఈ సైనిక బలగాలు 6-3-1910 నుండి 15 రోజులు సైనిక క్యాంపెయిన్ నిర్వహించాయి. ఈ బలగాలలో రైండల్ నాయకత్వంలో గల బలగాలు చేసిన దురాగతాలు తెలుస్తుంటే మాత్రం రోమాలు నిక్కబొడుచుకుంటాయి. బలగాలు పరజాల ప్రాంతంపై విరుచుపడినాయి. కాగా, మిడెల్‌టన్ సెవార్డ్ నాయకత్వంలోకి బలగాలు 'దండామి-మాడియా'ల ప్రాంతంపై కేంద్రీకరించినాయి. వీరి దృష్టిలో కేంద్ర లక్ష్యం కూకనార్. కూకనార్ అంటే పోరాటానికి కేంద్రం. కూకనార్ అంటే గూండాదూర్ జన్మస్థలం. అందుకే ఈ బలగాలకు ఆ ఊరంటేనే పరమ మంట. రోహిల్లా సైన్యాన్ని ఈ గ్రామస్థులు తుదముట్టించారన్న పగతో ఆ ఊరిపైబడి అక్కడి స్త్రీ- పురుషులందరినీ దోపిడీ బలగాలు కిరాతకంగా హతమార్చాయి. మరోవైపు డూరి నాయకత్వంలోని సైన్యాలు చోటాడోంగర్‌ను కేంద్రం చేసుకున్నాయి. కానీ, వీరిని వీరోచిత `అబూజ్‌మాడ్' మాడ్ జనాలు చుట్టుముట్టారు. దిక్కుతోచని డూరి బలగాలను పంజాబ్ బెటాలియన్ పోలీసులు సమయానికి వచ్చి రక్షించారు.

మాడ్ ప్రజలు గతంలో ఎన్నడెరుగని రీతిలో పోలీసు నిర్బంధ-అణచివేత చర్యలను ఎదుర్కొన్నారు. ఈ బలగాలు అనేక గ్రామలపై బడి సామూహికంగా మహిళలపై అత్యాచారం జరిపాయి. ఆ నిరుపేద అమాయక ఆదివాసీ ప్రజల పూరి గుడిసెలను పోలీసు బలగాలు తగులబెట్టాయి. వీరిని మానసికంగా ఎంతో కుంగదీశారు. వీరి గుండెలను గాయపర్చారు. ఈనాటికీ వీరి గుండెల్లో ఆ గాయాలు ఇంకా నిలిచి వున్నాయనీ, ఈ కొండలపై జనాలను కదిలిస్తే ఎన్నెన్నో గాథలు వినిపిస్తారని చెప్పనవసరమే లేదు. (ప్రభాత్ సంచికలలో వరుసగా వస్తోన్న భుంకాల్ వ్యాసాలను విని స్థానిక ప్రజలు తెలియజేసిన ప్రతిస్పందనను గత ప్రభాత్‌లో ప్రచురించాము. - సం.మం.)

4వ బలగం డ్యూక్ నాయకత్వంలో సుక్‌మాలో నిర్బంధ చర్యలు చేపట్టింది. భుంకాల్‌లో అనేక నష్టాలను ఎదుర్కొన్న అనుభవంతో వీడు ప్రజలపై ప్రతీకార ద్వేషంతో అతి క్రూరంగా వ్యవహరించాడు. దీనికితోడు స్థానిక జమీందార్ జనకయ్య నిలిచాడు. వీరు సంయుక్తంగా కొనసాగించిన దాడులు ప్రజలను ఊచకోతకోశాయి.

పైన పేర్కొన్న బలగాలే కాకుండా సైనిక చర్యలలో పాల్గొని తిరిగి వెళ్తున్న మద్రాస్ బలగాలు బీజాపూర్‌లో దోపిడీ-మానభంగాలకు పాల్పడినాయి. ఇలా ఎక్కడికక్కడే బస్తర్ ప్రజలపై మిన్ను విరిగి మీదపడిన తీరులో నిర్బంధం విరుచుకుపడింది.

దోపిడీ-మానబంగాలు-గృహదహనాలే కాకుండా యుద్ధ మూల్యాన్ని చెల్లించాలని విదేశీ పాలకులు ప్రజలపై విపరీతమైన దండుగలు వేశారు. నిరుపేద ఆదివాసీ ప్రజల నుండి పెద్ద మొత్తాల్లో బలవంతంగా డబ్బులు వసూలు చేశారు. 8 తాలూకాల్లోని 47 పరగణాలకు చెందిన 838 గ్రామాలు జుర్మానా చెల్లించిన డబ్బు లక్ష రూపాయలని రికార్డులు (1910నాటి) స్పష్టంగా తెలియజేస్తున్నవి. మరో 12 పరగణాలకు చెందిన 12 గ్రామాలు కూడా సామూహికంగా పెద్ద మొత్తాల్లో జుర్మానాల పాలయ్యాయి. 3041 రూపాయిలు చెల్లించిన గ్రామాలవి.

బ్రిటీష్ వారిపై తిరుగుబాటు జండా నెగురవేశారన్న ద్వేషంతో నడపబడిన కోర్టు కేసులు కూడా అనేకం వున్నాయి. వీటి కోసం జగ్దల్‌పూర్‌లో ప్రత్యేక కోర్టులు నిర్వహించారు. మార్చ్ 13, 1910 నుండి ఏప్రిల్ 28, 1910 వరకు ఈ కేసులు నడిచాయి. ఈ సత్వర తీర్పులో 78 మందిని దోషులుగా శిక్షించారు. తిరగబడిన జనాలకు వెంటనే బుద్ధి చెప్పాలన్న తమ అణచివేత విధానాల్లో భాగంగా ఈ తీర్పులిచ్చారు. కానీ, మొత్తం కేసులు మరో 10 సంవత్సరాలు నడిపారు.

తిరగబడిన బస్తర్ ప్రజలకు బుద్ధి చెప్పాలని విదేశీ మూకలు సాగించిన హత్యాకాండ, అత్యాచారాలు, కేసులు, అరెస్టులు, చిత్రహింసలు, మానబంగాలు, గృహదహనాలు, జుర్మానాలు ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేశాయి. కానీ, ఆ ప్రభావం అనతికాలమేనని చరిత్ర నిరూపిస్తోంది. వీర ప్రజానీకం తిరిగి గత 20 ఏళ్లుగా వీధుల్లోకి వస్తున్నారు. వారు సాయుధ పోరాటానికి నడుం బిగించారు. భూస్వామ్య దోపిడీ సామ్రాజ్యవాదశక్తుల అంతానికి విప్లవ మార్గాన్నెంచుకున్నారు. తమ గతం *(తరువాయి 30 పేజీలో .....)*

# ముందంజలో ఫిలిప్పైన్స్ ఉద్యమం

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతోన్న గొప్ప సాయుధ పోరాటాల్లో ఫిలిప్పినీ ప్రజల పోరాటం ఒకటి. ఈ పోరాటం ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ (సిపిపి) నాయకత్వంలో దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాలో మునుముందుకు సాగుతోంది. ఫాసిస్టు నియంతృత్వాన్ని ఎదుర్కొంటూ, అమెరికన్ సామ్రాజ్యవాదుల, తక్కువ తీవ్రత గల సంఘర్షణ (లో ఇన్‌టెన్సిటీ కాంఫ్లిక్ట్) వ్యూహాన్ని విఫలం గావిస్తూ గడచిన 30 ఏళ్లుగా ఈ పోరాటం కొనసాగుతోంది. సిపిపి కామ్రేడ్ మావో అభివృద్ధి పరచిన ప్రజాయుద్ధపు వ్యూహాత్మక పంథా ఆధారంగా తమ దేశ ప్రజల సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహిస్తోంది. ఈ యుద్ధం ప్రపంచ ప్రజల ముందర ఒక ఉదాహరణగా నిలబడింది.

1969లో సిపిపి పునర్నిర్మాణం జరిగింది. దానికి ముందూ, తర్వాతా ఆ పార్టీలోపల అనేక తప్పుడు పంథాలకు వ్యతిరేకంగా పోరాటం జరిగింది. తప్పుడు పంథాల మూలంగా విప్లవోద్యమం భారీ నష్టాలను చవి చూసింది. దీని ఫలితంగా ఫిలిప్పినీ విప్లవోద్యమంలో అనేక ఎగుడుదిగుళ్లు సంభవించాయి. వారి విప్లవోద్యమం రాజకీయ, సైద్ధాంతిక, నిర్మాణ పరంగా పోరాడడం ద్వారా తప్పుడు ధోరణుల మూలంగా తలెత్తిన తప్పుడు పంథాలను తిరస్కరించింది. ఇప్పుడు గొప్పగా పురోగమిస్తోంది.

## పార్టీ నిర్మాణ చరిత్ర

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఫిలిప్పైన్స్‌పై జపాన్ దురాక్రమణ జరిగిన సమయంలో అక్కడి కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీల విలీనం జరిగింది. ఫాసిస్టు జపాన్ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడడానికై వాళ్లు ప్రజా సైన్యాన్ని (పీపుల్స్ ఆర్మీ) నిర్మించారు. అయితే, అప్పటి పార్టీ నాయకుడు విన్సెంట్ లావా అమెరికన్ కమ్యూనిస్టు పార్టీకి చెందిన బ్రౌడర్ రివిజనిస్టు పంథా ప్రభావంలో వుండి ఫిలిప్పైన్స్‌లో అమెరికన్ సామ్రాజ్యవాదపు పురోగమనానికి ఆహ్వానం పలుకుతూ పీపుల్స్ ఆర్మీని రద్దు చేశాడు.

ఈ మితవాద పంథాకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అతని తమ్ముడు జోస్ లావా 1950 దశకపు తొలి దినాల్లో `వామ' మార్గాన్ని ముందుకు తెచ్చిండు. అతడు సాయుధ తిరుగుబాట్లకు పథకం తయారు చేసిండు. సైన్య బలగాలు లేకుండానే ప్రజా పునాదిని విస్తరింపజేసిండు. నగరాల్లో తిరుగుబాట్ల కోసమని అభివృద్ధి నిరోధక ముఠాలలో చేయి కలిపిండు. ఫలితంగా అతడు అభివృద్ధి నిరోధక పాలకముఠాల ఎత్తుల్లో ఇరుక్కుపోయిండు. సాయుధ విప్లవ తిరుగుబాటు ఘోరంగా ఓటమి పాలైంది.

ఈ ఓటమి తర్వాత నాయకత్వ స్థానంలోకి వచ్చిన జీసస్ లావా మరోసారి మితవాద పంథాకు పెద్ద పీట వేసిండు. పీపుల్స్ ఆర్మీని పార్లమెంటరీ ఎన్నికల్లో ఒక ప్రచార సంఘంగావించాలనే ప్రతిపాదన చేసిండు. పార్టీ నిర్మాణాన్ని ముక్క చెక్కలుగా చేసిండు. 1950 దశకం చివరినాళ్లకల్లా దాదాపు పార్టీ ఉనికియే లేకుండా పోయింది.

ఈ సమయంలోనే విశ్వవిద్యాలయాల్లోనూ, ఇతర ప్రాంతాలలోనూ మార్క్సిజం-లెనినిజంతో ప్రభావితులైన విద్యార్థి, యువజనులు దేశంలో తలెత్తిన సామ్రాజ్యవాదవ్యతిరేక ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహించిండ్రు- ఆ యువకులు పార్టీతో సంబంధం నెలకొల్పుకొని విస్తృతంగా కృషి చేశారు. వాళ్ల ప్రతినిధిని పార్టీ నాయకత్వంలోకి తీసుకుండ్రు. యువ కార్మిక వర్గ విప్లవ కారులు పార్టీలో పాతుకుపోయివున్న పంథాను వ్యతిరేకిస్తూ దీర్ఘకాలిక ప్రజాయుద్ధం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవం అవసరాన్ని నొక్కి చెప్పిండ్రు. పార్టీ చరిత్రను సమీక్షించిండ్రు. పార్టీలోపల జరిగిన పోరాటంలో లావా రివిజనిస్టులు సోవియట్ పార్టీ పంథాను సమర్థించిండ్రు. 1967లో కార్మికవర్గ విప్లవకారులు లావా, అతని అనుచరులతో వేరుపడి పార్టీని పునర్నిర్మించాలన్న నిర్ణయం తీసుకుండ్రు. వాళ్ల ప్రకటన 'బీజింగ్ రివ్యూ'లో ప్రచురితమయ్యింది.

పార్టీలో మొదటి దిద్దుబాటు క్యాంపెయిన్‌కు సన్నాహాలు జరిగినయి. వాళ్లు పార్టీ డాక్యుమెంట్లు రాసిండ్రు. పార్టీ నియమ-నిబంధనావళి, నూతన ప్రజాస్వామిక విప్లవం కార్యక్రమాన్ని రూపొందించిండ్రు. ఫిలిప్పినీ విప్లవపు విశిష్ట లక్షణాలను స్పష్టంగా చెప్పిండ్రు. మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానాన్ని తమ మార్గదర్శక సిద్ధాంతంగా స్వీకరించిండ్రు. 1968, డిసెంబర్ 26న సిపిపి పునఃస్థాపన జరిగింది. మూడు నెలలల్లోనే నూతన ప్రజా సైన్యం (న్యూ పీపుల్స్ ఆర్మీ) ఏర్పాటు జరిగింది.

ఎన్‌పిఏను నూతనంగా ఏర్పరచడం కోసం వాళ్లు పాత పీపుల్స్ ఆర్మీని తమ పట్టులో వుంచుకున్న నేరపూరిత నాయకత్వాన్ని విమర్శించిండ్రు. పాత సైనికులకు కొత్తగా రిక్రూటయిన సైనికులకూ రాజకీయ శిక్షణను గరిపిండ్రు. పాత సైన్యంలోని అత్యధిక యోధులను తమపక్షంలోకి రాబట్టుకోగలిగారు. 1969 మార్చ్ 29న న్యూ పీపుల్స్ ఆర్మీ(నూతన ప్రజాసైన్యం) ఏర్పడినట్టుగా ప్రకటించిండ్రు. అలాగే ప్రజాయుద్ధాన్ని మొదలు పెట్టున్నట్టు కూడా ప్రకటన చేసిండ్రు. అప్పటికి ఎన్‌పిఏలో 60మంది యోధులు, 36 తుపాకులుండె.

## ఫిలిప్పీనీ విప్లవపు ప్రత్యేకతలు - విప్లవ మార్గం

పునర్నిర్మించబడిన సిపిపి ఆ దేశ సమాజాన్ని మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానం ఆధారంగా విశ్లేషించింది. 1896లో వలసవాదానికి, భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పెట్టుబడిదారీ వర్గం నాయత్వాన జరిగిన విప్లవం అసంపూర్ణమైనదని వాళ్లు నిర్ధారించిండ్రు. ఇప్పటికీ జాతీయ ప్రజాస్వామిక కర్తవ్యాలు పూర్తికావాల్సే వున్నాయి. ఇపుడు ఈ ప్రజాస్వామిక విప్లవం కొత్త రూపాన్ని తీసుకుంటుంది; దీనికి కార్మికవర్గం నాయకత్వం వహిస్తుంది. ఈ విప్లవం ప్రపంచ కార్మికవర్గ విప్లవంలో భాగంగా

సాగుతుంది.

ఫిలిప్పీన్స్ ఒక అర్ధ భూస్వామ్య-అర్ధవలస దేశం. దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా ద్వారా బడా దళారీ పెట్టుబడిదారుల, భూస్వాముల పాలనను అంతమొందించడం సాధ్యమవుతోంది. గ్రామీణ ప్రాంతంలో ఈ యుద్ధం జరగాల్సి వుంటుంది. కార్మికవర్గ విప్లవ పార్టీయే ఈ యుద్ధానికి నాయకత్వం వహించగలుగుతుంది. రైతాంగం దాని ముఖ్యమైన, నమ్మకమైన మిత్రుడు. గ్రామీణ ప్రాంతం అనుకూలమైన టెర్రయిన్ కావడమేగాక, కార్మికవర్గం అశేష రైతాంగ ప్రజానీకాన్ని సంఘటితం చేసి ప్రజాయుద్ధానికై సమీకృతం చేయగల సామాజిక భూభాగం కూడా. ఈ విధంగా నూతన ప్రజాస్వామిక విప్లవపు పునాది అయిన కార్మిక-కర్షక ఐక్యత వాస్తవం కాగలదు.

ఫిలిప్పీన్స్‌లో విప్లవాన్ని విజయవంతం గావించడానికై అక్కడి ప్రత్యేక భౌగోళిక పరిస్థితిని కూడా పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. ఫిలిప్పైన్స్, పసిఫిక్ మహాసముద్రంలోగల ద్వీపాల సమూహం. శత్రువు బలగాల్ని విభజించడానికై ఈ ద్వీపాలను, వాటిలోని అడవులనూ, గుట్టలనూ ఉపయోగించుకోవచ్చునని సిపిపి విశ్లేషించింది. మొదట్లో దేశంలోని ద్వీపాల ఈ స్వభావం మూలంగా దేశవ్యాప్త పార్టీని నిర్మించడం సమస్యగా వుండే. అయినప్పటికీ వాళ్లు దేశవ్యాప్తంగా ప్రజాయుద్ధాన్ని అభివృద్ధి చేయడంలో సఫలమయింర్రు. ప్రారంభంలోని ఈ భౌగోళిక అననుకూలత దీర్ఘకాలిక అనుకూలతగా పరివర్తన చెందింది. "ముందుగా పెద్ద ద్వీపాలు తర్వాత చిన్నవి", "కేంద్రీకృత నాయకత్వం వికేంద్రీకరించబడిన ఆపరేషన్స్(చర్యలు" ఈ మార్గదర్శక సూత్రాలపై ఆధారపడి సిపిపి, ఎన్‌పిఏ దేశపు మొత్తం జనాభావలో 94% నివశిస్తూ వున్న 11 పెద్ద ద్వీపాల్లోకి విస్తరించినాయి.

పునఃస్థాపించబడిన సిపిపి జాతీయ ప్రజాస్వామిక పోరాటాన్ని విప్లవకర వర్గ పంథాకు అనుగుణ్యంగా నడిపించసాగింది. కార్మిక కర్షక ఐక్యత నూతన ప్రజాస్వామిక విప్లవపు పునాదిగా వుంటుంది. పట్టణాల్లోని పెటీబూర్జువా వర్గాన్ని కూడా ఒక ఆధారపడదగిన శక్తిగా మలచుకోవచ్చు. జాతీయ పెట్టుబడిదారీ వర్గం కూడా కలిసి వచ్చే ఒక శక్తి అయినప్పటికీ దాని ప్రజా వ్యతిరేక అంశాల పట్ల అప్రమత్తంగా వుండాలి. ప్రముఖ పాలకవర్గాల మధ్యగల వైరుధ్యాలను ఉపయోగించుకోవచ్చు. ఈ విధంగా, అన్నింటికన్నా అభివృద్ధి నిరోధకమైనదీ, సామ్రాజ్యవాదుల పట్ల అత్యధిక విధేయతను చూపేదీ అయిన వర్గాన్ని ఒంటరిచేసి ఓడించడం వీలవుతుంది. ఈ విధంగా మొత్తం పాలక వ్యవస్థ అంతమయ్యేంతవరకూ ఒకదాని తర్వాత మరోదాన్ని పరాజయం పాలుచేయొచ్చు. ఈ వర్గ పంథాపై ఆధారపడి సిపిపి ఐక్యసంఘటనను నిర్మించేందుకు గట్టిగా కృషిచేసింది. అనేక లాంఛనమైన, లాంఛనేతరమైన ఐక్యతా సంబంధాలు ఏర్పడ్డాయి. సాయుధ పోరాటానికి మద్దతుగా 'జాతీయ ప్రజా స్వామిక ప్రజా వేదిక' (ఎనేడిపిఎఫ్) అనే అధికార వేదిక పనిచేస్తోంది. పార్టీ అవగాహన ప్రకారం, విప్లవకర సాయుధ పోరాటమే ప్రధాన పోరాట రూపం, దీని ద్వారానే విప్లవంలో ప్రధాన సమస్య అయిన అభివృద్ధి నిరోధకుల నుండి అధికారాన్ని గుంజుకోవడం సాధ్యపడుతుంది. అభివృద్ధి నిరోధక రాజ్యవ్యవస్థ యొక్క మిలిటరీ నియంతృత్వాన్ని కూలదోయడానికి ఇది ప్రధానమైన పద్ధతి. కానీ దీనితోపాటుగా చట్టబద్ధమైన పోరాటం కూడా అవసరమే. అయితే, ఇది ద్వితీయమైనది (సెకండరి). అందుచేతనే, సిపిపి మొదటి నుండే నగరాలను కేంద్రంగా చేసుకున్న ప్రజాస్వామిక ప్రజా ఉద్యమం గ్రామీణ ప్రాంతాన్ని పునాదిగా చేసుకున్న సాయుధ విప్లవోద్యమం-రెంటినీ సమన్వయిస్తూ వచ్చింది. ఈ రెండు ఉద్యమాలూ తమ అభివృద్ధికై పరస్పరం తోడ్పడ్డాయి.

## ఫిలిప్పైన్స్‌లో సాయుధ పోరాటపు అభివృద్ధి క్రమం

1969లో సిపిపి పునఃస్థాపన, ఎన్‌పిఏ ఏర్పాటు జరిగిన తర్వాత సాయుధ పోరాటపు అభివృద్ధిని మూడు దశలుగా చూడవచ్చు. 1968 నుండి 1979 దాకా సాయుధ పోరాటానికి పునాది వేసిన దశ. 1980 నుండి 1991దాకా విప్లవశక్తులు గొప్పగా అభివృద్ధి చెందినప్పటికీ మితవాద, అతివాద అవకాశవాద పెడధోరణులు పోరాటాన్ని నీరుగార్చిన దశ; 1992 నుండి ఇప్పటిదాకా దిద్దుబాటు ఉద్యమం కొనసాగిన దశ.

మొదటి దశలో, పార్టీ పునఃస్థాపన తర్వాత ప్రజాయుద్ధాన్ని ప్రారంభించడానికై దేశంలోని ప్రముఖ వ్యూహాత్మక కేంద్రాలకు క్యాడర్లను పంపించారు; నగాలలో ప్రజా ఉద్యమాన్ని పెంపొందించారు. 1972లో మార్కోస్ దేశంలో సైనికపాలన విధించాడు. దానితో విస్తృతమైన, భయంకరమైన నిర్బంధ క్యాంపెయిన్ మొదలయ్యింది. అయితే, దాన్ని ఎదిరిస్తూ పార్టీని కాపాడుకోవడంలో, సాయుధ పోరాటాన్ని తీవ్రతరం చేయడంలో, రహస్య ప్రజాశక్తులను అభివృద్ధి చేయడంలో సఫలమయ్యింది. నిరంతరాయంగా నిర్బధం అమలు చేసినప్పటికీ, సిపిపి, ఎన్‌పిఏలను అణచివేయడంలో మార్కోస్ ఫాసిస్టు నియంతృత్వం పూర్తిగా విఫలమయ్యింది.

రెండవదశలో పార్టీ, ఎన్‌పిఏల సభ్యత్వం వేగంగా పెరిగింది. ప్రజాయుద్ధం తీవ్రతరమై దాదాపు 60 గెరిల్లా ఫ్రంట్‌లలో పని జరగసాగింది. 1983-86 మధ్య ఫాసిస్టు నియంతృత్వానికి వ్యతిరేకంగా చట్టబద్ధమైన ప్రజా ఉద్యమం తీవ్రతరమైంది. ఈ విజయాలతో పార్టీ కేంద్రకమిటీలలోని ఒక భాగంలో స్వీయమానసిక, అవకాశవాద ధోరణులు తలెత్తాయి. కొంతమంది కామ్రేడ్స్ పార్టీ రాజకీయ-నిర్మాణపంథాపై దాడి చేయసాగింర్రు. ఫిలిప్పీనీ సమాజపు వర్గ స్వభావం మారిందంటూ, అది ఇక అర్ధభూస్వామ్య సమాజం కాదంటూ వ్యూహంలో మార్పు చెయ్యాలని వాదించసాగింర్రు. ఇందులో 'అతివాద', 'మితవాద' పంథాలు రెండూ తలెత్తాయి. 'అతివాద పంథా' నగరాల్లో తిరుగుబాటును సమర్ధిస్తూ, ఎన్‌పిఏ యూనిట్లను ప్రజాయుద్ధపు అభివృద్ధి దశలను లెక్క చేయకుండా కంపెనీ, ఆ పై స్థాయికి తీసుకుపోవడానికి ప్రయత్నించింది. ప్రజాకృషికి బదులుగా సైన్యకృషికే ప్రాముఖ్యతనిచ్చింది. మరోవైపు, మితవాదులు చట్టబద్ధ ఉద్యమాన్ని ప్రధాన పోరాటంగా భావించసాగింర్రు. కార్మికవర్గేతర సిద్ధాంతాలను నెత్తికెక్కించుకుంర్రు. ఐక్యసంఘటనపై పార్టీ నాయకత్వం లేకుండా

చేసే ప్రయత్నం కొనసాగించింద్రు. మరికాస్త ముందుకు పోయి ఈ రెండు పాయలూ ఒక్కటిగా కల్సిపోయి, విదేశీ సాయానికై అర్రులు చాస్తూ ఆధునిక రివిజనిజాన్ని సమర్ధించసాగినాయి. ఈ రెండు తప్పుడు పంథాల చెడు ప్రభావం పార్టీ, ఎన్‌పిఏలపై పడింది. ప్రజాపునాది కుంచించుకుపోయింది. నగరాల్లోని రహస్య యూనిట్లు శత్రువుకు తెలిసిపోయినయి. పరిస్థితులకు పొసగని విధంగా పెంచబడ్డ ఎన్‌పిఏ యూనిట్లు నిష్క్రియాపరత్వానికి గురైనాయి. 1988లోనే పార్టీలో విమర్శించడం మొదలైంది. చివరకు, 1991లో కేంద్రకమిటీ పరిస్థితిని నిర్దిష్టంగా అంచనా వేసి రెండవ దిద్దుబాటు ఉద్యమాన్ని మొదలుపెట్టింది. ఈ దిద్దుబాటు ఉద్యమం సందర్భంగా అవకాశవాద మొండిఘటాలు వేరుపడిపోయినయి, వీరిలో చాలా మందిని శత్రువు సోషలిస్టు వ్యతిరేక ప్రచారానికై ఉపయోగించుకున్నడు.

మూడవ దశ, రెండవ దిద్దుబాటు ఉద్యమంతోపాటుగా మొదలైంది. ఇందులో సైద్ధాంతిక, రాజకీయ బోధనను నడిపించింద్రు. తమ తమ ప్రాంతాల్లో తప్పుడు పంథా నెరపిన ప్రభావాన్ని సమీక్షించి, నిర్దిష్ట కర్తవ్యాలను అమలు చేసే ప్రక్రియ మొదలుబెట్టింద్రు. ఈ దశకు ముందటి కొద్ది సంవత్సరాల్లో ప్రజలలో పనికి అధిక ప్రాముఖ్యతను ఇచ్చింద్రు. విప్లవంలో ఎన్‌పిఏ పాత్రను మరోసారి స్పష్టం చేసింద్రు. దీనితో విప్లవోద్యమం క్రమక్రమంగా విస్తరించసాగింది. పార్టీ మార్క్సిజం - లెనినిజం - మావోయిజం బోధనపై కేంద్రీకరిస్తోంది. ఐదు ఫిలిప్పినీ భాషల్లో పార్టీ సాహిత్యాన్ని మార్క్సిస్టు సాహిత్యాల్ని, పత్రికల్నీ ప్రచురిస్తోంది.

## ఎన్‌పిఏ పాత్ర

సిపిపి అధ్యక్షుడు ఆర్మాండో లివానాగ్ మాటల్లో "కార్మిక-కర్షక ప్రజల ప్రజాస్వామిక రాజ్యాధికారాన్ని స్థాపించడానికై బడా దళారీ పెట్టుబడిదారీ, భూస్వాముల రాజ్యాధికారాన్ని నాశనం చేయడం న్యూపీపుల్స్ ఆర్మీ కేంద్ర కర్తవ్యం. అయితే ఈ పోరాట కర్తవ్యం నెరవేరాలంటే, అది విశాల ప్రజానీకాన్ని తమ జాతీయ, ప్రజాస్వామిక హక్కుల్నీ, ప్రయోజనాలనూ సాధించుకునేలా చైతన్యపర్చడం, సంఘటితం చేయడం, కూడగట్టడం తప్పనిసరిగా చేయాల్సి వుంటుంది. తన కేంద్ర కర్తవ్యానికి ఒక బలమైన పునాదిని ఏర్పరచుకునేందుకై, తన బలానికి అవసరమైన వనరు ఎప్పుడూ వట్టిపోకుండా వుండేందుకై, ప్రజల ఉత్తమబిడ్డలు ఎప్పుడూ రిక్రూట్ అవుతూ వుండేందుకై ఎన్‌పిఏ ఎల్లప్పుడూ ప్రజాకృషిని నిర్వహించాలి. విశాల ప్రజానీకం కూడా ఎన్‌పిఏను అభిమానిస్తుంది. దాన్ని పోషిస్తుంది. ఎందుకంటే అది వాళ్ల సేవ చేస్తుంది కనుక, వాళ్ల హక్కుల కోసం, ప్రయోజనాల కోసం పోరాడుతుంది కనుక. విప్లవరాజకీయాలే ఎన్‌పిఏలో కమాండ్‌లో వుంటాయి. ఈ సైన్యం ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన్ని పూర్తిగా స్వీకరిస్తుంది. పార్టీ నిర్ణయించిన ప్రజాస్వామిక విప్లవపు కార్యక్రమాన్ని అమలు చేసే ప్రముఖ సంస్థగా వుంటుంది. అది ప్రజాపంథాపై ఆధారపడుతుంది. అంటే ప్రజల నుండి నేర్చుకుంటుంది. వాళ్లను విశ్వసిస్తుంది. వాళ్లపై ఆధారపడుతూ నడుచుకుంటుంది.

## ప్రస్తుత పరిస్థితి

ప్రపంచ పెట్టుబడిదారీ విధానంలో పెరుగుతున్న సంక్షోభం కారణంగా పాలకవర్గాల అధికారం కూడా సామాజిక, ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో చిక్కుకుపోయిందని సిపిపి భావిస్తోంది. అమెరికన్ సామ్రాజ్యవాదుల దన్ను గలిగిన ఎస్ట్రాడా ప్రభుత్వం కూడా ఘోరమైన సంక్షోభంలో ఇరుక్కుంది. ప్రజా ఉద్యమం ద్వారా, ఎన్‌పిఏ ఉధృతం చేసిన దాడుల ద్వారా ఈ మొత్తం రాజ్యవ్యవస్థే ఖచ్చితంగా బలహీనపడుతున్నది. ప్రస్తుత పరిస్థితి విప్లవోద్యమాన్ని పెంపొందించడానికి అనుకూలంగా వుంది.

పార్టీ చేపట్టిన దిద్దుబాటు ఉద్యమం తర్వాత మొత్తం పార్టీకి, ఎన్‌పిఏ లోనిపార్టీకి ఒక కొత్త శక్తి దొరికినట్టయింది. ఎర్ర యోధుల రాజకీయ చైతన్యం అభివృద్ధి చెందింది. దిద్దుబాటు ఉద్యమంతో పాటుగా అభివృద్ధి చెందిన ఎన్‌పిఏ యూనిట్లను పునర్నిర్మించి, కోల్పోయిన ప్రజాపునాదిని మళ్లీ గట్టిపరుచుకోవడానికై ప్రజాకృషిలోకి దించడం జరిగింది. గడచిన కొన్ని సంవత్సరాలుగా ఎన్‌పిఏ ఎదురుదాడులు క్రమంగా పెరగసాగినయి. ప్రజాపునాది పెరిగిన కొద్ది గెరిల్లాజోన్లలో, గెరిల్లా ఫ్రంట్‌లలో, రీజియన్లలో ఈ ఎత్తుగడుల ఎదురుదాడులు కూడా మరింత పెరుగుతాయి. ❖

---

*(..... 27 పేజీ తరువాయి)*

సాక్షిగా, ఎర్రజండాపై విశ్వాసంతో తమ బిడ్డలను కూడా దండకారణ్య విప్లవోద్యమానికి సాగనంపుతున్నారు. వారు తమ త్యాగాల చరిత్రను పునరావృతం చేస్తూ అమరుల సాక్షిగా మేం పోరాడుతామంటున్నారు. ఆనాటి నేత గుండాదూర్‌ను స్మరిస్తున్నారు. ఈనాటి కొయ్యూరు వీరులను, ఎందరెందరో విప్లవ వీరులను ఆదర్శంగా ఎంచుకుంటున్నారు. తెగించి పోరాడితే విజయం మనదేనని ఎలుగెత్తి చాటుతున్నారు.

గూండాదుర్ : 1910నాటి భుంకాల్‌కు గుండాదుర్ నాయకుడు. ఇతడు ప్రజావీరుడు. జననేత. ఒక పోరాట స్పందన. ఒక యుద్ధ గీతం. ఒక యుద్ధ సంకేతం. త్యాగానికి ప్రేరణ. భవిష్యత్ తరాలకు ఆదర్శం. ఈనాటికీ సజీవ జ్ఞాపకం- పాటమరిస్తోన్న గతం -విదేశీ దోపిడి హంతకుల గుండెల్లో సింహస్వప్నం -శత్రువుకు తలవంచని గొప్ప సేనాని. అడవి తల్లి అతని చిరునామా. నమ్మిన సహచరుడైన సోను మాంజి ద్రోహానికి గురైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాల స్వాప్నికుడు. ఈనాటికి బస్తర్ ప్రజల గీతాల్లో తరాల వారసత్వంగా నిల్చిన అమర నాయకుడు. 10వేల రూ.ల తల వెలకలిగి "జిందా-ముర్దా" బ్రిటీష్ వాడికి చిక్కని వీరుడు, మృత్యుంజయుడు. ఏ చరిత్రకారుడి కలానికి ఇప్పటివరకు అందని వ్యక్తి. గుండాదుర్ చరిత్రను విప్లవోద్యమమే ఎత్తిపడుతోంది.

*[నోట్ : ఏప్రిల్ 1999 నుండి వరుసగా అన్ని ప్రభాత్‌లలో వస్తోన్న బస్తర్ ప్రజా తిరుగుబాట్లు చరిత్ర వచ్చే సంచికతో ముగుస్తోంది. వచ్చే సంచికలో, ప్రజా తిరుగుబాట్లలో అసువులుబాసిన వీర యోధులందరికి జోహర్లు తెలియజేస్తూ ముగించనున్నాం. కాబట్టి, పాఠకులు తమ విలువైన అభిప్రాయాలను తెలిపి మాకు మరింత సహకరిస్తారని కోరుతున్నాం. గత సంచికలో వచ్చిన వ్యాసాలను చదివిన పిదప తమ అమూల్యమైన ప్రతిస్పందనలను అందించిన శ్రోతలకు, పాఠకులకు మా విప్లవ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం.*

*– సం.మం.]*

# దోపిడీ వర్గాల బడ్జెట్ దోపిడీ వర్గాలకే సేవ చేస్తది !

# ఆ వర్గాలనే ఉద్ధరిస్తది!!

ప్రతి యేటా ఫిబ్రవరి 28న భారత ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రకటించడం ఒక ఆనవాయితీగానే కొనసాగుతున్నది. ఇదీ బ్రిటిష్ వాడి సాంప్రదాయమే అంటారు. ఇదొక వార్షిక తంతు లాగానే ఉంటున్నది. ఒక్కమాటలో బడ్జెట్‌ను చెప్పాలంటే ప్రభుత్వం యొక్క అంచనా

వేసిన రాబడి మరియు ఖర్చు యొక్క యేడాది పట్టిక. ఇంకా వాటిని సమన్వయం చేసే వివరణ అని చెప్పొచ్చు. పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత సాధారణంగానే ప్రతిపక్షాలు దానిపై విమర్శలు గుప్పిస్తే పాలక పక్షం పొగడ్తల జల్లులు కురిపించడం మనం ప్రతి యేటా చూస్తూనే ఉన్నాం. ఇకపోతే బడా పారిశ్రామికవేత్తలు, సంపన్నుల్లో బడ్జెట్‌ను మెచ్చుకునే వర్గం ఒకటుంటే ఇంకేవో అలకలు తీరలేదని గునిగే వర్గం కూడా ఎప్పుడూ ఉంటుంది. ఈ సారి 32 మంది గుత్త పరిశ్రమల అధిపతులు బడ్జెట్‌ను "ఫీల్ గుడ్" అంటూ ఆకాశానికెత్తి మరీ ప్రశంసించారు. వీరి సంగతి ఇలా ఉంటే, బహుళజాతి కార్పోరేషన్లు, ప్రపంచ ఆర్థిక సంస్థల ఉన్నతాధికారులు మాత్రం సర్కార్ వారి బడ్జెట్ తమ కోరికలను తీర్చడం లేదని మొట్టికాయలు వేయడం కూడా ఏ యేటికాయేడు పెరుగుతూనే ఉంది. ఇలాంటి వార్షిక బడ్జెట్లు పేదలనుద్ధరిస్తాయనుకోవడం గానీ, వారికి ఉపయోగపడే తీరులో రూపొందించ బడతాయనుకోవడం గానీ అమాయకత్వమైనా అవుతది లేదా జనాలను మోసపుచ్చుతూ పబ్బం గడుపుకునే వ్యవహారమైనా అవుతది. అందుకే ఈ బడ్జెట్లు పేదలనుద్ధరించేవి కావనీ, వారికి ఉపయోగపడేవి అంతకన్నా కావని పరిశీలిస్తే ఎవరికైనా సులువుగానే అర్థమవుతుంది. బడ్జెట్‌ను విశ్లేషించడం అంటే ఏటేటా భారత ప్రభుత్వం సామ్రాజ్యవాద సంస్థలకు, సంపన్నులకు ఎలా దాసోహమంటుందో పద్దుల వారీగా చూడాలి. ఆ విశ్లేషణల ద్వారా అంతిమ సంశ్లేషణలో దోపిడీ వర్గాల బడ్జెట్ల స్థానంలో ప్రజాతంత్ర బడ్జెట్లు రూపొందడం ద్వారానే ఈ దేశంలోని కార్మికులకు-కర్షకులకు, మరోమాటలో మెజారిటీ ప్రజల ఆకాంక్షలను తీర్చగలవని చెప్పాలి. ఆ ప్రయత్నమే ఈ వ్యాసం పరిధి.

గత సంవత్సరం (2000-2001) వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెడ్తూ భారత ఆర్థికమంత్రి యశ్వంత్ సిన్హా ప్రజలకు అనేక వరాలు, వాగ్దానాలు, హామీలు ఇచ్చాడు. భారత దేశం 8 శాతం అభివృద్ధిని సాధించగలదన్నాడు. జాతీయ ఆదాయంలో ప్రత్యక్షపన్నుల వాటా 13 శాతానికి పెంచేస్తానన్నాడు. పబ్లిక్ రంగ పరిశ్రమల్ను ప్రైవేటుపరం చేసి అంటే అమ్ముకొని 10 వేల కోట్లు సంపాదించి బడ్జెట్ లోటును పూడుస్తానన్నాడు. లోటు బడ్జెట్‌లకు పరిష్కారంగా నల్లధనాన్ని వెలికితీసి, ప్రత్యక్ష పన్నుల శాతాన్ని పెంచడానికి బదులుగా ప్రభుత్వ రంగ పరిశ్రమల్ను ప్రైవేటు రంగానికి ధారదత్తం చేస్తుండ్రు. ఇంతే కాదు, 9వ పంచవర్ష ప్రణాళికలో పేర్కొన్న పద్దులపై 88,100 కోట్లు వేచ్చిస్తానని ప్రకటించాడు. ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గిస్తానన్నాడు! ప్రపంచ బ్యాంకు వారి షరతులకు లోబడి ద్రవ్యోల్బనం తగ్గిస్తానన్నాడు. స్థూల జాతీయోత్పత్తి 7 శాతం పెరుగుతుందని, 9 శాతం పెంచడం తమ ప్రభుత్వం ధ్యేయమన్నాడు. వాజ్‌పేయి బ్యాంకుల వద్దనున్న 53 వేల కోట్ల మొండి బాకీలు ఏదో లాగా వసూలు చేస్తామన్నారు. ఇలా సిన్హా గతంలో అనేకానేకం ముందు పెట్టాడు. కానీ సాధించిందేమిటి? అని ప్రశ్నించుకున్నపుడు ఫలితాలు ఇందుకు భిన్నంగానే వున్నాయి. అలాగే, ఈ సంవత్సరం కూడా సిన్హా తన బడ్జెట్ ప్రసంగంలో ఎప్పటిలాగానే హామీలు యిచ్చాడు. వరాల వర్షం గుమ్మరించాడు. రాబోయే పదేళ్లను అభివృద్ధి దశాబ్దం అన్నాడు. ఈ కాలంలో దేశం నుంచి పేదరికాన్ని పారదోలతానని ఊదరగొట్టాడు. ఇవన్నీ వట్టి మాటలేనని ఈ దేశ చరిత్ర తెలిసిన వారికి వేరుగా చెప్పాల్సిన పని లేదు. పేద ప్రజల నుండి వోట్లు దండుకోవడానికి అధికార కళ్లాలను వదలకుండా నిలువుకోవడానికి దోపిడీ వర్గ నేతలు ప్రతి యేటా తమలో తాము కలహించుకుంటూ చేస్తూ వస్తున్న కసరత్తులేనని సగటు మనిషికి కూడా తెలిసిపోయింది. వీరి పద్దుల కేటాయింపులు ఈసారి ఎలా వున్నాయో చూద్దాం. వీరి 'అభివృద్ధి పథం'ఎలా వుందో చూద్దాం.

స్థూల జాతీయోత్పత్తి 9 శాతం పగటి కలే అని వెక్కిరిస్తూ వాస్తవానికి 6 శాతం దగ్గరో, ఇంకా ఆ లోపునే అనేక సంవత్సరాల నుండి కొట్టుమిట్టాడుతోంది. వ్యవసాయ రంగం 'నెగిటివ్ గ్రోత్' రేటులో పడిపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థలో మూడవ వంతుగా వున్న వ్యవసాయానికి కేటాయింపులు ఎలా వున్నాయో చూడండి. మొత్తం బడ్జెట్ వ్యయంలో 0.86 శాతం (అంటే 3,38,487 కోట్లు)

అవుతోంది. అసలే తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న దేశ వ్యవసాయ రంగానికి ఈ నిధులు ఏ మూలకూ చాలవు. దేశంలో 37 శాతం భూమికి మాత్రమే నీరందుతున్నది. దాదాపు 8 కోట్ల హెక్టార్ల భూమి నిరుపయోగంగా వున్నది. ఇందులో సగం భూమి సాగులాయక్కైనదే. కానీ, అందుకు నిధులు కావాలి. ఈ దోపిడీ సర్కారు ఇందుకు నిధులు కేటాయించదు. దేశంలో ఉన్న 15 శాతం దళితుల్లోనూ, 8 శాతం ఆదివాసుల్లోనూ మెజారిటీ ప్రజలు భూమిలేని వ్యవసాయ కూలీ, పేద రైతులే. వీరి ప్రధాన సమస్య భూమి, భూసంస్కరణల సమస్యే. పెద్ద పెద్ద భూస్వాములు పెద్ద పెద్ద కమతాలలో కులుకుతున్నారు. నిజంగా దున్నే వాడికి భూమి లేకుండా పోయింది. అందుకే ఈ దేశంలో దున్నేవాడికి భూమి ప్రాతిపదికపై వ్యవసాయ విప్లవం జయప్రదం చేయడం తప్ప మరో మార్గం లేదు.

ఇక పరిశ్రమల సంగతి చూద్దాం. పారిశ్రామిక ప్రగతి రేటు గత యేడాదితో పోలిస్తే, ఒక శాతం తగ్గి 4.3 శాతం దగ్గర అంగలారుస్తోంది. సేవల రంగం కూడా గత మూడు సం॥లు తన ప్రతాపం చూపి జాతీయోత్పత్తిలో సింహభాగాన్ని ఆక్రమించినప్పటికీ, ఇప్పుడు అదీ తగ్గుముఖం పట్టింది. గత సంవత్సరం 9.6 శాతం ఉండగా, ఈ యేడు 8.3 శాతానికి తగ్గింది. సేవా రంగంలో ఉండే ప్రగతి గాలిబుడగ లాంటిదేనన్న విషయాన్ని మర్చిపోకూడదు. అభివృద్ధి రేటు 7 శాతం నుండి 6 శాతం తగ్గడం వెనుక పడిపోతున్న సేవల రంగమే కారణం.

నిరుద్యోగం ఏటేటా పెరుగుతోంది. ఎన్‌డిఏ ప్రభుత్వం ఏటా కోటి ఉద్యోగాలు కల్పిస్తాననీ, పదేళ్లలో కనీసం 10 కోట్ల వుద్యోగాలు ఇస్తానని చెప్పింది. అందుకు ఏం చెయ్యాలో ప్రభుత్వానికి చెప్పేందుకు ఒక్క టాస్క్‌ఫోర్స్‌ను నియమించింది. కానీ ఒక పక్క ప్రభుత్వ సిబ్బందిని తగ్గిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థల్ని కొన్నింటిని మూసేస్తూ, మరి కొన్నింటిని ప్రైవేటుపరం చేస్తూ, స్వచ్ఛంద పదవీ విరమణ స్కీమును అమలు చేస్తూ ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామనడం పూర్తి వంచనే తప్ప మరోటి కాదు. ప్రధాని చెప్పిన మాటలు ఇక్కడే

గుర్తు చేసుకుందాం. కేంద్ర ప్రభుత్వోద్యోగాల్లో ఏటా 10 శాతం తగ్గించాలని చెప్పాడు. నిజానికి ఇప్పుడు అదే అమలవుతోంది. సామ్రాజ్యవాద సంస్థలు, ప్రపంచ ఆర్థిక సంస్థలు పెట్టిన షరతులకు లోబడే ఇది జరుగుతోంది. ఉదాహరణకు, 1990 నాటికి రైల్వేలు మినహా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో 194 లక్షల మంది ఉద్యోగులుంటే, 1997-98 నాటికి 32.5 లక్షలు తగ్గి 158.5 లక్షలకు చేరింది. ఇంకా ఇది త్వరగా తగ్గనున్నదని బాల్కో తదితర ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాల ద్వారా తెలుస్తూనే వుంది. బాల్కో అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ 7 వేలకు పైగా కార్మికులు మార్చ్ 3 నుండి నిరవధిక సమ్మెకు దిగారు. ఇంకా అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణ కోసం లిస్టులో వున్నాయి. అంటే నెహ్రూ చెప్పిన ఈ 'దేవాలయాలకు' ఏ గతి పట్టనుందో, నెహ్రూ పేర్కొన్న సంక్షేమ రాజ్యంలో పారిశ్రామిక ప్రగతి ఎలా ధ్వంసం కానున్నదో గ్రహించవచ్చు.

కంపెనీల నుండి, వివిధ సంస్థల నుండి కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించి వీధుల పాలు చేయడమే గాకుండా, ఈ సారి బడ్జెట్‌లో కొత్త నిబంధనలు (కార్మిక చట్టాల సంస్కరణ) ముందుకు తెచ్చి కార్మికుల హక్కులపై సిన్హా వేటు వేసాడు. ప్రస్తుత కార్మిక చట్టాల ప్రకారం 100 మంది కార్మికులుంటే ఆ సంస్థలు భారత ప్రభుత్వ చట్టాలకు లోబడి వుండాలి. ఇలా ఉండడం ద్వారా చట్టపరంగా పెట్టుబడిదారులకు ఎదురవుతున్న సమస్యల మూలంగా 100 మంది కార్మికులకు బదులు 1,000 మంది కార్మికులు వుంటేనే గుర్తిస్తామంటున్నాడు. అంటే అప్పుడు వెయ్యి మంది కార్మికులకంటే తక్కువ మంది వున్న పరిశ్రమల్లోని కార్మికులను పెట్టుబడిదారులు తమ చిత్తం వచ్చినట్టు తొల గించవచ్చు. పరోక్షంగా ఇదీ కార్మికులను వీధుల పాలు చేయడానికే దారి తీస్తుంది. ఇప్పటికే దేశంలో 160 మిలియన్ల నిరుద్యోగులున్నారు.

ఇక ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని చూద్దాం. ప్రభుత్వ రంగ పరిశ్రమల్ని అమ్ముకొని బడ్జెట్ లోటును పూడుస్తామని అన్ని పార్టీల ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు-ఐఎంఎఫ్ లకు హామీలు ఇస్తూనే వున్నాయి. కానీ, ఇలా చేయడం ద్వారా జరిగే ఫలితాలెలా వుంటాయో చూద్దాం. యేటేటా 10 వేల కోట్ల షేర్లు అమ్ముకుంటామని వీళ్లు ఆశలు పెట్టుకుంటున్నప్పటికీ విదేశీ సంస్థలు అంత తేలిగ్గా ముందుకు రావడం లేదు. అంటే 1991లో 45.3 బిలియన్లను అప్రూవ్ చేయగా చేరింది 3.5 బిలియన్లే. ఇదీ ఏటేటా తగ్గుతూ చివరకు 2000 సెప్టెంబర్ నాటికి 282.6 బిలియన్ల రూపాయలు అప్రూవ్ చేయగా 111.1 బిలియన్ల రూపాయలు మాత్రమే చేరాయి. వీరిని మరింత లొంగదీయడానికే అవి ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే ఎంఆర్‌టిపి మరియు ఫెరా (FERA) లాంటి చట్టాలు దాదాపు బుట్ట దాఖలే అయ్యాయి. ఈ దేశ బ్యాంకుల నుండి పెద్ద మొత్తాల్లో వీరికి అప్పులు మంజూరు చేస్తున్నాయి. '80వ దశకంలో యేటా విలీనాలు, టేక్‌ఓవర్లు 30-35 ఘటనలుంటే, 1997 వరకు ఇది 552 వరకు చేరింది. ఇందులో అధిక శాతం విదేశీ

సంస్థలే. 1990 వరకు వీటికి అవకాశమే లేదు. ఇప్పుడు ఎన్‌డిఏ ప్రభుత్వం ఏకంగా పెట్టుబడుల ఉపసంహరణ కోసం ఒక మంత్రినే పెట్టి, అమ్మకాలను ముమ్మరం చేయడానికి నడుం బిగించింది. వీరికి అప్పులను కూడా ప్రభుత్వమే అందజేయడం చాలా దారుణమైనది. ఉదాహరణకు 1999లో టిస్కో స్టీలు కంపెనీని 550 కోట్లకు లాఫార్జ్ టేకోవర్ చేస్తే ఐసిఐసిఐ మరియు ఇతర ప్రభుత్వ ఆర్థిక సంస్థలు 215 కోట్లు అప్పు పెట్టాయి. 1998లో ఎలక్ట్రోలక్స్ ఎబికి 100 కోట్ల అప్పు యిచ్చి వోల్టాస్ లోని 160 కోట్ల షేర్లను అప్పగించింది. భారత ప్రజల వివిధ బ్యాంకులలో, తదితర ఆర్థిక సంస్థల్లో పొదుపు చేసుకుంటుంటే ఆ డబ్బులన్నింటిని ప్రభుత్వం ఇలా దళారీ పెట్టుబడిదార్లకు, విదేశీ సంస్థలకు అప్పగించడం క్షమించరానిది.

విదేశీ దిగుమతుల విషయం చూద్దాం. అమెరికా వత్తిడికి లొంగి ఇంతకు ముందే అంటే బిల్ క్లింటన్ మన దేశ పర్యటనకు రావడానికి కొద్ది ముందే 714 సరుకుల మీద పరిమాణాత్మక ఆంక్షలను ఎత్తివేశారు. 2001 ఏప్రిల్ 1కల్లా మిగిలిన 715 సరుకుల మీద కూడా పరిమితులు తొలగి పోయాయి. ఇవన్నీ గూడుపుఠాణి వ్యవహారాల్లో కొనసాగుతూ అంతిమంగా ప్రజల ముందుకు వస్తున్నాయి. 1990-91 నూతన ఆర్థిక విధానాల పల్లకీ భుజానికెత్తుకున్నప్పటి నుండి దిగుమతులు ఇబ్బడిముబ్బడిగా పెరిగి స్వదేశీ పరిశ్రమలను అందులో మరీ ముఖ్యంగా, లఘు, కుటీర పరిశ్రమలను కోలుకోలేని విధంగా దెబ్బ తీస్తున్నాయి. డబ్ల్యుటివో ఒప్పందాలకు లొంగి విదేశాల నుండి చేసుకుంటున్న దిగుమతులతో కూడా మన దేశ వ్యవసాయ రంగం సమస్యలు ఎదుర్కొంటున్నది. 1995లో వ్యవసాయ దిగుమతులు 5 వేల కోట్లు కాగా, 1999-2000లో 20 వేల కోట్లకు పెరిగాయి. ఎగుమతులు ఈ స్థాయిలో పెరగలేదు. ఇక పరిమితులెత్తేసిన వాటిలో గోధుమపిండి నుండి మొదలుకొని ఉప్పులు, చెప్పులు, చీపుర్లు, బీడీలు, ఉల్లిపాయలు, దోసకాయలు, బ్రష్‌ల వరకూ వున్నాయంటే, ఇక ఈ దేశ మార్కెట్లన్నీ విదేశీ సరుకులతో నిండిపోతాయన్నది స్పష్టం. ఇప్పటికే చైనా సరుకులతో మార్కెట్లు నిండిపోతున్నాయని పత్రికలు రాస్తూనే వున్నాయి. ఇంతే కాదు, దిగుమతి సుంకాలపై శ్లాబ్‌ను 40 శాతం నుండి 30 శాతానికి తగ్గించారు. కస్టమ్స్ సుంకాల తగ్గింపు వల్ల 1,428 కోట్ల రూపాయల ఆదాయం తగ్గుతున్నది. ఇవన్నీ మన దేశానికి తీవ్ర నష్టం కలిగించే, విదేశీ సంస్థలకు భారీ లాభాలు సమకూర్చే నిర్ణయాలే.

పన్నుల వసూళ్ల విషయంలో కూడా ప్రభుత్వం సంపన్నులను చంకనెత్తుకుంటున్నది. పేదలను మాత్రం నిలువునా ముంచుతున్నది. పన్నులు రెండు రకాలుగా వుంటాయి - ప్రత్యక్ష పన్నులు, పరోక్ష పన్నులు. మొత్తం పన్నుల ఆదాయంలో పరోక్ష పన్నుల వాటా అధికమై పోతూ పేదలను తీవ్రమైన ఇక్కట్ల పాలు చేస్తున్నవి. ఇవి వివిధ సరుకుల మీద ప్రభుత్వం విధించే పన్నులు, సుంకాల రూపంలో పేదలను దోచుకుంటున్నవి. పేదలుపయోగించే పోస్టుకార్డు, అగ్గిపెట్టె తదితర వస్తువులపై ఈ సం॥ 4,700 కోట్లకు పైగా ఎక్సైజ్ సుంకం విధించింది. స్థూల జాతీయోత్పత్తిలో భాగంగా చూస్తే పన్నుల ద్వారా వచ్చే ఆదాయం 1980-81లో 13 శాతం

వుంటే, ప్రస్తుతమది 9 శాతానికి పడిపోయింది. పడిపోయిన దానిలో ప్రత్యక్ష పన్నుల వాటే ప్రధానంగా ఉన్నది. ప్రత్యక్ష పన్నుల్లో కేవలం ఒక్క ఈ సంవత్సర కాలంలోనే 5,500 కోట్ల రాయితీ ఇచ్చింది. సంపన్నులు కార్పొరేట్ రంగం తమ ఆదాయాల మీద, ఆస్తుల మీద ప్రభుత్వానికి చెల్లించే పన్నులు యివి. రిలయన్స్ ఇండస్ట్రీజ్ జన్మనెత్తిన తర్వాత గడచిన 28 సంవత్సరాల్లో ఏనాడూ కార్పొరేట్ పన్ను కట్టలేదు. కాగా, ఫోర్బ్స్ పత్రిక తీసిన ప్రపంచంలోని 50 మంది అపర కుబేరుల లిస్టులో 6.6 బిలియన్ల డాలర్ల ఆదాయంతో రిలయన్స్ చేరిందంటే అది కార్పొరేట్ పన్నును ఎగ్గొట్టి ఎంతగా లాభపడిందో చూడవచ్చు. ఇందే కాకుండా, బ్యాంకుల వద్దనున్న సంపన్నుల మొండి బాకీలు అధికారిక లెక్కల ప్రకారమే 53 వేల కోట్లున్నవి. ఈ మొత్తాన్ని వసూలు చేసే రాజకీయ చిత్తశుద్ధి ఈ ప్రభుత్వాలకు వుండదు. ఈ డబ్బంతా పేదలు బ్యాంకులలో వివిధ రూపాలలో కూడబెట్టుకున్న నిల్వల మొత్తమే. ఇది ఇలా ఉంటే, బ్యాంకుల నుండి సంపన్నులు అప్పులు తీసుకోవడంలో వడ్డీ రేట్లు పెద్ద ఆటంకంగా నిలిచినాయయనీ, ఈసారి బడ్జెట్లో సిన్హా వడ్డీ రేట్లు తగ్గించి పేదల సేవింగ్స్ మీద కూడా దెబ్బ వేశాడు. సంపన్నుల నుండి మొండి బాకీలు వసూలు చేయలేని ప్రభుత్వాధికారులు నిరుపేదల నుండి మాత్రం గోళ్లూడగొట్టి పన్నులు వసూలు చేస్తారు. బస్తర్ జిల్లా ప్రధానంగా ఆదివాసుల జిల్లా అని ప్రభుత్వం కూడా పేర్కొంటున్నది. కానీ, గత సంవత్సరం బస్తర్ ఆదివాసుల నుండి బ్యాంకులు తమ అప్పులను పోలీసుల జులుంతో వసూళ్లు చేశాయి. మధ్య యుగాలలో లాగా రైతుల వీపులపై బండలు మోపి పోలీసు స్టేషన్లలో అప్పులు వసూలు చేశారు. దీనిని మధ్యప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రం మొత్తంలోకి బస్తర్ జిల్లా బకాయిల చెల్లింపులో అగ్రభాగాన వుందని నిస్సిగ్గుగా ప్రకటించిందంటే, ఇక ఈ దేశంలో పాలకులు, వారి పోలీసులు ఏ వర్గాల పక్షమో స్పష్టంగా అర్థమవుతోంది.

ఈ బడ్జెట్లో ముందుకు వచ్చిన మరో ప్రమాదకర ప్రతిపాదన ఎఫ్.సి.ఐ.ని కుదించి వేసి ప్రజా పంపిణీ వ్యవస్థను రాష్ట్రాలకు వదిలెయ్యడం. మన దేశంలో సుదీర్ఘ కాలంగా ప్రజా పంపిణీ వ్యవస్థ అమలులో వున్నందుకే పేదరికం అదుపులో వుందని కితాబులిచ్చిన నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్య సేన్ మరి ఇప్పుడేమంటాడో! ప్రజా పంపిణీ వ్యవస్థను కుదించడమంటే దీనిని ధ్వంసం చేయటమే.

ఇది ఇలా వుంటే, అసలు ఎఫ్.సి.ఐ. నిర్వాకం ఎలా వుందో చూద్దాం. దేశంలో అర డజను రాష్ట్రాల ప్రజలు వరదలు లేదా కరువుకాటకాలతో విలవిలలాడుతుంటే, ప్రభుత్వ గోదాముల్లో మాత్రం 185 కోట్ల రూపాయల విలువ చేసే ఆహార పదార్థాలు కుళ్లిపోయాయి. 1999-2000లో పార్లమెంటరీ కమిటీ ఈ విషయాన్ని సమీక్షించి 2,05,520 మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు మురిగిపోయినందున లోతైన సముద్రంలో పారబోయాలని సూచించింది. ఇంకా వీటి నిల్వలు కొనసాగిస్తే ఏటా 400 కోట్ల రూపాయల ఖర్చు భరించాల్సి వస్తుందట. నిజంగా, మన దేశ చరిత్రలోనే ఇది అపూర్వ మైనది! మహా సంక్షోభాల కాలంలో సామ్రాజ్యవాద దేశాలు ఇలా చేశాయని చరిత్రలో చూశామే తప్ప అత్యంత వెనుకబడిన మన దేశంలో పేదల కడుపు కొట్టి ఇలా చేయడం దోపిడీ వర్గాల దుర్మార్గపు విధానానికే నిదర్శనం. మరో విషయానికి వస్తే, ఇక్కడే ధరల విషయం చెప్పుకుందాం.

కేంద్ర ప్రభుత్వం నవంబర్, 2000లో ఇరాక్, ఫిలిప్పైన్స్, బంగ్లాదేశ్‌లకు గోధుమల ఎగుమతి ఒప్పందం కుదుర్చుకున్నది. టన్నుకు 90 డాలర్లు (రూ. 4200/-) అంటే కిలోకు రూ. 4.20 అన్నమాట. మరోవైపు ఇక్కడి మార్కెట్లలో రూ. 7.25 కు అమ్ముతున్నది. ఈ రేటు పిండి మరలకు ఇస్తున్న రేటు కాగా, బయట చిల్లర దుకాణాల్లో 9 రూపాయలకు పైగా రేటు వుంది.

ఈ బడ్జెట్‌లో తాగునీటికి 2,100 కోట్లు, శిశు సంక్షేమానికి 1,051 కోట్లు, ప్రధానమంత్రి గ్రామోదయ పథకానికి 5,000 కోట్లు, ఇందిరా ఆవాస పథకానికి 1,501 కోట్లు, గ్రామీణ గృహ నిర్మాణానికి 1,710 కోట్లు ఇలా మొత్తంగా చూస్తే 11,362 కోట్లు కేటాయించారు. రక్షణ శాఖకేమో 13 వేల కోట్ల రూపాయలు పెంచారు. అంటే మొత్తం రక్షణ కేటాయింపు 58, 587 కోట్లకు చేరింది. రక్షణకన్నా ప్రజా సంక్షేమానికి 47,225 కోట్లు తక్కువ అంటే ప్రభుత్వానికి ప్రజల సంక్షేమంపై ఎంత పట్టింపో తెలుస్తోంది. పైగా, బోఫోర్స్, తహల్కా ఉదంతాలు ఈ రక్షణ రంగంలోనే జరిగాయన్న వాస్తవాన్ని దృష్టిలో వుంచుకోవాలి.

ఇలా ఏ రంగాన్ని పరిశీలించినా, సమీక్షించినా ఈ దేశ బడ్జెట్‌లో పేదలకు ఉపయోగపడే అంశాలుండవని తెలుస్తోంది. పేదలను మరింత పేదలుగా కుంగదీసే చర్యలే బడ్జెట్‌లో పుష్కలంగా ఉన్నాయి. ఇప్పటికే దేశపు విదేశీ రుణం 1998-99లో 4,18,460 కోట్లు కాగా, అంతర్గత రుణం 4,58,800 కోట్లు అంటే మొత్తం రుణభారం 8,77,260 కోట్లకు చేరింది. పోఖరన్ అణు పరీక్షల తర్వాత ప్రపంచ బ్యాంకు అప్పులు ఇంతకాలం వెలువడ లేదు. తిరిగి ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి అప్పులకు మంజూరీ లభించింది. అంటే ఇంకా ఇంకా రుణభారం పెరుగక మానదు. ఇలాంటి స్థితిలో దినదినం అప్పులతో, ఆర్థాకలితో, అవమానాలతో, అత్యాచారాలను భరిస్తూ దోపిడీ వర్గాల పాలనలో మగ్గడం ఏ సగటు భారతీయుడు కూడా ఇష్టపడని విధంగా తయారైన నేపథ్యంలో, భారత ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు, నిజమైన మనుగడకు ప్రజాతంత్ర విప్లవమే పరిష్కార మార్గం. ❖

*(..... 37 పేజీ తరువాయి)*

ఇదో పెద్ద కుట్ర. ముందుగా సమ్మె మొదలు పెట్టి, తర్వాత ప్రభుత్వం నిర్బంధ విధానాల్తో ముందుకు రాగానే విరమింప జేయడం ద్వారా కార్మిక వర్గాన్ని నిరాశ, నిస్పృహలకు గురి చేయడం, తామెన్నడూ గెలవలేమనే అభిప్రాయానికి వచ్చేలా చేయడమే బూర్జువా, రివిజనిస్టు కార్మిక సంఘాలు చేస్తున్నది. ఇక్కడా అదే జరిగింది. విప్లవ శక్తులు ఊహించినట్టుగానే బాల్కో సమ్మెకు కూడా ద్రోహం జరిగింది. అందుకు కారణం కార్మికులకు సరైన నాయకత్వం లేకపోవడమే. సమ్మె విరమణ తర్వాత కోపోద్రిక్తులయిన కార్మికులు బూర్జువా, రివిజనిస్టు నాయకులను ద్రోహులని బహిరంగంగా నిందించారు. కానీ నాయకత్వం లేనందున కార్మికుల పోరాటచేవ నిరుపయోగమవుతూ ఉంది. అందుకే బాల్కో కార్మికులు ఇకనైనా బూర్జువా, రివిజనిస్టు కార్మిక సంఘాల నిజస్వరూపాన్ని గ్రహించాలి. ఛత్తీస్‌గఢ్‌లోని కార్మికులంతా తమ రాజీవాద నాయకత్వాలను తన్ని తరిమేసి విప్లవకర నాయకత్వాన్ని నిర్మించుకోవల్సిన సమయం వచ్చింది. నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగంగా తమ పక్కనే గల దండకారణ్యం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పోరాటాలనూ, భూస్వామ్య- సామ్రాజ్యవాద-దళారీ పెట్టుబడిదారీ బంధనాల నుండి విముక్తి కోసం పోరాడుతున్న తమ వర్గ బంధువులైన ఆదివాసీలను ఆదర్శంగా తీసుకోవాలి. నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంతో, నిజమైన విప్లవకర నాయకత్వం కిందనే కార్మికుల పోరాటాలు పురోగమించగలవు, విజయాలు సాధించగలవు. ❖

# జనత పులిస్ తున్ ప్రతిరోధ్ కీసి పూండ్తాం!

ఉత్తర్ బస్తర్ డివిజన్ కేశకాల్ ఏరియా, కిస్కోడ్డొ రేంజ్ గ్రామ్ కోట్కోడొ నాటే నా పోరో పులిస్కు వాసి హమలా కీతోర్. ఇగట సంగఠన్ తోర్ కున్ పొయిసి ఓయల బచ్చుకో దియ్యానాహ్ కోశిశ్ కీసు రే మత్తోర్, మతి వాయలాసి హిమ్మత్ ఆలో. మత్తి సంగఠన్ తోర కామ్ తున్ రోమి కీయన, నక్సల్‌వాదీరకున్ ఖతమ్ కీయన ఇత్తెకి బహే బారా దాయ లాగింత. పులిస్ తోరు నర్కా హమ్లు కీయల వాత్తోర్. సబ్బేటోరు ఉంజిసి మత్తస్కె చారీ బిత్తాన్ పోయిసి వాతోర్. చారీ తోరు సంగఠన్ తోర లోహ్కున్ తోహ్చిత్తోర్. నాటెనె సంగఠన్ తోరు మున్నెనె వడిక్సి మత్తోర్. పులిస్ తోరు వాత్తెకె సబ్బె ఆస్కు, కోయతూర్ జమాసి పూడాకల్ ఇంజి. వరోర్ కేయ్‌తెకి సబ్బెలోహ్కునోర్ పేసిసి విత్తి వాయన ఇంజి వడ్కిలె మత్త. అద్దమే ఉంది దియా పులిస్ తోరు నర్కా వాసి సంగఠన్ తోర లోహ్కనె నేంగన శురూ కీత్తోర్. నాటెనోర్ ఉస్కడ్ త మారె బోరె పున్నోర్ ఆసి. మత్తి బెవ్-బెవ్ లోహ్కనె ఓడియ్‌తోరో అవు లోహ్కనాంగ్ ముయ్‌తాం పులిస్ తోరకున్ లాతీంగ్-లాతీంగ్ హోర్తాంగ్. ఇదే మోకతే సంగఠన్ తోరు పేసిసి వితితోర్. ఆస్కు పులిస్కున సంగె లడాయి కీసి పూడ్తాంగ్. సబ్బె పులిస్ తోర్ గుడ్ర పొరొ జోంగాసి విచార్ కీత్తోర్ - నేండు మమ్మట్ పర్వాల్, దూస్ర బేరా జ్యాదా బడ్జ వాయకాల్ ఇంజి, అదు దియ్యా వాపస్ అత్తోర్. మూండు, నాలుంగ్ దియ్యాంగ్ పెరికె ఓస్సొ వెనె ఆమవేడ, ధనోర థానతోరు పులిస్కు మిలేమాసి 50 మూల్ వాత్తోర్. అద్ దియ్యా వెనె నర్కయే వాత్తోర్. అద్ దియ సంగఠన్ తోరకున్ పొయితోర్. అస్కె అవ్వె లోహ్కున ఆస్కు తేదిసి మంజి వరోన్-వరోన్ పులిస్ కున్ హోర్నా-జాహన కీత్తంగ్. ఇదే మోక తె సంగఠన్ తోరు ఈకె-ఆకె పొయిత పులిస్కున్ ధక్కా హీసి వితితోర్. పులిస్తోరు వోన ధక్కత మారె చెరోట లాట తె (గుఫ) బుర్ విత్సి ముట్తోర్. పులిస్ న తుపాకి ఉంది వడ్కా అర్త, పులిస్ ఉంది వడ్కా అర్తోర్.

థానేదార్ కున్ బడ్గ పొయిసి తాకన ముయ్తాంగ్ జీవ న హేరె (మేస్కన) లాతీత. థానేదార్ 'ఆయిగో' ఇంజి ముట్తోర్, మతి పెరికె ధీరె సే తేదిసి, సబ్బె పులిస్‌తోర్‌కున్ సీటి ఉర్సి మెట్ట పొరొ కేయిసి జమాసి, ఆయపర్రో ఇత్తోర. వరోన్ పొయిసి మత్తోర్, వేనకీనే ఓయకాల్ ఇంజి ఓసోర్ మత్తోర్, ఓర్ వెనె నవడె అర్ధగడాహ్ మోక హూడ్సి మెట్ట తెకె విత్తితోర్, జైక్ పూండుస్సోడ్తోర్, మతి పూండ పర్వన్కె విడ్సిసి హత్తోర్.

ఇదు కబురు కేంజిసి ఏరియా తె దీదీస్కు, దాదలోరు హుశారాసి మావా నాటె వెనె వాత్తెకి ఇద్దమె కీసి పూండకల్ ఇంజి నాటె-నాటె మీటింగ్ కీత్తోర్. ఒసొ సబ్బె నాటెనోర్ కున్, సంగఠన్‌తోర్ హిమ్మత్ హీత్తోర్. పులిస్ కున్ పూండ్సి ఖుశీ ఆసి, మీటు వెనె ఏరె మత్తెకె ఓర్కున్ హొక్సి మన్నేరాట్ ఇంజోరె దళం కున్ వెనె ఆలోచన కీత్తోర్. ❖

## అలగ్ బస్తర్ రాజ్య్ తున్ మాంగ్ కీసోరె ఉత్తర్ బస్తర్ తే ర్యాలీంగ్ పేస్తుంగ్!

ఉత్తర్ బస్తర్ డివిజన్, కేశకాల్ ఏరియా తే అలగ్ బస్తర్ రాజ్య్ బనెమాయన ఇంజి డిసెంబర్, జనవరి తే ర్యాలీంగ్ పసీహ్తోర్. అంతాగఢ్ రేంజ్ సరండి నాటె 5,000 జనత, అంతాగఢ్ తహసీల్ కిస్‌కొడ్డొ నాటెనే 2,000 జనత ర్యాలీ పేసిహ్తోర్.

ఇద ర్యాలీ త బారె నాటె-నాటె జనత కున్ సమఝ్ కీయిలె ఆత్త. తానా పెరికె ర్యాలీ ఆత్త. ఇద్ మోక తే నాటె-నాటె నా డిఎకెఎంఎస్, కెఎఎంఎస్ సంగె ప్రచార్ దల్కు బనెమాసి ఏరియా తె హర నాటె జనత కున్ ఆమసభ కీసోరె సమఝ్ కీత్తోర్. మావ బస్తర్ త సంపత్తి పూరా మావయే కైదె మందన ఇంజి చేతన బెర్స్త. ఇచ్చుక్ దియనె నేతాలోరు జనత న పోరోయ్ తె వాందుర్ మది, నేండు బస్తర్ తున్ ఛత్తీస్‌గఢ్ తె మిలా కీత్తన్కు బోరే వడ్కవలోర్ హిల్లేర. జనత హర్తాల్ కీత్తెకి కొండాంగ్-కొండాంగ్ హూడింతోర్, మత్తి సత్తె ఆందు ఇంజి మున్నె వాసి వడ్కవలోర్ బోరే హిల్లేర్ ఇంజి జనత సమఝ్ మాత్త. అదిన్ కాజె జనత వెల్లె సంఖ్య తే ర్యాలీ తె శామిల్ ఆసి బస్తర్ రాజ్య్ బనెమాయన ఇంజి పుకార్ కీత్త.❖

## ప్రత్యేక నాగ విదర్భ రాష్ట్రాన్ని డిమాండుకు మద్దతుగా జనవరి 26న జయప్రదమైన గడ్చిరోలి జిల్లా బంద్!

ప్రత్యేక నాగ విదర్భ రాష్ట్రాన్ని డిమాండు చేస్తూ ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని దండకారణ్య పార్టీ మూడవ మహాసభ తీర్మానించింది. అంతకు ముందు1998 మే నెలలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, మహారాష్ట్ర రాష్ట్ర కమిటీ రెండూ సంయుక్తంగా పత్రికా ప్రకటన విడుదల చేసి విదర్భ డిమాండుపై పార్టీ వైఖరిని స్పష్టం చేశాయి. తాజాగా గడ్చిరోలి డివిజనల్ కమిటీ జనవరి 26న జిల్లా బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా విడుదల చేసిన కరపత్రాలు, పోస్టర్లు, పత్రికా ప్రకటనల ద్వారా ప్రత్యేక విదర్భ రాష్ట్రం ఏర్పాటుకై ప్రజా పోరాటానికై పార్టీ పిలుపునిచ్చింది. జిల్లాలోని అన్ని సెక్షన్ల ప్రజలు ఈ బంద్‌కు పూర్తిగా మద్దతునిచ్చారు. స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణాలు మొదలైనవి మూసివేసారు. రోడ్లపైన వాహనాల రాకపోకలు నిల్చిపోయాయి. గ్రామాల్లో ప్రజలు తమ రోజువారీ పనులు నిలుపు చేసి బంద్ పాటించారు. బంద్ జయప్రదమైన సందర్భంగా డివిజనల్ కమిటీ ఒక ప్రకటనలో బంద్‌లో పాల్గొన్న ప్రజలందరికీ విప్లవాభినందనలు తెలియజేసింది. ❖

# బాల్కోను ప్రైవేటు కంపెనీ స్టెర్‌లైట్‌కు తెగనమ్మడాన్ని వ్యతిరేకించండి!

## బాల్కో కార్మికులారా, మీ న్యాయమైన సమ్మెకు తూట్లు పొడిచి ద్రోహానికి తలపడ్డ బూర్జువా, రివిజనిస్టు ట్రేడ్ యూనియన్లను తన్ని తరిమేసి విప్లవకర ట్రేడ్ యూనియన్‌ను నిర్మించుకొని నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వాములు కండి!!

మార్చ్ 2, 2001న భారత్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ (బాల్కో)కు చెందిన 51.1 శాతం ప్రభుత్వ షేర్లను కేంద్ర ప్రభుత్వం 551.50 కోట్ల రూ॥లకు స్టెర్‌లైట్ ఇండస్ట్రీస్ (ఇండియా) అనే ప్రైవేటు కంపెనీకి తెగనమ్మివేసింది. ప్రభుత్వ రంగ పరిశ్రమల నుండి పెట్టుబడుల ఉపసంహరణకు ఏకంగా ఒక మంత్రిత్వశాఖనే తెరిచి మొత్తం 246 ప్రభుత్వ రంగ సంస్థలకు గాను 50 సంస్థలను ప్రైవేటుపరం చేయాలని కంకణం కట్టుకున్న ఎన్‌డిఏ ప్రభుత్వపు మొదటి పెద్ద అమ్మకం యిది. ఈ నిర్ణయంపై ప్రజల్లో పెద్ద ఎత్తున వ్యక్తమైన నిరసనలో ప్రతిపక్ష పార్టీలూ, ట్రేడ్ యూనియన్లు కూడా తమ స్వార్థ ప్రయోజనాల రీత్యా శృతి కలిపాయి. పార్లమెంటు ఉభయసభల్లో దీనిపై చాలా వాగ్వివాదమే జరిగి చివరకు ప్రభుత్వం 120 వోట్ల మెజారిటీతో నెగ్గింది. మరుసటి రోజే స్టెర్‌లైట్ కంపెనీ నుండి 551.5 కోట్ల రూ.ల చెక్ పుచ్చుకొని కేంద్ర ప్రభుత్వం బాల్కోను అప్పజెప్పింది. మార్చ్ 3 నుండి బాల్కో కార్మికులు ఈ అమ్మకానికి వ్యతిరేకంగా సమ్మెకు దిగారు.

కొత్తగా ఏర్పడిన ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర రాజధాని రాయపూర్‌కు 275 కి.మీ. దూరంలో గల జిల్లా కేంద్రమైన కోర్బాలో 1965లో స్థాపించబడిన ఈ ప్రభుత్వ రంగ పరిశ్రమలో 7,500 కార్మికులు పని చేస్తున్నారు. వీరితో పాటు అనేక మంది క్యాజువల్ కార్మికులు కూడా వున్నారు. హంగరీ, అప్పటి సోవియట్ యూనియన్‌ల సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడి నిర్మించిన ఈ కంపెనీని ఛత్తీస్‌గఢ్‌కు గర్వకారణంగా, 'చిరురత్నం'గా అభివర్ణిస్తారు. ఇది బాక్సైట్ నుండి అల్యూమినాను ఉత్పత్తి చేయడమే గాకుండా, దీని స్మెల్టర్ ప్లాంటులో శుద్ధి చేయబడిన అల్యూమినా నుండి అల్యూమినియం, వివిధ రకాల తయారైన వస్తువులు ఉత్పత్తి చేస్తారు. ఇందులో పని చేసే కార్మికులు చాలా నైపుణ్యం గలవారు. ఇందులో సమ్మెలు జరిగిన సందర్భాలూ, పని ఆగిన సందర్భాలూ అరుదేనని చెప్పొచ్చు. గడిచిన 12 ఏళ్లుగా బాల్కో వరుసగా లాభాల పంటను పండిస్తూ వస్తోంది. ఉదాహరణకు 1997-98లో 79.84 కోట్లు, 1999-2000లో 55.89 కోట్ల రూపాయల నికర లాభాల్ని ఆర్జించింది. గతంలో నష్టాల్లో నడుస్తున్న పరిశ్రమలనూ, మూత పడిన పరిశ్రమలను మాత్రమే ప్రైవేటుపరం చేయడమో, లేదా ప్రైవేటుపరం చేయడం కోసమని నష్టాలు వచ్చేలా చేయడమో, నష్టాల్లో నడుస్తోందని తప్పుడు ప్రచారం చేయడమో జరిగేది. ఇప్పుడు లాభాల్లో నుడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను సైతం బరితెగించి తెగనమ్మివేసే ప్రక్రియ మొదలైంది. దేశంలో అల్యూమినియం ఉత్పత్తి చేసే మూడవ అతి పెద్ద కంపెనీ అయిన బాల్కోను సామ్రాజ్యవాదుల, బహుళ జాతి కంపెనీల తొత్తు అయిన ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రైవేటుపరం చేయడానికి నిశ్చయించుకొని జూన్ 15, 2000న 51 శాతం శేర్ల అమ్మకానికి టెండర్లు పిలిచింది.

ఇప్పుడు రద్దయిన పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్ 1997లో బాల్కోలో 40 శాతం పెట్టుబడులను వెనక్కి తీసుకోవాలని చేసిన సిఫారసును తుంగలో తొక్కి భారత ప్రభుత్వం బాల్కోలోని 51% శేర్లను తెగనమ్మడానికే సిద్ధపడింది. 551.5 కోట్ల రూ. లకే స్టెర్‌లైట్ కంపెనీకి అమ్మడం, ఇతర కంపెనీలేవీ నాటకీయంగా టెండర్లు వేయడంలో ఉత్సుకత చూపక పోవడంతో పాలక వర్గాల్లో సైతం అనుమానాలు రేకెత్తాయి. ఈ కంపెనీ ఆస్తుల మొత్తాన్ని పరిశీలించినట్లయితే దీన్ని 'అడ్డికి పావుశేరు' అన్న విధంగా ఎలా అమ్మినారో స్పష్టంగా అర్థమవుతుంది. బాల్కో పరిసరాల్లో 90 కోట్ల విలువ చేసే అమ్ముడు పోగల సామగ్రి పడి వుంది. స్టెర్‌లైట్ కంపెనీకి దాదాపు 50 కోట్ల రూ.ల విలువ చేసే ముడి పదార్థాల (కాస్టిక్ సోడా, ఇంధనం, బాక్సైట్ వగైరా)పైనా కంట్రోలు లభించింది. ఈ అమ్మకం ద్వారా స్టెర్‌లైట్‌కు 3,000 ఎకరాల భూమిపై హక్కు ఏర్పడింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఎకరానికి 2 లక్షల రూ.ల ధర ప్రకారం కేవలం ఈ భూమే 70 కోట్ల రూ.ల విలువ చేస్తుంది. (ఒకప్పుడు ఆదివాసుల నుండి ఎకరానికి 30 రూ.లు చెల్లించి గుంజుకున్న భూమి ఇది!) ముంబయ్, ఢిల్లీ, కోల్‌కాతా, చెన్నై నగరాల్లో 100 కోట్ల రూ.ల విలువ చేసే బాల్కోకు చెందిన రియల్ ఎస్టేట్ ఆస్తులకూ యిప్పుడు స్టెర్‌లైట్ కంపెనీయే యజమాని. బాల్కో ప్లాంటూ, యంత్రాలూ, యితర పరికరాలు కాకుండానే, కేవలం యితర పద్దుల కిందునున్న ఆస్తుల విలువే 900 కోట్లు

దాటుతుంది. నిపుణుల అంచనా ప్రకారం బాల్కోలో ఉన్న పవర్ ప్లాంటు కనీసం 1,000 కోట్ల రూ॥ల విలువ చేస్తుంది. అలాంటిది కేవలం 551.5 కోట్ల రూ॥లకే 51 శాతం వాటాలు అమ్మివేయడం ఒక్క బాల్కో కార్మికులకే కాదు, మొత్తం దేశ ప్రజలకే తీరని ద్రోహం.

బాల్కో ఆస్తుల విలువ నిర్ధారణలోనూ, స్టెర్‌లైట్ టెండర్ పెద్ద పోటీయే లేకుండా పాస్ కావడంలోనూ అనేక అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడంతో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రి అరుణ్ శౌరీ విచిత్రమైన వాదనలతో, గజిబిజి లెక్కలతో ముందుకొచ్చాడు. బాల్కో ఆస్తుల విలువ నిర్ధారణకు శౌరీ అప్పగించిన జార్డైన్ ఫ్లెమింగ్ కంపెనీ కూడా గతంలో గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియాలోని పెట్టుబడుల ఉపసంహరణల వివాదాస్పదమైన కేసులోనూ బదనాం అయినదే. ఇక తన లెక్కల గారడీలన్నీ ప్రజల

ముందు అబద్ధమని స్పష్టంగా తేలిపోతుండడంతో శౌరీ "మరి యింతకంటే ఎక్కువ ధర చెల్లించే మొనగాడెవరో తీసుకురమ్మ"ని ఎదురుదాడికి దిగాడు. బాల్కో ప్రైవేటీకరణకు ప్రతిపక్ష పార్టీలన్నీ స్పందించాయి. నూతన ఆర్థిక విధానాల శిల్పి అయిన మన్మోహన్ సింగ్, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి అజీత్ జోగి, ఆఖరుకు ఎన్‌డిఏలో భాగస్వాములయిన తెలుగుదేశం, శివసేన పార్టీలు కూడా ఈ అమ్మకానికి వ్యతిరేకంగా తమ స్వార్థ ప్రయోజనాల రీత్యానే స్పందించినయి. వామపక్షాలు ఎప్పటి లాగానే తమ హీన స్వరంతో నిరసన రాగాలు మొదలు పెట్టినయి. అయితే గమనించాల్సిన విషయమేమిటంటే బాల్కో ఆస్తుల విలువ నిర్ధారణ పైనే ప్రతిపక్షాల నిరసన అంతా కేంద్రీకృతమైంది. ఇక తనకు తాను ఆదివాసుల ఉద్ధారకుడినని చెప్పుకునే ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి అజిత్ జోగి తన ప్రభుత్వాన్ని సంప్రదించకుండానే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నదనే ఎక్కువ వాపోయిండు. ఈ అమ్మకపు ఒప్పందంలో 100 కోట్ల రూ॥ల ముడుపులు చేతులు మారిందని చీకట్లోకి బాణం వదిలిండు. సమ్మె చేస్తున్న కార్మికుల వద్దకు వచ్చి ఈ అమ్మకాన్ని రద్దు చేయించడానికి తాను చేయగలిగినదంతా చేస్తానని బూటకపు వాగ్దానం చేసిండు. ఈ అమ్మకానికి వ్యతిరేకంగా ఛత్తీస్‌గఢ్ విధానసభ ఓ తీర్మానం కూడా చేసింది. ఇంకా స్టెర్‌లైట్ కంపెనీ ఆదివాసుల భూమికి ఎట్లా హక్కుదారవుతుందని ప్రశ్నిస్తూ బలహీనమైన చట్టాలను దాఖలాగా చూపిండు. కోట్లాది ప్రజల ఆస్తులనే బరితెగించి తెగనమ్మిన వాడికి ఈ అత్యంత బలహీనమైన చట్టపరమైన చిక్కుల్ని తప్పించుకోవడం ఓ లెక్క కాదని జోగికి తెలియనిది కానే కాదు. ప్రజలను మభ్య పెట్టడానికీ, *'మా ప్రయోజనాల కోసం పోరాడుతున్న వీరుడి'*గా ప్రజలు భావించేలా చేయడం కోసం అతను ఆడుతున్న నాటకమే ఇదంతా. అయితే ఈ పార్టీలన్నీ, ఈ నాయకులందరూ ప్రజల దృష్టిని ఒక మౌలికమైన ప్రశ్న నుండి కావాలనే మళ్లిస్తున్నారు - అసలు వరుసగా లాభాలార్జిస్తున్న ఈ కంపెనీని అమ్మే అవసరమేమొచ్చింది?

అమ్మకపు ఒప్పందం జరుగగానే బాల్కోలోని 7,000 వేల కార్మికులు సమ్మెకు దిగారు. కార్మికుల్లో పెల్లుబికిన వ్యతిరేకతను సొమ్ము చేసుకోవడానికీ, తమ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకూ ట్రేడ్ యూనియన్ల నాయకత్వం అనివార్యంగా ఈ సమ్మెకు నాయకత్వం వహించింది. ఏడు ట్రేడ్ యూనియన్లు 'బాల్కో బచావో సమితి'గా ఏర్పడినాయి. బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలూ, సంగాలూ కలిసి 'ప్రైవేటీకరణ వ్యతిరేక సంయుక్త సమితి'ని ఏర్పాటు చేసాయి. సమ్మె రెండో రోజున బాల్కోనగర్‌లోని కార్మిక మహిళలు పెద్ద ఎత్తున వీధుల్లోకి వచ్చి కాగడాలతో ప్రదర్శన జరిపారు. అమ్మకపు ఒప్పందాన్ని రద్దు చేయాలనే డిమాండుతో సహా అనేక డిమాండ్లతో కార్మికులు పట్టుదలగా సమ్మె కొనసాగించారు. మా పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ ఈ సమ్మెకు మద్దతును ప్రకటించింది. అలాగే సమ్మెకు నాయకత్వం వహిస్తున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కూడా మరో ప్రకటనలో కార్మికులను హెచ్చరించింది. నిజానికి ఈ సమ్మెకు నాయకత్వం వహిస్తున్న రాజకీయ పార్టీలన్నీ తాము అధికారంలో ఉన్నప్పుడు నూతన ఆర్థిక విధానాలను అమలు చేసినవే. కేవలం ప్రభుత్వం తగినంత 'పారదర్శకత'ను కనబర్చలేదనో, మరో సాకుతోనో పేరుకు దీన్ని వ్యతిరేకించి, పోరాటానికి మధ్యలో ద్రోహం చేయడమే ఈ పార్టీల ఉద్దేశ్యం. కార్మికుల ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని మభ్యపెట్టి, ప్రజలను మోసపుచ్చి రాజకీయ లబ్ధిని పొందడానికే బూర్జువా, రివిజనిస్టు పార్టీలన్నీ ప్రయత్నించాయి. 67 రోజులు నిరవధికంగా సాగిన సమ్మెను ఈ పార్టీల ట్రేడ్ యూనియన్లు పథకం ప్రకారం నట్టేట్లో ముంచి, ప్రైవేటీకరణను అడ్డుకోవడం కాదు కదా, ఆఖరుకు సమ్మె కాలానికి జీతం సాధించే విషయంలోనూ ఏ ఒప్పందాన్నీ చేసుకోలేక పోయాయి.

గతంలో అనేక సార్లు ప్రైవేటీకరణ ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశంలోని వివిధ ప్రాంతాల కార్మికులు, ఉద్యోగులు అనేక పోరాటాలు చేశారు. చాలా సందర్భాల్లో సమ్మెకు నాయకత్వం వహించిన దోపిడీ వర్గ అనుకూల ట్రేడ్ యూనియన్ నాయకత్వాలే ద్రోహానికి తలపడ్డాయి. నిజానికి *(తరువాయి 34 పేజీలో .....)*

# 'వన్-ధన్' సమితుల ఏకాధికార రద్దుకై పోరాడి గెలిచిన ఆదివాసీ పీడిత ప్రజానీకానికి విప్లవ జేజేలు!

గత మూడు సంవత్సరాలుగా బస్తర్‌లో 'వన్-ధన్' సమితుల గూర్చి తెగ ప్రచారం సాగింది. 'అడవులే ఆస్తులు' అన్న నినాదంతో ఈ సమితులను ప్రారంభించారు. బస్తర్ జిల్లా కలెక్టర్‌గా ప్రవీర్ కృష్ణ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఈ పథకం రూపుదాల్చింది. గతంలో గుజరాత్ పాలపరిశ్రమలో అధికార బాధ్యతలు నిర్వహించిన కాలంలో అక్కడ పాల ఉత్పత్తిని పెంచే పేరుతో కొత్త పథకాలు ప్రారంభించి, అవి వివాదాస్పదంగా తయారై సంక్షోభం పాలైన పిదప అక్కడి నుండి బస్తర్‌లో ప్రత్యక్షమైన ప్రవీర్ కృష్ణ, ఇక్కడ 'అడవుల క్రిష్ణగా అవతారమెత్తాడు. 'వన్‌ధన్' పేరుతో ప్రారంభమైన ఈ పథకానికి కూడా చివరకు అలాంటి గతే పట్టింది. వన్ ధన్ సమితులను మొదటి నుండి స్థానిక ఆదివాసీ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. రైతుల పాలిట పీడన కేంద్రాలుగా తయారైన వన్‌ధన్ సమితులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన ఉద్యమం కొనసాగింది. దాని పరాకాష్టను 22 మార్చ్ 2001 నాటి బహీగామ్ ఘటనను చెప్పుకోవచ్చు. చివరకు ఏప్రిల్ 15 నుండి వన్‌ధన్ సమితుల ఏకాధికారం రద్దయింది. ఇది ప్రజా పోరాటాల విజయంగానే చెప్పాలి. తమ డిమాండ్ల సాధనకై నడుం బిగించి ప్రభుత్వ బూటకపు సంస్కరణలకు వ్యతిరేకంగా సాహసంగా నిలిచి పోరాడి విజయం సాధించిన ఆదివాసీ, పీడిత రైతాంగానికి, స్థానిక చిన్న మధ్య వ్యాపారస్థులకు విశాల ప్రజానీకానికి మేం ఈ సందర్భంగా విప్లవ జేజేలు చెబుతున్నాం.

"సూర్య చంద్రులున్నంత వరకు వన్‌ధన్ సమితులు వర్ధిల్లుతాయి", "చింత చలవతో ఊరి డబ్బు ఊళ్లోనే"అన్న నినాదాలను ప్రవీర్ కృష్ణ కాలంలో ప్రభుత్వ యంత్రాంగం పని గట్టుకొని తెగ ప్రచారం చేసింది. వన్ ధన్ సమితులపై జగ్దల్‌పూర్ నుండి ఢిల్లీ వరకు సెమినార్‌లు జరిగాయి. జూన్ 2000లో "పేదరికం నిర్మూలన"పై జనీవాలో జరిగిన సదస్సుకు ప్రత్యేకంగా ఆహ్వానించబడిన అప్పటి మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ హాజరై అక్కడా తన సంస్కరణ పథకాల విజయం గూర్చి తెగ డబ్బా కొట్టాడు. "జాతీయ అటవీ విధానం" పై జులై 2000లో ఢిల్లీ లో జరిగిన సదస్సుకు ప్రవీర్ కృష్ణ ప్రత్యేక ఆహ్వానితుడు. ఆ సెమినార్ ఫలితాలను మదింపు వేసిన పిదప పార్లమెంట్ సభ్యుల బృందం ఈ పథకాన్ని దేశ వ్యాప్తంగా ఆదివాసుల ప్రాంతాలలో అమలు చేయాలని నిర్ణయించింది. మధ్య ప్రదేశ్‌లోని 12 జిల్లాలలో మాత్రం వెంటనే అమలు చేయాలని చెప్పింది. ఈ నేపథ్యంలో, దిగ్గి మంత్రి వర్గం బస్తర్ ప్రజల ప్రతీక చింత మొక్కలనీ, చింత పండు ప్రత్యేక దినంగా 18జులై ,2000ని బస్తర్‌లో పాటించాలని, ఆ రోజు నాడు చింత మొక్కలను నాటాలని, యింకా అలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ప్రకటించి అమలు చేసింది. జగ్దల్‌పూర్ సెమినార్‌కు హాజరైన పెద్దలు వన్‌ధన్ సమితులు దేశానికే ఆదర్శమన్నారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్ "చింతపండు" రూపంలో ఆదివాసుల మధ్య ఆవిర్భవిస్తుందని ప్రజలకు మత్తెక్కించసాగారు. సరైన సమయంలో, సరైన దిశలో బస్తర్‌లో చింతపండు ఉద్యమం చేపట్టినారని కూడా సర్టిఫికెట్ ఇచ్చినారు. బస్తర్ ప్రజల మౌలిక సమస్యలు మాత్రం గాలికి ఎగిరిపోయినవి. ఇలా బస్తర్ చింతపండు గూర్చి సర్కార్‌వారు చేయని ప్రచారం లేదు. పొగడని పొగడ్తలు లేవు. దిగ్విజయ్ సింగ్ పూర్తి అండదండలతోనే ఇవి జరిగాయి. బస్తర్‌లో నక్సలైట్ల ప్రభావాన్ని దెబ్బతీయడానికి వన్‌ధన్ నినాదమే "రామబాణం"(సర్వరోగ నివారణి) అనుకున్నారు, వీరోచిత బస్తర్ ప్రజలు మాత్రం ఈ సర్కార్ తంతునంతా తొలి నుండి విప్లవ రాజకీయాలతో వ్యతిరేకిస్తూనే వున్నారు. వలస పాలన నాటి నుండి కూడా బస్తర్ ప్రజలు ఇలాంటి "సర్కార్ వైనాలను" అనేకం అనుభవించి వున్నారు. కాబట్టి, వారు చివరి వరకు వ్యతిరేకిస్తూనే వచ్చారు. బహీగాంలో పోలీసులతో బాహాబాహీ యుద్ధానికి కూడా దిగారు. అలా చివరకు ప్రభుత్వం మెడలు వంచి రైతులు తమ డిమాండ్లు సాధించుకున్నారు.

1999లో ప్రవీర్ కృష్ణ బస్తర్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పిదప బస్తర్ అటవీ ఉత్పత్తులపైనే తన సమయాన్నంతా కేంద్రీకరించి, శోధించి, పరిశోధించి పత్రికల వారికి అనేక వివరాలందించాడు. బస్తర్ ఆదివాసుల నుండి చింతపండు కిలో ఒక్కంటికి 4 రూపాయల చొప్పున షావుకార్లు కొనుగోలు చేసి అరబ్ దేశాలలో కిలో ఒక్కంటికి 400 రూపాయల చొప్పున అమ్ముతూ కోట్లు గడిస్తున్నారని గణాంకాలు అందించాడు. షావుకార్ల దోపిడీని అరికట్టి ఆదివాసులను ఉద్ధరించడానికి మార్కెట్‌ను ప్రభుత్వ నియంత్రణలోనికి తీసుకోవాలన్నాడు భారత శిక్షాస్మృతిలో పొందుపరచబడి భద్రంగా వుండి ఇంత కాలం అమలుకు నోచుకోకుండా దుమ్ము పట్టిపోయిన చట్టాలన్నింటినీ ముందుకు తెచ్చి చిన్న, మధ్య వ్యాపారస్థులను సంతల్లో కాలు పెట్టనియ్యలేదు. ఈ వ్యాపారస్థులు తరతరాలుగా బస్తర్ సంతలపైనే బతుకుతున్నవారు. బస్తర్‌లో నూరుకుపైగా సంతలకు హాజరై లేదా రైతుల ఇళ్లిల్లు తిరిగి వారి నుండి అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేసి బుట్ట వ్యాపారంతో పొట్టగపుడుపుకునే 4000 కు పైబడిన మారు బేరగాళ్లందరూ ప్రభుత్వ చట్టాలకు బలై తమ కుటుంబాలతో సహా వీధులపాలయ్యారు. ప్రభుత్వం చింత పండు సేకరణ ధరను 1999లో కిలో ఒక్కంటికి 12 రూపాయలుగా

***11 సంవత్సరాల అవిశ్రాంత పోరాటంతో ప్రభుత్వం మెడలు వంచి తునికాకు పోరాటాన్ని గెలిచిన విశాల బస్తర్ విప్లవ ప్రజలకు మా జేజేలు !***

ప్రకటించింది.

బస్తర్‌లో అటవీ ఉత్పత్తుల వ్యాపార టర్నోవర్ సాలీనా 1000 కోట్లుంటుందని పత్రికలు రాస్తాయి. 60 రకాల అటవీ ఉత్పత్తులను ప్రభుత్వం లఘు (మైనర్) అటవీ ఉత్పత్తులుగా పేర్కొంటున్నది. "నాన్ టింబర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్" (కలపేతర అటవీ ఉత్పత్తులు)గా వీటిని వ్యవహరిస్తున్నారు. ఇందులో ఔషధ మొక్కలతో సహా చీపుర్ల నుండి సార పప్పు వరకు ఆ 60 వున్నాయి. ఇకపై ఇవన్నీ వన్‌ధన్ సమితులే కొంటాయన్నారు. షావుకార్లు కొనడం ద్వారా కేవలం 20 శాతం రేటే ఆదివాసులకు దక్కుతున్నదనీ, 80 శాతం దోపిడీపాలవుతున్నదనీ లెక్కలు తేల్చాడు. అయితే ఇంత పెద్ద మొత్తం పెట్టుబడులతో ప్రభుత్వమే ఈ వ్యాపారన్నంతా చేయాలంటే మాత్రం డబ్బు లేదన్నాడు. "ట్రైఫెడ్" (ట్రైబల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) సమకూర్చాలన్నాడు. కానీ, వారు కూడా అందుకు సిద్ధపడలేదు. అందరినీ ఆర్థిక సంక్షోభమే వేధిస్తున్నది. ట్రైఫెడ్ వారు కూడా అంత పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చడం మానుండి కాదన్నారు. ఇది ఒక కేంద్ర ప్రభుత్వ సంస్థ. ఇది ప్రత్యేకించి ఆదివాసుల అభివృద్ధికోసమే నెలకొల్పబడింది. దీని వద్ద కూడా నిధులు లేవంటే, ఇక, ఆదివాసీల పట్ల ఈ దోపిడీ ప్రభుత్వాల చిత్తశుద్ధి ఏపాటిదో తెలుసుకోవచ్చు. ఇలా తొలినుండి ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి, అటు కేంద్ర సంస్థ ట్రైఫెడ్‌కు మధ్య నిధుల గొడవ కొనసాగుతూ వీటి మధ్య ఆదివాసులు నలుగుతూ వచ్చారు. వన్‌ధన్ సమితులకు ట్రైఫెడ్ వారు నిధులు సమకూర్చుతేనే ఆదివాసుల అటవీ ఉత్పత్తులను అవి సేకరిస్తాయి. లేకుంటే చేతులెత్తేస్తాయి. చివరకు జరిగిందిదే. అయితే, ఈ మధ్య కాలంలో

*అటవీ ఉత్పత్తులు - దిగజారిపోతున్న మార్కెట్ ధరలు*
(క్వింటాలుకు రూపాయలలో)

| *అటవీ ఉత్పత్తి* | ***2000*** | ***2001*** |
|---|---|---|
| అరంగి(సాల్) | 431 (1998లో568) | 371 |
| లక్క | 5,000 | 4,000 |
| చారపప్పు | 30,000 | 60,000 |
| బంక | 4,000 | 2,000 |
| ఇప్పపూలు | 300 | 200 |
| గారపప్పు | 600 | 200 |
| మామిడి పళ్లపొడి | 3,500 | 1,300 |
| చింతపండు (గింజతో) | 700 (1999లో 1200) | 250 |
| చింతపండు (గింజలేనిది) | 1,800 | 500 |
| చీపురు | 1400 | 500 (1998) |

రైతులు అనుభవించిన అరిఘోష చెప్పనలవికానిది.

ట్రైఫెడ్ నిరుడు ఒకలక్ష క్వింటాళ్ల చింతపండును కొనుగోలు చేసింది. ఈయేడు ఏప్రిల్ మొదటి వారం వరకు దాదాపు 2 లక్షల క్వింటాళ్ల చింతపండును కొనుగోలు చేసింది. ఇది నిరుటికన్నా రెట్టింపు. ఏటా జనవరి నుండి జూన్ వరకు చింతపండుతో జగ్దల్‌పూర్ మార్కెట్ నిండిపోతది. రాత్రింబవళ్లు కాంటాలు జోకుతూనే వుంటాయి. విశాల బస్తర్‌లోని పల్లె పల్లె నుండి సేకరించబడిన చింతపండులో 90 శాతం చింతపండు జగ్దల్‌పూర్ మార్కెట్‌కే చేరుతున్నది. పల్లె రేటుకు, జగ్దల్‌పూర్ మార్కెట్ రేటుకు క్వింటాలుకు కనీసం 100 రూపాయల తేడా వుంటది. రవాణా ఖర్చు-తరుగుల పేరుతో ఈ తేడా అమలు చేస్తున్నారు. జగ్దల్‌పూర్‌కు నిరుడు చేరిన చింతపండుకే ట్రైఫెడ్ డబ్బులు చెల్లించలేకపోవడంతో 10 కోట్ల రూపాయలు బకాయిలో వుండి రైతులు విలవిల్లాడుతున్నారు. ఈ సంవత్సరం కూడా ఇంకా అధికంగా కొనుగోళ్లు చేసిన ట్రైఫెడ్ డబ్బులు ఇవ్వక పోవడంతో బకాయిలు పెరిగి పోయాయి. ఇలాంటి స్థితిలో, ఇక కొనుగోళ్లు తమ నుండి కావని ట్రైఫెడ్ సంస్థ కొనుగోళ్లు నిలుపుచేయనున్నదని తెలియడంతో, మార్కెట్‌కు ఇంకా పెద్ద ఎత్తున చింతపండు చేరింది. సరిహద్దులో వున్న ఒరిస్సా గ్రామాల నుండి కూడా జగ్దల్‌పూర్ మార్కెట్‌కు చింతపండు వచ్చి చేరింది. వన్‌ధన్ సమితులు మాత్రం డబ్బుల్లేకపోయినా, రైతుల చేతుల్లో రశీదులు పెడుతూ గుట్టలు గుట్టలుగా వచ్చి చేరుతున్న చింతపండును కొంటూనే పోయాయి. 5 రోజులలో 10 వేల క్వింటాళ్లు కొన్నాయంటే, చేతులెత్తేయనున్న ట్రైఫెడ్ మూలంగా చింతపండు అమ్ముకోలేక ఇల్లు నడవదనీ రైతులు ఎంతటి ప్రభావానికి గురైనారో ఆలోచించండి. ఇలాంటి స్థితిలో రైతుల చింతపండు ఇంటినుండి ట్రైఫెడ్‌కు చేరిపోయిందికానీ, పైసలు మాత్రం రైతు చేతికి అందలేదు. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ట్రైఫెడ్ వెంటనే 15 ఏప్రిల్ నుండి చింతపండు కొనుగోళ్లు నిలిపేసింది. ఇకపై చింతపండును కొనేదెవరు? ఇది రైతు ప్రశ్న.

బస్తర్‌లో వన్ ధన్ సమితులను ఉనికిలోకి తెచ్చి ప్రజల కోపానికి అధికార ప్రతిపక్షాల వ్యతిరేకతకు గురైన 'అడవుల క్రిష్ణ' ఛత్తీస్‌గఢ్ ఏర్పడిన తొలి రోజుల్లోనే బదిలీ అయ్యాడు. ఇతని స్థానంలో బాధ్యతలు చేపట్టిన రుచా శర్మ "వన్ ధన్ పార్ట్ - II" కొనసాగిస్తానని గంభీరంగా ప్రకటించింది. మరిన్ని అద్భుతాలు చూపిస్తానని ఈ తొలి బస్తర్ మహిళా కలెక్టర్ ప్రజలకు హామీ ఇచ్చింది. కానీ, రైతులు నమ్మలేదు. గతంలోనే వన్‌ధన్ సమితుల ముందు నెత్తి మీద మూటలతో పొద్దస్తమానం బారులు తీరి నిలబడినా, తమ అటవీ ఉత్పత్తులను అవి కొనక పోవడంతో అర్థాకలితో, బిక్కమొహంతో ఇంటి ముఖం పట్టిన చేదు అనుభవాలను రైతులు ఇంకా మర్చిపోలేదు. అందుకే వారు రుచా శర్మ మాటలను నమ్మలేదు అయితే, మరోవైపు దివాళా తీసిన వన్‌ధన్ సమితులు చింతపండును కొనలేని స్థితిలో రైతులకు దిక్కుతోచని స్థితే ఎదురైంది. మా అటవీ ఉత్పత్తులను ఇప్పుడు ఎవరు కొనాలన్నది వారి అసలు సమస్య! అనాదిగా షావుకార్ల దోపిడీకి గురైన ఆదివాసీ, పీడిత రైతాంగం, మధ్యలో వన్‌ధన్ సమితుల నాటకానికి బలైనారు. వన్‌ధన్ హయాంలో కూడా

వన్‌ధన్ సమితులు వెంటనే డబ్బులు చెల్లించి చింతపండును కొనలేని స్థితిలో వుండగా రైతులు అనివార్యంగా దొంగచాటుగా భయం భయంగా సావుకార్లకే కారుచౌక ధరకు తమ చింతపండును అమ్ముకోకతప్పలేదు. అయితే, తెలివైన వ్యాపారస్థులు అంటే ఘరానా వ్యాపారస్థుల అండదండలున్న షావుకార్లయితే మాత్రం వన్‌ధన్ సమితుల డబ్బు దస్కం ఆశ చూపి వారిని లోబర్చుకొని వారిచేతనే తమ డబ్బులతో చౌకగా చింతపండును కొనిపించి రైతులను దోచుకున్న ఘటనలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఇలా వన్‌ధన్‌ల కాలంలో కూడా తిరిగి రైతులు సావుకార్ల దోపిడీకి బలికాక తప్పదు. మళ్లీ ఈ రోజు ట్రైఫెడ్ చేతులెత్తడంతో రైతులు సావుకార్ల దయాదాక్షిణ్యాలకే వదిలివేయబడ్డారు. రుచా శర్మ హామీలు అటకెక్కాయి. ఆమె  ఇప్పుడు మౌనం వహించింది. అంటే నిరంతరం ఇలా రైతులు ఈ వ్యవస్థలో సావుకార్లు లేదా ప్రభుత్వం మరియు సావుకార్ల కుమ్మక్కు దోపిడీకి గురవుతూనే వస్తున్నారు. వారు చెల్లిస్తున్న కారుచౌక ధరలతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. సావుకారు తప్ప రైతుకు ఈ వ్యవస్థలో మార్గాంతరం లేకుండా పోయింది.

ఆదివాసీ ప్రజలు సేకరించే అటవీ ఉత్పత్తులకు చెల్లించే మార్కెట్ ధరలు దినదినం తగ్గిపోతున్నాయి. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆదివాసీ, పీడిత రైతాంగం పొద్దస్తమానం అడవంతా తిరిగి అటవి పంటలను సేకరిస్తారు. వాటికి పూర్తిగా యజమానులు వారే. తమ ఇంటి అవసరాలకు పోను మిగిలిన వాటిని ఆదివాసీ రైతాంగం మార్కెట్లో అమ్ముకొంటారు. సాధారణంగా రైతులు తమ ఉత్పత్తుల్లో అధికశాతం వస్తుమార్పిడికే సావుకార్లకు అప్పగించడం అనాదిగా కొనసాగుతున్నది. ఇప్పటికీ ఇంకా ఈ పద్ధతి వుండనే వున్నది. దీనికితోడుగా, మార్కెట్లకు చేర్చడమన్నది గత 2/3 దశాబ్దాలుగా క్రమంగా పెరుగుతున్నది. ఈ క్రమంలోనే, ఆదివాసీ రైతు మార్కెట్‌కు కట్టివేయబడ్డాడు. ప్రభుత్వ చట్టాల్లో బంధించబడ్డాడు. మార్కెట్ సాధారణ ఎగుడుదిగుళ్లు, చట్టాల మార్పులు రైతు జీవితాలను సంక్షోభాలకు నెడుతున్నాయి.

వన్‌ధన్ సమితులు ప్రారంభించిన అడవుల క్రిష్ణ' తొలుత చింతపండు ధర కిలో ఒక్కంటికి రూ 12/- ప్రకటించాడు. కానీ, ట్రైఫెడ్ ఎదుర్కొంటున్న నిధుల కొరత వల్ల అది పట్టుమని ఒక్క సీజన్ మేరకైనా ఆ ధరను అమలు చేయలేదు. 1999 జూన్ వచ్చేసరికి కిలోకు 6-7 రూపాయలకే రైతులు చింతపండును అమ్ముకోకతప్పలేదు. తర్వాత 2000 సంవత్సరం సీజన్‌లో కూడా రైతులు తమ చింతపండును పాత ధరకు అమ్ముకున్నారు. తీరా మార్చ్ 2001 వచ్చే సరికి చింతపండు ధర మరీ పడిపోయింది. ట్రైఫెడ్ నిర్ణయించిన ధర కిలో ఒక్కంటికి రూ.4-50 పైసలే అయింది. అయినా, రైతులు అమ్ముకోక తప్పనిసరి స్థితి ఎదురైంది. ఎందుకంటే, ఈసారి విశాల బస్తర్ వ్యాప్తంగా చింతలు కొమ్మలు విరగకాచాయి. రైతును ప్రకృతి కరుణించింది. పంట పుష్కలంగా వచ్చింది. భద్రంగా నిలువచేసుకొని ఉన్నన్నాళ్లు తిని బతకడానికి చింతపండేమీ వరి ధాన్యం లాంటిది కాదుగా! అంతేకాదు, నిల్వచేసుకోవడానికి రైతులకు కోల్డ్‌స్టోరేజీ సౌకర్యాలు ఈ ప్రభుత్వం కల్పించిందెక్కడ? కోల్డ్ స్టోరేజీ సౌకర్యాలు లేకుండా వారెలా నిల్వచేస్తారు. ఏదో ఒక సంప్రదాయ పద్ధతిలో నిల్వచేసినా, రైతుకు ఇల్లు గడిచేదెలా? ఇలాంటి స్థితులు రైతును అనివార్యంగా అమ్ముకునేలా చేస్తాయి. రైతుల స్థితిని గమనించిన ట్రైఫెడ్ కిలో చింతపండు రేటును 4-50కు కుదించి కూడా కొనలేని స్థితినే వెల్లడించింది. దీనితో మార్కెట్ వాసరాల్లో పొంచి వున్న ఘరానా సావుకార్లు ట్రైఫెడ్ అధికార్లతో కుమ్మక్కై కిలో చింతపండుకు కిలో రెండు రూపాయలే అన్నారు. యేటా ఉత్తర భారతం నుండి పెద్ద ఎత్తున వచ్చే సావుకార్లు కూడా ఈసారి తక్కువ వచ్చారు. ఢిల్లీ, సహరాన్‌పూర్‌ల నుండి వచ్చిన సావుకార్లు కూడా జగ్దల్‌పూర్ సావుకార్లకే వంతపాడారు. ఇలా చింతపండు ధర గత 20 ఏండ్లలో ఎన్నడూ లేని హీన స్థితికి దిగి రూపాయిన్నర, రెండు రూపాయల వద్ద నిలిచింది. రైతుల వద్ద సేకరించిన చింతపండును నిల్వచేసే సౌకర్యం ట్రైఫెడ్‌కు కూడా తగినంత లేకుండా పోయింది. జగ్దల్‌పూర్ గోదాంలో 15 వేల సంచులు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ మురిగిపోతున్నాయి. రాయ్‌పూర్‌లో కూడా వున్న కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం సరిపోక వేలాది సంచులు గోదాముల ముందు పడి మురిగిపోతున్నాయి. ఇక దంతెవాడలో కోల్డ్‌స్టోరేజీ సౌకర్యం కల్పిస్తామని గతంలో చేసిన వాగ్దానాలకు ఆర్థిక నిధుల సంక్షోభంతో కాలం చెల్లిపోయింది. కొనుగోలు చేసిన సరకు ఇలా ఒక వైపు మురిగిపోతూ మరోవైపు రైతులకు బకాయిలు చెల్లించలేని ట్రైఫెడ్ సంస్థ అలాగే మూన్నాళ్ల ముచ్చటగా ముందుకు వచ్చిన చట్టాల బంధనాల్లో సంతల్లో మారుబేరగాళ్ల దిగ్బంధనం మరియు నిధులు లేక దివాళ తీసిన వన్‌ధన్ సమితులు వెరసి రైతుల పాలిట గండంగా తయారైనాయి. అటవీ ఉత్పత్తుల రేట్లు పూర్తిగా పడిపోయింది.

ఇంతేకాదు, వన్‌ధన్ సమితుల గూర్చి తెగ ప్రచారం సాగిన కాలంలో ట్రైఫెడ్‌కు తోడు ఆయిల్‌ఫెడ్‌ను కూడా అడవుల క్రిష్ణ బస్తర్‌కు తెచ్చాడు. నూనె దినుసులను అమ్ముకోవచ్చునని రైతులకు ఆశ చూపాడు. దానితో బస్తర్ రైతులు 1999లో 900హెక్టార్లలో సోయాబీన్ వేసి పంట ప్రారంభించారు.

ఆయిల్ ఫెడ్ నూనె దినుసులనే కాకుండా ట్రైఫెడ్‌తో పాటుగా చింతపండును కూడా కొన్నది. చారపప్పు, మామిడిపళ్ల పొడి, ఇప్పపూలు, గారపలుకులు, మక్కలు, అరిశగంగ ఉల్వాలు, పొద్దుతిరుగుడు గింజలను కూడా కొన్నది. అన్ని అమ్ముడుపోయినా , చింతపండు, అమ్ చూర్ (మామిడిపళ్ల పొడి) చారపప్పు మాత్రం అమ్ముడుకాక, కోటి రూపాయల నిల్వలు మిగిలి ఆయిల్ ఫెడ్ కూడా ట్రైఫెడ్‌లాగే దివాళా తీసింది. ఈ రెండు సంస్థలు దివాళా తీసి, రైతులను దివాళా తీయించాయి. గత కొద్ది సంవత్సరాలుగా ప్రపంచ మార్కెట్టును పట్టి పీడిస్తోన్న తీవ్రవె ఆంక మాంద్య పరిస్థితులు దండకారణ్యా ఆదివాసీ, పీడిత రైతుల జీవితాలను కూడా అతలాకుతలం చేస్తున్నాయి. దినదినం దిగజారపోతున్న ప్రజల కొనుగోలుశక్తి మూలంగా మార్కెట్‌లో గుట్టలు గుట్టలుగా పడివంటున్న సరుకులు అమ్ముడుపోక ఎదురవుతోన్న మాంద్య పరిస్థితులు వ్యవసాయకూలీ, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలను దుర్భరం చేస్తున్నవి. వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఫలితంగా దేశంలోని అనేక ప్రాంతాల్లోని రైతాంగం వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లే, బస్తర్‌లో కూడా

రైతాంగ ఆత్మహత్యలు పకంజూర్ తాలూకాలో నిరుడు వెలుగులోకి వచ్చాయి. అటవీ ఉత్పత్తుల ధరలు కూడా తీవ్రంగా పడిపోతూ, మార్కెట్‌పాలైన ఆదివాసీ రైతాంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. దోపిడీ ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాల మూలంగానే దేశంలోని రైతాంగం, ఆదివాసీ రైతాంగం దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తున్నది. మన దేశం వ్యవసాయిక దేశమనీ, ఇక్కడ 70 శాతం ప్రజానీకం వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారనీ వాస్తవాలను వెల్లడించే ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించడం, వ్యవసాయ వ్యతిరేక విధానాలను అనుసరించడాన్ని బట్టి ఇది ఏ వర్గం పల్లకి మోస్తుందో గ్రహించవచ్చు. బస్తర్ విప్లవ రైతాంగం ఈ దోపిడీ ప్రభుత్వ విధానాలను తొలినుండి ఖండిస్తున్నది, వ్యతిరేకిస్తున్నది. రైతాంగం డిమాండ్ చేసే ధరలను న్యాయమైన రేట్లుగా ప్రభుత్వం ప్రకటించాలనీ, తమ ఉత్పత్తులకు, అటవీ ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకి లేని పక్షంలో, ప్రభుత్వం వాటిని తప్పనిసరి రైతాంగం నుండి కొనుగోలు చేయాలని స్పష్టం చేస్తూ వస్తున్నది. ఇప్పటికీ, ఇదే విధానానికి కట్టుబడి వుంది. పోరాడుతున్నది. పోరాడగలదు.

వన్‌ధన్ సమితులపై జరిపిన ప్రజా నిరసనకు బహీగాం రైతు ప్రదర్శన పరాకాష్ట : వన్‌ధన్ సమితులను నెలకొల్పి అటవీ ఉత్పత్తులను నియంత్రించబూనుకున్న ప్రభుత్వ విధానాలను బస్తర్ పోరాటరైతాంగం తొలి నుండి వ్యతిరేకిస్తూ నిరశిస్తూ వచ్చింది. ప్రతిపక్షాలు కూడా వన్‌ధన్ సమితుల విధానాన్ని వ్యతిరేకించాయి. చివరకు పాలక పక్ష స్థానిక నేతలు కూడా వ్యతిరేకిస్తూ పత్రికలకెక్కారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థులు విశాల బస్తర్‌లో చిత్తుగా ఓడిపోవడానికి వన్‌ధన్ సమితులే దారితీశాయని పత్రికలు స్పష్టంగా రాశాయి. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు)[పీపుల్స్‌వార్] మరియు దాని నాయకత్వంలోని ప్రజాసంఘాలు (డిఎకెఎంఎస్ - కెఎఎంఎస్) విశాల బస్తర్‌లో రైతాంగాన్ని సమీకరించి అనేక బహిరంగ సభలను నిర్వహించాయి. వేలాది రైతాంగం ఈ సభలలో పాల్గొన్నారు. తమ తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. ఉత్తర బస్తర్‌లోని డౌలలో జరిగిన సభలో 5 వేల మంది రైతాంగం, చిన్న వ్యాపారస్థులు పాల్గొన్నారు. వెడమకోటలో జరిగిన సభలో 18 వందల మంది పాల్గొన్నారు. దక్షిణ బస్తర్‌లోని బీజాపూర్, గంగలూరు, డోర్నపాల్, చింతల్‌నార్, జేగురుగొండ సంతలలో రైతాంగం ప్రదర్శనలు జరిపి వరుసగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఇంతేకాదు, 29-11-2000నాడు ఉత్తర బస్తర్‌లోని విశ్రాంపురిలో రైతాంగం ప్రవీర్ క్రిష్ణను ఘెరావ్ చేసి తమ నిరసనను వ్యక్తం చేయగా, క్రిష్ణ వారిపై చిందులువేశాడు. ఇద్దరు రైతులను అక్కడికక్కడే అరెస్టు చేయించి 50 వేల జమానత్ ఇస్తేనే వదులుతామని మైకులో ప్రకటించి, పేద, బలహీన ఆదివాసీల పట్ల తన జులుం దౌర్జన్యం ప్రదర్శించాడు. అక్కడే వేదిక మీద వున్న కేశకల్ శాసన సభ్యురాలు పూలో నేతాం మౌనంగా క్రిష్ణ ఆగడాలకు మద్దతు ఇచ్చింది. ఇంకా అనేక చోట్ల వన్‌ధన్ సమితులకు వ్యతిరేకంగా స్థానికంగా ప్రజలు ఎక్కడికక్కడే నిరసన ప్రదర్శనలు చేశారు. ఈ క్రమంలోనే బహీగాం ఘటన జరిగింది.

బహీగాం రైతాంగం కోరిందేమిటి? పోలీసుల తలలెందుకు పగిలాయి?

జాతీయ రహదారి నం. 43పై బహీగాం ఊరుంది. ఇక్కడి ఆదివాసీ రైతాంగం తమ చింతపండును స్థానిక వన్‌ధన్ సమితికే అమ్మారు. డబ్బుల్లేని సమితి రెండు వారాలు రసీదులు ఇచ్చి రైతాంగాన్ని ఇంటికి పంపింది. మూడవ వారమైనా వారికి డబ్బు దొరుకుతుందేమోనన్న ఆశతో రైతులు సమితి వద్దకు 300 ఎడబండ్లలో చింతపండు తీసుకెళ్లారు. కానీ, డబ్బుల్లేని సమితి రైతులకు ఎడమచేయి చూపింది. పైగా, కిలోకు రేటు 5/- నుండి 4-50 కు తగ్గించారు. ఆ వారమే రైతాంగం మండాయి (జాతర) వేడుకలను చేసుకోవలసి వున్నది. సమితి డబ్బులు ఇవ్వకపోవడంతో రైతులు తన్లాడుతూ పట్టరాని కోపంతో సమితి తమ బకాయిలన్నీ వెంటనే చెల్లించాలని పట్టుబట్టారు. కొండగాం ఎస్‌డిఎం ఆగమాగమై లక్షా ముప్పైవేలు తెచ్చినా అవి ఎటూ చాలలేదు. దానితో రైతులు 5 గంటలు జాతీయ రహదారిపై చెక్కాజాం (బంద్) పాటించారు. తమ డిమాండ్లను నినదించారు. రైతుల దీనావస్థ పోలీసులకు కన్నెర్రయింది. ఇంకేం? పోలీసుల లాఠీలు రైతుల వీపులను పగులగొట్టాయి. పర్యగాం దరొగ గాలిలోకి కాల్పులు కూడా జరిపాడు. దీనితో కడుపాకలితో రోడ్డుపై పొద్దుటి నుండి ప్రదర్శనచేస్తూ చింతపండు బండ్లతో వున్న రైతాంగం రాళ్లందుకున్నారు. కనపడ్డ పోలీసుల పైకి గురిచూసి రాళ్లు రువ్వారు. అది రాళ్ల వర్షమే అనుకోవాలి. జడుసుకున్న పోలీసులు గాయాలతో కాళ్లకు బుద్ధిచెప్పారు. రైతులు మహాసంబరంగా ఇంటిదారిపట్టారు. వన్‌ధన్ సమితులపై గూడుకట్టుకున్న కసి, వారికి అండగా ఆయుధాలతో వచ్చిన ఖాకీ బలగాలపై రైతులు తీర్చుకోక తప్పలేదు.

రైతుల చర్యతో ఖంగుతిన్న పోలీసులు పెద్ద ఎత్తున ఊళ్లపైబడ్డారు. 36 మందిపై తప్పుడు కేసులు బనాయించి 22 మందిని అరెస్టు చేసి కటకటాల వెనక్కి తోశారు. హత్యకేసుతో సహా పలు నేరారోపణలు వారిపై మోపిన ఫలితంగా కనీసం కోర్టు కూడా బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. భారత శిక్షాస్మృతి 147, 148, 149, 307, 332, 353, 427, 452, 506 సెక్షన్ల ప్రకారం నేరారోపణ చేశారు. ఈ సెక్షన్ల ప్రకారం పోలీసులు వారిపై మరణశిక్ష కూడా విధించవచ్చు. దొరకని రైతుల కోసం గాలింపు ఇంకా కొనసాగుతున్నది. బహీగాం రైతులపై జరిగిన పోలీసు లాఠీ ఛార్జీని యావత్‌ప్రజానీకం ఖండించారు. నూతన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం పగ్గాలు అందుకున్న 'ఆదివాసీ' ముఖ్యమంత్రి అజిత్ జోగి తన రాష్ట్రంలో ఎక్కడ ఏ కొద్ది నిరసన స్వరాలు వినబడినా పోలీసుల లాఠీలకే పని కల్పించడాన్ని వ్యతిరేకిస్తున్నాం. దీనిని మేం తీవ్ర అప్రజాస్వామిక చర్యగా భావిస్తున్నాం. పీడిత రైతాంగాన్ని రాఠీలతో బాదడం అమానవీయమనీ, నిర్దోషి రైతాంగం మళ్లీ దీని బదులు తీర్చుకుంటారని కూడా మేం హెచ్చరిస్తున్నాం. నేరం అధికారమై, నేరస్థులు అధికారులై రాజ్యమేలడం అంటే ఇదే. మేం బహీగాం రైతులను బేషరతుగా విడుదల చేయాలని, వారిపై మోపిన కేసులను ఉపసంహరించుకొని, రైతాంగంపై లాఠీఛార్జీ గరిపి, కాల్పులు జరిపిన పోలీసులను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. వారి బకాయి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.

ఇలా ఎక్కడికక్కడే ప్రజలలో తీవ్రమైన నిరసనను ఎదుర్కొంటూ మూడేళ్లుగా దేకుతు వస్తోన్న వన్‌ధన్ సమితుల ఏకాధికారాన్ని అనివార్యంగా ప్రభుత్వం రద్దుచేసుకోక తప్పలేదు. తీవ్ర నిధుల కొరతతోనున్న ట్రైఫెడ్ సంస్థ మార్కెట్ పేరుతో తగిన నిధులను వన్‌ధన్ సమితులకు సమకూర్చలేక ఆదివాసీ, పీడిత రైతాంగం నుండి టవీ ఉత్పత్తుల కొనుగోళ్లను మానుకున్నదంటే, కేంద్ర ప్రభుత్వం ఆదివాసుల కోసం ఏర్పడిన సంస్థలపట్ల ఎలాంటి వైఖరిని కలిగివుందో చెప్పనవసరం లేదు. మూన్నాళ్ల ముచ్చటగా వచ్చిన చిత్తశుద్ధిలేని వన్‌ధన్ సమితులు ఎల్లకాలం ఆదివాసుల అటవీ ఉత్పత్తులను కొనలేనని, అవి అంతిమంగా బహుళ జాతి కంపెనీలకు బస్తర్ వ్యాపారాన్ని అప్పగించడానికే దీనిని తన నియంత్రణలోకి తీసుకుంటున్నదని కూడా చెప్పాం. ఇప్పుడు ఆ క్రమం ప్రారంభమైంది. 1000 కోట్లు టర్నోవర్ కల అటవీ ఉత్పత్తుల వ్యాపారం నడుపలేనని ట్రైఫెడ్ చేతులెత్తేసింది. ఇక దీనిని ప్రైవేట్ వారు ఎవరైనా నడుపుకోవచ్చుని పచ్చజండా ఊపింది.

ఇలాంటి స్థితిలో బస్తర్ గడ్డన 1000 కోట్ల వ్యాపారంకై తరలివచ్చే బహుళజాతి కార్పోరేషన్‌లను అనుమతించడమా లేక సమైక్యంగా వాటిని తన్ని తరమడమా? ఇది నేడు దండకారణ్య, బస్తర్ ప్రజల ముందు, దేశ ప్రజల, ప్రజాస్వామికవాదులందరి ముందున్న ప్రశ్న. ప్రైవేట్ వ్యాపారాన్ని పూర్తిగా నిషేదిస్తూ వన్‌ధన్ సమితులకే ఏకాధికారాన్ని అప్పగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తూ, మూడేళ్లనుండి పోరాడి విజయం సాధించిన బస్తర్ ఆదివాసీ, పీడితప్రజలు, చిన్న, మధ్య వ్యాపారస్థులు, ప్రజాస్వామికవాదులు ఇకపై కూడా పోరాడుతూ బహుళజాతి కార్పోరేషన్‌లను బస్తర్ గడ్డపై కాలుపెట్టనివ్వరని పూర్తిగా విశ్వశిస్తున్నాం. గత దశాబ్దకాలంపైగా విశాల బస్తర్ ప్రజలు ప్రభుత్వ తునికాకు సహాకారీకరణ విధానానికి వ్యతిరేకంగా కూడా అత్యంత సాహసోపేతపోరాటాన్ని జరిపి ఈ సంవత్సరం (2001) విజయం సాధించారు. అంటే విప్లవోద్యమాన్ని అణచివేయడానికి దోపిడీ ప్రభుత్వాలు ఇలాంటి సంస్కరణల తతంగాలను అనివార్యంగా ముందుకు తెచ్చినా అవి తాత్కాలికమేనని వన్‌ధన్ సమితుల ఏకాధికార రద్దుతో మరోసారి రుజువు అయింది. ప్రభుత్వ బూటకపు సంస్కరణలను విప్లవ చైతన్యం పెంపొందించుకున్న పీడిత ప్రజానీకం ఎదిరించడం ద్వారానే సాధారణంగా అవి పెంటకుప్పలపైకి విసిరివేయబడగలవు లేదా ఎక్కడైనా కిందా మీదా పడి కొంతకాలం అవి కొనసాగినా ప్రభుత్వాల తీవ్ర ఆర్థిక సంక్షోభాల ఫలితంగానైనా అవి బుట్ట దాఖలు కాగలవని ఆంధ్ర రైతు బజార్లు అద్దం పడుతున్నవి. ఏది ఏమైనా బూటకపు సంస్కరణలకు కాలం చెల్లిపోయిందని నిర్ద్వందంగా చెప్పవచ్చును. పట్టుదలతో పోరాడితే ప్రజలే జయిస్తారు. వన్‌ధన్ సమితుల ఏకాధికార వ్యతిరేక పోరాటం, తునికాకు సహకారీకరణ వ్యతిరేకపోరాటం నిరూపించాయి. మేం పోరాడే ప్రజల వెంటే వుంటాం. పోరాడే ప్రజలే విజేయులు!

## హీరానార్ ప్రజలకూ, సమస్త ప్రజాస్వామిక వాదులకు మా విప్లవాభినందనలు!

*దండకారణ్యంలో పశ్చిమ బస్తర్ డివిజన్, మాడ్ డివిజన్‌ల పరిసరాల్లో గల హీరానార్ గ్రామంలో నెలకొల్ప తలపెట్టిన రోమెల్ట్ స్టీల్ ప్లాంట్‌ను వ్యతిరేకిస్తూ దృఢంగా నిల్చిన హీరానార్ ప్రజలకు, సమస్త ప్రజాస్వామిక వాదులకు మా విప్లవాభినందనలు తెలుపుతున్నాం. బస్తర్ ప్రజల ప్రయోజనాలను బహుళ జాతి కార్పొరేషన్‌లకు, దళారీ బూర్జువాలకు తాకట్టు పెడుతున్న విధానాలన్నింటిని మేం నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నాం. మేం ప్రజల పక్షాన, ప్రజాస్వామిక వాదుల పక్షాన నిలిచి మా పూర్తి అండదండలనందిస్తాం. మేం కూడా తొలి నుండి హీరానార్ ప్లాంట్‌ను వ్యతిరేకిస్తున్నాం. మనందరి వ్యతిరేకత ఫలితంగా ప్రభుత్వానికి హీరానార్‌లో స్టీల్ ప్లాంట్‌ను ఆపుకొనే పరిస్థితి నెలకొంది. మన పోరాటాన్ని మరింత దృఢంగా కొనసాగించి ప్రభుత్వాన్ని మరోసారి హీరానార్ వైపు కన్నెత్తి చూడకుండా చేద్దాం.*

*హీరానార్ కాకుంటే బస్తర్‌లో మరో చోట ఈ ప్లాంట్‌ను నిర్మించగలమని దోపిడి వర్గాలు కలలు గంటున్నాయి. కానీ, బస్తర్ గడ్డపై ఎక్కడయినా మేం ఈ ప్లాంట్‌ను అనుమతించబోమని ఎలుగెత్తి చాటుదాం. బస్తర్‌లో బహుళజాతి కంపెనీలకు, దళారీ బూర్జువాలకు జాగ లేదని, ఉండబోదని గొంతెత్తి నినదిద్దాం. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ వంటి ప్రభుత్వ నూతన ఆర్థిక విధానాల అమలును దృఢంగా అడ్డుకుందాం. వాటిని శాశ్వతంగా రూపుమాపడానికి తెగించి పోరాడుదాం. నిజమైన ప్రజాస్వామిక నియంతృత్వానికై కార్మిక-కర్షకులతో మరింతగా మమేకమై త్యాగాలకు వెరవకుండా పట్టుదలగా పోరాడుదాం. మీ పోరాటాలకు మా మద్దతు ఎప్పుడూ వుంటుంది.*

స్పెషల్ జోనల్ కమిటీ,
సిపిఐ (ఎం-ఎల్) [పీపుల్స్‌వార్]
దండకారణ్యం

నిర్బంధం-ప్రతిఘటన

# ఊళ్లను బలవంతంగా ఖాళీ చేయించి, నక్సలైట్లను బద్‌నాం చేసే బాలాఘాట్ పోలీసుల కొత్త ఎత్తు!

పోల్వత్తూర్, ఛీందిటోల, కోక్మ అనే గ్రామాలు బాలాఘాట్ జిల్లాలోని లోతట్టు అడవి గ్రామాలు. ఈ మూడు గ్రామాల్లో మొత్తం 60 ఇండ్లు వుంటాయి. ఈ గ్రామాల ప్రజలు కాస్తో కూస్తో వ్యవసాయం చేస్తారు, ఎక్కువ కాలం ఫారెస్టు డిపార్ట్‌మెంటు వాళ్ల కూలీ పనులే చేస్తుంటారు.

ఈ గ్రామాల్లోని ప్రజలు గత పది సం॥ల నుండి డిఎకెఎంఎస్, కెఎఎంఎస్‌ల నాయకత్వంలో తమ వివిధ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నారు. తమ గ్రామాల్లో డిఎకెఎంఎస్, కెఎఎంఎస్‌లను స్థాపించుకొని అటవీ శాఖ వారి దోపిడీ దౌర్జన్యాలను ఎదిరించారు. అలాగే అటవీ శాఖ వారు ఇచ్చే అతి తక్కువ కూలీ రేట్లకు వ్యతిరేకంగా కూడా ఐక్యంగా పోరాడి ఎక్కువ కూలీ రేట్లు సాధించుకున్నారు. తునికాకు ఠేకేదార్లకు వ్యతిరేకంగానూ, ఇతర ఠేకేదార్లకు వ్యతిరేకంగానూ సంఘాల నాయకత్వంలో సంఘటితంగా పోరాటాలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఈ గ్రామాలలో ప్రజా రాజ్యాధికార సంస్థలయిన గ్రామ రాజ్య కమిటీల నిర్మాణం కూడా జరిగింది.

అయితే ఇదంతా సాఫీగా జరుగలేదు. పోరాటాలలో ఎన్నో ఆటుపోటులు ఎదుర్కున్నారు. పోలీసులు క్రూరమైన నిర్బంధాన్ని అమలు చేశారు. అరెస్టులు, జైళ్లు, కోర్టుల చుట్టూ తిరగడం అన్నీ చవి చూశారు. ఈ గ్రామాల ప్రజలు వినడం లేదని చివరికి 1999 సెప్టెంబర్లో పోల్వత్తూర్ ప్రజల ప్రియతమ నాయకుడు, గ్రామ రాజ్య కమిటీ అధ్యక్షుడయిన కా. దిలీప్‌ను పోలీసులు తమ ఏజెంట్ల ద్వారా విషం కలిపిన అన్నం తినిపించి హత్య చేశారు.

కానీ పోలీసులు ఎన్ని తంటాలు పడినా, ఎంత నిర్బంధాన్ని ప్రయోగించినా, ఈ గ్రామాల ప్రజలను పార్టీ నుండి వేరు చేయడంలోనూ, ఉద్యమాన్ని అణచడంలోనూ విజయం సాధించలేక పోయారు. దానితో పోలీసులు కొత్త ఎత్తుగడలు అవలంబించారు. 1999 అక్టోబర్లో పోలీసులు ఒక దొంగ శివభక్తున్ని పోల్వత్తూర్‌కు పంపించి అక్కడ ఒక హిందూ దేవున్ని స్థాపించారు. ఈ దేవుని దగ్గరికి వెళ్లితే రోగాలు పోతాయని ప్రచారం చేశారు. దానితో చుట్టుపక్కల గ్రామాల ప్రజల రాకపోకలు పెరిగాయి. అలాగే ఆ దొంగ శివభక్తుడు ఆ గ్రామంలో ఒక ఇద్దరిని ఇన్‌ఫార్మర్స్‌గా తయారు చేశాడు. పోలీసులు సివిల్ డ్రెస్‌లో దేవుని దగ్గరికి వస్తూ, పోతూ ఇన్‌ఫార్మర్స్ నుండి సమాచారం సేకరించుకుని వెళ్తుండే వారు.

ఈ ఇన్‌ఫార్మర్స్ దళాన్ని దెబ్బతీయడం కొరకు అవకాశం కొరకు ఎదురు చూస్తూ వుండినారు. ఈ సమయంలోనే అంటే 2000 మే నెలలో దళం కోక్మ గ్రామానికి వెళ్లి మీటింగ్ కోసం పోల్వత్తూర్ గ్రామస్తులను కూడా పిలిపించింది. అందులో ఒక ఇన్‌ఫార్మర్ కూడా వచ్చాడు. మీటింగ్ పూర్తి కాగానే రాత్రికి రాత్రే ఇద్దరు ఇన్‌ఫార్మర్లు డోరా పోలీసు స్టేషన్‌కు వెళ్లి తెల్లవారే సరికి పోలీసులను తీసుకొచ్చారు. అయితే దళం అక్కడ లేకపోవడంతో వారి పథకం విఫలం అయ్యింది. పోలీసుల్ని ఎవరు తీసుకొచ్చారనేది ప్రజలకు తెలిసిపోయింది. దానితో దళం తప్పకుండా చర్య తీసుకుంటుందని భావించిన ఆ ఇన్‌ఫార్మర్లు మరో పథకం వేశారు. "నక్సలైట్లు మన గ్రామాల యువతీ యువకులందరినీ దళంలో భర్తీ కావాలన్నారు, లేకుంటే కాల్చి చంపుతామన్నారు. కాబట్టి మనం ఈ గ్రామాలు వదిలి పోవాలి" అని ప్రజలను బెదిరించారు. 10 సంవత్సరాల నుండి పార్టీని, దళాన్ని ఎరిగి వున్న ప్రజలు వారి మాటలు నమ్మలేదు. దళం వచ్చినంక చర్చిద్దాం అన్నారు జనం. కాని ఇన్‌ఫార్మర్లు పోలీసుల, పెత్తందార్ల సహాయంతో వత్తిడి చేసి బలవంతంగా ఈ మూడు గ్రామాల ప్రజలను ఇండ్లు ఖాళీ చేయించి గోడుగోడున ఏడుస్తున్నా వెళ్లగొట్టారు.

అసలు వాస్తవం ఇది కాగా, "దొంగే దొంగని అరచి"న చందంగా నక్సలైట్లే ఈ గ్రామాల ప్రజలను బలవంతంగా వెళ్లగొట్టారు, దళాల్లో భర్తీ కాకుంటే ఈ గ్రామాల్లో వుండవద్దన్నారని కట్టుకథలు పుట్టించారు. ఈ కట్టుకథలనే పత్రికలు, రేడియో పని గట్టుకొని మరింత ఉప్పు-కారం జత చేసి అదే పనిగా ప్రచారం చేశాయి. ఏ పత్రిక కూడా అసలు విషయాన్ని పరిశీలించక పోగా పార్టీ తరపున ఇచ్చిన వివరణాత్మక స్టేట్‌మెంట్స్‌ను కూడా కనీసం ప్రచురించలేదు. పోలీసులు ముందు నుండే స్వయంగా ఎస్.పి. పత్రికల వాళ్లను ఈ విషయంలో పీపుల్స్‌వార్ పార్టీ ఇచ్చే ఏ స్టేట్‌మెంటునూ ప్రచురించవద్దని అదే పనిగా బెదిరించడం కొనసాగించారు.

అంతే కాదు, ఈ మూడు గ్రామాల ప్రజలను పోలీసులు బలవంతంగా ఖాళీ చేయించడానికి వ్యతిరేకంగా ప్రజలను

ప్రజాస్వామిక పద్ధతులలో కూడా నిరసనను తెలుపనివ్వలేదు పోలీసులు. పోలీసులు ఈ గ్రామాలను ఖాళీ చేయించడానికి వ్యతిరేకంగా ఆ ఏరియా ప్రజలు, సర్పంచులు, జనపద్ సమితి సభ్యులు కొందరు కలిసి "విస్థాపన్ విరోధీ మంచ్" పేరుతో ఒక ఐక్య కార్యాచరణ సమితిని

ఏర్పాటు చేసుకున్నారు. దీని నాయకత్వంలో 2000 జూన్ 30న బాలాఘాట్ పట్టణంలో అసలు వాస్తవ విషయాలను తెలుపుతూ ప్రదర్శన నిర్వహించాలని నిర్ణయించుకున్నారు ఆ ఏరియా ప్రజలు. ఇది తెలిసిన పోలీసులు, ఎస్.పి. ఈ ప్రదర్శనను విఫలం చేయడం కొరకు తీవ్ర నిర్బంధాన్ని అమలు చేశారు. ఆ ఏరియా ప్రజలెవ్వరినీ బస్సులలో, లారీలలో ఎక్కించుకోవద్దని ఆదేశాలు ఇచ్చారు. ఈ ఆదేశాలను బస్సుల ఓనర్లు పాటించారు. ప్రదర్శన నిర్వహించవద్దని ప్రజలను, సర్పంచులను, జనపద్ సమితి సభ్యులను తీవ్రంగా బెదిరించారు. ఇక ప్రదర్శనకు మూడు రోజుల ముందే విస్థాపన్ విరోధీ మంచ్‌కు చెందిన సర్పంచులను, జనపద్ సమితి సభ్యులను అరెస్ట్ చేసి పెట్టి ప్రదర్శన రోజు గడిచిపోయిన తర్వాత విడిచి పెట్టారు. విడుదలైన తర్వాత కూడా విస్థాపన్ విరోధీ మంచ్‌కు చెందిన వాళ్లు విలేఖరుల దగ్గరికి వెళ్లి విషయం అంతా చెప్పారు. కాని ముందే పోలీసుల బెదిరింపులు, కఠిన ఆదేశాలు అంది వుండడంతో ఈ విషయాన్ని కూడా పత్రికలు ప్రచురించలేదు. పైగా బాలాఘాట్ ఎస్.పి.యే విస్థాపన్ విరోధీ మంచ్ పేరు మీద తలపెట్టిన నక్సలైట్ల ప్రదర్శనను విఫలం చేశాం అని పత్రికా ప్రకటనలు ఇచ్చాడు.

అయితే ఇటువంటి నిర్బంధ పద్ధతులతో బాలాఘాట్ పోలీసులు తమ అసలు బండారం, దౌర్జన్యం బయటి ప్రపంచానికి తాత్కాలికంగా మాత్రమే తెల్వకుండా చేయగలరు కావచ్చు, కాని ఇది ఎల్లకాలం సాధ్యం కాదు. చరిత్రలో పదేపదే నిరూపించబడ్డ సత్యం ఏమిటంటే, ఎవరైనా కానీ కొంతమందిని, కొంత కాలమే మోసం చేయగలరు కాని ఎల్లకాలం అందరినీ ఎవరూ మోసం చేయలేరు. అలాగే బాలాఘాట్ ప్రజలు కూడా పోలీసుల రకరకాల క్రూరమైన నిర్బంధ పద్ధతులెన్నింటినో ఇప్పటికే చూసి వున్నారు. కాని ఉద్యమించడానికి పోరాటానికి ఎప్పుడూ వెనకాడలేదు. ఇప్పుడు కూడా ఈ కొత్త నిర్బంధ పద్ధతులు అంటే బలవంతంగా గ్రామాలను ఖాళీ చేయించడం చూసి కూడా బాలాఘాట్ ప్రజలు పోరుబాట నుండి వైదొలుగుతారనుకోవడం పోలీసుల మూర్ఖత్వమే అవుతుంది. వివిధ సమస్యలపై పోరాట మార్గంలో ముందుకు పోతున్న బాలాఘాట్ ప్రజలు ఆ విషయాన్ని నిరూపిస్తున్నారు కూడా. ❖

## మాడ్ డివిజన్లో గెరిల్లాల ఆంబుష్‌లో ఒక పోలీసు జవాను ఖతం!

### నూతన శతాబ్దిలో పోలీసు బలగాలపై పిజిఎ గెరిల్లాల మొదటి దాడి!

*మాడ్ డివిజన్లో దినదినం పురోగమిస్తున్న విప్లవోద్యమాన్ని అణచివెయ్యడానికి శత్రువు రెండంచుల కత్తి లాంటి "నిర్బంధం-సంస్కరణ" విధానాన్ని అమలు చేస్తున్నాడు. కోట్లాది రూపాయల్ని గుమ్మరించి ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా, ఈ ప్రాంతంలోని యువతరాన్ని పెడదారి పట్టించేందుకు ప్రభుత్వం వికృతమైన పద్ధతులు అవలంబిస్తున్నది. మరోవైపు, గెరిల్లా దళాలను నిర్మూలించడానికై అప్పుడప్పుడు భారీ ఎత్తున గాలింపు చర్యలు చేపడుతోంది. గడచిన జనవరి నెలలో ఇదే విధమైన పెద్ద నిర్బంధ క్యాంపెయిన్ మొదలు పెట్టింది. మొత్తం 60 మంది పోలీసు బలగాలు పాల్గొన్న ఈ క్యాంపెయిన్‌కు అనేక మంది ఉన్నతాధికారులు నాయకత్వం వహించారు. నారాయణపూర్ నుండి బయలుదేరిన ఈ పోలీసుల బృందం కుతుల్, కచ్చాపాల్, ఇరుకుబట్టి మొదలైన గ్రామాల్లో దాడులు చేసింది. పోలీసులు ఈ గ్రామాలన్నింటిలోనూ ప్రజలు నిర్మించుకున్న అమరవీరుల స్థూపాలను కూలగొట్టారు. వీరి దౌర్జన్యకాండకు పిజిఎ గెరిల్లాలు ఒక ఆంబుష్ ద్వారా సరైన రీతిలో జవాబు చెప్పారు.*

*పిజిఎ గెరిల్లాలకు పోలీసులు నిర్బంధ క్యాంపెయిన్ ప్రారంభించి అనేక గ్రామాల్లో అమరవీరుల స్థూపాలను కూలగొట్టిన విషయం తెలియగానే పిజిఎ కు చెందిన ఒక విభాగం దాడికి పథకం తయారు చేసింది. చుట్టుపక్కన గల గ్రామాల ప్రజల క్రియాశీల సహకారంతో పోలీసుల ప్రతి కదలికనూ పరిశీలించిన పిజిఎ గెరిల్లాలు ఇరుకుబట్టి గ్రామం వద్ద ఆంబుష్‌కు ప్లాన్ చేశారు. దీని ప్రకారం వాళ్లు ముందుగా అనుకున్న స్థలంలో దాడికి అవసరమైన సైనిక ఏర్పాట్లు చేస్తుండగానే పిజిఎ బేస్‌ఫోర్స్ పోలీసులు రానే వచ్చారన్న కబురు అందించింది. వెంటనే గెరిల్లాలు చొరవను తమ చేతిలోకి తీసుకొంటూ పోలీసులపై భారీ ఎత్తున ఫైరింగ్ ప్రారంభించారు. ఈ దాడిలో ఒక పోలీసు వాడు అక్కడికక్కడే చావగా, పత్రికల వార్తల ప్రకారం మరి కొందరు గాయపడ్డారు. మిగతా పోలీసులు తమ ప్రాణాల్ని కాపాడుకునేందుకు ఫైరింగ్ ప్రారంభించినప్పటికీ పిజిఎ గెరిల్లాలు ఎలాంటి నష్టం లేకుండా సురక్షితంగా వెనుదిరిగారు. వరుసగా ఐదు గ్రామాల్లో అమరవీరుల స్థూపాలు కూల్చినందుకు పెల్లుబికిన ప్రజల ఆగ్రహం పిజిఎ చేసిన ఈ దాడితో శాంతించడమే కాకుండా, గెరిల్లాలను ప్రజలు అభినందించారు.* ❖

## ఉత్తర్ బస్తర్‌లో ఇన్‌ఫార్మర్ బార్సు పొట్టావికి మృత్యుదండన!

ఉత్తర్ బస్తర్ డివిజన్లోని కోయిలిబేడ ఏరియా, చారగాం రేంజ్ సోడె గ్రామానికి చెందిన బార్సు పొట్టావి 8వ తరగతి వరకు చదివాడు. వీడి తాత, తండ్రీ ఒకప్పుడు మాంజీలు. బార్సు 1999లో చదువు వదిలేసి డివికెఎంఎస్ సభ్యుడయ్యాడు. ఈ గ్రామంలో మొదట ఒక ఇన్‌ఫార్మర్ ఉంటుండేవాడు. వాడు ఇచ్చిన సమాచారంతో పోలీసులు బార్సును రెండు సార్లు అరెస్టు చేశారు. కస్టడీలో పోలీసులు చూపిన ప్రలోభాలతో వీడు ఇన్‌ఫార్మర్‌గా మారాడు. వీడు మాంజీ కొడుకే కాకుండా, ఈ ఏరియాలో పేరున్న కబడ్డీ ఆటగాడు కూడా కావడంతో చుట్టుపక్కల గ్రామాల్లోని యువకులతో వీడికి బాగా పరిచయాలున్నాయి. దీనితో వీడు గ్రామాల్లో తిరుగుతూ ప్రజా సంగాల నాయకుల గురించి, గెరిల్లా దళాల కదలికల గురించి సమాచారం సేకరించి పోలీసులకు అందజేయసాగాడు. వీడిచ్చిన సమాచారం ఆధారంగా పోలీసులు ప్రజా సంఘాలకు చెందిన పలువురు నాయకులను, పార్టీ సానుభూతిపరులను అరెస్టు చేశారు. అనేక మార్లు రాత్రుల్లో గ్రామాలపై పోలీసులుచేసిన దాడుల్లో బార్సు స్వయంగా పాల్గొన్నాడు. అయితే పోలీసులతో కలిసి వున్నప్పుడు వీడు ప్రజలు తనను గుర్తు పట్టకుండా తలపై ముసుగు ధరించేవాడు. దళంతో ఎన్‌కౌంటర్ చేయిస్తే పోలీసు ఉద్యోగం ఇస్తామని పోలీసులు వీడికి ఆశ చూపారు. దీనితో వీడు ఒక సైకిలేసుకొని రోజూ నాలుగైదు గ్రామాలు తిరిగేవాడు. కోయిలిబేడ, అంతాగఢ్ పోలీస్ స్టేషన్లతో వీడికి మంచి సంబంధాలుండేవి. పోలీసులు వీడికి వేలాది రూపాయలిచ్చారు. వీడు తనతో పాటుగా చాలా మందిని ఇన్‌ఫార్మర్లుగా మార్చిండు. క్రమంగా వీడు దొంగతనాలు కూడా మొదలుబెట్టిండు. సైకిళ్లు దొంగిలించి దూరపు గ్రామాల్లో అమ్మసాగిండు. పోలీసులకు వీడి దురాగతాలన్నీ తెలిసినప్పటికీ వీడికి పూర్తిగా స్వేచ్ఛనిచ్చింద్రు.

ప్రజలు వీడి కదలికల గురించి పార్టీకి తెలియజేశారు. ప్రజలు వీడి దురాగతాలన్నింటి పైనా కన్నేసి వుంచారు. ప్రజల సమాచారం ఆధారంగా పిజిఎ గెరిల్లాలు వీడిని అరెస్టు చేశారు. వీడిని 16 గ్రామాల ప్రజలు హాజరయిన ప్రజా కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ ప్రజలంతా వీడి సమాచారంపై పోలీసులచే అరెస్టు చేయబడి హింసలకు గురైన వారే. ప్రజాకోర్టులో వీడి నేరాలపై బహిరంగ విచారణ జరిగింది. అనేక మంది స్త్రీపురుషులతో పాటు, బాలలు కూడా వీడికి దేహశుద్ధి జరిపారు. బార్సు తనకు సహకరించిన వారందరి పేర్లను వెల్లడించాడు. తర్వాత ప్రజలందరి అభీష్టం మేరకు పిజిఎ గెరిల్లాలు వీడిని అంతమొందించారు. ❖

## హోంగార్డు ఖతం!

దక్షిణ బస్తర్ డివిజన్‌లోని జెగురుగొండ ఏరియాలో చింతగుప్ప గ్రామవాసియైన సోడి జిమ్మాల్‌ను పిజిఎకు చెందిన ఒక యాక్షన్ టీం బురకపాడు దగ్గర హతమార్చింది. జిమ్మాల్ ఇన్‌ఫార్మర్‌గా పనిచేసే వాడు. చుట్టుపక్కల గ్రామాల సంఘనాయకుల గురించి, దళం రాకపోకల గురించి, మకాం వేసే స్థలాల గురించి వీడు చింతగుప్పలో క్యాంపు వేసిన పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేసే వాడు. ఒకసారి వీడికి హెచ్చరిక చేసినా ఫలితమేమీ లేకపోయింది. వీడు బహిరంగంగానే ప్రజా వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనసాగాడు. దానితో ప్రజల అభిప్రాయం ప్రకారం యాక్షన్ టీం వీడి పీడ విరగడ చేసింది. ❖

## కోహకమెట్ట స్కూల్ ఆశ్రమంలోని సమస్యలు

అత్యంత వెనుకబడిన మాడ్ ప్రాంతంలో అక్షరాస్యత 5శాతం కంటే ఎక్కువగాలేదు. ఇక్కడ విద్యా వ్యవస్థ చాలా ఘోరంగా, దయనీయ స్థితిలో వుంది. మాడ్‌లోని ఓర్చ బ్లాక్‌లో గల 5 పెద్ద గ్రామాలలో రెండవ పెద్ద గ్రామం కోహకమెట్ట. ఇక్కడి స్కూల్ హాస్టల్ స్థితి చూద్దాం.

ఇక్కడ మాధ్యమిక స్కూల్ అలాగే దానికి హాస్టల్ వుంది. అలాగే 9, 10వ తరగతి వరకు స్కూల్‌లో బాలబాలికలు చదువుతున్నారు. 9, 10వ తరగతి చదువుకోవాల్సినవారు స్వంతంగా వండుకుతింటూ చదువుకోవాలి. అలా స్తోమతలేనివారు వదిలివేయాలి. ఇలా బయటికిపోయి చదువుకోవడానికి తాహతులేక ప్రైవేట్‌గా చదువుకోలేక చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు వదిలివేస్తున్నారు.

ఇప్పటి వరకు మాడ్ డివిజన్‌లోని పిల్లలు చదువుకోను రారు అనేవారు కాని, ఇప్పుడు చదువుకోవడానికి వస్తున్న, బర్తీ అవుతామంటున్న పిల్లల్ని అనుమతిలేదని సీట్లు లేవని భర్తీ చేసుకోకుండా సర్కారి వారు ఇంటికి పంపుతున్నారు. ఈ సంవత్సరం భర్తీ అయిన కొందరికి ఇప్పటికీ అనుమతి లభించలేదు.

హాస్టల్ పిల్లలకు ఖర్చుకొరకు డబ్బు రెగ్యులర్‌గా అందడంలేదు. అలాగే, ఎప్పుడో నిర్ణయించబడిన డబ్బు (స్టయిఫండ్) ఈనాటికీ పెంచకుండా వుండడం, ధరలు ఆకాశాన్నంటుతున్నా తక్కువ డబ్బులోపలే వెల్లదీసుకోవాలని పిల్లను ఏడ్పిస్తున్నారు.

అన్నం వండి పెట్టడానికి వంటవాడు లేడు. పిల్లలే వండుకొని తింటున్నారు. వారికి కావాల్సిన తిండిసరుకులు పిల్లలే మైళ్లతరబడి నడిచి మోసుకొచ్చుకోవాలి. ఇక్కడ తప్పనిసరిగా నలుగురు చప్రాసీల అవసరం వెంటనే వుంది.

స్కూల్‌లో ఫ్యాన్‌లు అసలే లేరు. ఇద్దరు ఫ్యాన్‌లు వెంటనే తప్పనిసరిగా కావాలి.

టీచర్లు ఆరుగురు వున్నారు. వీరి బాధ్యతలు ఒకరు హెడ్ మాస్టరు. అలాగే, ఈయనే సంకుల్ ప్రభారీ, టీచర్లు తక్కువగా వుండడంతో చదువు కూడా చెప్పాలి. క్లర్కు లేనందున ఆఫీసు పని కూడా ఈయనే చేయాలి.

రెండవ టీచర్ సంకుల్ సమన్వయక్. ఈ బాధ్యత చూస్తూనే చదువు చెప్పాలి.

*(తరువాయి 49 పేజీలో .....)*

# ప్రత్యేక ప్రజాస్వామిక బస్తర్ రాష్ట్ర సాధన కోసం ఉధృతమైన ఉత్తర బస్తర్ ప్రజల ఉద్యమం!

*(నవంబర్ 1, 2001న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత నుండి ఛత్తీస్‌గఢ్‌లో బస్తర్ బలవంతపు విలీనాన్ని వ్యతిరేకిస్తూ, ప్రత్యేక ప్రజాస్వామిక బస్తర్ రాష్ట్రం ఏర్పాటును డిమాండు చేస్తూ ప్రజా ఉద్యమం నిరంతరాయంగా కొనసాగుతూ వుంది. అవిభాజిత బస్తర్ ఎల్లెడలా వివిధ ప్రజాస్వామిక సంఘాల నాయకత్వంలో ప్రజా ర్యాలీల క్రమం ఇంకా కొనసాగుతూనే వుంది. ఈ సంచికలో ఉత్తర్ బస్తర్ డివిజన్‌లో జరిగిన ర్యాలీల రిపోర్టులను ప్రచురిస్తున్నాం. - సంపాదక వర్గం)*

ఉత్తర బస్తర్ డివిజన్ ప్రజానీకం ప్రత్యేక ప్రజాస్వామిక బస్తర్ రాష్ట్రాన్ని డిమాండు చేస్తూ మర్దపాల్, వెడమకోట, జమిరి, డౌల, వయనార్, సరండి మున్నగు సంతల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలన్నింటిలోనూ "ప్రత్యేక ప్రజాస్వామిక బస్తర్" నినాదం మారుమోగింది.

ఈ ర్యాలీలన్నింటినీ విఫలం చేయడానికై వందలాది పోలీసులు ప్రజలను భయభ్రాంతుల్ని గావించే ప్రయత్నం చేశారు. కానీ ప్రజలు నిర్బంధాన్ని ఎంత మాత్రం సరకు చేయకుండా వేలాది సంఖ్యలో ర్యాలీల్లో పాల్గొన్నారు. తుపాకులను ఎక్కుపెట్టి ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలను అణచివెయ్యజాలరని బస్తర్ ప్రజలు మరో మారు నిరూపించారు.

బస్తర్ సంఘర్ష్ సమితి నేతృత్వంలో డిసెంబర్ 14, 2000 తేదీన నారాయణపూర్ తాలూకాలోని వెడమకోట సంతలో జరిగిన ఊరేగింపులో 6,000 మంది ప్రజలు పాల్గొన్నారు. దాదాపు 80 గ్రామాల నుండి వచ్చిన ఈ ప్రజల్లో దాదాపు సగం, అంటే 3,000 మంది మహిళలు వుండడం ఒక విశేషం. దూరపు గ్రామాల ప్రజలు ఒక రోజు ముందుగానే ఇక్కడికి చేరుకున్నారు. పోలీసులు గ్రామంలో క్యాంపు నెలకొల్పి, గస్తీని ముమ్మరం చేసి ప్రజలను భయభ్రాంతుల్ని గావించడానికి ప్రయత్నం చేసినప్పటికీ ప్రజలు లెక్క చేయకుండా ర్యాలీని జయప్రదం చేశారు.

ఇదే విధంగా డిసెంబర్ 5వ తేదీన కొండగాం తాలూకాలోని వయనార్ సంతలో కూడా ఊరేగింపు జరిగింది. దీనిలో 30 గ్రామాల నుండి 1,500 మంది ప్రజలు పాల్గొన్నారు. డిసెంబర్ 16న మర్దపాల్ సంతలో జరిగిన ర్యాలీలో 19 గ్రామాల నుండి వచ్చిన 3,000 మంది ప్రజలు పాల్గొన్నారు. ఇక్కడ కూడా పోలీసు ఉన్నతాధికారులు బసచేసి ప్రజల్ని భయపెట్టడానికి విఫల ప్రయత్నం చేశారు.

జనవరి 12, 2001న నారాయణపూర్ తాలూకాలోని దౌడాయి అంగడిలో జరిగిన బ్రహ్మాండమైన ఊరేగింపులో 60 గ్రామాలనుండి వచ్చిన 4,000 మంది స్త్రీపురుషులు పాల్గొన్నారు. కేశ్కాల్ ఏరియాలోని సరండి గ్రామంలో జరిగిన ఊరేగింపులో 30 గ్రామాలకు చెందిన 5,000 మంది ప్రజలు పాల్గొన్నారు. కిస్కోడ్డొ గ్రామంలో జరిగిన మరో ర్యాలీలో 2,000 మంది ప్రజలు పాల్గొన్నారు. నారాయణపూర్‌కు దగ్గర్లో గల జమిరి సంతలో 2,500 మంది ప్రజలు ర్యాలీని నిర్వహించారు. ఎడ్క గ్రామంలో ఊరేగింపు కోసం సమాయత్తమవుతున్న ప్రజలపై 50 మంది సాయుధ పోలీసులు దాడి చేసి తుపాకులతో బెదిరించి చెల్లాచెదురు చేసారు. బస్తర్ సంఘర్ష్ సమితి ఒక పత్రికా ప్రకటనలో ఈ చర్యను తీవ్రంగా ఖండించింది.

ఈ ర్యాలీలన్నింటిలోనూ ప్రత్యేక ప్రజాస్వామిక బస్తర్ రాష్ట్రం ఏర్పాటుకై డిమాండు చేయడమే గాకుండా, ప్రజల అనేక సమస్యలపై కూడా వివిధ డిమాండ్లు లేవనెత్తారు.

## మార్చ్ 26 న నారాయణపూర్‌లో జయప్రదమైన ఊరేగింపు, బహిరంగసభ

పైన పేర్కొన్న ర్యాలీల వరుసలో ఆఖరుగా మార్చ్ 26 తేదీన నారాయణపూర్‌లో ఒక పెద్ద ఊరేగింపు, బహిరంగ సభ నిర్వహించారు. ఇవి పూర్తిగా జయప్రదమయ్యాయి. బస్తర్ సంఘర్ష్ సమితి ఈ ర్యాలీకి నాయకత్వం వహించింది. ఈ సమితి ముందుగానే స్థానిక అధికారుల నుండి అనుమతిని తీసుకుంది. మార్చ్ 25వ తేదీ సాయంత్రం నుండే దూరపు గ్రామాల నుండి ప్రజలు రావడం మొదలైంది. అనేక మంది నారాయణపూర్ చేరుకోవడానికై వాహనాలు ఏర్పాటు చేసుకున్నారు. నారాయణపూర్ ఎ.ఎస్.పి. ఆర్.పి.సాయ్ నాయకత్వంలోని రెండు ప్లాటూన్ల ఎస్.ఎ.ఫ్ బలగాలు ప్రజలపై లాఠీచార్జీ జరిపి చెల్లాచెదురు చేసి, నోటికొచ్చినట్టు తిట్టారు. కనీసం ముగ్గురిని అరెస్టు చేశారు. నారాయణపూర్ ర్యాలీలో పాల్గొనడానికై తరలి వస్తున్న ప్రజలను



డౌలలో జరిగిన ర్యాలీలో ప్రజలు



నారాయణపూర్ ర్యాలీకి తరలి వస్తున్న ప్రజలు

రావుఘాట్, బేనూర్ తదితర పట్టణాల్లోని రోడ్లపై పోలీసులు అడ్డుకున్నారు. వాళ్లను బెదిరించి వెనక్కు పంపారు. అయినప్పటికీ వేలాది మంది ప్రజలు గడ్‌బెంగాల్ గ్రామం వద్ద జమయినారు. ఉదయం 10 గంటలకు మొదలైన వూరేగింపు 5 కి.మీ. దూరం సాగి బకుర్‌పార వద్ద ఒక పెద్ద బహిరంగ సభగా మారింది. ఊరేగింపు పొడవునా ప్రజలు దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేసారు. వాటిలో "ప్రత్యేక ప్రజాస్వామిక బస్తర్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి", "బస్తర్‌లో సామ్రాజ్యవాద, భూస్వామ్య దోపిడీ నశించాలి", "బస్తర్ వనరుల్ని బస్తర్ కోసమే ఖర్చు చేయాలి" మొదలైనవి ప్రముఖమైనవి.

ఊరేగింపులోనూ, బహిరంగ సభలోనూ కనీసం 18,000 మంది స్త్రీపురుషులు పాల్గొన్నారు. వీరంతా కనీసం 200 గ్రామాలనుండి ఇక్కడికి వచ్చారు. సభలో అనేక మంది వక్తలు ఉపన్యసించారు. వారు చారిత్రకంగా బస్తర్ ప్రత్యేక ఉనికి గురించి వివరంగా మాట్లాడారు. ఇప్పటి వరకు ప్రభుత్వాలు బస్తర్ వనరుల్ని విచ్చలవిడిగా దోచుకుంటూ వుండడాన్ని, బస్తర్‌వాసుల పట్ల ఘోరమైన ఉపేక్షను వారంతా తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రజల ముఖ్యమైన డిమాండ్లు ఈ విధంగా వున్నాయి.


1. ప్రత్యేక ప్రజాస్వామిక బస్తర్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి.
2. బస్తర్‌లో సామ్రాజ్యవాద, భూస్వామ్య దోపిడీని అరికట్టాలి.
3. కాంకేర్, జగ్దల్‌పూర్, దంతెవాడ జిల్లాల పేర్లను మార్చి వరుసగా ఉత్తర బస్తర్, మధ్య బస్తర్, దక్షిణ బస్తర్ గా మార్చాలి.
4. బస్తర్‌లో సామ్రాజ్యవాద సంస్కృతి చొరబాటును అరికట్టాలి.
5. బస్తర్‌లోని వనరుల ద్వారా లభిస్తున్న ఆదాయాన్ని బస్తర్ అభివృద్ధికై ఖర్చు చేయాలి. ❖

# ఈ కరువు సహజమైంది కాదు, దోపిడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల ఫలితమే!

## దక్షిణ, పశ్చిమ బస్తర్‌లలో కరువు పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం

ఈ సంవత్సరం వర్షాభావం వల్ల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం తీవ్రమైన దుర్భిక్ష స్థితిని ఎదుర్కొంటున్నది. రాష్ట్ర ప్రభుత్వం 11 జిల్లాలను కరువు బారిన పడ్డ ప్రాంతాలుగా ప్రకటించింది. కానీ వీటిలో బస్తర్ సంభాగ్‌లోని మూడు జిల్లాల పేర్లు కూడా లేవు. దక్షిణ బస్తర్ (దంతెవాడ) జిల్లాలోని నాలుగు తాలూకాల్లో కరువు విలయతాండవం చేస్తోంది. సర్కారు లెక్కల ప్రకారం జిల్లాలో కేవలం 1.77 శాతం భూములకే నీటి పారుదల వసతి వుంది. మిగిలిన భూములన్నీ వర్షాధారమైనవే. పోయిన సంవత్సరం సెప్టెంబర్ నెలలోనే వర్షాలు నిలిచిపోవడంతో పంటలు నాశనమైపోయాయి. పెక్కు మంది రైతులు 15 నుండి 20 శాతం పంటనే పొందారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు ఉపాధి వేటలో వలస పోసాగారు.

స్వాతంత్ర్యం వచ్చిందని చెబుతున్న ఈ 53 ఏళ్ల తర్వాత కూడా ప్రభుత్వం కరువును నివారించడానికి ఎలాంటి వాస్తవికమైన పథకాన్నీ తయారు చేయలేదు. అనేక ఏళ్లుగా ఇక్కడి నుండి వందల కోట్ల రూపాయల విలువ చేసే అటవీ సంపదల్ని, ఖనిజ సంపదల్ని దోచుకు పోతున్న ప్రభుత్వం ప్రజల అభివృద్ధికై ఎలాంటి ప్రయత్నమూ చేయలేదు. అభివృద్ధి పేరిట రోడ్ల నిర్మాణం తప్పితే ప్రజల మౌలికమైన సమస్యల్లో ఏ ఒక్కటీ పరిష్కరించే ప్రయత్నమూ చేయలేదు. ఇక్కడ విద్యా, వైద్య సదుపాయాలు నామమాత్రమైనవనే చెప్పొచ్చు. ప్రజలు తమ మౌలిక సమస్యల పరిష్కారానికై గత 20 ఏళ్లుగా మా పార్టీ నాయకత్వంలో ఉద్యమిస్తూ వస్తున్నారు. ఈ విప్లవకర రైతాంగ ఉద్యమాన్ని అణిచివెయ్యడానికి జోగి ప్రభుత్వం 42 కోట్ల రూపాయలు వెచ్చించి రెండు కొత్త ఎస్ఎఫ్ బెటాలియన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. వీటిలో ఒకటి దంతెవాడలో ఏర్పాటు కానున్నది. అంటే 21 కోట్ల రూపాయలు దంతెవాడ జిల్లాకు లభించనున్నాయి. ఒక పక్క జిల్లాలోని 6 లక్షల ప్రజలు తీవ్రమైన కరువుతో సతమతమవుతూ, తాగడానికి నీళ్లయినా లేని దుస్థితిలో వుండగా ఇందుకోసం కేవలం 1 కోటి రూపాయలే ప్రభుత్వం కేటాయించింది. ఈ విధంగా అజిత్ జోగి కూడా ప్రజల కష్టాలను పట్టించుకోవడం కన్నా ప్రజల్ని అణచివెయ్యడంలోనే తన ఉత్సుకతను ప్రదర్శించుకున్నాడు. ఈ డబ్బు కూడా చెరువుల, స్టాప్ డ్యాముల, బావుల నిర్మాణానికి కాకుండా, గ్రామ పంచాయితీ భవనాల, రోడ్ల



కరువు సమస్యపై ఆందోళనకు దిగిన దక్షిణ బస్తర్ ప్రజలు

ఈ ర్యాలీలలో ప్రజలు ప్రధానంగా ఈ కింది డిమాండ్లు లేవనెత్తారు.

1) వర్షాభావం మూలంగా నష్టపోయిన పంటలకు నష్టపరిహారంగా ప్రతి ఎకరానికి రెండు క్వింటాళ్ల ధాన్యం పంపిణీ చేయాలి.

2) ప్రతి గ్రామంలోనూ కరువు నివారణ పనులు (చెరువులు తవ్వడం, భూమిని సమతలం చేయడం, స్టాప్ డ్యాంలు, బావులు నిర్మించడం వంటివి) చేపట్టాలి.

3) రేషన్ దుకాణాల ద్వారా కరువు బారిన పడ్డ ప్రజలకు ప్రత్యేక కోటా కింద 4 రూపాయలకు కిలో చొప్పున బియ్యం అమ్మాలి.

4) ఖరీఫ్ పంటలకు గాను విత్తనాలు పంపిణీ చేయాలి.

5) పాత బాకీలను మాఫీ చేయాలి. కొత్తగా రుణాలు మంజూరు చేయాలి.

నిర్మాణానికే 90 శాతం డబ్బు ఖర్చు చేస్తున్నారు. దీని ద్వారా కరువు పీడితులైన ప్రజలకు తాత్కాలికంగా కూలీ పనులు దొరుకుతాయేమో కానీ, కరువును శాశ్వతంగా దూరం చేసేందుకు ఎంత మాత్రమూ వుపయోగపడదు. పైగా దీనివల్ల అవినీతిపరులైన అధికారులు, కాంట్రాక్టర్లే లాభపడతారు. ప్రభుత్వ అణచివేత యంత్రాంగానికి తమ పని సులువవుతుంది.

మరో వైపు, ప్రభుత్వమూ, ప్రభుత్వంతో కుమ్మక్కైన నాయకులూ, కాంట్రాక్టర్ల ద్వారా విచ్చలవిడిగా సాగుతున్న అడవుల నరికివేతతో పర్యావరణ సమతుల్యంపై చెడు ప్రభావం పడుతోంది. దీని మూలంగా వర్షాభావం లేదా అకాల వర్షాలు సంభవిస్తున్నాయి. మొత్తంగా చూసినపుడు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగానే కరువు సమస్య ఏటేటా తీవ్ర రూపం దాల్చుతోంది. ప్రజలను కరువు బారి నుండి రక్షించడంలో ప్రభుత్వ వైఫల్యానికి, నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పలు సంఘాలతో ఏర్పడిన సంయుక్త వేదిక నేతృత్వంలో ఫిబ్రవరి 5, 2001 న బాసగూడెం, జెగురుగొండ, ఆవపల్లి, భోపాలపట్నం, బీజాపూర్, భైరంగఢ్ మొదలైన పట్టణాల్లో ప్రజలు పెద్ద ఎత్తున ప్రదర్శనల్నీ, రాలీల్నీ నిర్వహించారు. బీజాపూర్‌లో 15,000, కుంటలో 12,000, జెగురుగొండలో 10,000, భైరంగఢ్‌లో 20,000, ఆవపల్లిలో 5,000, భోపాలపట్నంలో 10,000, బాసగూడెంలో 6,000 - ఇలా మొత్తంగా రెండు డివిజన్లలో దాదాపు 80,000 మంది ప్రజలు ర్యాలీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు చక్కాజాం కూడా నిర్వహించారు. అరగంట నుండి గంట వరకు వాహనాల రాకపోకలను నిలిపివేశారు.

దీనికి ముందుగా, ప్రజలను ర్యాలీల్లో పాల్గొనవల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. దక్షిణ, పశ్చిమ బస్తర్ డివిజన్లలో డికెఎంఎస్ కు చెందిన 80 ప్రచార దళాలు, కెఎఎంఎస్‌కు చెందిన 50 ప్రచార దళాలు రెండు వారాల ముందు నుండే ప్రచార క్యాంపెయిన్ను నిర్వహించాయి. 3,500 కరపత్రాలు, 1,000 పోస్టర్లు, 250 బ్యానర్లు, 50 ప్లేకార్డులు పంచారు.

దక్షిణ బస్తర్ నుండి బాలాఘాట్ వరకు దండకారణ్యంలోని ప్రతి ప్రాంతంలోనూ అనేక ఏళ్లుగా కరువు పరిస్థితి నెలకొని వుంది. ప్రభుత్వపు ఘోర నిర్లక్ష్యం ఫలితంగానే వ్యవసాయం అభివృద్ధికి నోచుకోలేదు; నీటి పారుదల సదుపాయం లభించలేదు. దీనితో వర్షపాతం ఏ కొంచెం తగ్గినా పంటలు దెబ్బ తింటున్నాయి. రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమవుతున్నాయి. వర్షాలు సరిగా కురవకపోవడానికి గల పర్యావరణ సంబంధమైన కారణం వెనుక కూడా ప్రభుత్వమే దోషి. కరువుకు కారణం ప్రకృతి సంబంధమైనదేమీ కాదని, ప్రభుత్వపు ఘోర నిర్లక్ష్యం ఫలితమేనని ప్రజలు ఇప్పుడు స్పష్టంగానే అర్థం చేసుకుంటున్నారు. అందుకే ఈ సమస్యపై ప్రజలు ఈ విధంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారు. అయినా ప్రభుత్వానికి తలలో పేను కుట్టినట్టయినా లేదు. కనుక ప్రజలు ఈ దోపిడీ ప్రభుత్వం అసలు రంగును తెలుసుకొని తమ అభివృద్ధికి తామే పాటు పడాల్సి వుంది. గ్రామగ్రామాన నిర్మాణమవుతున్న ప్రజల నూతన రాజ్యాధికారపు ప్రాథమిక అంగాలయిన గ్రామ రాజ్య కమిటీల నాయకత్వంలో ప్రజలే చొరవ చేసి కరువును శాశ్వతంగా అరికట్టే ప్రయత్నాలు చేయాలి. అదే సమయంలో, ఈ దోపిడీ రాజ్యాన్ని అంతం చేసి కార్మిక-కర్షక ఐక్యత పునాదిగా నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించడం కోసం దృఢంగా పోరాడాలి. దండకారణ్యాన్ని విముక్తి ప్రాంతంగా మార్చే లక్ష్యంతో సాగుతున్న విప్లవోద్యమంలో క్రియాశీల భాగస్వాములవ్వాలి. ❖

(..... చివరి పేజీ తరువాయి)

ఘటనలు జరిగాయో చూడండి! ఇవన్నీ ఆదివాసులపై జరిగిన పోలీసు కాల్పులే.

| జిల్లా | గ్రామం | తేది |
|---|---|---|
| 1. శివపురి | హస్లి | 3-2-95 |
| 2. ముల్తాయి | ముల్తాయి | 12-1-98 |
| 3. శహడోల్ | జైత్‌పూర్ | 25-5-96 |
| 4. ఖండ్వా | మండ్వా | 27-8-97 |
| 5. హోషియాంగబాద్ | నందర్‌వాడా | 03-8-97 |
| 6. ఖండ్వా | టిట్‌గాం | 27-2-99 |
| 7. దేవస్ | కటుకియా | 23-2-99 |
| 8. సిహోర్ | నిమ్‌టోన్ అడవులు | 27-8-200 |
| 9. దేవస్ | మెహందీ ఖేడా | 2-4-2001 |

పై ఘటనలన్నీ మధ్య ప్రదేశ్‌లోని నక్సలైట్ ప్రాంతాలు కాని చోటనే జరిగినవి. నక్సలైట్ ఉద్యమ ప్రాంతాలలో పోలీస్‌లు ఎందరెందరో అమాయక ఆదివాసీ ప్రజలను విప్లవకారులను ఈ దశాబ్దకాలంలో హతమార్చారు ముఖ్యంగా బస్తర్, రాజనందగాం, బాలాఘాట్ జిల్లాల్లో అలాంటి ఘటనలనేకం జరిగాయి.

పైన పేర్కొన్న ఘటనలన్నీ పోలీసుల జులుం- దౌర్జన్యాలకు నిదర్శనాలు. ఈ దేశంలోని ప్రజలందరూ పోలీసుల హత్యాకాండను ఖండించాలి. ఈ దేశంలోని ఆదివాసులదరూ దండకారణ్యా ఆదివాసీ పీడిత రైతాంగ ప్రజల మార్గాన్నెంచుకోవాలి. ఈ దేశంలోని పాలక వర్గాలు తమ కిరాయి బలగాల చేతులకు ఆధునిక ఆయుధాలందిస్తూ పోరాట ప్రజల ప్రాణాలు తోడేస్తున్నాయి. ఇంతేకాదు, ఆదివాసీ ప్రజల ప్రాణాలను ఆదివాసీ యుజకులతోనే అంతమొందించాలని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ తాజా నిర్ణయం.

జనవరి 26, 2001 నుండి ఆదివాసులతో రెండు ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లు ఏర్పరచాలని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో బెటాలియన్‌లో 1200 మంది పోలీసులు వుంటారు. వీటిలో ఒకటి సర్గుజాలో వుంటే మరోటి విశాల బస్తర్‌లో వుంటది. ఈ రెండు బెటాలియన్‌లు నిరంతరం ఆదివాసులపై తమ తుపాకులను ఎక్కుపెట్టి ప్రజల ప్రాణాలను తోడేయడానికి సంపూర్ణ అధికారాలు కలిగి వుంటాయి. ఇలా ప్రజావ్యతిరేక అధికారాల్ని గ్యారంటీచేసే చట్టం "మధ్య ప్రదేశ్ ప్రత్యేక ప్రాంతాల సంరక్షణ చట్టం"ను నవంబర్ 27, 2000 నాడే విధాన సభ ఆమోదించింది. కాబట్టి, ఇక పోలీసువారి ఆగడాలకు అరాచకాలకు అడ్డే వుండదు. కాబట్టి

*ప్రజలారా!*

ఈ దోపిడీ వ్యవస్థలో ప్రజల ప్రాణాలకు, కనీస హక్కులకు, ఎలాంటి గ్యారంటీ లేదు.. అసలు మనుగడకే గ్యారంటీలేని దుస్థితి నెలకొని వుంది. దీనిని ఎంతకాలం కొనసాగిస్తే అంతకాలం మన బతుకులకు ప్రమాదమే. ఇప్పటికే మృత్యుకుహరంలో జీవిస్తున్నాం. దీనిని సమూలంగా మార్చుటకు మరింత దృఢ సంకల్పంతో నడుం బిగించాలి. దండకారణ్యా విప్లవ రైతాంగ విముక్తి ప్రాంత లక్ష్యంతో పోరాడుతున్నారు. వారికి అండగా నిలబడాలి. వారి మార్గాన్నెంచుకోవాలి.

చివరగా, పోరాటాల గడ్డ గడ్చిరోలిలో పోలీసుల అత్యాచారానికి బలైన మరో అమాయక రైతు చిన్న మట్టామికి మరోసారి విప్లవ జోహార్లర్పిద్దాం-

*స్పెషల్ జోనల్ కమిటీ,*
*భా.క.పా.(మా-లె)[పీపుల్స్‌వార్]*
దండకారణ్యం

---

(..... 45 పేజీ తరువాయి)

మూడవ టీచర్ బాలుర హాస్టల్ అధీక్షక్. ఈ బాధ్యత చూస్తూనే చదువు చెప్పాలి.

నాలుగవ టీచర్ బాలికల హాస్టల్ అధీక్షక్. ఈ బాధ్యత చూస్తూనే చదువు చెప్పాలి. ఈయన భార్య ఓర్చ జనపథ్ అధ్యక్ష్ ఈమెకు చదువురాదు. కాబట్టి ఆమె పనీ ఈయనే చేస్తాడు.

పై నలుగురూ చదువు చెప్పే బాధ్యత నుండి రిలీవ్ అవుతేనే వారి బాధ్యతల్ని సక్రమంగా నిర్వహించగలరు. కానీ ఇక్కడ రిలీవ్ చేసే స్థితిలేదు. కాగా, మిగతా ఇద్దరు టీచర్లకు ఏ బాధ్యతలులేవు. వీరు ప్రైమరీ, మిడిల్ విద్యార్థులకే చదువు చెప్పగలరు. టీచర్లు లేరు కాబట్టి ప్రైమరీ, మిడిల్‌లో చదువు చెప్పాల్సిన టీచర్లే హైస్కూల్ విద్యార్థులకు కూడా చెప్తున్నారు. ప్రస్తుతం గణితం, విజ్ఞాన్, ఆంగ్లం లాంటి ముఖ్య సబ్జెక్ట్స్ చెప్పాల్సిన టీచర్లే లేరు. ఇప్పుడు వెంటనే ఐదుగురు టీచర్లు అదనంగా కావాలి.

ఇదిలా వుండగా సర్కారి పనులు, బాధ్యతలలో కూరుకుపోవడం స్కూలు టీచర్లకు తప్పడం లేదు. ఇక్కడ ఒక్కోసారి కొన్నిరోజులు ఒక్క టీచరే అన్ని తరగతులకు అన్ని పీరియడ్స్ చదువు చెప్పాల్సిన పరిస్థితి కూడా వుంటుంది.

ఇక్కడ పిల్లలకు రాత్రిపూట కోచింగ్ వుండదు. కానీ, పఢ్‌నా బఢ్‌నా ఆందోళనలో భాగంగా రాత్రిపూట గ్రామంలోకి వెళ్లి చదువు చెప్పడానికి పైన చెప్పిన ఆరుగురు టీచర్లలోనే ముగ్గురికి బాధ్యత ఇచ్చారు. ఒక్కపనికూడా సక్రమంగా పూర్తికాదు కానీ టీచర్లకు ఉద్యోగస్తులపైన మోయలేనంత బరువు బాధ్యతలు మోపి ఇదే అభివృద్ధి అని భూమ్యాకాశాలు దద్దరిల్లేలా ప్రచారం చేసుకోవడమే ఇక్కడి ప్రభుత్వ అసలు నిర్వాకం.

పైన వివరించినది ఒక ఉదాహరణ మాత్రమే. మాడ్‌లోని అన్ని ఆశ్రమ పాఠశాలల్లో దాదాపు ఇంతే పరిస్థితి వుంది. ఇంకా ఘోరంగా కూడా వుంది. మాడ్‌లోని అస్తవ్యస్త విద్యావ్యవస్థకు ఇదొక దర్పణం.❖

## గడ్‌చిరోలి డివిజన్ మర్కనార్ గ్రామస్థుడు చిన్న మట్టామి అమర్‌హై!

# దిన దినం ఆదివాసులపై పెచ్చరిల్లుతున్న పోలీసు అత్యాచారాలను ఖండించండి!!

## కేంద్ర నూతన ఆర్థిక విధానాల జోరుతో దినదిన గండంగా మారిన ఆదివాసుల జీవితాలకు పోరాటమే మార్గం!!!

*ప్రజలారా! ఆదివాసులారా!*

ఇంకా కేశోరిలో ఆదివాసుల నెత్తుటి మరకల తడి ఆరనే లేదు. అప్పుడే దేవస్‌లోని మొహందీ ఖేడాలో ఆదివాసుల నెత్తురు మడుగు ఏర్పడింది. మహారాష్ట్రలోని గోందియా జిల్లా కేశోరి గ్రామంలో 9 మంది ఆదివాసులను 18-12-2000నాడు పోలీసులు తమ తుపాకులకు బలి తీసుకున్నారు. వారిని నక్సలైట్లుగా చిత్రించడానికి తెగ తంటాలుపడ్డారు. నక్సలైట్ల గాలి-వాసన కూడా లేని దేవస్‌లో 2-4-2001 నాడు యిద్దరు ఆదివాసులను పోలీసుల తుపాకులు బలి తీసుకున్నాయి. పోలీసుల జులుం నశించాలని కెశోరి ఆదివాసులు నినదించినందుకు పోలీసు గుళ్లకు బలైనారు. జంగ్లాత్ జులుం నశించాలని నినదించి మొహందీ ఖేడా ఆదివాసులు పోలీసుల తుపాకులకు బలైనారు. వీరే కాకుండా 27-3-2001నాడు మహారాష్ట్రలోని గడ్‌చిరోలి భామ్రాగడ్ తాలూకా కోహ్‌క పర్సి గ్రామం వద్ద మర్కనార్ గ్రామస్థుడు చిన్న మట్టామిపై పోలీసులు కాల్పులు జరిపి గాయపర్చి, కిరాతకంగా సజీవ హత్య చేశారు. ఇతడు చేసిన నేరమల్లా అడవిలో బెట్టుడత (రాచెలుక)లను షికారు చేయడానికి తలపడడమే. అడవిలో కనబడ్డ చిన్న మట్టామిపై గుళ్ల వర్షం కురిపించి, గాయపర్చి సజీవంగా చిత్రహింసలపాలు చేసి ప్రాణాలు తోడిన ఘనత గడ్‌చిరోలి కమెండో పోలీసులకే దక్కింది. అచ్చం ఇలాగే 18 డిసెంబర్ 1999 నాడు రాజు నరోటిని బస్తర్ పోలీసులు మాడ్ కొండల్లో హతమార్చారు. ఇలా ఎక్కడికక్కడే అమాయక ఆదివాసీ ప్రజలను పోలీసులు హతమారుస్తున్నారు. ఆదివాసీ రైతాంగం తమ సమస్యల పరిష్కారానికి ఎక్కడ పోరాటాన్ని ప్రారంభిస్తే అక్కడ పోలీసులు తక్షణం ప్రత్యక్షమవుతూ, ప్రజలపై విచక్షణా రహితంగా కాల్పులు జరుపుతూ వారి ప్రాణాలను తోడేస్తున్నారు. అది నక్సలైట్ల ప్రాంతమా! కాదా! అన్న సమస్యే లేదు. కాకపోతే, నక్సలైట్ల ప్రాంతమైతే పోలీసులు సునాయాసంగా చచ్చిన శవాలపై 'నక్సలైట్లు' అన్న ముద్ర వేసి చేతులు దులుపుకుంటున్నారు. హీరోలుగా ప్రపంచం ముందు ఫోజులు పెడుతున్నారు ! యితర ప్రాంతాలైతే, హింసకు దిగిన ప్రజలను అదుపులోకి తీసుకోవడానికి తప్పనిసరి కాల్పులు అని సదిరి చెబుతున్నాయి. అయితే, దోపిడీ ప్రసార సాధనాలు ముందునుండే ఆదివాసీ ప్రాంతాలన్నింటా `నక్సలైట్ల విస్తరణ' అని పోలీసులను హెచ్చరిస్తున్నాయి. వారి చర్యను సమర్థిస్తున్నాయి. ఇది అత్యంత అప్రజాస్వామికం! అమానవీయం! మేం పోలీసు దురాచారాలను నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నాం. ప్రజలందరూ ముక్త కంఠంతో పోలీసుల చర్యలను ఖండించాలి! ఇది మా విజ్ఞప్తి!



**కా. వినోద్** (దీపక్, జగదీష్)

*(గత సంచికలో ప్రచురించిన కా. వినోద్ జీవితచరిత్రతో పాటు ఫోటో వేయలేక పోయినందుకు చింతిస్తున్నాం. - సంపాదకులు )*

ఈ దేశంలో 8 శాతం ఆదివాసీ ప్రజలున్నారు. ఆదివాసీ ప్రాంతాలు నేటికీ ప్రధానంగా అడవులు-కొండలే. ఈ ప్రాంతాలన్నీ అపారమైన అటవీ సంపదలకు, ఖనిజ నిల్వలకు, గనులకు కేంద్రాలు. వీటిపై దేశపాలకవర్గాల, బహుళజాతి కార్పోరేషన్‌ల, సామ్రాజ్యవాదుల డేగకన్నులు వాలాయి. ఆ కళ్లు వర్షిస్తున్న తూటాలు ప్రజల ప్రాణాలు తోడేస్తూ, వారి సంపదలను పెంపు చేస్తున్నాయి. సామ్రాజ్యవాదుల షరతులకు లోబడి దేశంలో ప్రారంభమై కొనసాగుతున్న నూతన ఆర్థిక విధాన దశాబ్దంలో ఒక్క మధ్య ప్రదేశ్‌లోనే ఎన్నెన్ని *(తరువాయి 49 పేజీలో .....)*